

181



చిత్రములు





చెన్నపట్టణము, ఆగస్టు ౧౯౩౧

సంపుటము ౮ ప్రజోత్పత్తి సంవత్సరము శ్రావణమాసము సంఖ్య ౮

మబ్బులేనివర్షము

దివాకర్ల వేంకటావధానిగారు

[మాతృగుప్తుఁ డుజ్జయిని విడిచిపోవ నెంచిన మఱుచటినాఁటి వేకువ విక్రమార్కుఁ డాతనిఁ బిలిపించి లేఖ నొకదాని నిచ్చి దీనిని మధ్యేమార్గమున జదువకుండఁ గొంపోయి కాశ్మీరామాత్యుల కప్పగింపుమని కోరెను. కవియు నెటకేగుటకు నదివఱకు నిశ్చయించుకొనకుండుటచే సంతసించి రాజాజ్ఞ నంగీకరించె. కాశ్మీరామాత్యు లాయుత్తరము జూచుకొని మాతృగుప్తునకుఁ బట్టముఁ గట్టిరి.]

మూఁగవై పడియున్న మురజభేరీశంఖకాహళంబులు దెసల్ గలయ మ్రోసె
రాజవీధి నిరంతరప్రజాపటలిచే నేల యీనిన యట్లు నిండియుండె
మొల్కనగవులతోడ ముత్తైదువలు కర్పూరహారతుల్ వెలిగించి రతులభక్తి
వందిమాగధుల కైవారంబు మిన్నంటె జయపాఠపఠనాతిసంభ్రమమున
మాతృగుప్తమహారాజమణి లభించె-మాయదృష్టంబుకతన ముమ్మాటి కనిరి
సింగపుంగద్దె యదియే వసింపుఁ డందు-మమ్ము మన్నింపుఁడని పల్కి మంత్రివరులు.

ఈవిపరీతసంఘటన మేమి మతిభ్రమ గల్గి యిట్లు నక్క
కేవలవైదికప్రవరుఁ గిల్బిషసిద్ధదరిద్రదేవతా
పావనపాదసేవకునిఁ బార్థివుఁగాఁ దమిమీఱఁ గోరిరో
ధీవరులౌ నమాత్యకులదీపకు లింతయు స్వప్నదృశ్యమో?

కల యెల్లా? నిది విక్రమార్క-ధరణీకాంతప్రధానాజ్ఞకున్
ఫలమంచున్ వచియించినార లిఁక నాపై నింతకాలమ్ముఁ గే
వలమున్ లేని దయావిశేష మధికంబై యెట్టు లీనాఁటికిన్
గలుగన్ వచ్చె నగాధచిత్తులుగదా ధర్మసాధు లత్యంతమున్?

ఇంకొకఁ డుండెనేమొకో? అహీనగుణాఢ్యుఁడు మాతృగుప్తనా
మాంకుఁడు నామొగంబునకె యబ్బిన దింతయదృష్ట మన్నచో
నింకను నమ్మకంబు జనియించుట లేద మనమ్మునందు శే
నుంకరకాల మబ్బినది మాతె నృపాలుని చిత్తవృత్తియున్.

నన్ను భూనాథుఁ జేయు మనమ్ము లేక-జాబు నాచేతి కాతఁ డొసంగు టేల?
చదువుచోఁ బాతకం బబ్బ సత్యమనియె-గుప్తదానప్రియుండౌట కొంత నిజము.

జలపూర్ణకుంభముల్ తాఁదాల్చి యెదురుగా వచ్చినా రిర్వురు వనజముఖులు
వికసించుపూవుల వెలయుసౌరభముతో గంధవహుండు స్వాగతము నిచ్చె
శ్రవణపర్వంబుగా శారికాముఖవిహంగములు నుతించు గీతములు పాడె
సర్పఫణాకోటి దర్పంబుమై నిల్చి కాటుకపట్టు యుత్కంఠఁ గొలిపె.
నలసి యొకచోట నిద్రించునట్టి సమయ-మందు నొకమేడ నెక్కుచు నబ్ధిదాఁటి
నట్లు కలఁగంటి శకునముల్ వ్యర్థమగునె-కాలము ఫలించె నాకు భాగ్యము లభించె.

నీసభాంతరమందున నిల్చికొనుచు-భాగ్యము లొసఁగుట నృపాల, పాడిగాని
రాజ్యపాలనమందు మర్మము లెఱుఁగని-శుద్ధవైదికుమెడ చుట్టుఁ జుట్టఁ దగునె!

తనసౌఖ్యం బహిశత్రుభీతి శమనార్థం బానలం ద్రోయుచున్
దనకున్ బాస్పయియున్న శేషుఁగని దైత్యారాతి దుఃఖించి నూ
తనభారంబును దెచ్చిపెట్టె భుజబంధంబందునన్ బూను మీ
వనయంబున్ ధరణీభరం బనుచు, నన్యాయంబనన్ జెల్లునే?

ఉరుములును లేవు, లేదు విద్యుత్తుగూడఁ-గానరాదయ్యె మేఘ మాకాశమందు
విపులమై వర్షమెంతయు వెల్లివిరిసె-ధరణిపాలక, నీవే వదాన్యుఁడ వన!

ఎంతోమంది కవీంద్రులున్ బుధులు భూమీశాన, నీయీవికిన్
స్వాంతంబం దలరారి యాశిష మొసర్పన్ వృద్ధిచే మించి య
శ్రాంతంబున్ నిరపాయమై యలరు నీసామ్రాజ్యసంపత్తి క
ల్పాంతస్థాయిగ నీయశోగరిమ నిల్వన్ నేను దీవించెదన్.

నంది (ముక్కు) తిమ్మకవిని గుఱించి

కొణిదెన బాలకృష్ణయ్యగారు

ఆంధ్రకవుల చరిత్రయందు "సాధారణముగా ముక్కుతిమ్మన్న యనఁబడెడు నందితిమ్మన్న కవి యీ మల్లయకవికి మనుమఁడని చెప్పుదురు" అని నందిమల్లయ్య ఘంట సింగయ్యలను గూర్చి వ్రాయుచోటను

"ఈకవి (నంది తిమ్మన్న). వరాహపురాణాదిగ్రంథములను రచించి ప్రఖ్యాతి కెక్కిన మలయమారుతకవికి మేనల్లుఁడు" అని నంది తిమ్మనచరిత్రమునందును — కీ॥ శే॥ వీరేశలింగముపంతులుగారు సూచించి యున్నారు.

కవిజీవితములయందుఁ ప్రబోధచంద్రోదయపారిజాతాపహరణములయందలి సీసపద్యముల నాధారములుగఁ జర్చించి,

"ఈ పద్యములఁబట్టి చూడఁగా ముక్కుతిమ్మనకు మల్లయకవి సవతితమ్ముండనియు, సింగనకవి సవతిమేనల్లుం డనియును దేలినది. ఈసింగనకవికి మలయమారుతాభిధాన ముండుటంబట్టి యితఁడు తిమ్మకవికి మేనమామయగు మలయమారుతకవికిఁ గుమారుని కుమారుఁడుగా నూహింపనై యున్నది" అని యొకచోటను

"నందిమల్లయకవికి ముక్కు తిమ్మన మనుమఁడనికాని, యిందులోఁ జెప్పఁబడిన మలయమారుతకవియు, తిమ్మకవి మేనమామయగు మలయమారుతకవియు నొక్కఁడే యని కాని చూపుటకు గ్రంథదృష్టాంతములు లేవు. అట్టి ప్రతీతియైనను వ్యాపకములో లేదు" అని యింకొకచోటను

గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వ్రాసి యున్నారు.

చరిత్రకారు లిరువుర యభిప్రాయములును భిన్నములుగ నున్నవి. లోకమున నున్న వాడుక ననుసరించి కవులచరిత్రయందును, గ్రంథస్థపద్యములనుబట్టి కవిజీవితములయందును నట్లు వెల్లడింపఁబడి యున్నది. ఎంత వెదకినను నిప్పటిదనుకఁ బారిజాతాపహరణమున నొకటి, ప్రబోధచంద్రోదయమున నొకటి సీసపద్యములుదక్క వీరి బాంధవ్యము నెఱింగించు దృష్టాంత మింకొకటి లభింపలేదు. ఆపద్యముల నీక్రింద నుదాహరించి వాటి యాధారమున నే పైఁజెప్పిన చరిత్రకారు లిరువురలో నెవరి నిర్ణయము సత్యదూరముగాక, లోకసహజముగ వరుసక్రమమునకు సూటిగ నున్నదో విమర్శింతము :—

పారిజాతాపహరణమునందలి పంచమాశ్వాసము చివరనున్న సీసపద్యమందుఁ దిమ్మన తన చరిత్ర మొకించుక వివరించెను.

"కాశికగోత్రవిఖ్యాతుఁ డాపస్తంబ
సూత్రుఁ డార్వేల పవిత్రకులుఁడు
నంది సింగామాత్యునకునుఁ దిమ్మాంబకు
దనయుండు సకలవిద్యావివేక

చతురుఁడు మలయమారుతకవీంద్రునకు మే
నల్లుండు కృష్ణరాయక్షితీశ
కరుణాసమాలబ్ధఘన చతురంతయా
నమహాగ్రహార సమ్మానయుతుఁడు
తిమ్మయార్యుండు శివపరాధీనమతి య
ఘోరశివగురు శిష్యుండు పారిజాత
హరణ మనుకావ్య మొనరించె నంధ్రభాష
నాదివాకరతారాసుధాకరముగ."

దీనివలనఁ దిమ్మకవితండ్రి సింగామాత్యుఁడు, తల్లి తిమ్మాంబ, మేనమామ మలయమారుతకవి అని తెలియుచున్నది.

నందిమల్లయ, ఘంటసింగయ (మలయమారుతకవి) విరచిత ప్రబోధచంద్రోదయమునందు వారి చరిత్రమును దెలుపు సీసపద్యము:

"కలఁడు కౌశికగోత్రకలశాంబురాశిమం
దారంబు సంగీత నంది నంది
సింగమంత్రికిఁబుణ్యశీల పోతమ్మకు
నాత్మసంభవుఁడు మల్లయ మనీషి
అతని మేనల్లుఁ డంచిత భరద్వాజ గో
త్రారామచైత్రోదయంబు ఘంట
నాగధీమణికిఁ బుణ్యచరిత్ర యమ్మలాం
బకుఁ గూర్మితనయుండు మలయమారు
తాహ్వయుఁడు సింగనార్యుండు నమృతవాక్కు
లీశ్వరారాధకులు శాంతు లిలఁ బ్రసిద్ధు
లుభయభాషల నేర్పరు లుపమ రస స
మర్థ లీకృతిరాజనిర్మాణమునకు."


నందిమల్లయతండ్రి సింగమంత్రి, తల్లి పోతమ్మ, మేనల్లుఁడు మలయమారుతుఁడు, అని దీనఁ దెలియవచ్చినది.

రెండు గ్రంథములయందలి పద్యములలోను మలయమారుతకవి చుట్టరికము ముడివైచఁబడియున్నది. ఈ మలయమారుతుని సంబంధమే మల్లయతిమ్మనల వరుస దెలిసికొన నుపకరించుచునని తోఁచుచున్నది.

పై పద్యములయందలి క్రమమును నిర్ధారణచేయుటకు శ్రీరామమూర్తిగారు క్రిందఁ జూపిన వంశవృక్షమును గల్పించినారు—


కౌశిక గోత్రములో

నంది సింగన



దీనినిబట్టి నందిసింగన్న కిరువురు భార్యలు. మలయమారుతాభిధానులగు కవు లిద్దఱు గానవచ్చుచున్నారు. ఘంటసింగయకు "మలయమారుతకవి" యనునది బిరుదనామము. సింగయతాతకుఁగూడ నట్టి విశేషణముగాని పేరుగాని యుండుననుటయు, దానినిబట్టియే యీతనికి "మలయమారుతుఁ"డను పేరు వచ్చెననియుఁ జెప్పుట పాడిగాదు. తాతపేరు మనుమనికి రావచ్చును. కాని యాతఁడు తాతవలెనే కవిగను, లేక బిరుదనామము ధరించినవాఁడుగను నుండుట సాధారణముగఁ బొసఁగదు. మఱియు నీసింగయకు మలయమారుతుఁ డను

నది బిరుదుపేరుగఁ బ్రవర్తిల్లుచుండ నాబిరుదుపే రాతని తాతపే రనుట చెల్లుబడి కాని మాట. వాదోపయోగముకొఱకు సింగయ తాత మలయమారుతుఁడనియే తలంతము. అయిన నాతఁడు "మలయమారుతకవీంద్రునకు మేనల్లుండ"నని తిమ్మనవంటి మహాకవిచే సంస్తుతింపఁ దగిన కవితామహిమమహితుఁడై యుండవలెఁగదా; అట్టి యవకాశ మేమియు లభింపలేదు. తెలియవచ్చినవాఁ డొక మలయమారుతకవీంద్రుఁడే. అతఁడు సుప్రసిద్ధకవియై యుండినట్టు లాతనికృతులు ప్రబలప్రమాణములుగనున్నవి. నిజమునకు మలయమారుతుఁ డింకొకఁ డుండి, యతఁడు ప్రసిద్ధకవీశ్వరుఁడై యున్నయెడ, విశేషించి తనకుఁ బితామహుఁడై యుండిన రెండవమలయమారుతుఁ డేల నాతని స్మరించియుండఁడు? మేనల్లుని పొగడ్తకుఁ బాత్రుఁడైనవాఁడు పౌత్రుని కొండాటకుఁ దగనివాఁ డయ్యెనా? శ్రీరామమూర్తి పంతులుగారి నిర్ణయ మివ్విషయమున నసహాజపద్ధతి ననుసరించియున్నదని తోఁచుచున్నది.



కవిజీవితములయందలి బంధుత్వక్రమము నటు లుంచి పయివంశవృక్షమున నింకొక పద్ధతిని మలయమారుతకవీశ్వరుని సంబంధముతో నిర్ణయింపఁబడినది.

నంది సింగమంత్రి తనయుఁడు మల్లయ దనకు మేనమామయని మలయమారుతకవి చెప్పుటవలనను, మలయమారుతకవీంద్రునకు మేనల్లుండనని తిమ్మన వ్రాసియుండుటచేతను, మల్లయకు మేనల్లుఁడు, తిమ్మనకు మేనమామయు నగు మలయమారుతాభిధానుఁ డొక్కఁడని నిశ్చయించుట పొరబాటుకాదని చెప్పవచ్చును. నంది మల్లయ తనసోదరిపుత్రిక (మేనగోడలు) తిమ్మాంబను దన తనయుఁడు సింగనకుఁ బరిణయము గావించియుండునని తిమ్మన తాను మలయమారుతుని మేనల్లుఁడ ననుటలో స్పష్టపడుచున్నది. అట్టి పరిణయము స్వభావవిరుద్ధము గాదు.

కావున తిమ్మకవి వరాహపురాణాది గ్రంథకర్తలగు నంది మల్లయకు మనుమఁడు, మలయమారుతకవీంద్రునకు మేనల్లుఁడు నని పైన వివరింపఁబడిన క్రమమునుబట్టి సులభముగ నిశ్చయింపవచ్చుననియును, ఒకనికి సవతి అన్నయనియు, నింకొకని పితామహునకు మేనయల్లుఁడనియుఁ జెప్పుట విరుద్ధమును సత్యదూరము ననియు నిర్ధారణయగుచు వీరేశలింగము పంతులుగారి యభిప్రాయమే నిజముగ నుండుననుట కవకాశ మేర్పడుచున్నది. తాతపేరు మనుమని కుండుట వాడుకలో

యున్నది. కావుననే తిమ్మనతండ్రికిఁ బితామహుఁడగుటను, ఘంటసింగయకు (మలయమారుతునకు) మాతామహుఁడగుటను నాయిరువురకు సింగననామమే పెట్టఁబడియుండవచ్చును. తిమ్మనయంతటి కవి తనకు సవతియన్నగ నుండ మల్లనఁ దనకృతియందుఁ బేర్కొనకుండునా? లేకఁ దిమ్మనయే తమ్ముఁడైన-చో నన్నయగు మల్లనను గూర్చి తన గ్రంథమునఁ జెప్పఁడా? మేనమామను జెప్పి తన యన్నను విడచునా? సమకాలికులగు జంటకవులలో నొకని పెద్దతనమును గొనియాడి రెండవవ్వానినిఁ దలఁపకుండుట యొప్పదని తిమ్మనార్యుఁ డెఱుంగఁడా? మల్లన తిమ్మన లిద్దరు దమతండ్రి సింగమంత్రి యనుటచే సవతితల్లి పిల్లలనియు, సింగన కిద్దఱు భార్యలనియు శ్రీరామమూర్తిగారి యభిప్రాయము. ఒకపక్షమున నీయన్నదమ్ములు సవతితల్లులకు జనించిన కారణమున లోకసహజమగు నసూయచే నొండొరుఁ దమ కావ్యములఁ జెప్పికొనుట కిచ్చగింపక మానివైచియుందురని తలంతము. శ్రీరామమూర్తిగారి సిద్ధాంతము సరియైనదని నమ్మెదము. కాని దీని కింకొక బాధక మున్నది గదా? ఇద్దరికిని దండ్రి యొకఁడుగ నుండుట నన్నదమ్ములని విశ్వసించినంత సులభముగ "మలయమారుతుని తండ్రి తండ్రికి మేనల్లుఁడు తిమ్మన"యనుమాట విశ్వసింప నవకాశము లేదు. ఈ రెండవ మలయమారుతకల్పనము గగనకుసుమమువంటిదని స్పష్టముగఁ జెప్పవచ్చును. తాతకు మేనల్లుఁడు, మనుమనికి మేనమామ, యగు మలయమారుతుని వల్లనే యీసంశయము సులభముగ నివారణయగుచున్నది. ఇందునుగురించి శ్రీరామమూర్తిపంతులుగా రెన్నియో చారిత్రకవిషయములఁ బెంచి చర్చించి వ్రాసినను వారి సిద్ధాంతముమాత్రము భ్రమాస్పదమై యున్నట్లు వారాధారముగఁ గొన్న పద్యద్వితయమువల్లనే వెల్లడియగుచున్నదని చెప్పవచ్చును. ఇందువలన నందిసింగన కిద్దరు భార్యలుగాని, మలయమారుతాభిధానకవీశ్వరు లిద్దరుగాని లేరనియు, నందిమల్లయకుఁ దిమ్మన మనుమఁడనియు, మలయమారుతకవికి మేనల్లుఁడనియు నిశ్చయింప నవకాశ మేర్పడినది.

ఇంకొక సంశయము గలదు. "పితామహుఁ డంతటికవియై యుండినఁ దిమ్మన తన కావ్యమున నాతని స్మరింపలేదేమి?" అని. మల్లయ-సింగనలలో సింగనయే విశేషపాండితీధురంధరుఁడై యుండినట్లు లాతని మలయమారుతకవీంద్రాంకితమే చాటుచున్నయది. మేనల్లునివలననే మల్లయపేరు వెల్లడియైయుండును. మేనల్లునియొక్క మేధాసంపదయెదుట మల్లయకవి ప్రతిభ చెప్పఁదగినంత విశేషముతోఁ గూడనిదై యుండవచ్చును. ఇదియుఁగాక నిజమునకు మల్లనకుఁ గవితాశక్తి యెంతదనుకఁ గలదో సంశయింపఁదగియున్నది. ఏలనన వీరిగ్రంథములు రెండు గలవు. రెండును మామయు నల్లుఁడును గలసి రచించినవే. మేనల్లునికంటెఁ బెద్దయగు మేనమామ తా

నంతకుముందుదన పేరుతోఁ స్వయముగరచించిన గ్రంథ మొక్కటియుఁ గన్పట్టదు. మేనల్లుఁడు పెద్దవాఁడై, చదివి, పాండితిగడించి కవితాధురంధరుఁడై తనతోఁ గలసి గ్రంథరచన మొనర్చుటకు వచ్చునంతదనుక నేల నిరీక్షించుచుండ వలసివచ్చెనో తెలియరాదు. దీనినిఁబట్టి మల్లన కొకించుక కవితాశక్తి యున్నను స్వయముగ గ్రంథరచనఁ జేయుపాటవము లేమికి నాతఁడు మేనల్లునితోఁ గలసి పేరు ప్రకటించుకొన వలసి వచ్చెననియు, పెద్దవాఁడను గౌరవముచే మేనమామకుఁ గీర్తి సంపాదించుతలంపున సింగన మల్లన యిచ్చచొప్పున జంట కవియగుట సంభవించెననియు నూహింప వచ్చును. లేనియెడ నాకాలమునఁగాని యంతకుఁ బూర్వముగాని యాంధ్రకవులయందుఁ గనరాని జంటకవులపద్ధతి వీరికిఁ గలుగఁగారణ ముండదు. మఱియు మల్లనకు "సంగీతనంది" యని యొకవిశేషణము వారిపద్యమునఁ గలదు. దీనినిబట్టి యాకాలమునమల్లన సంగీతముచే రాజసముఖమునఁ గొంతపరిచయము సంపాదించి యచట నివసించి యుండి మేనల్లునిఁ దనయొద్దకుఁ బిలిపించుకొని యాతనిఁ (మలయమారుతుని) బ్రయోజకునిఁ గావించియుండుననియు, తన నంతవానిఁగా నొనర్చిన మేనమామయెడ విధేయుఁడై సింగయ, మల్లనకుఁ గీర్తిప్రతిష్ఠలు సమార్జించు తలంపున సాధారణపాండితిగల మేనమామతో జంటకవియై కావ్యరచన మొనర్చెననియుఁ దలంప నవకాశము గలదు. ఇది నిజమైనను కాకున్నను, ఆకాలమున మలయమారుత కవీంద్రుని ప్రజ్ఞావైభవము విశేషించి పండిత జనశ్లాఘాపాత్రమై వ్యాప్తిఁగాంచి యుండ వచ్చును. మల్లన మేనల్లునివలెఁ బేరుగాంచనివాఁడై యుండును. కాఁబట్టి తిమ్మనార్యుఁ డసాధారణమనీషావిశేషాంచితుఁడగు మేనమామను స్మరించి యాతనిమూలమునఁ గవి యను పేరుగాంచినవాఁడు గాన తాతయగు మల్లన నుజ్జగించియుండును. సామాన్యుఁడగు దన తాతను గొప్పకవిగాఁ జెప్పుకున్నచో సమకాలికులు యథార్థ మెఱుంగుదురు గాన లేని గొప్పతనము తన తాతకుఁగూర్పక యుచితజ్ఞుఁడగు తిమ్మన మిన్నకుండెను. కావునఁ బారిజాతాపహరణమున మల్లయపే రుండమికిఁ గారణ మీపైన వివరింపఁబడినవాటిలో నేదియేనిఁ గావచ్చును. ఈ కారణము మల్లయ తిమ్మనల తాతమనుమలవరుసను బాధింపఁ జాలదు.

వెనుకచూపు

వేంకటకాళిదాస కవులు (ఆం. గీ. సా. పరిషత్తు)

ఈ మృదుశయ్యమీఁదనె శయించితి వోలలితాంగి, నీఘన
శ్యామలకుంతలంబులకుఁ జంద్రికలై వికసించినట్టి మ
ల్లీమసృణప్రసూనముల రేకులువాడిన తీయవాసనల్
నామది నావరించినవి నాఁటికి నేఁటికి నొక్కరీతిగా.

నిదురనొ రెప్పమూఁతవడు నీ నయనమ్ముల మూగయందముల్,
హృదయపరిభ్రమానుగతలీలనొ నీనునుమోవి నల్లన

ల్లఁదనరు నవ్వుసొంపులు; పరస్పరభిన్నత లభ్యసించు నీ
వదనము నా మనఃపదముఁ బాయదుసు మ్మెపుడున్మనోహరీ!

పరిచితముల్ చిరప్రణయభావమనోజ్ఞము లైన మత్పద
స్వరములు సోఁకఁ దత్తరిలి చక్షువు లెత్తుచు నీవు నన్ విక
స్వరగతిఁ గాంచుచో, విసరఁబారిన మల్లియపూలవెంబడిన్
బరువిడెనో కదా భ్రమరపంక్తులె చాలఁగ నానతాననా!

ఎత్తిన నెమ్మొగమ్మున బహిర్గతమా మెడసొంపు, మోవి రే
కెత్తిన మందహాసమున నేర్పడు చెక్కులసోయగమ్ము, క
న్నొత్తిన మొగ్గచూపున రహించిన బొమ్మల విభ్రమమ్ము, నా
చిత్తము హత్తుకొన్న వెడ సెందని గాటపుఁ గూర్మి నెచ్చెలీ!

ఈయెడఁబాటు చీకటులనే తలఁపించిన నీదు వేణికా
చ్ఛాయలలోనొ, యీవిరహసంభృతరాగమె జ్ఞప్తిసేయు నీ
చేయి మెరుంగు లోననొ, కృశిల్లిన మల్లియ నన్నుఁగొట్టి తే
మో, యపరాధశిక్షయొ, వియోగతపస్వికిఁ బ్రేమభిక్షయో.

నేలకు వాలికల్ గొనిన నీ కనునీడలలో, భుజమ్ముపై
వ్రాలిన నీమెడన్ మెరుఁగువారిన సొంపులలోఁ, గపోలపా
ళీలవవిస్తృతమ్ములగు లేనవుచాయలలో, నవోసుధా
శాలలె నాయెడందకుఁ బ్రసన్నమతీ, వసియింపఁ గోటులై!

నీకను రెప్పయంచునకు నీటుగ దిద్దిన యంజనమ్ము తా
రాకమనీయనీలమణులన్ ప్రభవించిన యంశురేఖ యే
మో, కడలేని దుర్భరవియోగతమస్సముదాయ మీయెదన్
సోఁకఁగఁజేయునో మలినశోభల చెల్మికతంబునన్ సఖీ!

తెలియఁగరాని పూవుటెదఁ దీయని ప్రేమమయమ్ము లోతలం
పులుగొని కేలనూదిన కపోలమొ, నీదు భుజద్వయమ్మునన్
గళమున వ్యాప్తమా కబరికాభరమో, యెదురానలేని నీ
వెలితి విలోకనమ్మె తలపించెద విప్లు వియోగశాలినీ!

నీయెద దొంగిలించి యవినీతికిఁ బాల్పడినట్టి నాకు నీ
వీయెడ నేమిశిక్ష విధియింతువొ? శాశ్వతతావకీన బా
హాయుగశృంఖలార్పణమె యర్హమొ, నీ నిశితేక్షణావళీ
సాయకఘాతకల్పనమె చాలునొ నవ్యవయోవిలాసినీ!

తెలుఁగులిపియుఁ దత్సంస్కరణమును

యం. యస్. వెంకయ్య గారు

తెలుఁగు లిపిసంస్కరణవిషయమై యీవఱకెందఱో మహాశయులు వ్యాసములు వ్రాసి పత్రికాముఖమునఁ బ్రకటించియున్నారు. అట్టి లిపిసంస్కరణప్రియులలో నేను నొక్కఁడనుగాన, నాకుఁ దోఁచిన వాటిని గొన్నింటి నిటఁ దేటపఱచెద.

ఈలిపియందు లోపము లున్నవని పలువురిచేఁ దలంపఁబడుటకుఁ గలకారణములఁ గొన్నింటి నీక్రింద నిచ్చుచున్నాఁడ:—

౧. రోమకాక్షరములవలె స్వరవర్ణములను, వ్యంజనవర్ణములను విడివిడిగా నొకదానిప్రక్క నొకటిగా వ్రాయుపద్ధతి లేకపోవుట.

౨. ఒత్తులనెడి ప్రత్యేకచిహ్నములను హల్లులతోఁ గలిపి సంయుక్తాక్షరములని వ్రాయుట.

౩. సంయుక్తాక్షరము లుచ్చారణానుసారము గాక యక్రమపద్ధతిని వ్రాయఁబడుట.

౪. వర్ణమాలయం దధికసంఖ్యాకము లగు నక్షరము లుండుట.

౫. ఆంగ్లేయాద్యన్యభాషావర్ణమాలలయందలి యపూర్వవర్ణములు గొన్ని యిందు లేకపోవుట.

౬. ఇతరస్వరముల రూపాంతరములను వ్యంజనాక్షరములతోఁ గలిపి వ్రాయునపుడు సైతము అకారరూపాంతరమగు తలకట్టు చేర్చి వ్రాయఁబడుట.

౭. సవర్ణములగు వ్యంజనాక్షరముల యాకారము లొక్కపోలికగా నుండకపోవుట.

౮. ముద్రాక్షరమంజూష (Type Case) యందలి యక్షరములు దాదాపు ౯౦౦ కు పైననే యుండుట వలన ముద్రాక్షరసంయోజకుల (Compositors) కు మిక్కిలి శ్రమము గల్గుట.

౯. ముద్రాక్షరలిఖనయంత్రము (Typewriter) లినోటైపు(Linotype), మొనోటైపు (Monotype) మున్నగు యంత్రములను నిర్మించుట కనుకూలింపకపోవుట.

ఈకారణముల నిఁక యథాక్రమముగా విమర్శించి చూతము.

మనభాషయందు స్వరవర్ణములు వ్యంజనవర్ణములతోఁ గలియునప్పుడును, వ్యంజనవర్ణములు వ్యంజనవర్ణములతోఁ గలియునప్పుడును, వాటికిఁ గల రూపాంతరములను వ్యంజనవర్ణములతోఁ గలిపివ్రాయుట యొకపద్ధతియైయున్నది. ఇట్లు కలిపివ్రాయుట మన తెలుఁగుభాషయందుమాత్రమే గాక మనదేశమునందుఁ గల యన్నిభాషలలోను నాచారమైయున్నది. మనపూర్వు లొకవేళ వెఱ్ఱిలోఁబడి యిట్టిపద్ధతిని దెచ్చిపెట్టి యుండవచ్చునని మనమనుకొనిన ననుకొనవచ్చును గాని, దేశమందలి యన్నిభాషలవారికిని ఇట్టివెఱ్ఱి పట్టినదని చెప్పుటకు వీలుపడదుగదా? కావున, నిట్లు కలిపి వ్రాయుట కేదేని యొక ప్రధానకారణ ముండవలయును. దాని నారయుదము.

మనభాషయం దక్షరమనునది ఆంగ్లేయుల *సిల్లబిలుకు (Syllable) సరిపోవుచున్న దని చెప్పవలసి యున్నది. ఎట్లనిన:— ఉదాహరణముగాఁ బెద్దబాలశిక్షయందలి కొన్నిపదములను దీసికొని పరీక్షించి చూతము. రెండక్షరముల పేళ్లక్రింద అక్క, కీర్తి, గుడి, భ్రమ, పెండ్లి, వృద్ధి ఇత్యాదులు వ్రాయఁబడియున్నవి. మూఁడక్షరముల పేళ్ళక్రింద అన్నము, ఆకులు, ఒబ్బట్లు, ఓర్వరి, చంద్రుఁడు, గొంగడి, ఘృతము - అను నిత్యాదులును, నాల్గక్షరముల పేళ్ళక్రింద అగసాలి, ఉదరము, ఏకాంతము, ఒడ్డాణము, జున్నుపాలు, పిన్నతల్లి, చుక్క

* సిల్లబిలు అను నాంగ్లశబ్దమునకు సరియైన తెలుఁగుపదము గానరానందున నిందంతటను సిల్లబిలు అనియే వాడియున్నాఁడను.

బొట్టు, సిద్ధాంతము-ఇత్యాదులును వ్రాయఁబడియున్నవి. అక్క- అను రెండక్షరములపదమున అ అనున దొకయక్షరముగను, క్క- అనున దొకయక్షరముగను దీసికొనినట్టులు తెలియుచున్నది. అట్లుగాక, ఆంగ్లేయుల పద్ధతిచొప్పున అ+క్+క్+అ అని అచ్చులను హల్లులను విడివిడిగా వ్రాసినచో నాల్గక్షరములపద మనవలసివచ్చును. అన్నము-అను మూఁడక్షరములపదమున అ-అనున దొక యక్షరముగను, న్న-అనున దొకయక్షరముగను, ము - అనున దొక యక్షరముగను గ్రహింపఁబడియున్నట్టుల తెలియుచున్నది. అట్లుగాక, అ+న్+న్+అ+మ్+ఉ - అని వ్రాసినచో ఆఱక్షరముల పదమగును. ఇటులనే అగసాలి యను నాల్గక్షరములపదము ఏడక్షరముల పదముగను, భ్రమ—యను రెండక్షరములపద మైదక్షరములపదముగను, పెండ్లి యనునది ఆఱక్షరములపదముగను, ఒబ్బట్లు ఏడక్షరములపదముగను, జున్నుపాలు - తొమ్మిదక్షరముల పదముగను, చుక్కబొట్టు పదియక్షరముల పదమగను బరిగణిల్లును. ఇట్లచ్చులును హల్లులును విడివిడిగా వ్రాయఁబడక, అచ్చులరూపాంతరములును, ఒత్తులును గలిపి వ్రాయఁబడియుండుట నాలోచింపఁగాఁ బ్రతి సిల్లబిలును ఒక ప్రత్యేకాక్షరముగాఁ బరిగణింపఁబడినట్టులును, వర్ణములసంఖ్య పెరిగిపోక సంగ్రహించి వ్రాయుట కనుకూలముగా నుండునట్టు లీసంయుక్తాక్షర లేఖనపద్ధతి ప్రవేశపెట్టఁబడి యుండునట్టులును దెలియవచ్చుచున్నది.

బాలశిక్షయందలి పదము లొక ప్రమాణములా యనిన, నానార్థరత్నమాల యను సంస్కృతనిఘంటువునుండి కొన్ని పదములను దీసి పరీక్షించి చూతము.

"గం గీతే గాతు గాథాయాం గోగంధర్వ గణేశయోః" అను నీయేకాక్షరకాండశ్లోకమునందు గ - గా - గో - అను శబ్దములలో నొక్కొక్కటియు నొక ప్రత్యేకాక్షరముగా గ్రహింపఁబడినట్టులు తెలియుచున్నది.

"వీణా తటిచ్ఛ ఘోణాతు నాసికా రథకర్ణికా" అను నీశ్లోకమున వీణాఘోణాశబ్దములు ద్వ్యక్షరయుత పదములుగాఁ బఠింపఁబడియున్నవి.

"పినాకోఽస్త్రీ పాంసువర్షే త్రిశూలే శివధన్వని,
ప్రతీక స్స్యాదవయవే ప్రతికూలే త్వ[illegible] త్రిషు.
వల్మీకోఽస్త్రీ రోగభేదే హ్యనీకోఽస్త్రీరణే బలే."

అను నీశ్లోకమున పినాక-ప్రతీక-వల్మీక-అనీక- శబ్దములు త్ర్యక్షరయుతపదములుగాఁ బఠింపఁబడి యున్నవి.

"క్రియాసమభిహార స స్యాత్ పౌనఃపున్య భృశార్థయోః." అను నీశ్లోకమున 'క్రియాసమభిహారః' అను శబ్దము సప్తాక్షరపదముక్రిందఁ బఠింపఁబడియున్నది. పైఁగనిన శబ్దములయందలి యక్షరములనుగమనించి చూచితిమేని, ప్రతిసిల్లబిలు నొక ప్రత్యేకాక్షరముగా గ్రహింపఁబడి యున్నట్టులు వ్యక్తము గాఁగలదు. 'క్రియాసమభిహారః' అను పదమును ఆంగ్లభాషాలేఖన పద్ధతి ననుసరించి క్+ర్+ఇ+య్+ఆ+స్+అ+మ్+అ+భ్+ఇ+హ్+ఆ+ర్+అ+ః - KRIYASAMABHIHARAH అని వ్రాయుదుమేని పదునాఱక్షరముల శబ్దమని చెప్పవలసి యుండును. శబ్దముగూడ వ్రాఁతయందుఁజాలదీర్ఘముగాఁ గన్పట్టును.

ఇదియుఁ బ్రమాణము గాదనిన, శ్రీమద్వాల్మీకి మహర్షి వదనవినిర్గతమగు

"మా నిషాద ప్రతిష్ఠాం త్వ
మగమ శ్శాశ్వతీస్సమాః,
యత్క్రౌంచమిథునా దేక
మవధీః కామమోహితమ్."

అనుశ్లోకమును దీసికొందము. ఇయ్యది అనుష్టుప్ శ్లోకము. ఇందు ప్రతిపాదమునకును ఎనిమిదియక్షరముల చొప్పున ముప్పదిరెండక్షరము లున్నయవి. ఇందులకుఁ బ్రమాణముగా నామహర్షి యే

"పాదబద్ధోఽక్షరసమ
స్తంత్రీలయసమన్వితః,
శోకార్తస్య ప్రవృత్తో మే
శ్లోకో భవతు నాన్యథా."

అని వచించియున్నాఁడు. ఈశ్లోకమునకు గోవిందరాజ వ్యాఖ్యయందు "పాదబద్ధః చతుర్భిః పాదైర్యుక్తః,

అక్షరసమః ప్రతిపాదం సమాక్షరః” అనియు, తనిశ్లోకీ వ్యాఖ్యయందు “అక్షరైః ప్రతిపాద మష్టభి రక్షరైః సమః. శేష వర్ణాధిక్యాదిదోష రాహిత్యం వ్యంజితం” అనియును వ్యాఖ్యానము చేయఁబడి యున్నది. దీనినిఁబట్టి చూచినచోఁ బైఁగనిన “మానిషాద” యను శ్లోకమునందలి

“మా-ని-షా-ద-ప్ర-తి-ష్ఠాం-త్వ
మ-గ-మ-శ్శా-శ్వ-తీ-స్స-మాః,
య-త్క్రౌం-చ-మి-థు-నా-దే-క-
మ-వ-ధీః-కా-మ-మో-హి-త-మ్.”

అను ప్రతిసిల్లబిలు నొక ప్రత్యేకాక్షరముగా గ్రహింపఁబడి యున్నట్టులు స్పష్టమగుచున్నది. దీనినే ఆంగ్లేయుల పద్ధతిచొప్పున అచ్చులను హల్లులను విడివిడిగా నొకటి ప్రక్కన నొకటిగా వ్రాసినచో అఱువదినాల్గక్షరములును, గొన్నిసమయముల నింక నధికము నగును. పైశ్లోకమునే రోమకాక్షరములతో నీక్రింద వ్రాసి చూపెట్టెదను:——

“Ma nishada pratishtham tva
Magama ssavatissamah,
Yatkrounchamidhunadeka
Mavadhih kamamohitam.”

ఈపద్ధతిని వ్రాసినచో “ప్రతిపాదం సమాక్షరః” “ప్రతిపాదం అష్టభిరక్షరైః సమః” అను నియమమునకు వ్యతిరేకముగ 23, 20, 22, 19 అక్షరములగును; అనఁగా పాదమున కిన్నియక్షరములని నిర్ధారణచేసి చెప్పుటకు సాధ్యము గాకుండును. అప్పుడు వర్ణాధిక్యాదిదోషములు తప్పకకల్గును. కాని, ముప్పదిరెండక్షరములకు మారుగా “అనుష్టుప్‌శ్లోకమునకు ముప్పదిరెండు సిల్లబిల్లు అని చెప్పికొనిన సరిపోదా? అప్పుడు ప్రతిపాదమునకు నెనిమిదిసిల్లబిల్లుండునని నిష్కర్షగాఁ జెప్పుటకు వీలుగనుండునుగదా?” అనిన, ఆపద్ధతిని వ్రాయుటగాని చదువుటగాని చాలకష్టము. హల్వర్ణముతోఁగూడిన ప్రతిసిల్లబిలుకును అధమపక్షము రెండక్షరము లుండితీరవలయును. అట్టులొక యనుష్టుప్‌శ్లోకమును వ్రాయుట కెంత లేదన్నను అఱువదినాల్గక్షరములు వ్రాసి తీరవలయును. అనఁగా రెండనుష్టుప్ శ్లోకములకు సరిపోవునన్ని యక్షరము లొక్క యనుష్టుప్ శ్లోకమునకు వ్రాయవలసియుండును. వ్రాయువానికిని జదువువానికిని తప్పక విసుగుపుట్టును. పైనిఁ దెలుఁగక్షరములతోడను, రోమకాక్షరములతోడను ముద్రింపఁబడిన “మా నిషాద” యనుశ్లోకమును జూచిన, చదువుటకును వ్రాయుటకును అనుకూలమగుపద్ధతి యేది యనుట తెల్లమగును. త్రిలింగభాషాక్షరముద్రితశ్లోకమునకన్నను, రోమకాక్షరముద్రితశ్లోక మెంత పొడవుగాఁ బెరిగిపోయినదో చూడనగును. ఇవన్నియుఁ బర్యాలోచించి చూడఁగా, అచ్చులును హల్లులును విడివిడిగా ప్రక్కనప్రక్కన నుండునట్టులు వ్రాయుపద్ధతి మన భాషాస్వభావమున కెంతయు విరుద్ధముగా నున్నదనియే చెప్పవలసియున్నది. మఱియు, నీరోమకాక్షరపద్ధతి మన తెలుఁగు ఛందశ్శాస్త్రమునకును విరుద్ధముగా నున్నది. ఉదాహరణము:

మహాస్రగ్ధరావృత్తము

“అని దిగ్వేదండశుండా-యతపృథుల భుజో-దగ్ర దంభోళి కేలన్, గొని రోధోమండలిన్ మి-న్గొనుకులుగా - నుప్పొంగి యుప్పొంగి యుప్పొంగి?, ఘనశక్తిన్ ద్రిప్పఁ గొంపెన్-గడగడవడఁకం గల్పవిభ్రాంతివేళా, జనితోన్మగ్నోగ్రకాల స్మరహరు క్రియనాస్థాని దిగ్గంతమ లేవన్.”

అను నీపద్యమునఁ బ్రతిపాదమందును స-త-త-న స-ర-ర-గ- అనుగణము లున్నందునఁ బ్రతిపాదమునకును ఇరువదిరెండక్షరము లుండితీరవలయునన్న నియమ మేర్పడియున్నది. ప్రతిపాదమునందును 9-వ, 16 వ యక్షరములు యతిస్థానములని చెప్పఁబడి యున్నది. ఈ యతుల నించుక గమనింతము.

ఈపద్యమందలి చతుర్థపాదాద్యక్షరము జ-కారము. దీనికిఁ దొమ్మిదవదియగు స్మ-అనునక్షరమును, పదునాఱవదియగు స్థా-యనునక్షరమును యత్యక్షరములుగా వాడఁబడియున్నవి. దీనినే సంయుక్తాక్షరయతి యందురు. ఇందుఁ బాదాద్యక్షరమగు జ-కును, స్మ-అను సంయుక్తాక్షరమునందలి స-వర్ణమునకును, స్థా-యను సంయు

యుక్తాక్షరమునందలి స-వర్ణమునకును సాజాత్యము స్వీకరించి యతి సమర్థింపఁబడియున్నది. ఈపద్యమును రోమకాక్షరపద్ధతిని వ్రాసినచో నీఛందోనిబంధనలకుఁ దప్పక భంగము గల్గును. ఉదాహరణముగా నీపద్యమందలి వాల్గవపాదమును రోమకాక్షరములతో నీక్రింద వ్రాసి చూపెదను:—

Janitamarshograkala - smaraharukriya nasthani digganchu levan.

(a) Ja ni ta mar sho gra ka la-sma ra ha ru kri ya na-stha ni dig gan chu le van.

(b) Ja ni ta mar sho gra ka las-ma ra ha ru kri ya nas-tha ni dig gan chu le van.

ఈపద్యపాదమును సిల్లబిల్లుగా విడఁదీసి చూపియున్నాను. అందు a లోఁ జూపినవిధముగా విడఁదీసినచో 'a'-అనుసిల్లబిలుకును, **sma**-అనుసిల్లబిలుకును, **stha**-అనుసిల్లబిలుకును యతి సరిపోవుచున్నదని తలంపవచ్చునుగాని, 'b' లోఁ జూపినట్లుల సిల్లబిళ్లు విడఁదీసినచో **ja**-కును, **ma**-అను సిల్లబిలుకును, **tha**-అనుసిల్లబిలుకును యతి కుదరకపోవును. కాని, యిదియంత యసాధ్యమైన పనిగాదు; సిల్లబిళ్లను క్రమముగా విడఁదీసికొనిన సరిపోదా? దీని కింతయేల యందురా? సిల్లబిల్లీ విధమున విడఁదీయవలయునని నిర్ధారణచేయుటయే చాల కష్టమైయుండును. ఎవరికిఁ దోఁచినట్టుల వారు సిల్లబిళ్లను విడఁదీయుదురు. అప్పుడు ఛందశ్శాస్త్రసిద్ధాంతములఁ దెలిసికొనుటకు సాధ్యము గాక పోవును. పాదమున కిన్నియక్షరములని నియమ మేర్పఱచుటకు వీలుగాకుండును. ఇట్లెన్నియోచిక్కు లుండఁగా, నీరోమకాక్షరపద్ధతిని వ్రాయుటలోఁ గల మఱొక్క పెద్ద చిక్కును జూడుఁడు. ఉదాహరణముగా **Factor** అను ఇంగ్లీషుపదమును దీసికొందము. దీనిచివరగల **or** -అనునక్షరముల నించుక స్థలము వదలి **Fact or**-అని వ్రాసినఁగాని ముద్రించినఁగాని అప్పుడు **Factor**-అని యేకపదముగాఁ జదువుటకుమారు, **Fact or**-అని రెండుపదములుగాఁ జదువవలసివచ్చును. ఈశబ్దమునే మనసంయుక్తాక్షరపద్ధతిని ఫేక్టర్-అని వ్రాసినచో నొకవేళ క్ట-కును, ర్-కును మధ్య నించుకస్థలము వదలిపెట్టి ఫేక్ట ర్-అని యిట్లుండినను, ఫేక్టర్-అనియే చదువుదురుగాని వేఱు విధముగాఁ జదువుటకు వీలుపడదు. ఫేక్ట్ ఆర్-అను నీ రెండుపదములకును మధ్య స్థలము వదలిపెట్టఁబడకపోయినను, ఫేక్ట్ ఆర్-అని రెండు ప్రత్యేకపదములుగాఁ జదువవలయునేకాని, ఫేక్టర్-అని యేకపదముగాఁ జదువుటకు సాధ్యము గాదు. దీనినిబట్టి యాలోచింపఁగా మనసంయుక్తాక్షరపద్ధతియే చాల మేలయినదని తోఁపక పోదు.

ఈరోమకాక్షరపద్ధతిని మనభాషాపదముల వ్రాసినను నీచిక్కులు గల్గుచున్నవి. చూడుఁడు:—

సంస్మరణము-అనుపదమును రోమకాక్షరములతో వ్రాసిన **Samsmaranamu**-అని యగునుగదా? దీనిని సిల్లబిల్లుగా విడఁదీసినచో **Sam sma ra na mu**-అని విడఁదీయవలయును. కొందఱు **Sams ma ra na mu**-అనియును సిల్లబిళ్లు విడఁదీయవచ్చును. అప్పుడు శబ్దస్వరూప మిట్టిదని యెఱుంగుటయే చాల కష్టమగును. **Sam-smaranamu** (సం-స్మరణము)- అని చదువవలయునా? లేక **Sams-maranamu** (సంస్‌మరణము) అని చదువవలయునా? అనుసందియము గల్గును. దీనినే మన సంయుక్తాక్షరములతో సంస్మరణము అని యిట్లు వ్రాసినచో నప్పుడు పైని మొదట విడఁదీసినసిల్లబిలువలె సంస్మరణము అనియే చదువుదురు. దానిని రెండవవిధమున విడఁదీసిన సిల్లబిలువలె తెలుసుకొనుగా విడఁదీసి చదువుటకుఁగాని, వ్రాయుటకుఁ గాని వీలుండదు. ఒకవేళ వ్రాయునప్పుడుగాని, ముద్రించునప్పుడుగాని యీశబ్దము సంస్మరణము అని యీతీరున స్మ-కును, ర-కును నడుమ నించుక స్థలము వదలిపెట్టఁబడి యున్నదనుకొందము. అప్పుడును నీశబ్దముచ్చారణమునందుఁగాని స్వరూపమునందుఁగాని విరూపముఁ జెందదు. ఒకవేళ యెవ్వరేని యెఱుంగక తప్పుగా నీశబ్దమును జదివినను, సంస్మరణము అని యగునేగాని, పైరోమకాక్షరములందుండునట్లు సంస్‌మరణము మాత్రము గాఁజాలదు. చూడుఁడు, మన సంయుక్తాక్షరపద్ధతియందలివిశేషము! పై శబ్దమందలి స వర్ణము ్మ వత్తుతోఁగూడి యొక ప్రత్యే

కాక్షరముగా నుండుటవలన, దానిని తెలుఁగుమాటఁగాఁ జేసి చదువుటకు సాధ్యము గాకున్నది. స్మ అనియే యెల్లరు నాయక్షరమును (సిల్లబిలును) చదువుదురు. తన్మూలమున నాశబ్దోచ్చారణము చెడకుండ రక్షింపఁబడు చున్నది. ఇట్టి యొక ప్రధానమగుశక్తిగల మన సంయుక్తాక్షరపద్ధతి శ్రేష్ఠమో, రోమకాక్షరపద్ధతి శ్రేష్ఠమో చదువరులే యూహింతురుగాక! మఱి కొన్ని యుదాహరణముల నిచ్చుచున్నాఁడను.—

సంస్పర్శము, సంస్థానము అను శబ్దములను దీసి కొందము. ఈశబ్దములయందలి స్ప యను నక్షరమును, స్థా అను నక్షరమును సంయుక్తాక్షరముగా నుండకపోయినచో, సంస్-పర్శము Sams parsamu, సంస్-థానము Sams thanamu అని కొందఱుచ్చరింతురు. అప్పుడు శబ్దములు విరూపములఁ జెందుచున్నవిగదా? స్పర్శము, స్థానము అని యుచ్చరించిన నేగదా యాశబ్దముల స్వరూపము స్పష్టముగాఁ దెలియును? ఇట్టి పట్టుల నెట్టిసందేహమునకును నెడమీయక పామరుఁడు సైతము విస్పష్టముగాఁ జదువుకొనుట కుపకరించున వీసంయుక్తాక్షరములే యనవలయును. ఈక్రింద నుదాహరింపఁబడిన శ్లోకమును జూడుఁడు:—

"వర్ణాః పృథ్వ్యాపురస్త్మాభృద్వ్యానౌషధిమృగాదిభిః,
నృబ్రహ్మక్షత్రవిట్చూద్రైః స్వాంగోపాంగై రిహోదిత [తాః."

ఈశ్లోకమునందలిసమాసఘటితపదములక్రింద గీట్లు గీచియున్నాఁడను. ఈసమాసములందలిశబ్దములు సంయుక్తాక్షరములతో వ్రాయఁబడకపోయినచోఁ జదువునప్పు డుచ్చారణములో ననేకదోషము లేర్పడును. "పృథ్వీపురస్త్మాభృద్వ్యానౌషధిమృగాదిభిః" అను నీ సమాసమును దప్పుగాఁ జదువుట యటులుండ, నీ "నృబ్రహ్మక్షత్రవిట్చూద్రైః" అను సమస్తపదమును జదువునప్పు డుచ్చారణమునందు దప్పక చిక్కు గల్గును. ఎట్లనిన: ఈపదము "Nribrahmakshatravitchudraih" అని యిట్టుల రోమకాక్షరములతోఁగాని, లేక యట్టిపద్ధతిని గల్పింపఁబడిన వేఱొక్కలిపితోఁ గాని వ్రాయఁబడి యుండునేని, Nrib-rahmak-shat-ravit-chud-raih-(న్రిబ్-రహ్మక్-షత్-రవిట్-ఛూడ్-రైః)అని యిట్లు కొందఱు మహనీయులు చదువుదురు. అప్పుడు వారల నడ్డుపెట్టుటకుఁగాని, శబ్దోచ్చారణమునందలి లోపములను జెప్పి దిద్దుటకుఁగాని బ్రహ్మదేవునికైనను సాధ్యము గాకపోవును. ఈపదమే మనసంయుక్తాక్షరపద్ధతిని వ్రాయఁబడి యుండునేని, చదివెడివాఁ డెంతమూఢుఁ డైనను బ్ర-అనుసంయుక్తాక్షరమును, హ్మ-యనుసంయుక్తాక్షరమును, త్ర-అనుసంయుక్తాక్షరమును, ట్చూ-అనుసంయుక్తాక్షరమును, ద్రైః-అనుసంయుక్తాక్షరమును నుండుటవలన, నృ-అనునక్షరము నుచ్చరించినవెంటనే బ్ర-అనుసంయుక్తాక్షరమును, అనంతరము హ్మ-అనుసంయుక్తాక్షరమును, అట్టులే యాపైనిఁగల యితరసంయుక్తాక్షరములను విస్పష్టముగా నుచ్చరించి తీరవలయును. అట్లుచ్చరించుచుండఁగా, వాచకుని కాశబ్దము లర్థముకాకపోయినను, వినువానికైనను నృ బ్రహ్మ-అని స్పష్టముగా వినఁబడి, సమాసమునందలిశబ్దము లియవి యని చక్కఁగా బోధపడఁగలదు. ఇట్లే యితరశబ్దములు నని యెఱుంగవలయును. ఇట్టిసంయుక్తాక్షరలేఖనమునకు ఒత్తులు-అనఁగా హల్లులరూపాంతరములును, అచ్చులరూపాంతరములును నెంతయు నావశ్యకము లైయున్నవి. అవి పోయినచో, సంయుక్తాక్షరములను బ్రత్యేకా[...]లుగాఁ బ్రదర్శించుటకు సాధ్యము గాకపోవును. [...] విషయమును గమనింపుఁడు:—

" తదాకర్ణ్య　　నీహారకరకిరణనికరస[...]
బోధో మాగధోఽగాధరుధిరచిరక్షత[...]
వాక్యమివ నిష్పిన్వాన స్తన్వాన[...]
శస్తైస్తా మాహ్వాయత్." [...]

ఇట్టిదీర్ఘములగు సమాసములను జదువ[...]
టకుఁగాని ప్రతిసిల్లబిలు నొక ప్ర[...]
ననే సులభముగా నుండును. ఈ[...]
లనుసరించిన సంయుక్తాక్షరపద్ధ[...]
పద్ధతిని అచ్చులను హల్లులను
ప్రక్కన వ్రాయఁబూనినఁ [...]
బడినదానిని జదువుటకుఁ దల[...]

యౌర్వాంతయును మాయమై నిశ్చయముగా తలనొప్పి పుట్టును. ఇట్టి యుదాహరణము లెన్నియేని నీయ వచ్చును. విస్తరభీతిచే నింతటితో మానుచున్నాఁడను.

పైనిఁ జెప్పినవిషయము లన్నియును జక్కఁగా విమర్శించి చూచినచో, మనపూర్వులు దీర్ఘముగా నాలోచన సల్పి, మనభాషాస్వభావము (Genius of the Language)న కనుకూలముగా నుండునట్టులును, లేఖనమునందుఁగాని, పఠనమునందుఁగాని కష్టము గల్గకుండునట్టులును నుండవలయునని తలంచియే యిట్టి సంయుక్తాక్షరపద్ధతిని మన తెలుఁగులిపి కేర్పఱచి యున్నారనుట తెల్లము గాకపోదు. ఎన్నివిధముల నాలోచించి చూచినను నీరోమకాక్షరపద్ధతి మనదేశభాషల కెంతమాత్రమును బనికిరాదనియే చెప్పవలసియున్నది. విషయ మిట్టులుండ “ మనపూర్వు లేర్పఱచిన లిపులు చాల చిక్కులను గల్పించుచున్నవి ; చాల యనాగరికముగా నున్నది ; సర్వవిధముల మనకన్నను నాగరకతగల యాంగ్లేయుల పద్ధతిని మన మేల యనుసరింపరాదు ” అని యిట్లు కొందఱు చెప్పుచుండుట మిక్కిలి హాస్యాస్పదముగా నున్నది. పాశ్చాత్యవిద్వాంసు లెందఱో మనలిపుల కని ప్రాశస్త్యమును గొనియాడియున్నారు. చూడుఁడు గానలు (A. A. Macdonnell, M. A., Ph. D.) మన్నాఁడో :—

This complete alphahet, which was
' worked out by learned Brahmins
'c principles, must have existed
C. according to the strong argu'
ced by Professor Buhler. It
esents all the sounds of the
uage, but is arranged on a
ntific method, the simple
l long) coming first. Then
nd lastly the consonants
according to the organs
ch they are pronounced.
i the other hand, 2,500
a scientific age, still
which is not only inadequate to represent all the sounds of our languages, but even preserves the random order in which vowels and consonants are jumbled up. ....
From the southern variety of the Brahmi-writing are descended five types of scripts, all in use south of the Vindhya range. Among them are the characters employed in the Canarese and the Telugu Country."

దీనినిఁబట్టి చూడఁగా ఐరోపాఖండము నందలి యన్నిలిపులకన్నను మన దేశపులిపులే శ్రేష్ఠతమములని తేలుచుండలేదా? ఇట్లు విదేశపు పండితులు సైతము మన దేశపులిపులఁ బ్రశంసించుచున్నను, మనము మాత్రము మన లిపులయందలి విశేషము తెలుఁగఁ జాలక, మన లిపులు చాల యనాగరికముగా నున్నవని చెప్పుచుండుట మన యనాగరికతనే వెలిపుచ్చుచున్నది. ఇట్లుపాశ్చాత్య పండితులు మనలిపులపై నొసంగియుండు నభిప్రాయము లన్నియు నిచ్చట వ్రాయఁబూనినచోఁ బ్రకృత ముద్దేశించినవిషయమును విడువకుండు సాధ్యము గాకపోవును గాన నింతటితో దీనిని మానుచున్నాఁడను.

మొదటి రెండుకారణములను విమర్శించి చూచితిమి. స్వరవర్ణముల రూపాంతరములను వ్యంజనవర్ణములతోఁ గలిపి వ్రాయుపద్ధతియును, సంయుక్తాక్షరలేఖనపద్ధతియును దీసివేయుటకు వీలుపడదని తేలినది.

ఇఁక మూఁడవకారణమును విచారింతము.

సంయుక్తాక్షరము లుచ్చారణానుసారము గాక యక్రమపద్ధతిని వ్రాయఁబడుట తెలుఁగులిపియందొక గొప్పలోప మనియు, అట్టి లోపము నాగరలిపియందు లేదనియుఁ గొందఱు తలంచుచున్నారు. అయ్యది కేవలము పొరపాటనక తప్పదు. అట్టి లోపము నాగరలిపి యందుఁగూడఁ గలదు చూడుఁడు:—

ప్రకృతి:—ఈశబ్దమునకు ప్ + ర్ + అ + క్ + ఋ + త్ + ఇ + ః అని గదా వర్ణక్రమము. లిపిని బరీక్షింపుఁడు. రేఫముపై నుండవలసిన యకార చిహ్నమును (తలకట్టుకు సమానమగు) అడ్డుగీటు పకార

మునకుఁ గలిపి తెలుఁగునందువలెనే ప్ర-అని వ్రాయఁబడి యున్నది. **ति:** (త్ + ఇ + ః) - అను నక్షరము నందు ఇ-కారచిహ్నము వ్యంజనాక్షరమగు త-కారమునకు ముందుఁ జేర్పఁబడియున్నది. **शुक्ल:, गङ्गा, राष्ट्र:, द्वादशी, श्रीमद्भगवद्गीता** - ఈశబ్దములందుఁ గ్రింద గీట్లు పెట్టిన క్లః, ఙ్గా, ష్ట్రః, ద్వా, శ్రీ, ద్భ, ద్గీ - అను సంయుక్తాక్షరములను జూడుఁడు. ఇందు నాగరముఁ గూడ తెలుఁగుపద్ధతినే యనుసరించియున్నది. ఇది యక్రమపద్ధతిగాక మఱేమగును? ఇట్టియుదాహరణము లెన్నియేని నిచ్చుచుండవచ్చును. విస్తరభీతిచే నింతటితో నదలెదను. కాని, **अध्ययन, च्यवन, पुस्तक, मूल्य** - అనునిత్యాదిశబ్దములు నాగరలిపియందుఁ గ్రమపద్ధతినే వ్రాయఁబడుచున్న వందురా? చెప్పెదను, వినుఁడు:

ఈశబ్దములే బెంగాలి లిపిలో వ్రాయఁబడినచో

অধ্যয়ন, চ্যবন, পুস্তক, মূল্য-

అని యగుచున్నదిగదా? వీనినే మన తెలుఁగులిపిలో వ్రాసినయెడల అధ్యయన, చ్యవన, పుస్తక, మూల్య-

అని యగుచున్నది. ఇందుఁ గ్రిందుగీట్లు గీచిన సంయుక్తాక్షరములను గమనింపుఁడు. నాగరీలిపియందు నీసంయుక్తాక్షరము లుచ్చారణానుసారముగా నుండినను, వంగభాషాలిపియందవి తెలుఁగునందువలె ఒత్తులుగా మార్పుఁ జెందియున్నవి. వంగభాషాలిపియందలి సంయుక్తాక్షరములను, తెలుఁగులిపియందలి సంయుక్తాక్షరములను నింపుగ గమనించి చూచితిమేని, తెలుఁగు య-వడి ం-వత్తులకును, బెంగాలి య-వడి ం-వత్తులకును గల పరస్పరసంబంధము తేటపడఁ గలదు. శ్రీఅచిన్త్య కుమారసేనగుప్త అనునామమును వంగలిపిలో వ్రాసినచో

শ্রীঅচিন্ত্যকুমার সেনগুপ্ত-

అని యగుచున్నది. ఇందలి శ్రీ, న్త్య, ప్త అనుసంయుక్తాక్షరములను జూడుఁడు. నాగరమునందలి రేఫరూపాంతరము బెంగాలిలో నెట్లు మారి తెలుఁగున క్రారావడిగా నేర్పడినదియు, అట్టులే య-వడియును, ం-వత్తును నేర్పడినదియుఁ దెలియఁగలదు. సే-అను బెంగాలి యక్షరమునందలి ఏకారచిహ్నమును, మన ప్రాచీనపు తెలుఁగుశాసనములందలి ఏకారచిహ్నము నొక్కటియ యను విషయము ప్రాచీనశాసనములను బరిశీలించిన వారికిఁ గ్రొత్త గాదు. ఇట్లు తెలుఁగక్షరములకుఁ బోలికగల యక్షరము లెన్నియో బెంగాలిలిపియందుఁ గలవు. పైయుదాహరణములవలన తెలుఁగు ఒత్తులకును, బెంగాలి యొత్తులకును సంబంధము గలదని తేలినది. ఇట్టులే కర్ణాటక-గ్రంథ-కేరళలిపులకును, తెలుఁగులిపికినిఁ బరస్పరసంబంధము గలదు. ఆలిపులయందును తెలుఁగులిపియందువలెనే యొత్తులను జేర్చి సంయుక్తాక్షరములు వ్రాయఁబడుచున్నవి. ఇవన్నియుఁ బరిశీలించి చూడఁగా, లిపిమాతయని తలంపబడు నాగరియందలి పోలికలు కొన్ని నాగరిలిపికి జ్యేష్ఠపుత్రికయగు బెంగాలియందును, బెంగాలియందలి పోలికలు కొన్ని దాని ముద్దుచెల్లెలగు తెలుఁగునందును, అట్టులే తెలుఁగునందలి పోలికలు కొన్ని కర్ణాటక కేరళాదిలిపుల యందును నేర్పడియున్నవని తెలియుచున్నది. ఒక తల్లి గర్భమున జనించిన యక్కసెల్లెండ్రకుఁ పోలికలు లేకుండ నుండకపోవుట యెందైనఁగలదా? కావున, నీ పద్ధతి కల్పితముగాక పుట్టుకతోడనే యన్నిటియందును నేర్పడినట్టుల తేటపడుచున్నది. విచారింపఁగా, కేవల మొక తెలుఁగులిపియందు దోషారోపణము చేయుట యేటిన్యాయము?

ఇఁక నాల్గవకారణము నారయుదము. మనవర్ణమాలయందధికసంఖ్యాక్షరము లున్నవని కొందఱాక్షేపించుచున్నారు. అది యాక్షేపమునకాధారము గానేరదు. మనవర్ణమాలయందున్నయక్షరము లున్నవని, నక్షరములు లేవనియే చెప్పవలెను. వర్ణసమామ్నాయమునందుఁ గల చుటయనఁగా భాషను త

యగును. అప్పుడు కుట్టు-గుట్టు అనుటకును, కరము-ఖరము-గరము అనుటకును, తిట్ట-దిట్ట అనుటకును, ఆట-ఆడ అనుటకును, మాట-మాడ అనుటకును, పోటి-బోటి అనుటకును, సరము-శరము అనుటకును, పాట-బాట అనుటకును, తనము-ఘనము అనుటకును, మతము-మదము అనుటకును, పలము-ఫలము-బలము అనుటకును, అర్థము-అర్థము అనుటకును భేదము తెలియకపోవును. ఏశబ్దము నెట్లుచ్చరింపవలయునో తెలియుట కష్టమగును. ప్రతి శబ్దమునకును జనువునప్పుడు, "అయ్యా! ఇ దెట్లుచ్చరింపవలయును?" అని యొకరి నడిగి యాశబ్దోచ్చారణమును (Pronunciation) దెలిసికొనునంతటి దుర్గతి మనభాషకును బట్టును. ఇట్టిమహాభాగ్యము ద్రవిడాంగ్లోర్ధ్వ (Tamil, English and Urdu) భాషా లిపులకుఁ గలదు. "ఋ, ౠ, ఌ, ౡ" యనుస్వరవర్ణములును, విసర్గానుస్వారములును తెలుఁగున వాడఁబడుట లేదనియు, 'ఛ' అను వ్యంజనాక్షరముగూడ వాడుకనుండి తొలఁగిపోవుచున్నదనియు, నీయక్షరముల నేల తెలుఁగువర్ణమాలయందుండి తొలఁగింపరాదనియు నిట్లు మఱికొందఱు వాదించుచున్నారు. ఇదియును పొరపాటనక తప్పినది కాదు. పైఁగనిన స్వరములతోఁ గూడిన సంస్కృతశబ్దములు తెలుఁగున వాడఁబడుచుండుటవలనను, సంస్కృత గ్రంథములు తెలుఁగులిపియందు ముద్రింపఁబడుట, ఆస్వరవర్ణము లీతెలుఁగువర్ణమాలయందుండుట ఆవశ్యకమైయున్నది. ఎవ్వరో కొందఱు తెలియక "గుడువు వ్యర్థం, గ్రంథం, రథం, వీథి" అని యిట్లు మాత్రాన ఛకారమునకుఁ బని లేదనియు, ఆమహోమతల్లి సేవనుండి తొలఁగింపవలయునని వాదించేయుట న్యాయ్యమగునా? ఛ-కారములు హేరాళముగా మన తెలుఁగు ప్రయోగింపఁబడియున్నవి. ఇదానీంతకు లెల్లరును నాయక్షరముగలపద ములున్నారు. కావున, నదియును లెనే యాంధ్రభాషాసేవ కావశ్య దానిని వర్ణమాలనుండి తొలఁగి ను? శబ్దములందలి వర్ణములను విస్పష్టముగా నుచ్చరింపకపోయినఁ జాల దోషమని మన ప్రాచీనశబ్దశాస్త్రజ్ఞులు శాసించియున్నారు. అట్టులుండుటంబట్టి యీతెలుఁగులిపిలోని యక్షరములసంఖ్యను తగ్గించుట కెంతమాత్రమును వీలుపడదు. అట్లక్షరముల సంఖ్యను తగ్గించుటకుఁ బూనుకొందుమేని, లిపిని సంస్కరించుటకుమాఱుగా దానినిఁ జెడిపినవారమే యగుదుము.

ఇఁక నైదవకారణమును విచారింతము.

ఆంగ్లేయాద్యన్యభాషావర్ణమాలలయందలి యపూర్వవర్ణములు గొన్ని తెలుఁగునందు లేకపోవుట యొక గొప్పలోప మనియుఁ, దెలుఁగువర్ణమాలయందలి యనవసరములగు నక్షరములను దొలఁగించి యాస్థానమున నాంగ్లేయాద్యన్యభాషలయందలి యపూర్వాక్షరములను ప్రవేశపెట్టవలయుననియు, నట్లొనరించినచో నాంగ్లేయాద్యన్యభాషాపదములను స్వరూపము చెడకుండ మనభాషలోనికి హేరాళముగాఁ జొప్పింపవచ్చుననియు, నప్పుడీతెలుఁగులిపి సకలభాషాలేఖనక్షమ మగుననియుఁ, దన్మూలమునఁ దెలుఁగుభాషకును, దెలుఁగులిపికిని మహోన్నతపదవి లభించుననియు నిట్లు కొందఱూహించుచున్నారు. ఈవిషయము నించుక విమర్శించి చూతము. భాషాభివృద్ధికి అన్యభాషాపదములను స్వీకరింపవలసినది యావశ్యకమే. ఆపనిని మనపూర్వకవులే యాచరించి మనకు మార్గదర్శకులైయున్నారు. కాని, అట్లన్యభాషాపదములను మన తెలుఁగునందుఁ బ్రయోగించునపుడాశబ్దములు తెలుఁగువర్ణమాలకు లొంగియుండునట్టులు జూడవలయును. అయ్యదియే యుత్తమమైనపద్ధతి. నేఁటికాలమునకుఁ గొన్ని యూర్ధ్వభాషా (Urdu) పదములును, గొన్ని యింగ్లీషుపదములును దెలుఁగునఁ గలిసినవి. ఇట్టులే ఫ్రెంచి, జెర్మని మున్నగు నితరభాషాపదములును నావశ్యకతనుబట్టి తెలుఁగునఁ గలియవచ్చును. ఇట్లన్యభాషాపదములు చేరెడికొలఁది నూతనాక్షరములను మనవర్ణమాలలోనికిఁ జేర్చుచుండవలసినదేనా? అట్లు చేయఁ దలపెట్టినచో దానికి మితి యెక్కడిది? వర్ణమాలకొక వ్యవస్థ లేకపోవును. ఈవఱకే తెలుఁగునఁ గలిసియుండెడి యాంగ్లేయాద్యన్యభాషాపదములు మన వర్ణమాలకు లొంగియుండునట్టులే మార్పుఁజెందియున్నవి.

అమార్పులు స్వభావతః నేర్పడినవేగాని ప్రయత్నపూర్వముగాఁ దెచ్చిపెట్టుకొనినవి కావు. చూడుఁడు.— **Road, Park, Rail, Mile, Mail, Factory, Doctor, Motor**-ఇత్యాదిశబ్దములు రోడ్డు, పార్కు, రైలు, మైలు, మెయిలు, ఫ్యాక్టరి, డాక్టరు మోటారు-అనియే యెల్లరచేతను బ్రయోగింపఁబడు చున్నవి. హలంతములగు నీ యాంగ్లశబ్దము లన్నియును దెలుఁగులోనికి వచ్చుసరికి అజంతములుగాఁ దమంతటనే మారి తెలుఁగురూపముఁ దాల్చినవి. ఇది స్వభావమనక తప్పదు. ఇఁక నాంగ్లేయభాష మన భాషాపదములను గైకొనినప్పు డేమిచేసినదో మాడవలసి యున్నది. శివః, వేదః, ధర్మః, బుద్ధః, శాస్త్రం-ఇత్యాది శబ్దములను (Siva, Veda, Dharma, Budha, Sastra.) సివా, వేడా, ఢర్మా, బుఢ్ఢా, సాస్ట్రి-అని యాంగ్లమునఁ బ్రయోగింపఁబడుచున్నవి. ఇవి యాంగ్ల వర్ణమాల ననుసరించి స్వాభావికముగా నేర్పడినమార్పు గాక మఱేమగును? మఱొక్కవిశేషమును జూడుఁడు.—Pith అనునాంగ్లశబ్దమును దెనుఁగునఁ బ్రయోగించిన పిత్తు అగుచున్నది. ఆంగ్లభాషాకోవిదులగు మనవారెవ్వరేని, "ఏదీ నాపిత్తు టర్చను" అని యిట్లు ప్రయోగించిన వినుట కెంత ఇంపుగా నుండునో యాలోచింపుఁడు. ఇట్లు కొన్ని యన్యభాషాపదములు మన భాషలోనికి వచ్చునప్పు డిట్టియశ్లీలముల కెడమీయఁ గలదు. మనభాషాశబ్దముల నాంగ్లేయులు వాడునప్పుడును గూడ నిట్టి యశ్లీలము లేర్పడుచున్నవి. చూడుఁడు.—శివ-శబ్దమును సివా-అనుట యటులుండ, వేదశబ్దమును వేడా-అనియును, బుద్ధ-శబ్దమును బుఢ్ఢ-అనియు నుచ్చరించునపుడు వినుట కెట్లు లుండునో యోచింపుఁడు. వేడా-అనునప్పు డెవ్వఁడేని మహారాష్ట్రుఁడు వినిన వెఱ్ఱివాఁ డనుకొనును. బుడ్డ-అనునది మనకుఁ దెలిసియే యున్నది. ఇట్టి యశ్లీలశబ్దములు రాకుండునట్టు లాంగ్లేయు లేల తమవర్ణమాలను సంస్కరించుకొనరాదు? మీఁదుమిక్కిలి మనవారిలోనే కొంద ఱాంగ్లభాషావిదులు, **"That is what our Veda says. This is Siva's temple, This is Budha,s statue."**

(వేడా, సివా, బుడ్డా) అనియి [illegible] పంతుల మైతిమని విఱ్ఱవీఁగు [illegible] మనయూళ్ల పేళ్లనుసైత మాంగ్లేయులు దమవర్ణమాలకు లొంగునట్టులు మార్చివైచెదరు. చూడుఁడు.—విశాఖపట్టణము=**Vizag,** మథురా=**Muttra,** తిరువల్లికేణి=**Triplicane** అనియి ట్లర్థసంతములగు పేళ్లనుసైతము తమయిచ్చ వచ్చినట్టు లాంగ్లేయులు మార్చుకొనిరి. ఈశబ్దములే చాల రమ్యముగా నున్నవని తలంచి మనవారును గొందఱు, "Well Mr. Sastry, I am going to Vizag" అని యిట్లు "సాస్ట్రి", "వైజాగ్" అని యుచ్చరించుచు నాగరికాగ్రేసరు లైనట్టులు మురిసిపోయెదరేగాని, యాంగ్లభాషావర్ణమాలను సంస్కరించుటకుఁగాని, సంస్కరింపుఁడని యాంగ్లేయులఁ గోరుటకుఁగాని యేల తలపెట్టరో తెలియకున్నది. లోపభూయిష్ఠమగు నాంగ్ల వర్ణమాలయం దేవోకొన్ని నూతనధ్వను లున్నంతమాత్రమున నది మనవర్ణమాలకన్న శ్రేష్ఠమగునా? ఆ నూతనధ్వనులను దెలియఁజేసెడివర్ణములు గొన్ని లేనంతమాత్రమున సర్వలక్షణయుక్తమగు మన తెలుఁగువర్ణమాల కొక లోపము వాటిల్లునా? ఆంగ్లవర్ణమాలలోమాత్రము మాధ్వనులకుఁ బ్రత్యేకచిహ్నములు గలవా? **Man, Mat, tail, Oil** ఇత్యాదిస్వరములను వ్రాయుటకుఁ దగిన ప్రత్యేక స్వరవర్ణము లందున్నవా? ఆంగ్లభాషకు వలసిన వ్యంజనాక్షరములు లేనందుననే రెండు రెండు ములను జేర్చి, **ch**=చ అనియు, **sh**=ష అనియు త, ద అనియు నిట్లు లెన్నియో ధ్వనులను వ్రా గష్టపడెదరు. ఆవర్ణమాలయందలి లోపమ బూనిన నది యొక చిన్న గ్రంథమగును వదలెదను. మనభాషలోఁ దగినశబ్దము డాంగ్లేయాద్యన్యభాషాపదములను స్వీక మగునుగాని, అనవసరముగా "పిత్తు ములను దెనుఁగునఁ బ్రయోగించుట పని యేనాఁటికిని గానేరదు. అట్టి భాషాపదములను మన వ్యాకర మాలకును లొంగి యుండునట్టు ప్రత్యయములను జేర్చి తెనుఁ

భాషనువృద్ధిపఱచుట యనునుగాని, తలఁచినపుడెల్ల నొక క్రొత్తయక్షరమును మనవర్ణమాలలోనికిఁ జేర్చుచుండుట కానేరదు. కావున, తెలుఁగువర్ణసమామ్నాయమునఁ గ్రొత్తయక్షరములను జేర్పకయే యన్యభాషాశబ్దప్రయోగములవలన వలసెననియమములను గొన్నిఁటి నేర్పఱచుకొని వాటిని మనము పాటించుచుండుటయే యుత్తమ మార్గము.

ఇఁక నాలవకారణమును విచారింతము.

ఇతరస్వరవర్ణములరూపాంతరములు వ్యంజనవర్ణములతోఁ గలియునప్పుడు సైతము అకారచిహ్నమను తలకట్టు చేర్చి వ్రాయఁబడుట తెలుఁగులిపియం దొక లోపమని తలంపఁబడుచున్నది. ఇది తెలుఁగునఁ బ్రత్యేకముగాఁ దెచ్చిపెట్టికొనినది కాదు. ఇదియును వంశపారంపర్యముగా వచ్చిన యాచారమే. చూడుఁడు.—

कृ, कॄ, कु, चु. डु, पु – కృ, కౄ, కు, చు, డు, పు –

నాగరిలిపియందును ఋ-కార-ౠ-కార-ఉకారరూపాంతరములు వ్యంజనవర్ణములతోఁ జేరునప్పుడు తలకట్టును (అకారచిహ్నమగు) అడ్డుగీటుంచఁబడుచునే యున్నది. నాగరియందలి యడ్డుగీట్లును, తెలుఁగునందలి తలకట్లును నొక్కటియే యనుట లిపితత్త్వశాస్త్రజ్ఞు (Paleo- graphists) లెఱింగినవిషయమేగాన, విశేషించి యిట వ్రాయుట యనవసరము. ఇట్టులే వంగ-కర్ణాటక-గ్రంథ-ఆది లిపులయందును వ్రాయఁబడుచున్నది. తలకట్టు చిహ్నమైనను, ఇతరస్వరముల రూపాంతరములు వర్ణములతోఁ జేరునప్పుడది లేనట్టు భావింపఁ అన్ని లిపులయందు నాచారమైయున్నది. ఈ మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ వేపము వేంకటరాయశాస్త్రులు వ్యాకరణమునందు స్థిరపఱచియున్నారు. వ్రాయుట లోపము గాదా? ఈ యాచారము తొలఁగింపరాదు?" అందురా? తెలుఁగు లిపియొక్క స్వభావమును గూడ యున్నది. నాగరియందుఁ గాని తెలుఁగునందుఁగాని, కన్నడమునందుఁగాని, ప్రతియక్షరమును వ్రాయునప్పుడు క్రిందినైపున నారంభించి పైనైపున ముగింపఁబడుచున్నది. అందు కనుగుణముగా నాతలకట్టు లేర్పఱుపఁబడియున్నవి. అవి లేకున్నచో వ్రాయుట చాల కష్టమగును. ఉదాహరణముగా గురువు, పురుషోత్తముఁడు-అను నీరెండుపదములను గైకొందము. ఈశబ్దములను వ్రాయునప్పుడు ఉకారచిహ్నమగు కొమ్ములను ఆయా వ్యంజనాక్షరములతలకట్టుల నంటియే వ్రాసెదము. అట్లు వ్రాసిననే కలము ధారాళముగా నడచును. ఇట్టులే యితరస్వరముల రూపాంతరములును కలము ధారాళముగా వెళ్లుట కనువుగా నేర్పడియున్నవి. ఇట్లు తలకట్టులఁ జేర్చి వ్రాయుట లోపమే యైనను, వ్రాఁతయందలి యానుకూల్యమునుబట్టియును, లిపియొక్క స్వభావమునుబట్టియును, మానుటకు సాధ్యము గాకున్నది.

ఇఁకను నేడవకారణమును విచారింతము.

సవర్ణములగు వ్యంజనాక్షరముల యాకారము లొక్క పోలికగా నుండకుండుట యొక లోపముగాఁ దలంపఁబడుచున్నది. ఇదియుఁ బరంపరాగతమైన యాచారమే. ఆవిషయమునఁ దెలుఁగే నాగరలిపికన్నఁ జాల మేలనవలసియున్నది. చూడుఁడు.—చ ఛ, డ ఢ, ద ధ, ప ఫ, బ భ -ఈయక్షరములకుఁ దెలుఁగునందే కొంత పోలిక యున్నది. నాగరమునందు పోలిక యంతఁగా నుండదు. ఉదాహరణముగా నీయక్షరములనే నాగరలిపియందు వ్రాసి చూపెట్టెదను:— च छ, ड ढ, द ध, प फ, ब भ. చూచితిరా? ఇందు ప ఫ-లకుఁ గొంత పోలిక యున్నను, ఇతరవర్ణములకుఁ బోలిక లేకపోయినది. ఇట్టులే గ్రంథ-కేరళ-వంగ-కర్ణాటకాది లిపులయందును సవర్ణములగువ్యంజనాక్షరములకుఁ బోలిక లేకపోయినది. ఈలోపమున కాయాలిపులవా రేమిచేసిరి?

పైఁగనిన మూఁడు, ఆఱు, ఏడుకారణములందుఁ జేర్కొనఁబడిన లోపములు లేకయును, ఆంగ్లేయాది సకలభాషలను నిర్దుష్టముగాను, యథోచ్చారణముగాను లిఖించుట కనువుపడునట్టులును నుండు నొకలిపి కావలయునన్నఁ గ్రొత్తగాఁ గల్పింపఁబడవలసినదే.*

లెన్ని రెంటిని చాలకాలముగా శ్రమపడి నిర్మించియే యున్నాను. మన్మిత్రులు పలువురు చూచి దానివమువలన నా రెండులిపులను బ్రకటింపనేరకున్నాఁడను. భాషాభిమాను లెవ్వరేనిఁ ...రు? వారివే ప్రచురించుటకు సిద్ధముగా నున్నాఁడ.

తెలుఁగువర్ణమాల

అచ్చులు ౧౬

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ

ఉభయాక్షరములు 3

ం ఁ ః

హల్లులు 3౭

క ఖ గ ఘ ఙ చ ౘ ఛ జ ౙ ఝ ఞ ట

ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ

య ర ఱ ల ళ వ శ ష స హ

అంకెలు ౧౦

౧ ౨ ౩ ౪ ౫ ౬ ౭ ౮ ౯

BY M.S. VENKAYYA.

చిత్రము ౧

గుణితము

ములు, తెలుఁగునందు వాడఁబడక పోయినను, వానిగుణితము దెలియుటకై ఇందుఁ జేర్చఁబడియున్నవి.

		క్	ఘ్	జ్	చ్	బ్	ఝ్	ఞ్	ప్	ఫ్	మ్	య్	ర్	వ్	ష్	స్	హ్
అ	'	క	ఘ	జ	చ	బ	ఝ	ఞ	ప	ఫ	మ	య	ర	వ	ష	స	హ
ఆ	ా	కా	ఘా	జా	చా	బా	ఝా	ఞా	పా	ఫా	మా	యా	రా	వా	షా	సా	హా
ఇ	ి	కి	ఘి	జి	చి	బి	ఝి	ఞి	పి	ఫి	మి	యి	రి	వి	షి	సి	హి
ఈ	ీ	కీ	ఘీ	జీ	చీ	బీ	ఝీ	ఞీ	పీ	ఫీ	మీ	యీ	రీ	వీ	షీ	సీ	హీ
ఉ	ు	కు	ఘు	జు	చు	బు	ఝు	ఞు	పు	ఫు	ము	యు	రు	వు	షు	సు	హు
ఊ	ూ	కూ	ఘూ	జూ	చూ	బూ	ఝూ	ఞూ	పూ	ఫూ	మూ	యూ	రూ	వూ	షూ	సూ	హూ
ఋ	ృ	కృ	ఘృ	జృ	చృ	బృ	ఝృ	ఞృ	పృ	ఫృ	మృ			వృ	షృ	సృ	హృ
ౠ	ౄ	కౄ	ఘౄ	జౄ	చౄ	బౄ	ఝౄ	ఞౄ	పౄ	ఫౄ	మౄ			వౄ	షౄ	సౄ	హౄ
ఌ	ౢ	కౢ															
ౡ	ౣ	కౣ															
ఎ	ె	కె	ఘె	జె	చె	బె	ఝె	ఞె	పె	ఫె	మె	యె	రె	వె	షె	సె	హె
ఏ	ే	కే	ఘే	జే	చే	బే	ఝే	ఞే	పే	ఫే	మే	యే	రే	వే	షే	సే	హే
ఐ	ై	కై	ఘై	జై	చై	బై	ఝై	ఞై	పై	ఫై	మై	యై	రై	వై	షై	సై	హై
ఒ	ొ	కొ	ఘొ	జొ	చొ	బొ	ఝొ	ఞొ	పొ	ఫొ	మొ	యొ	రొ	వొ	షొ	సొ	హొ
ఓ	ో	కో	ఘో	జో	చో	బో	ఝో	ఞో	పో	ఫో	మో	యో	రో	వో	షో	సో	హో
ఔ	ౌ	కౌ	ఘౌ	జౌ	చౌ	బౌ	ఝౌ	ఞౌ	పౌ	ఫౌ	మౌ	యౌ	రౌ	వౌ	షౌ	సౌ	హౌ

M.S. Venkayya.

చిత్రము ౧

ప్రస్తుతము వాడుకలోనుని తెలుఁగు ముద్రాక్షరమంజూష.

[పైవిరి.]

౪

చే	చా	చు	చూ	చొ	చో	చౌ							P	♦	३	‡	†
జే	జా	జు	జూ	జొ	జో	జౌ											
														శ్రీ	శ్రీ	శ్రీ	శ్రీ
౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౦								
క్	గ్	చ్	జ్	ట్	డ్	త్	ద్	న్	ప్	బ్	మ్	య్	ర్	ల్	వ్	శ్	స్
కా	గా	చా	జా	టా	డా	తా	దా	నా	పా	బా	మా	యా	రా	లా	వా	శా	సా
కో	గో	చో	జో	టో	డో	తో	దో	నో	పో	బో	మో	యో	రో	లో	వో	శో	సో
కే	గే	చే	జే	టే	డే	తే	దే	నే	పే	బే	మే	యే	రే	లే	వే	శే	సే
కూ	గూ	చూ	జూ	టూ	డూ	తూ	దూ	నూ	పూ	బూ	మూ	యూ	రూ	లూ	వూ	శూ	సూ
కీ	గీ	చీ	జీ	టీ	డీ	తీ	దీ	నీ	పీ	బీ	మీ	యీ	రీ	లీ	వీ	శీ	సీ
కా	గా	చా	జా	టా	డా	తా	దా	నా	పా	బా	మా	యా	రా	లా	వా	శా	సా

౩

ఱ్	క్ష్	ళ్	హ్	ష్	భ్	ఫ్	ధ్	థ్	ణ్	ఢ్	ఠ్	ఞ్	ఝ్	ఛ్	ఙ్	ఘ్	ఖ్
ఱా	క్షా	ళా	హా	షా	భా	ఫా	ధా	థా	ణా	ఢా	ఠా	ఞా	ఝా	ఛా	ఙా	ఘా	ఖా
ఱో	క్షో	ళో	హో	షో	భో	ఫో	ధో	థో	ణో	ఢో	ఠో	ఞో	ఝో	ఛో	ఙో	ఘో	ఖో
ఱొ	క్షొ	ళొ	హొ	షొ	భొ	ఫొ	ధొ	థొ	ణొ	ఢొ	ఠొ	ఞొ	ఝొ	ఛొ	ఙొ	ఘొ	ఖొ
ఱే	క్షే	ళే	హే	షే	భే	ఫే	ధే	థే	ణే	ఢే	ఠే	ఞే	ఝే	ఛే	ఙే	ఘే	ఖే
ఱె	క్షె	ళె	హె	షె	భె	ఫె	ధె	థె	ణె	ఢె	ఠె	ఞె	ఝె	ఛె	ఙె	ఘె	ఖె
ఱూ	క్షూ	ళూ	హూ	షూ	భూ	ఫూ	ధూ	థూ	ణూ	ఢూ	ఠూ	ఞూ	ఝూ	ఛూ	ఙూ	ఘూ	ఖూ
ఱు	క్షు	ళు	హు	షు	భు	ఫు	ధు	థు	ణు	ఢు	ఠు	ఞు	ఝు	ఛు	ఙు	ఘు	ఖు
ఱీ	క్షీ	ళీ	హీ	షీ	భీ	ఫీ	ధీ	థీ	ణీ	ఢీ	ఠీ	ఞీ	ఝీ	ఛీ	ఙీ	ఘీ	ఖీ
ఱి	క్షి	ళి	హి	షి	భి	ఫి	ధి	థి	ణి	ఢి	ఠి	ఞి	ఝి	ఛి	ఙి	ఘి	ఖి
ఱా	క్షా	ళా	హా	షా	భా	ఫా	ధా	థా	ణా	ఢా	ఠా	ఞా	ఝా	ఛా	ఙా	ఘా	ఖా

[క్రిందిది.]

౧

ఔ	ఓ	ఒ	ఐ	ఏ	ఎ	ౡ	ఌ	ౠ	ఋ	ఊ	ఉ	ఈ	ఇ	ఆ	అ
*	[illegible]	[	)	'	,	?	!	;	:	‖	|	°		,	.
[illegible]	[illegible]	రొ	రె	రు	రి	[illegible]	యె	[illegible]	[illegible]	లు	లి	ల		ర	య
[illegible]	[illegible]	దొ	దె	దు	ది	తొ	తె	తు	తి	ను	ని	న		ద	త
					[illegible]	కొ	కె	కు	కి	చు	చి	చ		గ	క
								[illegible]	౧	[illegible]	[illegible]	(		ఽ	○
									ఎ	బ	౯	ఽ		[illegible]	

౨

ఱ	క్ష	ళ	హ	ష	భ	ఫ	ధ	థ	ణ	ఢ	ఠ	ఞ	ఝ	ఛ	జ	ఘ	ఖ
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
వ	శ	స	సి	సు	వి	వు	వె	వొ	శి	శు	శె	శొ	సె	సొ			
ప	బ	మ	మి	ము	పి	పు	పె	పొ	బి	బు	బె	బొ	మె	మొ			
జ	ట	డ	డి	డు	జి	జు	జె	జొ	టి	టు	టె	టొ	డె	డొ			
QUADS	THICK SPACE	MIDDLE SPACE	1 EM	¼ EM	THIN	MIDDLE	THIN	—	..	1	2	3	4	5			
		THIN SPACE	½ EM	⅛ EM	½ EM	THIN	2 EM	3 EM	4 EM	10	9	8	7	6			

By M.S. Venkayya.

చిత్రము 3

ఇఁక ముందు వాడఁదగిన
తెలుఁగు ముద్రాక్షర మంజూష.

[A. పైపెటి.]

[A. క్రిందిపెటి.]

[B. పైపెటి.]

[B. క్రిందిపెటి.]

By M.S. Venkayya.

చిత్రము ౪

సంస్కృతము

అచ్చు.

శ్రీమద్రామాయణమ్

చతుర్థః సర్గః.

ప్రాప్తరాజ్యస్య రామస్య
వాల్మీకిర్భగవానృషిః,
చకార చరితం కృత్స్నం
విచిత్రపదమాత్మవాన్. ౧
చతుర్వింశత్సహస్రాణి
శ్లోకానాముక్తవానృషిః,
తథా సర్గశతాన్ పంచ
షట్కాండాని తథోత్తరమ్. ౨
కృత్వాపి తన్మహాప్రాజ్ఞః
సభవిష్యం సహోత్తరం,
చింతయామాస కోన్వేతత్
ప్రయుంజీయాదితి ప్రభుః. ౩
తస్య చింతయమానస్య
మహర్షేర్భావితాత్మనః,
అగృహ్ణీతాం తతః పాదౌ
మునివేషౌ కుశీలవౌ. ౪
కుశీలవౌ తు ధర్మజ్ఞౌ
రాజపుత్రౌ యశస్వినౌ,
భ్రాతరౌ స్వరసంపన్నౌ
దదర్శాశ్రమవాసినౌ. ౫
స తు మేధావినౌ దృష్ట్వా
వేదేషు పరినిష్ఠితౌ,
వేదోపబృంహణార్థాయ
తావగ్రాహయత ప్రభుః. ౬

చేతివ్రాత.

శ్రీమద్రామాయణమ్

చతుర్థః సర్గః.

ప్రాప్తరాజ్యస్య రామస్య
వాల్మీకిర్భగవానృషిః,
చకార చరితం కృత్స్నం
విచిత్రపదమాత్మవాన్. ౧
చతుర్వింశత్సహస్రాణి
శ్లోకానాముక్తవానృషిః,
తథా సర్గశతాన్ పంచ
షట్కాండాని తథోత్తరమ్. ౨
కృత్వాపి తన్మహాప్రాజ్ఞః
సభవిష్యం సహోత్తరం,
చింతయామాస కోన్వేతత్
ప్రయుంజీయాదితి ప్రభుః. ౩
తస్య చింతయమానస్య
మహర్షేర్భావితాత్మనః,
అగృహ్ణీతాం తతః పాదౌ
మునివేషౌ కుశీలవౌ. ౪
కుశీలవౌ తు ధర్మజ్ఞౌ
రాజపుత్రౌ యశస్వినౌ,
భ్రాతరౌ స్వరసంపన్నౌ
దదర్శాశ్రమవాసినౌ.
స తు మేధావినౌ దృష్ట్వా
వేదేషు పరినిష్ఠితౌ,
వేదోపబృంహణార్థ
తావగ్రాహయత ప్రభు

By. M.S. Venkayya.

తెలుఁగు

అచ్చు.

శ్రీకాళహస్తిమాహాత్మ్యము

తృతీయాశ్వాసము.

ఈశ్వరుఁడు తిన్ననికిఁ బ్రత్యక్ష మగుట.

ఆ. కన్నుఁదివియఁ బూను కన్నప్ప తీవ్రత
కన్నుమున్నుగాఁగ ఖండపరశు
పాశుగంబుఁ జేత నంబంగఁ బట్టుక
నిలువు నిలువు మనెడు నెలుఁగు తాఁబొడమె. ౧

చ. పెరయరవిందసూక్తి మును
లష్టదశావతులుద్విగా వేయ
చ్చుర లిరు వంకల న్నాలుగవ
నత్వరతన్నిజలింగనిర్మలాం
తరమున నుండి శీతవసు
ధాధరకన్యక ముద్దుఁగేలుఁదా
మరకడప్రోలు వాల్గుకొని
మన్ననఁ దిన్ననికిం బ్రసన్నుఁడై. ౨

క. శివగోచర! యొ భక్తుని
యవిరళతరభక్తిమహిమ యాద్యంతముగం
టివిగద సద్భక్తుం డితం
డవుఁగద నీమనసు వచ్చునా యిఁక ననుచున్.
హాసము నెరపుచుఁదన
యమవ కాలువిభుని బ్రాహ్మణభర్తుఁ
నిల్చుక మొకి
వమారు కృత్తిమానునితాఁ బోదన్. ౪

చేతివ్రాత.

శ్రీకాళహస్తిమాహాత్మ్యము

తృతీయాశ్వాసము.

ఈశ్వరుఁడు తిన్ననికిఁ బ్రత్యక్ష మగుట.

ఆ. కన్నుఁదివియఁ బూను కన్నప్ప తీవ్రత
కన్నుమున్నుగాఁగ ఖండపరశు
పాశుగంబుఁ జేత నంబంగఁ బట్టుక
నిలువు నిలువు మనెడు నెలుఁగు తాఁబొడమె. ౧

చ. పెరయరవిందసూక్తి మును
లష్టదశావతులుద్విగా వేయ
చ్చుర లిరు వంకల న్నాలుగవ
నత్వరతన్నిజలింగనిర్మలాం
తరమున నుండి శీతవసు
ధాధరకన్యక ముద్దుఁగేలుఁదా
మరకడప్రోలు వాల్గుకొని
మన్ననఁ దిన్ననికిం బ్రసన్నుఁడై. ౨

క. శివగోచర! యొ భక్తుని
యవిరళతరభక్తిమహిమ యాద్యంతముగం
టివిగద సద్భక్తుం డితం
డవుఁగద నీమనసు వచ్చునా యిఁక ననుచున్.
క. హాసము నెరపుచుఁదన
యమవ కాలువిభుని బ్రాహ్మణభర్తుఁ
నిల్చుక మొకి
వమారు కృత్తిమానునితాఁ బోదన్. ౪

By M.S. Venkayya.

ఇప్పుడు వాడుకలోనుండు తెలుఁగులిపినిగాని మఱి యేయితరలిపినిగాని పైమూఁడు, ఆఱు, ఏడుకారణములందుఁ జేర్కొనినలోపములు లేక యుండునట్టులును, సకలభాషాలేఖనక్షమముగా నుండునట్టులును సంస్కరింపఁ బూనుట యసాధ్యమైనపని యనకతప్పదు. అం దెన్నియో చిక్కులున్నవి. అట్టు లెవ్వరేని సంస్కరింపఁ దెగించిన, ఉన్నలిపి తాఱుమాఱై వికారపముఁ జెంది నాశమొందుటతప్ప లాభ మేమియు నుండఁబోదు. అట్టి సంస్కరణమునఁ గల లాభనష్టములను నిట వ్రాయఁబూనినచో గ్రంథము పెరిగిపోవునుగాన నింతటితో నిలిపెదను.

"అట్టులైన నీలిపిని సంస్కరింపవలసినపనియే లేదా? ఇంతింతపెద్ద టైపుకేసులతోఁ దమకార్యాలయముల నిండించుకొని ముద్రణాలయాధికారు లెక్కువ యింటియద్దె యిచ్చుచుండవలసినదేనా? కంపోసిటరుపని నేర్చుకొనువా రక్షరములుండుస్థలములను కేసులలోఁ గనిపెట్టి తెలుసుకొనుట కిట్టులే శ్రమపడుచుండవలసినదేనా? టైపురైట రక్కరలేదా? లినోటైపు, మొనోటైపు మున్నగునవి యుండవలదా? సర్వవిధముల మన మాంగ్లేయులతోఁ దులదూఁగవలదా?" అని యందురేని, మనవిచేయుచున్నాఁడను:

సంస్కరణముమాత్ర మత్యావశ్యకమనియే నేనును నుచున్నాఁడను. అసలు కీలిపిసంస్కరణప్రసక్తి యేర్పడుటకుఁ గల ముఖ్యకారణము మనముద్రణవిధానమునందలి కొన్నిలోపములేగాని, మఱియొండు గాదు. ఆసంస్కరణ మెట్టులుండవలయును? మనము ప్రస్తుతము వాడుచుండులిపిని తాఱుమాఱుగా మార్చి మూలచ్ఛేదము గావింపక యున్నలిపినే ముద్రణమునకును, టైపురైటరు, లినోటైపుమున్నగు యంత్రనిర్మాణమునకును, అనుకూలించునట్టుల సూక్ష్మములగు కొద్దిమార్పులతో సర్దుటకుఁ జూడవలయును. అట్లొనరించిననే సంస్కరణ మనిపించుకొనును.

ఈతెలుఁగులిపి బ్రాహ్మీనాగరలిపుల మారురూపమనువిషయము ప్రాచీనములగు తెలుఁగుశాసనములను జూచినవారికిఁ గ్రొత్తగాదు. ఆశాసనలిపి ముద్రాక్షర నిర్మాణమునకును, ముద్రణసౌకర్యమునకును నెంతయు ననుకూలించునట్టులే యున్నది. ప్రథమమునఁ దెలుఁగునకు ముద్రాక్షరములను జేసినవా రాప్రాచీనశాసనములను విమర్శించి చూచి తదనుగుణముగా నక్షరములను జెక్కించియుండిన, నీవిషయ మింతదూరము విమర్శించు పనియే లేకపోయియుండును. ప్రాచీనశాసనలిపియందు హల్వర్ణములపైఁగల తలకట్లు నాగరలిపియం దుండునట్లు అడ్డుగీట్లుగానే యుండి, క్రమక్రమముగాఁ గొంచె మేటవాలుగాఁ బైకెక్కి తాళపత్రములందు వ్రాయునప్పటి కిప్పుడు మనము వ్రాయునట్టి తలక ట్లేర్పడినట్టులు దెలియుచున్నది. దీర్ఘము, కొమ్ము, కొమ్ముదీర్ఘము, సుడి, సుడిదీర్ఘము, ఎత్వము, ఏత్వము, ఒత్వము, ఓత్వము, ఔత్వము—ఈపదియును హల్వర్ణములకుఁ బ్రక్కననే చేర్చి వ్రాయఁబడుచుండినట్లు తెలియుచున్నది. గుడి, గుడిదీర్ఘము, ఐత్వము—ఈమూఁడు మాత్రము హల్వర్ణములకుఁ బైనను, క్రిందను జేర్చి వ్రాయఁబడుచుండినట్టులు దెలియుచున్నది. కాలక్రమమున ఎత్వ ఏత్వములుసైతము హల్వర్ణముల తలలపైకి నెక్కినట్లు తెలియుచున్నది. పదపడి యీలిపి తాటియాకులపై వ్రాయఁబడునప్పటికి దీర్ఘ - ఒత్వ - ఓత్వ - ఔత్వములు గూడ హల్వర్ణముల శిరస్సుల నలంకరించినట్టులు దెలియుచున్నది. ఈలిపియొక్క పుట్టుపూర్వోత్తరములను విచారింపక కేవల మొకతాళపత్రలిపినే యాధారముగాఁ జేసికొని ప్రతిహల్వర్ణముతోడను స్వరవర్ణములకుఁ గల రూపాంతరములను గలిపి ముద్రాక్షరములను జెక్కించుటనందుననే ముద్రాక్షరమంజూషయందలి యక్షరముల సంఖ్య దాదాపు ౯౦౦ వఱకుఁ బెరిగి చూచువారికి భయము గల్గించుచు అనాగరికలిపియని [illegible] పించుకొనునంతటి దుర్గతి మన యీ [illegible] నది. ఇఁక ఒత్తులున్నవిగదా? వానిమాట [illegible] ముప్పదియేడు హల్వర్ణములకును ముప్పది [illegible] జేయింపవలసి యుండునేగాని, దానివ [illegible] సంఖ్య పెరుగదు. అక్షరములసంఖ్య [illegible] యును గారణము స్వరవర్ణముల [illegible]

హల్వర్ణములతోఁ గలిపి పోయించినదియేకాని మఱియొండు గాదు. ఇప్పుడును మించిపోయిన దేమియును లేదు. దానిని సంస్కరించి యక్షరములస్వరూపమేమాత్రమును మార్పుఁజెందకుండ ముద్రణ (Printing) మునకును, ముద్రాక్షరవిలేఖన (Type writing) మునకును ననుకూలించునట్లులు సర్దుటకు వీలుండుటంబట్టి యట్లొనరించుచున్నాఁడను.

చూడుఁడు ఒకటవ పటము. ఇందు అచ్చులను, హల్లులను ప్రదర్శించియున్నాఁడను. ఈయచ్చులలో ఔ-అనువర్ణమునందలి యొక చిన్నమార్పుతప్ప వేఱెట్టి మార్పును జేయఁబడలేదు. ఋ, ౠ, ఌ, ౡ, ఔ-లను నీనాలుగక్షరములను ప్రత్యేకముగాఁ జేయింపవలసిన యావశ్యకత యుండదు. బ-కు రెండుకొమ్ముల నతికించిన ఋ-అగును. ఆ ఋ-కు దీర్ఘము నతికించిన ౠ-అగును. ఌ-కు దీర్ఘము నతికించిన ౡ-అగును. ఒ-కు ఔ-కారచిహ్నము నతికించిన ఔ-అగును. ఇందువలన అ ఆ, ఇ ఈ, ఉ ఊ, ఌ, ఎ ఏ, ఐ, ఒ ఓ, -అనునీ ౧౨ అచ్చులును, ఉభయాక్షరములు మూఁడును గలిసి ౧౫ అక్షరములే చేయింపవలసి యుండును.

ఇఁక హల్వర్ణములను జూడుఁడు: ఇందు ఘ, ఝ, మ, య, హ-అను నీయైదక్షరములను ప్రత్యేకముగాఁ జేయింపవలసిన యావశ్యకత యుండదు. ఫ-కు కొమ్ము నతికించినచో ఘ-అనునక్షర మేర్పడును. అట్లులే ర-కు కొమ్ముల నతికించిన ఝ-అగును. వ-కు కొమ్ము చేర్చిన మ-అగును. ం-కు కొమ్ములను జేర్చిన య-అగును. వ-కు దీర్ఘమును జేర్చిన హ-అగును.

చ జ-లకు పైని ‿ వ్రాయుటకన్నను, పటమున జూపఁబడియుండునట్లులు కొద్దిమార్పుతో వ్రాసి జాల ననుకూలముగా నుండును.

౨. ఉభయాక్షరములలో ఞ-కుఁ బ్రక్కన స్వల్పరేఖలును, ట-కుఁ బైనుండు లంబరేఖ పద్ధతిని జేయఁబడుస్వరవర్ణములరూపాంతరములకుఁ బ్రతిబంధకములుగా నున్నందున, —ము మార్పఁబడినది.

క్ష-అనునక్షరము నింకఁ బ్రత్యేకముగాఁ బ్రదర్శించియున్నాఁడను. కొందఱమతమున నిదియు నొక ప్రత్యేకాక్షరముగాఁ బరిగణింపఁబడియుండుటంబట్టి యిట్లు లొనరించితిని. టైపురైటరులందు దీనికిఁ బ్రత్యేకాక్షరము చేయవలసిన యావశ్యకత యుండదు. కాని, యిది ప్రత్యేకాక్షరముగా నుండినచో కొన్ని విషయములం దెంతయు ననుకూలముగా నుండును.

ఇఁక మిగిలియుండునక్షరము లన్నియును మార్పుఁజెందక యెప్పటివలెనే యున్నవి.

ఈహల్వర్ణములందలి తలకట్టించుక మార్పునొంది యుండునట్లులు తోఁచును. కొన్ని శాసనములం దట్టులే యుండియున్నందువలనను, ఈతలకట్లయందలి పైకిఁ బోవురేఖను మాత్రము ప్రత్యేకముగాఁ జేయించుకొనినచో దానిని హల్వర్ణములకుఁ బ్రక్కన నతికించుకొనుట కనుకూలముగా నున్నందువలనను, తలకట్లయాకారము నీతీరున మార్చితిని. ప్రస్తుతము కాగితములమీఁదు వ్రాయఁబడులిపిలోఁ జాలవఱకును తలకట్టు లిట్లుండుటను నేఁ జూచియున్నాఁడ. ఇట్లీమార్పు చేయఁబడినచో, ముద్రణవిధానమునందు శాకర్యముగాని, టైపురైటరుయంత్రనిర్మాణముగాని, యేనాఁటికి నీతెలుఁగున కేర్పడుటకు వీలుండదు.

ఈహల్వర్ణములలో ఘ, ఝ, మ, య, హ అను నక్షరములు ప్రత్యేకముగాఁ జేయవలసిన యావశ్యకత లేనందున 33 హల్వర్ణములే చెక్కింపవలసి యుండును.

ఇఁక రెండవపటమును జూడుఁడు. ఇందు అచ్చులును, వాటికిఁగల రూపాంతరములును ఆరూపాంతరము లెట్లు హల్వర్ణములతోఁ జేర్పఁబడునదియుఁ బ్రదర్శింపఁబడియున్నవి. ఇందు మొదటివరుస (Column)లో స్వరవర్ణములను, వాటికిఁ గల రూపాంతరములను వ్రాసియున్నాను. దానిని గొంత గమనింపవలసియున్నది.

హల్మాత్రసంజ్ఞ — ఇయ్యది వ్యంజనాక్షరమున అ-కారము లేదనియు, కేవలము అర్ధాక్షరమే యనియు, సూచించుటకై హల్వర్ణములకుఁ బ్రక్కన వాని శిరముల

నంటియుండునట్లు చేర్పఁబడునది. ఇందు నే వాడిన రూపమే చాల ననుకూలముగా నున్నది. దీనినే నేఁటికిని కర్ణాటకులు వాడుచున్నారు. మనము ప్రస్తుతము వాడు రూపమును గుండలీకరణము చేసి మూపియున్నాము.

తలకట్టు — ఇయ్యది ప్రతి హల్వర్ణమునకును ప్రక్కన శిరోభాగము నంటియుండునట్లు చేర్పఁబడు చున్నది.

దీర్ఘము— „—„—

గుడి—ఇయ్యది ప్రతిహల్వర్ణమునకును పైని శిరోభాగము నంటునట్లు చేర్పఁబడుచున్నది.

గుడిదీర్ఘము—ఇందు దీర్ఘమును దెల్పెడి చిహ్నము మాత్రము హల్వర్ణమునకుఁ బ్రక్కన జేర్పఁబడును.

కొమ్ము—ఇయ్యది ప్రతిహల్వర్ణమునకును బ్రక్కన జేర్పఁబడును.

కొమ్ముదీర్ఘము—ఇందు దీర్ఘచిహ్నము మాత్రము కొమ్మునకుఁ బ్రక్కన జేర్పఁబడును.

వట్రువసుడి—ఇదియును బ్రతి హల్వర్ణమునకును బ్రక్కన జేర్పఁబడునదియే.

సుడిదీర్ఘము— ఇందు దీర్ఘచిహ్నము మాత్రము సుడికిఁ బ్రక్కన నతికింపవలయును.

ఎత్వము—ఇయ్యది హల్వర్ణములకు శిరోభాగమున జేర్పఁబడుచున్నది.

ఏత్వము—ఇందు దీర్ఘమును దెల్పెడి చిహ్నము మాత్రము హల్వర్ణమునకుఁ బ్రక్కన జేర్పఁబడును.

ఐత్వము—ఇందు ఐ కారచిహ్నము ప్రతిహల్వర్ణమునకును ముందుగాఁ గ్రిందిపై పున నునుపఁబడును.

ఒత్వము — ఇయ్యది ప్రతి హల్వర్ణమునకును బ్రక్కన జేర్పఁబడుచున్నది.

ఓత్వము—ఇందుదీర్ఘమును సూచించు చిహ్నము ఒత్వమునకుఁ బ్రక్కన జేర్పఁబడును.

ఔత్వము— ఇయ్యది ప్రతి హల్వర్ణమునకును బ్రక్కన జేర్పఁబడును.

ఇఁక నీయచ్చులరూపాంతరములందలివిశేషముల నించుక తెలిసికొనవలసి యున్నది.

ఇందు తలకట్టు, దీర్ఘము, కొమ్ము, కొమ్ముదీర్ఘము, సుడి, సుడిదీర్ఘము, ఒత్వము, ఓత్వము, ఔత్వము ఈతొమ్మిదియును బ్రతి హల్వర్ణమునకును బ్రక్కన జేర్చుట కనువుగా నున్నందున ముద్రణమునందుఁ గాని టైపురైటరునందుఁగాని, సులభముగా వాడుకొనవచ్చును.

గుడి-ఎత్వము—ఈరెండును మాత్రము ప్రతిహల్వర్ణమునకును శిరోభాగమున నుండి తీరవలసియే యున్నది. ఈరెండుచిహ్నములునుగూడ హల్వర్ణములకుఁ బ్రక్కల జేర్పఁబడినచో, ముద్రణమునం దెంతయో సౌకర్యమేర్పడఁగలదు. కాని, యట్లొనరించినచో నీలిపియొక్క యాకారము చెడిపోవుటవలనను, ఎల్లరు నీలిపిని బోల్చుకొనుట కష్టమగుటవలనను, ఇట్లుండునట్టులే హల్లుల పైభాగమున నుంచవలసియున్నది. ఈరెండు చిహ్నములును హల్వర్ణముల శిరోభాగమున నుండుటవలన నంతగా కష్టముండదు. ఫ్రెంచి, గ్రీకు మున్నగు భాషలయందు సైతము వర్ణములకుఁ బైనను, గ్రిందను గొన్ని చిహ్నములను ముద్రించుచుండుట మనము చూచుచున్నారము. కొన్ని ఫ్రెంచి శబ్దముల నుదాహరించుచున్నాఁడను. La mère, La Française, La fenêtre. ప్రతి విషయమునకును ఆంగ్లేయుల నాదర్శముగాఁ దీసికొని విమర్శింపఁబూనుట నెట్టపని. మనభాష యాంగ్లము గాదు గదా. ఎట్లైన శ్రమమునకోర్చి యీయిత్వ యెత్వముల న పటమున జూపినట్టులే మనము వ్రాసికొనవలయును.

ఈసుడినిగూర్చి మఱొక్క విశేషము వ్రాయ వలసియున్నది. ప్రాచీనశాసనములయం దీచిహ్నము ప్రతి హల్వర్ణమునకును శిరోభాగమునఁ బ్రత్యేకముగా నతికిపెట్టినట్టులే వ్రాయఁబడుచుండెను. ఇప్పటికిని కి-జి ణి-ఱి-టి ఇత్యాద్యక్షరములందుఁ బ్రత్యేకముగా బెట్టినట్టులే వ్రాయఁబడుట మనము చూచుచున్నాము ని-లి-వి-బి- ఇత్యాదులయందుఁ బ్రత్యేక వ్రాయఁబడుటలేదు. ఇయ్యది తాళపత్ర సౌకర్యమునకై చేసినమార్పుగాని వేఱొ

చిహ్నమును బ్రాచీనపుఘకెక్కెనే యున్న యక్షరములకును శిరోభాగమున నతికించుట కనువుగా మార్చితిని.

ఈ ఇ-కార ఎ-కారములకుఁగల దీర్ఘచిహ్నములు ప్రక్కన వ్రాయుట కనువుగా నున్నవి. అందును నేను పటమున బ్రదర్శించిన రూపమే మనము ప్రస్తుతము వాడెడిరూపమునకన్నను నన్నివిధములఁ జాల ననుకూలముగా నున్నది. ఇట్టి రూపమునే యింకొక భేదముతో నేఁటికిని గర్ణాటకులు తమ లిపియందు వాడుచున్నారు. ఈమార్పువలన ముద్రణమునందుఁ గాని, టైపురైటరు నందుఁగాని యెంతయో సౌకర్య మేర్పడుచున్నది.

కొమ్ము—ఇయ్యది మూఁడు విధములుగాఁ బటమునఁ జూపియుండునట్టులఁ జేయింపవలసి యున్నది. మొదటిరూపము కు-గు-చు-రు-భు-రు—అను నిట్టి తలకట్టుతోఁ గూడిన హల్వర్ణములతోఁ జేర్చుట కనువుగా నుండును. రెండవ రూపము ఖు-ఘు-టు-ణు-ము-యు-ఇత్యాద్యక్షరములకుఁ జేర్చుట కనువుగా నుండును. మూఁడవరూపము పు-ఫు-వు అను నీమూఁడు హల్వర్ణములకుఁ జేర్చుట కనువుగా నుండును. ప-ఫ-వ-లకు మొదటి రూపమునందలి కొమ్ము నతికించినచో షు-మ అను వర్ణములుగా మారిపోవునుగాన, నట్లు గాకుండుటకై యీ కొమ్మిట్లు క్రిందికి దింపఁబడియున్నది. దీనిని మార్చుటకు వీలుపడదు గాన, నీమూఁడువిధములగు కొమ్ములుండ వలసినది యావశ్యకమై యున్నది.

ఋ-ౠ-కారములు—ఈరెండువర్ణముల రూపాంతరములును హల్వర్ణములకుఁ గ్రిందు వ్రాయఁబడునవి. ఇతరములగు ఒత్తు లెట్లు హల్వర్ణములకుఁ గ్రిందఁ జేర్పఁబడునో యట్టులే వీనిని జేర్పవలయును.

ఐత్వము—ఇయ్యది మనము వాడెడి దాని ను గర్ణాటకులు వాడెడిది చాల ననుకూలముగా . మూడుఁడు. స్థైర్యము అని వ్రాయునప్పుడు లను గ్రిందవ్రాయవలసియున్నది. ఇదియే కర్ణా యునట్టుల "స్థ్యైర్యము" అని యిట్లు ఐత్వ మూలకుఁ బ్రక్కన నుండునట్టుల మార్చితి ను, ముద్రణమునందును, టైపురైటింగు నందును జాలవఱకు శ్రమము తగ్గిపోవును. కాని, యీ కర్ణాటక ఐకారమును గొందఱు తొందరగాఁ జదువునప్పుడు వత్తుపసుడి యని భావింతురు గాన, మనము ప్రస్తుతము వాడెడి ఐకారమునే ప్రతి యక్షరమునకును ముందుప్రక్కఁ గ్రిందివైపున నుంచుట కనువుగా నుండు నటులు మార్చితిని.

ఔత్వము—ఇది విశేషముగా మార్పుఁ జెందిన ట్టులఁ గన్పట్టును. కాని, ఇది నేఁజేసిన క్రొత్తమార్పు గాదు. ఇట్టులే ప్రాచీన శాసనములయందుఁ గనఁబడు చున్నది. ఇది ముద్రణమునకును, టైపురైటింగునకును జాల ననుకూలముగా నున్నందున గ్రహించితిని. ఇయ్యౌ యాకారమున నేమి, సౌకర్యమున నేమి, మనము ప్రస్తుతము వాడురూపమునకన్న నెన్నియోరెట్లు మేలైనది. ఈక్రొత్త ఔకారమునందును నీవరకుఁ బ్రచారమునందలి ఔకారమునందుగల భావము ద్యోతితమగుచునే యున్నది. ఈక్రొత్త ఔకారమును స్వీకరింపక పోయినచో, మనకు ముద్రణమున సౌకర్య మేనాఁటికిని గలుగ నేరదు. కాన, నెల్లరు నిందలి సౌకర్యముల నాలోచించియైన దీని నంగీకరింతురని తలంచెదను.

ఇఁక గుణితమును గమనింతము. ఇందు ఘ-జ-చ-జ-ఝ-ఞ-ప-ఫ-మ-య-ర-వ-ష-స-హ అను నక్షరములకు గుణితము వ్రాయునపుడు కొన్ని విశేషాంశములు దెలియవలసియున్నందున, నవి సులభముగా బోధపడుటకై వాటికిమాత్రము సంపూర్ణముగా గుణితము వ్రాసితిని. ఈగుణితమును ఓపికతోఁ బరిశీలించిన ఘ అను వర్ణ మెట్టులు ఘు అనువర్ణముగా మార్పఁబడినదియు, ర ఎట్టుల ఝ గా మార్పఁబడినదియు, వ ఎట్టులు మ గా మార్పఁబడినదియు, ం ఎట్టుల య గా మార్పఁబడినదియు, వ ఎటులు ష గా మార్పఁబడినదియుఁ దేటపడఁగలదు. క-అను నక్షరమునకును గుణితము సంపూర్ణముగా వ్రాసియున్నాఁడను. అందిక్రొత్తమార్పులు తప్ప విశేషమేమియు లేదు. ఈగుణితమునఁ బ్రదర్శింపఁబడని యక్షరములకెల్లను క కారమునకు గుణిత మెట్లు వ్రాయఁబడియున్నదో అటులే వ్రాయవలయు నని యెఱుంగవలయును.

ఝ-ప-ఫ-వ-స-హ అను నీవర్ణములకుఁ బ్రత్యేకముగాఁ జేయింపవలసిన కొన్నిచిహ్నములను నాయావర్ణముల ఔకారగుణితముక్రింద ప్రదర్శించి యున్నాఁడను.

ఈపటమునందు రెండువిధములగు హ వర్ణములకును బూర్తిగా గుణితము వ్రాసి చూపియున్నాను. ఇందేది చాల నిమిడికగా నుండునది, ఏది విశేషస్థలము నాక్రమించుకొనుచుండునది, దీనిని జూచినఁ దెలియఁగలదు. మనము ప్రస్తుతము వాడెడి హ వర్ణమున కన్నను గర్ణాటకులు వాడెడి యీరెండవరూపముగల హకారమే సర్వవిధముల నిమిడికగాను, సౌకర్యముగాను నున్నదనుట విమర్శించి చూచెడివారికిఁ దోఁపకపోదు.

పైని నేను సూచించిన మార్పులన్నియు నాస్వకపోలకల్పితములు గావు. శాసనములం దుండుటం బట్టియే గ్రహించితిని. పాఠకులకు సులభముగా బోధపడుటకై కర్ణాటకులు వాడెడిరూపములని యచ్చటచ్చట వ్రాయుచు వచ్చితినిగాని, యవి యొక్క కర్ణాటకులకుమాత్రమే గాక తెలుఁగువారికిని సొంతమైయున్నవి. తెలుఁగువారు వాడెడిరూపములను గర్ణాటకులును, గర్ణాటకులు వాడెడి రూపములను దెలుఁగువారును వాడుకొనుచుండినటులును, త్రిలింగకర్ణాటకలిపులకు భేదమే లేకుండినటులును గొన్ని కారణములనుబట్టి తెలియుచున్నది. ఈవిషయము లిపితత్త్వ (Paleography) శాస్త్రమెఱింగినవారికిఁ గ్రొత్త గాదు. ఈతీరున సంస్కరించినచో నీలిపియాకార మట్టె విశేషముగా మార్పుఁజెందదు. ముద్రణమునం దెన్నియో సౌకర్యము లేర్పడఁగలవు. నే నీ సంస్కృత మగులిపిని బలువురకుఁ జూపితిని. ఎల్లరును సులభముగనే చదివెదరు. కావున నీక్రొత్తలిపిని సామాన్యజనులు సైతము సులభముగనే చదువఁగలరని నేను దృఢముగాఁ జెప్పఁగలను. ఈమార్పువలన నీవఱకుండెడిలిపి కెట్టినష్టమును గల్గఁబోదు. వ్రాఁత యెప్పటియట్లే సాగుచుండవచ్చును.

ఇఁక నీక్రొత్తపద్ధతిని ముద్రాక్షరములు చేయించిన నెన్నియక్షరములలో నిముడునది యీ క్రింది పట్టికలో సూచించుచున్నాఁడను:—

ముద్రాక్షరముల పట్టిక

౧. అచ్చులు (ఉభయాక్షరములతోఁ జేరి)	౧౫	
౨. అచ్చులరూపాంతరములు	౧౫	
౩. హల్లులు	౩౩	
౪. హల్లులకు వలసిన కొన్ని విశేషరూపములు		
౫. ఒత్తులు	౩౭	
వెరసి		౧౦౮
౧. ఇకారయుతమగు హల్లులు	౩౮	
౨. ఎకారయుతమగు హల్లులు	౩౮	౬౭
వెరసి	౧౮౫	౧౮౫

ఇందు ఇత్వ ఎత్వములను బ్రత్యేకముగాఁ జేయింపకొని హల్వర్ణముల శిరోభాగములం దతికించుకొనునట్లు చేసినచో ౧౦౮ అక్షరములే చేయింపవలసి యుండును. ఇవియే హల్వర్ణముతోఁ గలిపిపోయించుకొనిన ౬౭ అక్షరము లధికమగుచున్నందున మొత్తము ౧౮౫ అక్షరములు చేయింపవలసియున్నది. అచ్చక్షరములలో పైకా (Pica) అక్షరములకన్నను, చిన్నవిగానుండు నక్షరములన్నియు నిట్టిత్వ ఎత్వములతోఁ గలిపి పోయించుకొనినచో నక్షరములపైభాగమున క్వాడ్లు (Quads) సర్దవలసిన శ్రమముండదుగాన, పని తేలికగాను త్వరగాను జరుగును. పైకా (Pica) కన్నను బెద్దవియగు నక్షరములకు ఇత్వ ఎత్వములఁ గలిపి పోయించవలసినపని యుండదు. అవి ప్రత్యేకముగా పోయించుకొనిన, పైఁ గనినటుల హల్లుల శిరోభాగమునం దతికించుకొనవచ్చును. చూడుఁడీక్రొత్తమార్పున పూర్వముండిన ౯౦౦ అక్షరము లెట్లు ౧౦౮ అక్షరములకు తగ్గింపఁబడినదో! ఇయ్యది లాభకారి యగునో కాదో పాఠకులే యోచింతురు గాత! ఇందుఁ గన్నడపుకేసునంపలి యక్షరములకన్నను నక్షరములసంఖ్య చాలవఱకు తగ్గిపోయినది. కన్నడలిపిమాత్రమే యననేల? నాగరము మున్న లిపులకన్నను గూడ తగ్గిపోయినది. ఇంతికన్న తగ్గింప వీలుపడదు. ఒంట్లు, విరతులు ప్రత్యేకము.

ఇఁక ఒత్తులనుగుఱించి నాలుగు వలసియున్నది. ఈఒత్తులలోనుగూడ

లవఱకును హల్వర్ణములకుఁ బ్రక్కన వ్రాయఁబడునవియే యైనందున నవి యెంతయును మన కార్యమున కనుకూలించియున్నవి. ఇక ౧౫ ఒత్తులు హల్వర్ణములకుఁ గ్రిందిభాగమున నుంచవలసియున్నవి. అవి మార్చుటకు వీలుపడదు. ఈఒత్తులను హల్వర్ణములకుఁ గ్రిందిభాగమున నుంచి ఖాళీస్థలమునందు క్వాడ్లనుంచి సర్దుకొనవలయును. ఇదియంత శ్రమమైనపనిగాదు. హాఫుబాడి(Half body) అను నర్ధపరిమాణముగల యక్షరములను జేయింపవలసిన యావశ్యకత లేదు. ఇప్పు డెట్లు పని జరుగుచున్నదో యింతకన్నను వేగముగనే పనిజరుగును.లినోటైపు,మొనోటైపు మున్నగుయంత్రములయం దీయక్షరముల నిముడ్చుకొనవచ్చును. స్టైపుగై టరును జేయించుకొనవచ్చును. ఈ మన తెలుఁగులిపియందలి ఒత్తులన్నియు నాగరలిపిలోని ఘ-ఢ-చ-ఝ-ఙ-క్ష-గ్న (గ్ర-ద్ధ-డ్య-శ్చ-డ్వ-జ్ఞ-ద్గ- అను నిత్యాప్యక్షరములందలి యొత్తులవలెఁ గలిపి పోయించవలసిన యావశ్యకత లేక విడివిడిగా నుండుటంబట్టి, మన తెలుఁగులిపియే సర్వవిధముల శ్రేష్ఠమని చెప్పవలసి యున్నది. ఒకటవ పటమునం దాయా వ్యంజనాక్షరములకు సంబంధించినయొత్తును దానిదానిక్రిందుఁ బ్రదర్శించియున్నాఁడను.

చూపుఁడు మూఁడవ పటము:—— ఇందు మనము ప్రస్తుతము వాడుచుండెడి తెలుఁగు ముద్రాక్షర మంజూష (Telugu case) ను బ్రదర్శించి యున్నాఁడను. నాల్గవపటమునం దీ సంస్కరింపఁబడిన క్రొత్త యక్షరముల నుంచుట కనువుగా నుండునటుల రెండువిధములగు మంజూషలను బ్రదర్శించి యున్నాఁడను. అందు (A) మంజూష ౧౦౭ అక్షరములును, ఒంట్లు, విరతులు మున్నగునవి యిముడుటకును, (B) మంజూష ఇ కార ఈ కారయుతములగు వ్యంజనాక్షరములు గలిపిన ౧౭౫ అక్షరములును, ఒంట్లు, విరతులు మున్నగునవి యిముడు టకనువుగా నుండును. అంత పెద్దదగు కేసు ఇంత చిన్నదిగా మార్పఁబడినది. ఇయ్యది కంపోసిటరుల శ్రమము తగ్గించును. ఇప్పుడు ఎనిమిదవ లొప్పిక్కు సమాధాన మీయఁబడినది. మచ్చునకు "శ్రీకాళహస్తి మాహాత్మ్యము" అను పదమును పుట ౧౫౭ చూడుడు. దానిని బరిశీలించి చూచిన నీ క్రొత్తయక్షరము లెట్లు కంపోసుచేయఁబడునది బోధపడఁగలదు.

ఇప్పుడు నేఁజేసిన మార్పులచొప్పున నీ తెలుఁగు లిపి ముద్రించినఁ గాని, వ్రాసినగాని యెట్టు లుండునో పాఠకమహాశయులకుఁ దెలియుటకై కొన్ని సంస్కృత శ్లోకములను, కొన్ని తెలుఁగుపద్యములను నైదవ ఆఱవ పటములందుఁ బ్రదర్శించియున్నాఁడను. వానిని జూచినఁ దేటపడఁగలదు.

మనము ముద్రణకలయందుఁ జాల వెనుకఁబడి యున్నారము. మనలిపికి సన్నిహితమగు కన్నడలిపియం దెన్నియోరకములగు ముద్రాక్షరములు చేయింపఁబడియున్నవి. వాటిని జూచియును మనవారి కీవిషయమున శ్రద్ధపుట్టకుండుట చాల శోచనీయము. మనము ప్రస్తుతము రెండుమూఁడురకములగు నక్షరములనే వాడుచున్నారము. అవి చాలవు. ఆంటిక్కులు (Antiques) మున్నగు వివిధములయిన ముద్రాక్షరము లావశ్యకములై యున్నవి. అవన్నియు నుండినఁగాని గ్రంథములను మనోహరముగా నుండునటుల ముద్రించుటకు వీలుపడదు. సంస్కృతగ్రంథములు విశేషముగా ముద్రింపఁబడుట వలన, కర్ణాటకదేశమందేమి, ద్రవిడదేశమందేమి, ఇతరస్థలములందేమి, మన తెలుఁగులిపియే కన్నడము మున్నగు నితరలిపుల కన్నను, మిక్కిలిప్రచారము గల్గియున్నది. ఇట్లు విశేషవ్యాప్తిఁ జెందియు, ముద్రణ విధానమునందు మాత్ర మితరలిపులకన్న వెనుకఁబడి యుండుట యెంతయు నవమానకర మైనవిషయము. పెద్దపెద్ద యక్షరములు లేనందున వార్తాపత్రికల విషయ సంగ్రహములను బ్రదర్శించెడి పోస్టర్లు ముద్రించుటకు వీలుగాకున్నది. ద్రావిడాద్యన్యభాషాపత్రికల పోస్టర్లు పెద్ద యక్షరములతోఁ దద్దయు రమణీయముగా ముద్రింపఁబడుచున్నవి. మనమేల యటుల ముద్రింపఁజాలకున్నారము? మన కీ ముద్రణవిషయమునందలి నిర్లక్ష్యభావమే. ఇకనైన నీ విషయమున మనవారు శ్రద్ధపుచ్చుకొనవలెను.

[శాపణమానము]

ఇందు నే సూచించిన కొద్దిమార్పులతో సంస్కరణ మొనరించి, ముద్రాక్షరములను జేయించి గ్రంథములను ముద్రించినచో, నితోధికముగాఁ బ్రచారము గల్గి లిపులతలమానికమై యీ తెలుఁగులిపి వెలయఁగల దని చెప్పుచున్నాఁడను. భాషాభిమానులు వెంటనే యీవిషయమున శ్రద్ధవహించి, కార్యరంగమునఁ బ్రవేశింతురు గాత!

తెలుఁగులిపియుఁ దత్సంస్కరణమును

ఎవ్వరేని భాషాభిమానులు ముద్రాక్షరనిర్మాణ కార్యాలయమును స్థాపించి యీనూతన ముద్రాక్షరములను జేయింపఁ బూనుకొందురేని, నా వల్లనైన శరీర కష్టము పడి యాపనిని పూర్తిగావించుటకు సర్వదా సంసిద్ధుండనై యున్నాఁడను.

అచిరకాలములోనే టైపురైటరు విషయమై కొన్ని విషయములను వ్రాసి, పత్రికాముఖమునఁ బ్రకటింప నుద్దేశించి యున్నాఁడ.

శ్రీకాశీవాసిమహావాతత్త్వము

[సర్వస్వామ్యములు వ్యాసకర్తవి.]

ప్రేమ పరీక్ష

శ్రీ శివశంకరశాస్త్రిగారు

(ద్వితీయ ఘట్టము)

లోన సదనాంతరంబున విశర్దికపై నుపవిష్టయై ప్రసా
ధని గొని, భిత్తిపై నిమదదర్పణమందు ముఖాంబుజాతముం
గినుగొని, వాలియున్న యలకల్ సవరించుచు, పార్శ్వకేశముల్
వెనుకకు దువ్వి, రాధ ఘనవేణిని దాల్చె బ్రసూనదామమున్.

తిలకము ఫాలభాగమున దీర్చి, కనుంగవ నున్న కాటుకం
జెలువుగ దిద్ది, హారములు చిక్కు తెమల్చి, విలోలకర్ణకుం
డలముల కాంతి పుంజములు నాట్యము సేయ గపోలపాళి, నా
కలికి లసత్కుచాంశుకము కట్టుకొనెన్ దరహాసరేఖతోన్.

రుచిరము కానివో నయనరోచన మైనదొ గోపకామినీ
ప్రచయ మనోధినాథునకు ప్రస్తుతమండన మంచు నెంతయున్
విచలితచిత్త రాధ నిజవేషము మార్ప దలంచు నంతలో
నచటికి నేగుదెంచినది యామె సఖీమణి తొట్రుపాటునన్.

సారశేంటి.

కనుగొని యామె సెచ్చెలిని కౌగిట జేర్చి "వచింపు నందనం
దను డెట నున్నవా డిపుడు? తప్పక వత్తు నటంచు దూతికం
బనిచెను జాముక్రింద యమునాతటసాంద్రతమాలవాటికిం
జని నిను బంపలేదు గద చయ్యన నగ్గొని పోవగా సఖీ?
అత డరుదెంచి నీవెనుక నంగణమందలి పొన్నచాటునన్
ద్రుతగతి డాగి నామనసు ధూర్తత బూని పరీక్ష సేయునా?
మతి యొకవేళ మారి ననుమాట చెవిం బడవేయ బంపెనా
కితవుడు నిన్ను నాకడకు కేవలముం గరుణావిహీనుడై?
చెలి, యిది యేమి నీవదనసీమ వివర్ణత గాంచె, దీర్ఘమై
వెలువడు నూరుపుల్, తెలుపు వేగమె వార్త" యటంచు శంకమై
బలుకగ రాధికావదనపద్మము జూడగ లేక భూమిపై
నిలిపి విలోకనంబులను నెవ్వగతోడ విశాఖ యిట్లనున్ :—
"అరుగుచునుంటి నందునిగృహంబున కేను, తదీయదాసి న
త్వరగ మనమ్ముతో నెదురు వచ్చుచు నుండగ నేను దానితో
'బిరబిర బోయె దెచ్చటికి భీతకురంగమువోలె చెప్పుమా
విరజ' యనంగ 'కృష్ణుకయి వెజ్జును బిల్వగబోదు నెచ్చెలీ!'
అనుటయు నాపె, నేను భవదంతికమం దెటొ వచ్చి వాలినా
ననుగు సఖీ, భవత్ప్రియున కంతతటాలున నేమి బాధయో
కను గొనగా దలం పపుడు కల్గనె లేదు విలోలమానసం
బున జనుచున్నా నా, కిపుడు పోయి కనుంగొని వత్తునా చెలీ?"
ఇటు వగతోడ నామె వచియింపగ, రాధికమోము వెల్లనై
తటుకున పార్శ్వమందలి వితర్దికమీదను వ్రాలి యుష్ణమై
బొటబొట బాష్పబిందువులు భూమిపయిం దొరగంగ, గుండియల్
తటతట లాడ, శోకరసదైవతమో యన నుండె నత్తరిన్.
"నిలువగ జాల నే నిచట నెచ్చెలి, నందకుమారు జూడ బో
వలయును తత్క్షణం" బనుచు వ్యాకులగద్గదభుగ్నకంఠయై
పలుకగ రాధ, యామెచెలి పాణి యొసంగుచు లేపె వేదికా
తలమ్మునుండి గోపహిమధాముని ధామము జేర్చుకోరికన్.

రాగం అర్ధణాకమ్మేశారు! నాజీవితమంతాచిల్లిగవ్వ కమ్మేశారు! ఎంత పని చేశారు! ఇప్పుడేం చేస్తారు? ఈరోగం మెలా కుదురుతుంది? ఏమిచ్చి మం దిప్పించడం? కానిముండా జబ్బుతో పిల్లవా డిలా బాధపడుతూ ఉంటే గారకాయల్లాగ మనమిద్దరము తింటూ రోజురోజుకూ పూతెక్కుతామా? ఎంతపని చేశారండీ! ఎంతపని చేశారూ! కూలిచేసి అయినా మిమ్మల్ని కూర్చోపెట్టి నేను పోషింతునే? మధుకరంచేసి అయినా మిమ్మల్ని మహారాజులాగు పోషింతునే! కన్నులు విప్పని కందు నాఅడ్డాల్లో బిడ్డడు! ఎంత పని చేశారు!"

అవధానులు తెల్లబోయి అలా నిలబడ్డాడు.

వెరపేల?

తురగా వేంకటరామయ్య గారు (కవితాసమితి)

౧

కష్టాలువచ్చినా? కాలమేతరిమినా
కన్నీరు రాల్చకే కలుష మెరుగనిచెలీ!
ప్రకృతి రంగస్థల
ప్రళయనాటకములో
నాడుటకు భయమేల?
పాడుటకు జంకేల?
ఆడవే పాడవే
హాయిగానాచెలీ!

౨

నాకు జయమేలనే? నీకు భయమేలనే?
వికసించితిమిమహా ప్రేమయోగాలకై
ఏకమై కరుణార
సైకమైన యనంత
జలధిలో మనచూపు
నిలిపి యొకటేపాట
నాలపింతము వీణ
నందుకోవే చెలీ!

౩

మాయలోకమునన్ను-మసిచేసి నిల్చునా?
ఎడబాటుయున ప్రేమ-లెష జేసి గెల్చునా?
వెఱ్ఱిపిల్లా! ఇంత
వెరపేల మరుపేల
ప్రేమలీలాసుధా
స్వామి రాధాకృష్ణ
వేణువే సత్యమై
వెలసె మనకోసమే.

ారశ ంటి.

౧

పూర్వం సుధర్ముడనే రాజు ఉండేవాడు. ఆయన మహాకర్మిష్ఠి. ప్రొద్దున కోడి కుయ్యటంతోనే లేచి ముఖప్రక్షాళనాదికములు చేసికొని యోగబలంచేత ఆకాశమార్గాన్ని వారాణసి కెళ్లి అక్కడ మణికర్ణికా ఘట్టంలో స్నానం చేసి మళ్లీ యింటికి వచ్చి ప్రొద్దుతిరిగేదాకా తపస్సు చేసుకుని పార్థివం చేసి భోంచేసేవాడు. బ్రహ్మణుడు చెప్పినట్లు ఆయన యింటిలోని అవిచ్ఛిన్నాగ్నిహోత్రం నుండి వచ్చే పొగలకి ఊదరపెట్టినట్లయి ఏదో మల్లేనో వున్న కలి మటుమాయమైపోయింది. కావ్యాలు వ్రాస్తూవున్నవాళ్లు ఆయన రాజ్యంలో కలిలేదని చెప్పటమేకాని ఆశబ్దము యొక్క శ్రవణ వల్లా అస్థితివల్లా తత్పూర్వంలో కలిఅనేదే లేదని.

ఇట్లా ఆరాజు రాజ్యం చేస్తోంటే వర్ణాలూ ఆశ్రమాలూ చక్కగా నడిచినై. వసంతకాలంలో వడగాడ్పులూ లేవు. నడివేసంగిలో వర్షాలూ లేవు. పిచ్చికలు పరిగ ఏరుకు తిన్నై గాని గుంపులుకట్టి చేలమీదికి దాడివెడలలేదు. ఆరోజుల్లో కాకులు మర్రిపళ్లమీదనే పడేవి. వడ్లు ఎండబోసుకుంటే వడ్లాన కాకీ గుచ్చుక్కెళ్లేదు.

గాయమూ ఆసంధ్యమూ అగ్నిహోత్రాన్నన్న బ్రాహ్మడు క్షత్రియుడి రాజ్యాంగంలోనూ చెయిపెట్టలేదు; శూద్రుడి మేడికోలా లాక్కోలేదు. ఏమగనాలి నవ్వూ లూ వీధిలో తోరణాలు కట్టలేదు.

వర్షాలకోసం కప్పల్ని ఊరేగించలేదు. గ్రహణాలప్పుడు పళ్యాలల్లో నీళ్లోసి రోకళ్లు నిలపెట్టలేదు. ఆరాజ్యంలో వ్యాజ్యాలు లేవు తీర్పులూ లేవు. ఇట్లా రోజులూ, నెలలూ, సంవత్సరాలూ, యుగాలూ గడచిపోయినై. ఒకరోజున ఆరాజు రాజ్యంలో ఒకక్షత్రియుడు గుర్రాన్ని యెక్కి ఒకకాపు పొలం దున్నుకుంటూంటే అట్లా వెళుతున్నాడు. ఆకాపు ఎడ్లని ఆపి ఆయుద్ధవీరుడివంక చూశాడు. చూసిచూసి తల్రతాళ్లు మేడికోలకు కట్టి క్షత్రియుడిదగ్గరకు వెళ్లి అన్నాడు—"అబ్బాయీ! నీవు చాలారోజులుగా యీగుర్రాన్ని ఎక్కటం ఈకత్తి పుచ్చుకోటం చూస్తున్నాను. నేనెన్నాళ్లని యీదున్నటం. ఇహ యిక్కణ్ణుంచి నువు దున్ను, నేను గుర్రాన్నెక్కుతా —

"క్షత్రియుడికి కోపం వచ్చింది. కోపం ఆపుకుని —"నీవు యుద్ధం చెయ్యలేవు. నేను దున్నాలేను. అల్లా చేసినా బాగా కుదరవు. నీవు పోయి దున్నుకో." అన్నాడు.

కాపు—'మహా నువ్వే యుద్ధం చేస్తావు లెద్దూ. అలవాటయితే నరి యెవరు పడితే వారే చేస్తారు.

శ్రుతి—నిజమే. మరి నా అంత అలవాటు నీకిప్పటికి కాదు. కనుక ఎవరిపని వారు చేస్తే బాగుంటుంది.

ఈతగాదా తెగింది కాదు. పదమంటే పదమని యిద్దరూ రాజుదగ్గరకు బయలుదేరారు.

రాజుగారు ఆరోజున యేవో విఘ్నాలు వచ్చి కాశీకి వెళ్లలేదు. దూరంగా వీళ్లిద్దరూ గంటుపెట్టిన మొగాలతో గుండెల్లోనూ కళ్లల్లోనూ రోషాలు పెట్టుకుని వస్తోంటే చూశాడు. చూట్టంతోనే సంగతి తెలిసింది.

ఆయన వాళ్లిద్దరికీ యెదురుంగా పోయి 'అబ్బాయిూ! మీతగాదా నాకు తెలుసు. నేను చాలారోజులు రాజ్యం చేశాను. ఇంక నేను అడివికి వెళుతున్నాను. మీతగాదా మీ క్రొత్త రాజుతో చెప్పుకోండి అని వెనక్కితిరిగి చూడకుండా అడివికి వెళ్లాడు.

౨

ఆయన కొడుకు ధర్ముడు రాజ్యానికి వచ్చాడు. ఈతగాదా ఆయనదగ్గరికి వచ్చింది. ఆయన కేమీ పాలుపోక వేదవేదాంగ పారంగతులూ, నిత్యాగ్నిహోత్రులూ అయిన బ్రాహ్మల్ని పిలిపించి వారికి నివేదించాడు. వారు తపోదృష్టితో చూచి-"అబ్బాయి! అట్లా వీలులేదు. ఎవరిపని వాళ్లు చెయ్యాలి శిందే. మీరు పోట్లాడకూడదు.—"అన్నారు. రాజు వారిమాటలతో తనకు కూడా దివ్యదృష్టి కలిగి వారన్నట్లే అన్నాడు. వాళ్లు ఎవరిదారిని వారు వెళ్లారు.

ధర్ముడు రాజ్యం చెయ్యటం మొదలుపెట్టాడు. అయనకు రోజూ కాశీవెళటానికి యోగశక్తి చాలక తన రాజధాని తీసికెళ్లి సిప్రానది వొడ్డున కట్టించుకుని అక్కడే స్నానం చెయ్యటం, అగ్నిహోత్రం చేసుకోటం, రాజ్యం పాలించుకోటం మొదలుపెట్టాడు.

ఇట్లాగే మళ్లీ అప్పుడప్పుడు తగాదాలు రావటం మొదలుపెట్టినై. ఆ బ్రాహ్మణుల్నే పిలిపించి రాజు వాళ్లచేత తీర్పు చెప్పించుకూ వచ్చాడు. రాజ్యం మొత్తంమీద సుధర్ముడిరాజ్యమల్లేనే నడిచింది. బ్రాహ్మణులకిమట్టుకి అగ్నిహోత్రాలమధ్యా, రాచకార్యాలమధ్యా తిరగట మయ్యింది. ఇట్లా చాలాయేళ్లు గడచినై.

ఒకానొకరోజున నొక బ్రాహ్మడు యూపదారువు తెచ్చుకుందామని కొడుకుని వెంట తీసుకుని అతనికి వేదం చెప్పుకుంటూ పూర్వపుపొలంకాపు దున్నుతున్న పొలంగట్టునే పోతున్నాడు. అప్పటికి ప్రొద్దువాటారుతోంది. కాపు దున్నిదున్ని అలసిపోయినాడు. చెమట పట్టి చెయ్యి మేడికోలమీంచి జారిపోతోంది. కాపు బ్రాహ్మణ్ణి చూశాడు. ఇట్లా అనుకున్నాడు. "ఆ బ్రాహ్మడు చూడు ఎంత ఎర్రగా వున్నాడో. నావొళ్లు సూర్యుడి వేడికి నల్లపడ్డది. ఆయన సుఖంగా ఇంట్లో కూర్చుంటోంటే దబ్బపండులా వున్నాడు. దున్నిదున్ని నా రెక్కలు విరిగిపోతున్నై. ఇక నేను లేనబ్బా! ఎల్లకాలం వక్కడుదున్న[illegible]గేమిటి." అనుకుని ఆయనదగ్గ[illegible]ంటి.

"ఏమండీ! నే నీపొలం చాలానాళ్లుగా దున్నుతున్నాను. ఇంక నాకు శక్తిలేదు. నేను మీకు మళ్లే వేదాలు చదువుతాను. మీా రీపొలం దున్నండి." అన్నాడు. బ్రాహ్మడు నివ్వెఱపోయినాడు. "అబ్బాయి! దానికేమి! నేను ఏదైనా చేస్తాను. నీవైనా, నేనైనా రాజు చెయ్యమన్నదికదా చెయ్యాలి. అతనిదగ్గరకు పోయి ఆసంగతి కనుక్కుందాంరా" అన్నాడు. ఇద్దరూ కదలి రాజాంతఃపురందక్కు నడిచారు. రాజు ధర్మమూర్తి కొలువుతీర్చికూర్చున్నాడు. ప్రక్కనే ప్రాడ్వివాకులూ కూర్చున్నారు.

ఈ బ్రాహ్మణుడూ, కాపూ వెళ్లారు. బ్రాహ్మణుడు రాజును చూచి-"మేమిందుకొచ్చాము. ఇదీసందర్భం" అన్నాడు. రాజు ప్రాడ్వివాకులవంక తిరిగి చూచాడు. యోగదృష్టి పెడతిరిగిందా అన్నట్లు వారి కళ్లచివరలు చెక్కిళ్లమీాదికి వ్రాలినై. ప్రయత్నంమీాద దృష్టి భ్రుకుటికి లగించి వారు "అట్లాకాదు. ఎవరిపని వారు చేయవలసినదే"నన్నారు. రాజుకూడా అట్లాగే నన్నాడు. బ్రాహ్మణుడు కాపుని చూశి "సరేనా" అన్నాడు. కాపు అన్నాడు.-"అయ్యా! నాకు న్యాయం జరుగలేదు. ఈయనా బ్రాహ్మడే వారూ బ్రాహ్మలే. అందుచేత వారి తీర్పు కూడ పనికిరా"దన్నాడు.

రాజు—అట్లా కాదు. వారి తీర్పు తీర్పు అట్లా చెప్పింది నేనేను. నాబుద్ధికి ది. ఇంక వెళ్లు. అన్నాడు.

కాపు—మహారాజా! మీా అచ్ఛమైన బుద్ధి వారిబుద్ధిమూలంగా కలుషితమైంది. మీారు మళ్లీ విచారించాలి—అన్నాడు.

రాజు తటాలున లేచి నిల్చుని "నేను అడివికి వెళ్లేవేళయింది. ఈ సంగతి తరవాత రాజుతో చెప్పుకోండి." అని కిరీటం భుజకీర్తులూ, ఖడ్గం సింహాసనంమీాద పెట్టి అడివికి నడచి వెళ్లాడు.

3

ఆయనకొడుకు ధర్మరాజు రాజ్యానికి వచ్చాడు. మళ్లా ఆయనదగ్గరికి ఈ తగాదా వచ్చింది. ఆయనా ప్రాడ్వివాకులని అడిగాడు. వాళ్లు పూర్వపుతీర్పు చెప్పారు. కాపు మళ్లీ ఆపూర్వపు అభ్యంతరం చెప్పాడు. రాజు కాపుని ఒప్పుకోమన్నాడు. కాపు ఒప్పుకోనన్నాడు. రాజు ఖడ్గము చూపించి ఒప్పుకోకతప్పదన్నాడు. కాపు వెళ్లిపోయినాడు. మళ్లీ రోజులు ఇట్లా గడచినై. ప్రతిదానికీ రాజు ఖడ్గం చూపించాలిసివచ్చింది. క్రమంగా రాజ్యంలో వ్యాజ్యాలూ ఎక్కువయినై. రాజుకూడా విసుగు పుట్టి ఎన్నిసార్లని ఖడ్గం చూపిస్తామని ఒక్కొకప్పుడు ఖడ్గాన్ని చూపించటం మానివేశాడు. ఎప్పుడూ రాజు ఖడ్గం చూపించలేదో అప్పుడు రాజు తమ వేపు నున్నాడని లోకం మారిపోవటం మొదలెట్టింది.

ఈరాజుకి ముగ్గురుకొడుకు లున్నారు. పెద్దవాడిపేరు సుధర్ముడు; రెండవవాడిపేరు

ధర్ముడు; మూడవవాడిపేరు ధర్మరాజు; తండ్రి పేరూ కొడుకుపేరూ ఒకటేమిటని యితన్ని 'రాజు'అన్నారు.

తన పెద్దకొడుకైన సుధర్ముడు తాత గారల్లే రాజ్యం బాగుచేస్తాడని యీధర్మరాజుకి ఆశ. రోజులు గడుస్తునై౧.

రాజుకి కొన్ని తెలిసీ కొన్ని తెలియకుండా రాజ్యంలో మార్పులు జరుగుతునై౧. బ్రాహ్మలు కొందరు పొలాలు దున్నుతున్నారు. కాపులు కొందరు వేదాలూ చదువుతున్నారు. క్షత్రియులు యుద్ధాలు మానేరు. వైశ్యులు పేరుమాత్రం మిగిలారు.

వ్యాజ్యాలు, తగాదాలు, పితూరీలు రోజుకురోజు పెరిగిపోయినై. ఎప్పటివప్పుడు లెక్కలు వ్రాయించి వాటి వయినమంతా తాటాకుల్లో నిలవచేయించారు. కొత్త వేవయినా వస్తే రాజు విచారిస్తాడు కాని ప్రాతమోస్తరు తగాదాలయితే ఆతాటాకులు తిరగెయ్యటం. తీర్పు అందులోకిమల్లే చెప్పటం. రాజు కీకష్టం ఎక్కువై యిందుకు కొందర్ని నియమించాడు. వారు తాటాకుల్లో ఒకమోస్తరుగా వుంటే వీరు ఇంకోమోస్తరుగా చెప్పటం మొదలుపెట్టారు. దేశంలో మరి కొంత ధర్మం ఈప్రకారంగా బయలుదేరింది.

రోజుకురోజు పోను రాజుదగ్గరికి విషమ వ్యాజ్యాలు రావటం మొదలు పెట్టినై. రాజు కావ్యాజ్యాలు అర్థంకాలేదు సరికదా అటువంటి వ్యాజ్యాలు వచ్చేందుకు అల్లాంటి పరిస్థితులు ఎట్లా కలిగినయ్యోకూడ తెలియలేదు. చివరకి కనుక్కుంటే తన ధర్మాధికారులు తాటాకుపుస్తకాల వ్యాఖ్యానాలవల్ల అని తేలింది.

రాజు దీర్ఘంగా విచారించాడు. మళ్లీ రాజ్యం పూర్వంమోస్తరుగా చెయ్యటం అసంభవం అని తెలిసింది. తన తాతతండ్రులకిమల్లే అడివికి పోదామా అనుకున్నాడు. ఇంతలో రాజుకి పెద్దరుగ్మత వకటి సంభవించి దానితో కొన్నాళ్లు మంచంపట్టి మరికొన్నాళ్లకి గతించాడు. తండ్రికి నిత్యకర్మ చేసిన పదునాలుగు రోజులూ సుధర్ముడిదగ్గరకు రోజుకు వందా, వెయ్యీ వ్యాజ్యాలు తయారయినై. ఆయన అన్నీ నిలవచేసి కర్మఅయినతరవాత చూస్తానన్నాడు.

కర్మఅయినతరవాత ఒకరోజున కొలువు తీర్చాడు. మొదటి వ్యాజ్య మిది:

ఒక బ్రాహ్మణస్త్రీయందు బ్రాహ్మణుడొకడు శూద్రు డొకడు ఇద్దరు కొడుకులను కన్నారు. ఆ బ్రాహ్మడికి ఊరిపౌరోహిత్యం వుంది. ఈ శూద్రుడికి రెండెకరాలు కొండ్ర వుంది. వాళ్లిద్దరూ పౌరోహిత్యం కొండ్రా రెండూ దానికిచ్చి చచ్చిపోయినారు. ఈకుర్రవాళ్లు పెద్దవాళ్లయ్యారు. బ్రాహ్మడికి పుట్టినవాడికి పొలందున్నాలని వుంది. శూద్రుడికి పుట్టినవాడికి పౌరోహిత్యం చేద్దామని వుంది. కాని ం[illegible] ద్రుడు తనపొలం పుట్టా వదిలిపెట్టారంటే.

బ్రాహ్మడు వ్యాజ్యం తెచ్చాడు. వాడికి పొలమూ పౌరోహిత్యమూ ఎల్లా వస్తై అని.

సుధర్ము డీవ్యాజ్యము విని తెల్లపోయినాడు. చుట్టుపట్లనందరూ 'అయ్యా! ధర్మం చెప్పాలిశింది'అన్నారు. సుధర్ముడు "ఈసంగతి ధర్మానికి అతీతమయిన విషయం. ఈధర్మం నాతరవాతరాజు చెపుతాడు. మానాయనగారు అడివికిపోదామనుకున్నాడు. కాని వెళ్ల లేకపోయినాడు. ఆయనబదులు నేను వెళ్లాలి" అని ధర్మాసనం వదలిపెట్టి అడివి కేసి వెళ్లాడు. ఆయనతరువాత ఆయనతమ్ముడు ధర్ముడు రాజ్యానికి వచ్చాడు. ఈవ్యాజ్యము యథాప్రకారముగా ధర్ముడిదగ్గరకు తీర్పుకి వచ్చింది. ధర్ముడికి దానిలోని ధర్మాధర్మాలు తెలియలేదు. సరే, రేపు చెపుతానని వాయిదా వేశాడు.

ఆరాత్రి యిట్లా ఆలోచించాడు. "ఇందు ధర్మమేమిటి? వీడిపొలం వాడి కెట్లా వస్తుంది. వాడి పౌరోహిత్యం వీడి కెల్లా వస్తుంది. ఈ బ్రాహ్మడు పొలం దున్నటం ఏమిధర్మం. ఈశూద్రుడికి పౌరోహిత్యం ఎల్లా చెల్లుతుంది. వీళ్లతండ్రులు నిజంగా బ్రాహ్మణశూద్రులేనా? అయితే వీళ్ల కిట్లా విపరీతబుద్ధు లెల్లా కలిగినై. ఒకస్త్రీయందు వీరిద్దరికి సంతాన మేమిటి? వీరిసర్వవృత్తాంతమూఅధర్మమయంగా వుంది. వారి తల్లితండ్రుల యధర్మం అట్లా పెట్టి వీరికి విభాగం చేద్దామా అంటే వీళ్లు ఎవ ళ్లెవరో నిర్ణయ మెట్లాగా? సాక్షుల చేద్దామా సాక్షులు నిజము చెప్పుదు రని విశ్వాసమెల్లాగా?" అని ఆలోచించి ఆలోచించి ఏమీ తెగక, "ఏసంగతీ నాబుద్ధి నిర్ణయించలేనప్పుడు నాకు ధర్మము ఇదీ అని గట్టిగా తెలియనప్పుడు నేను రాజ్యం చెయ్యటం ఎందుకు? నేను రాజుగా వుంటానికే తగను. మహాతపశ్శక్తివల్ల ఏమహానుభావునకు నిజం తెలుస్తుందో,ఎవడిబుద్ధి ధర్మనిర్ణయంలో నిస్సందేహంగా వుంటుందో రాజు వాడు." అని నిర్ణయించుకుని అర్ధరాత్రివేళ లేచి యెవరికి చెప్పకుండ యెక్కడికో లేచి ధర్ముడు వెళ్లిపోయినాడు.

మరునాడు ప్రొద్దున రాజుకోసం అందరూ వెదికారు. వారం పదిరోజులు తిరిగిన చోటు తిరక్కుండా,వెతికినచోటు వెతక్కుండా చూశారు. రాజు లేడు సరే; రాజు పోయినాడంటే పోయినాడనుకుని ఆయన తమ్ముడు 'ధర్మరాజు'ని (అనగా 'రాజు' అన్నవానిని) రాజుగా చేశారు.

'రాజు' రాజవటంతోటే దేశమంతా చక్కగా మారిపోయింది.

ఆవ్యాజ్యం 'రాజు' వద్దకి వచ్చింది. అందరూ అన్నారు. "అయ్యా! ఈ ధర్మం నిర్ణయించలేక మీపెద్దన్నగారు అడివికి లేచిపోయినారు. చిన్నన్నగారు ఎవరితో చెప్పకుండా పరారి అయినాడు, తమరు చెప్పాలి. లేకపోతే దేశంలో ధర్మం వుండదు."అని

రాజు పగలపడి నవ్వాడు. అన్నాడు కదా "ఛీఛీ! ఈ మాత్రానికా! వాడొక

పెద్దన్నా వీడొక దద్దన్నానూ. మీరు నన్నే మొదట రాజునిచేస్తే ఈగోల వుండేదా! ఇదుగో చూడండి. ఈ ధర్మం రెండువిధాలగా వుంది. చూసుకోండి. ఈ బ్రాహ్మడు పొలం చెయ్యటం, ఆశూద్రుడు పౌరోహిత్యం చేయించటం. వీడు పొలంచేస్తే వచ్చే ధాన్యమూ అన్నీ ఆశూద్రుడి కిచ్చెయ్యటం; వీడు పౌరోహిత్యం చేస్తే వచ్చే బియ్యమూ, కాన్లూ ఈ బ్రాహ్మడికి యిచ్చేయ్యటం—ఇది ఒకమోస్తరుతీర్పు. రెండవతీర్పు-ఎట్లాగంటే-వినండి: వీడు సగం పౌరోహిత్యా, వాడు సగం పౌరోహిత్యం—వీడు సగం పొలంవాడు సగం పొలం చేసుకోటం—ఇది తేలిక—"అని—"ఈమాత్రం తేలికపనికి ఇంతహడావడా? దానమ్మకడుపుకాల!" అన్నాడు. సభంతా జయజయధ్వానాలు చేశారు. వాళ్లిద్దరూ రెండోతీర్పు ప్రకారం నడుచుకుంటామన్నారు.

తరవాత 'రాజు' ఉన్న వ్యాజ్యాలన్నీ సులువుగా తీర్పులు చెప్పాడు. సూత్రం ఇల్లాగోయి అనిచెప్పి తన ధర్మాధికారులకి అప్పచెప్పాడు. వారూ 'రాజు' చెప్పినట్లు చేస్తున్నారు. ఎవడు ఎన్ని ఎక్కువవ్యాజ్యాలలో తొందరగా తీర్పులు చెప్పిపంపేస్తే వాడూ మొగాడూ ఆరాజ్యంలో. వాడికి 'రాజు'తత్త్వం బాగా తెలిసినట్లు.

'రాజు'రాజ్యం ఆదేశంలో ఇల్లా అవ్యాహతంగా సాగుతోంది.

ఎవడైనా ఎప్పుడన్నా రాజుతో "మీ ముత్తాతగారు సుధర్ముడని వుండేవారట. వారి కాలంలో వ్యాజ్యమంటూ లేదట" అని చెప్పితే—రాజు—అవి అన్నీ బొల్లిబొల్లిమాటలోయి, మాముత్తాత అనేవాడు అసలు లేడు. ప్రపంచమంతా మానాన్నతో మొదలెట్టి వుండాలి. నేనెరిగివున్నప్పటినుంచే ఈప్రపంచకం అసలు కన్నుతెరిచింది. ఆసంగతి నాకు తెలుసు" అంటాడు. అందరూ వూరుకుంటారు. వాళ్లూ నిజమే అనుకుంటున్నారు. ఒకరోజున మెవడో కాదంటే రాజు వాణ్ణి వురి తీయించాడు.

అనసూయ

జి. జాషువగారు



విజయవిలాసుని వినుతింపఁదలఁచిన జక్కన్న కోరమీసాలుదువ్వె
జక్కన్నకవనంబు చక్కనిదనిపల్కు పినవీరకవినాల్క వెళ్లఁబెట్టె
పినవీరకవి పల్కు వెలఁదికిఁ బ్రియుఁడన్న గండపెండారంబు గల్లుమనియె
పెద్దన్నయాంధ్రకవి పితామహుం డన్న రామభూషణుఁ డంబరంబుసూచె
భట్టుమూర్తికిఁ గవిరాజపట్టమీయ-దిట్టి లింగఁడు చేపలబుట్ట సూపె
అందఱందఱు మహనీయు లని తలంచి-యొకనమస్కార మర్పించి యూరకేంటి.

౨

నన్నయ తిక్కనాది కవినాథుల పంచమవేద మంతలో
పిన్నని నవ్వుదోఁప నగుపించి, "మహాత్ముల విస్మరింతురే
పిన్నలు, మంచి" దంచు నుశివెం దలవాంచితి, నంత "వారిదే
మున్నది మమ్ముఁ జూడు"మనుచుండిరి భోజసభాకవిప్రభుల్.

౩

పదలాలిత్య మెసంగ దండివచియింపంజొచ్చె, "నర్థంబు సం
పద కావ్యేందిర కంగపుష్టి గలిఁగింపం జాలు" నంచున్ సభా
సదులం దుండి వచించె భారవి, స్వహస్తన్యస్తకాదంబరీ
మద మేపారగ భుక్తశేష మని సంభాషించె, బాణాఖ్యుఁడున్.

౪

ఉపమానంబుల నిగ్గుదోఁప బహుకావ్యోత్పత్తిఁ గావించి, వా
ర్ధిపరీతాఖిలధారుణీతలనుతశ్రీ నందికొన్నట్టి, నే
రుపరిం గాంచితిఁ గాళిదాసకవివర్యున్ జెంత నక్కాళికా
చపలాక్షిన్ జపలాలతాంచితవపుస్సౌందర్యలీలావతిన్.

౫

అలకాపట్టణమార్గమధ్యమున మేఘాకారతన్ దాల్చి, "నీ
పలు కన్మన్మదభంజనంబు నొనరింపన్ సాగె, దిఙ్నాగుఁడన్
విలసత్కావ్యకళావిశారద, కృపాభిక్షార్థి"నం చొక్కఁడం
జలియొగ్గం జని కాళిదాసకవి కీషత్కంఠగాద్గద్యతన్. (?)

౬

"పరిపూర్ణప్రతిభావిభాసియగు విద్వాంసుం డసూయామతిన్
బరికింపండు, పరాయికబ్బములు, దిఙ్నాగాభిధానా దిగం
తరదంతిప్రతిమానపండితమహేంద్రా! నీతుమాదృష్టి, సం
స్మరణీయం"బని మ్రొక్కె భూమిపతి మెచ్చన్ గాళిదాసాఖ్యుఁడున్.

౭

ఆపలుకు లచటి గర్వో-ద్దీపితులగు కవులమది గుదించె నసూయా
తాపములు దీరెఁ గాళీ-భూపతుల మొగాన నగురె ముసిముసినగవుల్.



గుడ్డి గుఱ్ఱం

శిష్టా రాధాకృష్ణయ్యగారు

అనంగానంగా ఒకవూళ్లో ఒక కాపువాడున్నాడు. ఆతని కొక గుఱ్ఱం వుంది. దాన్నెక్కి రోజు షికారుకు పోతువుండేవాడు. ఒకరోజున అతను ప్రక్కవూరికి గుఱ్ఱాన్నెక్కి పోయాడు. ఒక యింటిముందర ఆగి గుఱ్ఱాన్ని బయుట వుంచి లోపలికి పోయాడు. ఇంటి యజమానుడితో 'ఆషామాషీ'లు మాట్లాడుతూ వున్నాడు కాపు. గుఱ్ఱం బయట ఉన్నసంగతి ఒక షావుకారు కనిపెట్టాడు. దాన్ని దొంగలిద్దామని ఉద్దేశం కలిగింది అతగాడికి. వెంటనే గుఱ్ఱందగ్గర కొచ్చాడు. దానిమీద ఎక్కి కళ్లెంలాగి "ఛల్ ఘోడా" అన్నాడు. గుఱ్ఱం పరుగెత్తింది.

ఇంతలో కాపు బయటి కొచ్చాడు. గుఱ్ఱాన్ని ఎక్కుదామని ఆతడి ఉద్దేశం. గుఱ్ఱం మాయమైపోయింది. అటూఇటూ చూశాడు. దూరంగా యెవడో తనగుఱ్ఱాన్ని ఎక్కిపోతున్నట్టుగా గ్రహించాడు. వాణ్ణి పట్టుకుందామని పరిగెత్తాడు. ఎంత సేపటికి వాడు చిక్కలే. అంచేత కాపువాడు బాగా అలిశిపోయాడు. ఎట్టాగయితేనేం చివరకు వాణ్ణి పట్టుకున్నాడు. "ఎందుకు ఆపేవావు? గుఱ్ఱం నాది" అన్నాడు షావుకారు. "అయ్యో! దేవుడా! ఈ గుఱ్ఱం నాది" అన్నాడు కాపు. ఇద్దరు ఈ విధంగా పోట్లాడుకోటం మొదలెట్టారు.

చివర కిద్దరు మునసబుదగ్గరకు పోయారు. మునసబ్ ఎదుటకూడా యిదే మాదిరిగా "గుఱ్ఱం నాదంటే నాది" అని తగాదాలాడారు. మునసబుకు ఏం తోచలేదు. ఇంతట్లో కాపువాడు తన వుత్తరీయంతీసి గుఱ్ఱం మొఖాన వేశి "ఈ గుఱ్ఱానికి ఏకన్ను గుడ్డిది" అన్నాడు. షావుకారు వెంటనే "ఎడంకన్ను" అన్నాడు. కాపువాడు గుఱ్ఱంమొఖంమీదనుంచి గుడ్డ తీశాడు. "అయ్యో! చూడండీ! ఈ గుఱ్ఱం అసలు గుడ్డిదే కాదు. వీడు దీనికి ఎడమ కన్ను గుడ్డి అంటాడు. న్యాయం ఆలోచించండి" అని మునసబుతోనూ, అక్కడికొచ్చిన వాళ్లతోనూ చెప్పాడు. అందరు ఆశ్చర్యపోయారు. గుఱ్ఱాన్ని కాపుకు ఇచ్చారు. షావుకారికి బుద్ధి చెప్పారు. కథ కంచికి-మనం మామూలుపని'

మూఢభక్తి

బొడ్డు బాపిరాజుగారు

అనగా అనగా ఓ ఊరిలో ఓ గొల్లా డున్నాడు. వాడు రోజూ ఉదయమే మేకల మందను తీసుకొని దగ్గిర ఉండే ఒక అరణ్యంలోకి వెళ్లి సాయంత్రం కావడంతోటే ఇంటికి తోలుకొని వచ్చేవాడు. ఇట్లా ఉంటగా ఒకనా డుదయం గొల్లవాడున్న అరణ్యంలో నుంచే ఒక బ్రాహ్మడు పొరుగూరికి వెళ్లుతున్నాడు. గొల్లాడికి బ్రాహ్మల్ని చూస్తే చాలా భక్తిగా ఉండేది. అంచేత సాక్షాత్తు మహేశ్వరుడిలా ఉన్న ఆ బ్రాహ్మణ్ణి చూసి



"అయ్యా! అయ్యా! దండాలు." అని చెప్పి తీసుకొనివచ్చి మంచి మేకపాలు చెంబుడు పితికిచ్చాడు. బ్రాహ్మడు కూడా ఆ పాలు త్రాగి సంతోషించాడు. అప్పుడు గొల్లాడు చేతులు కట్టుకొని "అయ్యా! బగవంతుడు పెత్తెక్షం అయ్యేటట్టు ఏదేనా ఒహ మాంచి మంత్రం చెప్పండీ!" అని పీడించాడు. బ్రాహ్మడు వాడి తెలివితక్కువకు నవ్వుకొని 'చెప్పకపోతే బాగుండ' దని ఇట్లా చెప్పాడు.—"బొల్లి గద్ద నెక్కిన నల్లనయ్యా! భోంచేసి పోదుగాని రావయ్యా!"—ఈ మంత్రం చెప్పి వాడిత్తో అయిదారుసార్లు అనిపించి బ్రాహ్మడు తన దారిని తాను చక్కాపోయాడు.

గొల్లాం డారోజుననే తాను తెచ్చుకున్న అన్నం మూట విప్పి బ్రాహ్మడు చెప్పినట్టు— "బొల్లిగద్ద నెక్కిన నల్లనయ్యా! భోంచేసిపోదుగాని రావయ్యా!" అని అన్నాడు. ఎవరూ రాలేదు. అట్లాగే రెండు, మూడు, పది, వంద, వేయి, లక్ష, కోటిసార్లు అన్నాడు. కానీ, ఎవరూ రాలేదు. "ఆయన్రాందే నే భోంచెయ్యను. సస్తే సచ్చాను." అలాగే సాయంత్రం వరకూ దీక్షపట్టి "బొల్లిగద్ద నెక్కిన నల్లనయ్యా! భోంచేసి పోదుగాని రావయ్యా!" అంటూ అంటూనే ఉన్నాడు. అనగా అనగా దేవుడి కూడా "పాపం! గొల్లాడు చనిపోతాడేమో" నని దయగలిగి తన బొల్లిగద్దనెక్కి



నల్లనిసామి బొల్లిగద్ద నెక్కివచ్చి భోంచేసి పోతున్నాడు తప్పకుండా" అని అన్నాడు. బ్రాహ్మడు ఆమాటలు విని మొదట నమ్మలేదుగాని చివరకునమ్మి నిర్ఘాంతపొయ్యాడు. "ఒరే! ఒరే! గొల్లా! ఈరోజున నీవ్వూ ఆయనా కలసి భోజనం చేస్తూ ఉన్నప్పుడు నేనా రావిచెట్టువెనుక దాగుంటాను" అనిచెప్పాడు బ్రాహ్మడు. గొల్లాడు కూడా సరేనని తలఊపాడు.

ఎప్పటి ప్రకారం మధ్యాహ్నం గొల్లాడు — "బొల్లిగద్ద నెక్కిన నల్లనయ్యా! భోంచేసిపోదుగాని రావయ్యా!" —అని ముమ్మారు పిలిచాడు. గరుడ వాహనారూఢుడై శంఖచక్రగదాద్యాయుధములతో నీలమేఘ శ్యాముడై శ్రీ విష్ణుమూర్తి చక్కావచ్చి ఆ



వచ్చాడు. రావటంతోనే గొల్లాడు ఉప్పొంగిపోయి తనదగ్గిర కూర్చోపెట్టుకొని తెచ్చుకున్న అన్నంలో సగం ఆయనకు పెట్టి మిగతా సగం తాను తిన్నాడు.

ఇట్లా రోజూ భోంచేసే సమయానికి దేవుణ్ణి పిలవటం ఆయనా తనూ కలిసి తింటూ ఉండడం జరిగేది. ఇట్లా ఉండగా కొన్నాళ్లుపోయింతరువాత తిరిగి ఓరోజున ఆ వెనుకటి బ్రాహ్మడు తనూరికి పోతూ అట్లావచ్చాడు. బ్రాహ్మణ్ణి దూరాన్నుంచి చూచీచూడడంతోనే పరుగెత్తుకొని వెళ్లి కాళ్లమీద పడి నమస్కారం చేసాడు గొల్లాడు. బ్రాహ్మడు నవ్వుతూ "గొల్లా! ఆమంత్రం పారాయణచేస్తున్నావా?" అని అడిగాడు. గొల్లాడు చేతులుకట్టుకొని నిలవబడి "మామయ్య మంత్రం పెబూ! రోజూ



వెత్తిగొల్లాడి సహపంక్తిని చలిదికూడు కుడిచాడు. ఆ వింతంతా చూసి బ్రాహ్మడు ఆశ్చర్యపడి ఆరోజున భగవంతుణ్ణి చూచినందుకు 'ధన్యోస్మి' అనుకున్నాడు. భోజనంచేసి విష్ణుమూర్తి తనవాహనాన్నెక్కి ఆకాశమార్గాన ఎగిరిపోయాడు.

తరువాత గొల్లాడు బ్రాహ్మడి దగ్గరకువచ్చి 'చూచారా?' అని అడిగాడు. బ్రాహ్మడు చూచానని తలత్రిప్పి ఇట్లా అన్నాడు. "ఒరే! గొల్లా! గొల్లా! రేపు నీతో భోంచేసి ఆయన వెళ్లబోయే సమయానికి ఆయనకాళ్లు గట్టిగా పట్టుకో; నీవు కూడా ఆయనతోపాటు స్వర్గానికి వెడతావు" అని నొక్కినొక్కి చెప్పాడు. గొల్లా 'డల్లనే' అన్నాడు.

మర్నాడు కూడా బ్రాహ్మడు ఆ చెట్టుచాటునే దాగున్నాడు. శ్రీ మహావిష్ణుమూర్తి యథాప్రకారం వచ్చి భోంచేసి తన లోకానికి పోయే సమయాన చటుక్కున గొల్లాడు ఆయన కాళ్లు గట్టిగా పట్టుకొని పైకి లేచి పోతున్నాడు. ఇది చూచి మరుగుననున్న బ్రాహ్మడుకూడా తత్క్షణం పరుగెత్తుకొనివచ్చి గొల్లాడి రెండుకాళ్లు పుచ్చుకున్నాడు. ఆపళంగానే వారిద్దరితోపాటు బొల్లిగద్ద నెక్కిన నల్లనయ్య తన లోకానికి వేంచేశాడు.

కథ కంచికి వెళ్లింది; మనం మన ఇంటికి వచ్చాం!

కోమటి యుక్తి

శ్రీమతి బొడ్డు సీతామహాలక్ష్మిగారు

అనంగా అనంగా ఒకరాజున్నాడు. ఆ రాజు దగ్గర ఓమంత్రి ఉన్నాడు. ఆ మంత్రి మంచి తెలివైనవాడు. ఒకరోజున రాజు మంత్రిని చూచి "మంత్రీ! మంత్రీ! మన రాజ్యంలో అందరికంటే మోసగాండ్రెవరు?" అని ప్రశ్నించాడు. అది విని మంత్రి ఏమన్నాడంటే-"ఓమహారాజా! మన ఈ రాజ్యంలో అందరికంటే కోమట్లేమోసగాండ్రు." అని జవాబుచెప్పాడు. ఆమాటలు నమ్మక రాజు "రేపటి లోగా నాకు తగిన నిదర్శనం

చూపిస్తేనే చూపించావ్ ! లేకపోతే నీపనుంది" అన్నాడు మంత్రితో. మంత్రి 'సరే' నని వెళ్లిపోయాడు.


ఆనాడే మంత్రి ఆ రాజ్యంలో ఇలాదండోరా వేయించాడు. ఏమనంటే "ఈ రాజ్యంలో ఉన్న ప్రతికోమటిన్నీ ఇంటికి ఒక శేరుచొప్పున మంచి చిక్కనిపాలు తీసుకొనివచ్చి రాజుగారి కోటగుమ్మంవద్ద పెట్టేపెద్ద గంగాళంలో



పొయ్యాలి. అలా పొయ్యనివాళ్లను దండిస్తారు" అని.

ఆ చాటింపు విని ప్రతికోమటిన్నీ తనలో తాను ఈలా ఆలోచించుకున్నాడు.—'ఎటు లేదన్నా ఈ రాజు రాజ్యంలో పదివేల కోమటి గడప ఉంది. నేను ఒక్కణ్ణి పాలు తీసుకొని వెళ్లక నీళ్లుతీసుకవెళ్లినా ఫరవాలేదు. తొమ్మిదివేల తొమ్మిదివందల తొంబైతొమ్మందుగురిలో నా అజ ఉండనే ఉండదు. నానీళ్లు వాళ్లు తెచ్చిన పాలల్లో కలిసేపోతాయ్!' అని అందరూ ఈ విధంగానే ఆలోచించుకొని ఎవరిమట్టుకు వారు 'నేనొక్కణ్ణేగదా!' అనుకొని ఒకరికి తెలియకుండా వేరొకరు నీళ్లుతీసుకొని వెళ్లి గంగాళంలో పోసేసి నడీ చప్పుడు లేకుండా చక్కా వచ్చారు.

ఇట్లా జరుగుతుందని ముందే అనుకున్న మంత్రి మరునా డుదయమే రాజుగారితో జరిగిన సంగతీ సందర్భాలన్నీ చెప్పి తీసుకొనివచ్చి



మూతతీసి రాజుకు చూపించాడు. ఆపెద్ద గంగాళంనిండా నీళ్లేకాని పాలచుక్క ఒక్కటైనా లేదు. రాజు కోమట్ల నందరిని పిలవనంపి వారిని చూచి నవ్వుతూ "కోమట్లెంత మోనగాండ్రమ్మా!" అన్నాడు. తన మంత్రియొక్క కుశాగ్రబుద్ధికి చాలాచాలా సంతోషించాడు. అప్పట్నించీ కోమట్లే అందరికంటేనూ మోనగాండ్రన్నమాట ఖాయంగా నిల్చిపోయింది.

అంతే. కథ కంచికిపోతే మనం మనింటికి వచ్చాం.

పాత పాటలు

సంపాదకుడు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు

ఈపాటలు ద్విపదలో నున్నవి. వీథిభాగవతులు పాడే పాటలు, చెక్కలు, స్త్రీలపాటలు, జోల, ఉయ్యాల, పాటలు—ద్విపదలోనే యుండును. ఆంధ్రభాషాపదభండారము ద్విపదయే.

వాఙ్మయ మెరుగని గృహజీవనము ఇంతవ్వపడి యుండెను. తల్లి పిల్ల, అన్న చెల్లెలు, అత్త మేనల్లుడు సోదరులు, వీరందరికి ఒకరియెడ మరి యొకరి కుండు లలితప్రేమానుబంధము అడవి మల్లెలవలెనే నాగరికుల మనుకొను వాఙ్మయకారుల దృష్టి నాకర్షింపదు. సాధు జీవనులగు గృహిణులీయుంశములను, తమవలెనే మందగామి యగు భావనతో చేర్చి అంతఃపురగర్భములలో పాడుకొందురు. చిన్నవెన్నెల, పైరుగాలి, లేతవరిపంట, చెంమరయంతులపాటలవలె ఈపాటలు చిన్నయానంద మిచ్చును.

సిరిని వర్ణించిన కవు లెందరో యున్నారు. కాని సంపద వర్ణించినవా రరుదు. పాడి, పంట, నిండుకుటుంబము, సౌభాగ్యారోగ్యములు వీటివలన భోక్తల కెట్టి చింతయానంద ముద్భవించునో అట్టి వారికే తెలియుచున్నది కాని పెరవా రెరుంగుట కవకాశములు లేవు. ఈ పాట లట్టి యవకాశమును కలుగజేయగలవు.

గ్రంథములను బట్టి గృహస్థాశ్రమ సౌఖ్యము వివాహసౌఖ్యమే. కావ్యములను పఠించిన విద్యార్థిని పెండ్లి యేలనని యడిగినచో వేరుజవాబు నియ్యజాలడు. "కుటుంబవర్ణన సౌఖ్యముతోపోల్చి చూచినచో గృహస్థాశ్రమోపమున్నన పొందగల సౌఖ్య మేపాటి" యని ఈ పాట లనిపింప గలవు. విరాగినికూడ "సంసారమున నింత సౌఖ్యము కలదా" యనిపింపగల పాట లిందు గలవు. "కాటుకకన్నులది కట్టావుపడ్డ", "ఏరెంత వెలుపమ్మ యిసుకపన్నము", "చిన్ననా అమ్మన్న చీర కేడుస్తే", "అడుగో అమ్మన్న వచ్చెగాబోలు" మొదలైన పాటలను చూడండి.

ఇవి స్త్రీలపాటలు కాబట్టి వీనిలో స్త్రీల గుణములే ధ్వనించుచుండును. పురుషుల గుణములగు ప్రజ్ఞాప్రకటనము, ఔన్నత్యాభిలాషము, నాయకనీతి, దీనిలో మచ్చునకైన కానరావు. ఆత్మస్తుతి, పరనింద అసలే పూజ్యము. అలంకారము, అల్పసంతోషము, సదానందము ఇందు ప్రతిఫలించును.

అతిశయోక్తి, ఉత్ప్రేక్ష, రూపకము మొదలైన యలంకారము లిందుండవు. అలంకారములు సత్కవిత్వమును జేయజాలవు. సదావేశజనితభావములే సత్కవిత్వమునకు ముడివస్తువులు. ఆముడివస్తువు ఉన్నదున్నట్లుగనే ఇందుండును.

"ఆట కూటంబులో ఆడిన్న నెమలి", "పూసపాటివారిలోగిళ్లలోను", "కాటుకపెట్టితే కన్నెంత తీరు" మొదలైనవి చూడండి.

చరిత్రకారుని కిందు దొరకునది చాల తక్కువ; పూర్తిగా లేదనవచ్చు. ప్రాచీనకాలపు ప్రసిద్ధనగరములు కొన్ని తెలియవచ్చును. ప్రస్తుతము రాణింపులేని యీ నగరము లొకనాడు "నిత్యకల్యాణము పచ్చతోరణము"నై యుండెనని మాత్ర మెరుంగనగును.

ఈ పలుకుల యుద్దేశ్య మీపాటలనుకూడ "ఆంధ్ర వాఙ్మయ చరిత్రమున" చేర్పించవలెనని కాదు. ప్రథమ దర్శనమున గానబడునంత నీరసములు కావని చదువరులకు తట్టినచో ధన్యుడను.

౧

సింహాద్రి అప్పన్న గుళ్ల ముందట
చిన్నవాడు సన్యాసి చిలకల్లు వ్రాసు
చిలకల్లు వ్రాయంగ చిట్టి కరణమ్ము
మెచ్చి దీవనలిచ్చి లక్ష వెయ్యేళ్లు
ఒక్క పరుగున వెళ్లి ఎక్కితిని కొంప

మొక్కితిని సింహాద్రి నారసింహులను
నారసింహుడవయ్యా నాదాతవయ్యా
నావార్ని రక్షించ నీభారమయ్యా
నావార్ని రక్షించ నీభారమయ్యా
నీకు సేవలుచేయ నా భారమయ్యా.

౨

నడిచీది నరసన్న పేట
పొడిచీది బొబ్బిల్లి కోట
కోటక్రిందనే ముత్యాలపీట
పీట కిందనే వరహాలమూట
ఆమూట నాకిస్తె మహా మంచిమాట.

౩

పూసపాటివారి లోగిళ్లిలోను
పురివిప్పి ఆడింది పుణ్యాంపు నెమలి
భాగ్యపాటివారి లోగిళ్లిలోను
పాల్రాగి ఆడింది పట్టి అమ్మన్న.

౪

ఆటమాణిక్యమే పాట మాణిక్యం
నట్టింట అమ్మన్న రత్నమాణిక్యం
రత్న మాణిక్యమ్ము ఎవ్వారి పట్టి
రాజుల్ల చెలికాడు రామన్నపట్టి

౫

చేరతో చేరాడు ముత్యాలు పోసి
చెలువుడు అన్నయ్య చెఱువు త్రవ్వించె
చెఱువు తవ్వీన ఉప్పరి ఇంటిక్కి రాగ
ఏమోయి ఉప్పరి మనచెరువు మహిమ
ఎక్కలేనిగట్టు దిగలేని లోతు
చూలింత దోస్తేను చుక్కల్ల పొడుగు
బాలింత దోస్తేను పర్వతాల పొడుగు
నాయన్న పోయొస్తె మాకల్ల పొడుగు
అన్నయ్య పోయొస్తె అమరిందిగట్టు.

౬

చల్లాచేసి కుండల్లో పోసి
రామగిరి వెళ్దాము రావె చెల్లెమ్మ
రామగిరి పట్నాన ఎవ్వరున్నారు
మన అమ్మ తమ్ముల్లు మనకు మామల్లు.

౭

కాటుక్క పెట్టితే కన్నెంత తీరు
కలవల్లు పూచితే చెరువెంత నిండు
కాటుక్క పెట్టింది కన్ను తిప్పింది
కలవారి అమ్మన్న ఎవరాడ పడుచు.

౮

వాసాల మీదదే మీసాల యెలక
అమ్మన్న చేతిదే ముత్యాల గిలక
ముత్యాలగిలకక్కి మూడువంకల్లు
వజ్రాలు తాపింత్రు వారి మామల్లు.

౯

పదేళ్లనాటిదే పాత దూలమ్ము
పడిపోయె మాబావ పల్వారునమీద
పళ్లన్ని పిప్పాయె నోరెర్రనాయె
వీధిలో బావ గారికి వినసిగ్గులాయె
రచ్చలో మాబావకు రాసిగ్గులాయె
సభలోను బావకు తలవంపులాయె.

౧౦

మేనత్తకొడుకమ్మ నామేన మఱది
నన్ను చూడా వచ్చి పాతర్లపడెను
పాతర్ల బడ్డవాణ్ణి రోకళ్ల కుమ్మి
మూలమంచము వేసి ముంతపొగబెడుదు
కంద కడిగిననీళ్లు కాళ్ల కందించి
చేమకడిగిన నీళ్లు చేతికందించి
దవ్వ కడిగిన నీళ్లు దాహాన కిచ్చె.

౧౧

కాకమ్మ కుయ్యాదే కత్తి కుయ్యాదె
కుయ్యావే మావారి గుమ్మిళ్లలోను
వెళ్లవే మావారి అంటి చెట్లక్కు
మెసలవే మావారి మల్లెసాలల్ల.

౧౨

ఆటకూటంచిలో ఆడిన్న నెమలి
వేటకా డొచ్చాడు ఆటచాలించు
నారాచ పుట్టింట నవ్విన్న ఒదిన
నాఅన్న లొచ్చారు నవ్వు చాలించు.

౧౩

కాటుక కన్నుల్ది కట్టావు పడ్డ
చెరువు నీళ్లు తాగి చెంగలి మేసె
గుంటనీళ్లుతాగి గుజ్జెన్న మేసె
వచ్చనే మనవీధి వాడ వాడలకు
కట్టురా అన్నయ్య గాజుకంబాల
ముడివేయర తమ్మయ్య ముత్యాల కొలికి
పితుకురా అన్నయ్య బిందెల్లలోను
అందుకో వేపిల్ల ఆపాలచెంబు
కాగబొయ్యే వదిన కాగుల్లతోను.

౧౪

ఆవేటికి సంక్రాంతి ఆర్నెల్లు ఉంది
అల్లుళ్లు గలమామ వెళ్లె నెల్లూరు.

౧౫

చిట్టిబొమ్మల పెళ్లి చేయవేడుక
శ్రీరెండు వాకిళ్ల సిరితోరణాలు
గాజు కంబాలనే బూజుగుండల్లు
అరటి స్తంబాలనే అమరె పెళ్లిళ్లు
చిన్నన్న పెట్టాడు చింతాకు తీగ
పెద్దన్న పెట్టాడు పెట్టెలో సొమ్ము
నాఅక్క పెట్టింది నానుతో పుస్తె.

౧౬

చిట్టుముగు పొట్టుముగు పెట్టవలెనన్న
శివుడు మాకిచ్చాడు చిన్న బావల్ని
బాలలకె పాల్నెయ్యి కలగవలెనన్న
పరమాత్ము డిచ్చాడు పాలావుమంద.

౧౭

ఊచక్క ఊగదే ఉయ్యాల చేరు
ఉరవక్క కురవదే జవ్వాల్ల వాన
జవ్వాల తనబిడ్డ లున్నారు అన్ని
తలవక భోంచెయడు తండ్రి నాయన్న

౧౮

తోటక్క కాచారు దొంగలిద్దరు
తొలకరిస్తే పువ్వులు కోశేదమని

కృష్ణయ్య కాచాడు మామయ్య యిల్లు
కానకుండా పుస్తె కట్టేదమని
ఎరక్కుండ తలంబ్రాలు పోసేదమని.

౧౯

పచ్చిపసుపు రాశితే పట్టదే చాయ
పక్షులు పరపితే పొందదే మనసు
ఇసుక దిబ్బలుగాని యింకదే నీరు
కన్నతల్లికిగాని కరగదే మనసు.

౨౦

ఏరంత వెళుపమ్మ ఇసుక సన్నమ్మ
ఏరుదాటి వెళ్లింది ఎవరాడ పడుచు
మూటనున్నది పసుపు పొట్లాన కుంకం
వడినిండ పోకల్లు పండుటాకుల్లు
భమిడి శ్రీ పిల్లమ్మ సారెవెళ్లింది.

౨౧

తోటక్కి తోడెవరు నీకు తుమ్మెద
దొంగల్ల కన్నుల రెప్పల్లు తోడు
ఆటక్కు తోడెవరు నీకు అమ్మన్న
అందెల్ల మువ్వల్ల మహేశ్వరం తోడు
చదువుక్కి తోడెవరు నీకు రామన్న
సన్నంపు పుస్తకాల సరస్వతి తోడు
పాన్పుకి తోడెవరు నీకు భీమన్న
పద్మాల కనులున్న రామమ్మ తోడు.

౨౨

ఊరిక్కి ఉయ్యాల లమ్మ వచ్చాయి
కొమాళ్లు గలవారు కొనరె ఉయ్యాల
కొమాళ్లు కలవాడు తాను లక్ష్మన్న
కొంగు మాడలు పోసి కొనెను ఉయ్యాల.

౨౩

సింహాద్రి అప్పన్న చిఱుతిళ్లవాడు
లంచమిస్తేగాని సంతాన మియ్యడు
లంచాలు ఇయ్యావే నువ్వు అమ్మన్న
సంతాన మిస్తాడు సర్వేశ్వరుండు
ఇక్కడికి సింహాద్రి ఎంతదూరమ్మ
అల్లవిగో నేరేళ్లు తెల్లన్ని గుళ్లు
తెల్లన్ని గుళ్లలో దేవు డప్పన్న
నల్లన్ని గుళ్లలో ఆదిలక్ష్మమ్మ.

౨౪

పుట్టిల్లు పుట్టిల్లు అందురేగాని
పుట్టిల్లు కంటెను పురుషుడే మేలు
కాశి కెళదామంటె కదలవే కాళ్లు
ఢిల్లీ వెళదామంటె తిరగదే మనసు
మారాన పుట్టింటి కెళదాము అంటె
నాకాళ్లు పన్నిన్న రథములై నడచు
నాకాళ్లు పన్నిన్న రథములై నడచు
నాచేతు లుయ్యాల చేరులై యూగు.

౨౫

అన్నల్లు వచ్చేరు కూరేమిలేదు
అరటి కాకరకాయ అరచందపప్పు
మరుదుల్లు వచ్చేరు కూరేమిలేదు
మంచాన నల్లుల్లు గోడబల్లులు
తమ్ములు వచ్చేరు కూరేమిలేదు
గుత్తి చిక్కుడుకాయ గుమ్మిడికాయ

బావల్లు వచ్చేరు కూరేమిలేదు
వెలుగుల్లొ తొండల్ని వేటాడి తెండి.

౨౬

ఆయమ్మ ఆయి ఓయమ్మ మంది
ఓయమ్మ దొడ్డరాజు దండు దిగెనమ్మ
దండు దండనగాన తల్లడించేరు
దండుకాదు దాతారము భీమన్నమూక.

౨౭

ఊరికే కుంకమ్మ అమ్మవచ్చింది
కొంగు మాడలు పోసి కొనరె కుంకమ్మ
చేతిమాడలు పోసి చేయింతు బరిణె
గోలకొండ తీసికెళ్లి గొలుసు వేయించి
పాలకొండ తీసికెళ్లి బందులేయించి
ఆబరిణ తీసికెళ్లి అప్పకియ్యండి.

౨౮

చిన్ననా అమ్మన్న చీరకేదుస్తే
నెయ్యవోయి సాలెవాడ నేత్రంపుపట్టు
నెయ్యవోయి సాలెవాడ నేత్రంపు పట్టు
వెయ్యవోయి కంసాలి వెండి జల్తారు
మూలుగుతూ సాలెవాడు మూణ్ణెల్లునేసె
ఆరుస్తు చాకిత ఆర్నెల్లువుతికె
వేడుకతో అమ్మన్న వెయ్యేళ్లుకట్టె.

౨౯

ఆడుకో అమ్మన్న వచ్చెగాబోలు
అందెల్లు చప్పుడాయె పందిళ్లలోను
చదువుకో అబ్బాయి వచ్చె గాబోలు
దస్త్రమ్ము చప్పుడాయె సావిళ్లలోను
పెళ్లాడి అబ్బాయి వచ్చెగాబోలు
పెద్ద చావడివద్ద భేరి వాగింది
పెద్దవాడి వయ్యావు పెళ్లాడినావు
పెద్దలకు దండమ్ము పెట్టర అబ్బాయి
పెద్దలు దీవింత్రు పెళ్లికొడుకని
నేనమ్మ దీవింతు నెలబాలుడని.

30

ఉత్తరము మెరిసింది ఉరిమి కురిసింది
ఊరివారిచేను ఊటలూరింది
దక్షిణము మెరసింది తరిమి కురిసింది
తమ్మయ్య మనచేను లక్ష్మి పండింది.

3౧

గొడ్డుదాని పెరట్లోను గోరింట చెట్టు
కొయ్యకుర అన్నయ్య గోళ్లు కందీని
ముట్టకుర తమ్మయ్య ముద్దు తమ్ముడివి.

3౨

ఇల్లలికి ముగ్గెట్టి ఇంతపనిచేసె
ఈయింటి యిల్లాలు యెటువెళ్లెనమ్మ
అప్పక్కు రాగిడీ వెయ్యవెళ్లింది
చెల్లెలకు చేమంతి ముడవ వెళ్లింది
అన్నతో వియ్యమ్ము లందవెళ్లింది.

33

చింతపూవు చింతపువ్వు విఘ్యమందేయి
చింతపూ రాలింది సిరిగడపలోను
నేనున్న తమ్మయ్య వియ్యమందితె
మల్లెపువ్వురాలింది మాగడపలోను.

౩౪

వోకపండు లాగు ఎత్తింది మబ్బు
ఓయమ్మ ఈమబ్బు ఏమి కోరీని
వెలమూడు వానలు కురవగోరీని
నేడు మాపెద్దచెరువు నిండ గోరీని
అందులో తామరలు పుయ్యగోరీని
బంగారు బుట్టల్ల పుణకగోరీని
అవి తెచ్చి యీశ్వరుల పూజగోరీని.

౩౫

గోరింట పువ్వువంటి కొడుకు నెత్తుకుని
బాలింత వచ్చింది బావినీళ్లక్కు
ఏదేది బాలింత ఎంత చక్కంది
మాసింది పట్టుచీరె మణవలిదిపసుపు
నేనునా అన్నయ్య వదినకాబోలు.

౩౬

చింత చెట్టూకింద చిటిబొమ్మరిల్లు
దానిక్కి వాకిళ్లు బోరుతలుపుల్లు
బోరుతలుపుల క్రింద పొందైన మేడ
మేడలో ఉన్నారు ఇద్దరు హంసల్లు
ఆ యిద్దరు హంసల్ల పేరేమి పేరు
రాచిలక అమ్మన్న రంభమహేశం.

౩౭

తూరుపిల్లు వంక దూలాలువంక
దున్నేటి మాయెడ్ల కొమ్ములువంక
దక్షిణపిల్లువంక దర్వాజవంక
ధర్మరాజు నాయన్న తలపాగ వంక
పడమటిల్లు వంక పట్టీలు వంక
బాలుడు అన్నయ్య పల్లకీవంక
ఉత్తరపిల్లువంక ఊళ్లువంక
ఉత్తముడు తమ్మన్న ఉంగ్రాలు వంక.

౩౮

వియ్యాప రాలన్నీ విఱ్ఱవీగితి
కయ్యాల కచ్చన్ని కలలోను ఎరగ
నాకు వియ్యపరాలు నాగమ్మతల్లి
నాలిముచ్చని నేను నిండెరుగనైతి.

౩౯

కూతుళ్లు గలవారి యిళ్లముందర
కూర్చిన ముత్యాలదండ లమ్మాయి
కూతుళ్లు గలవాడు తాను రామన్న
కూర్చిన ముత్యాలదండ మహేశం
కొడుకుల్లు గలవారి యిళ్లముందర
కొమ్మ అరటిపళ్ల గెలలు వచ్చాయి
కొడుకుల్లు కలవాడు తాను అన్నయ్య
కొమ్మ అరటిపళ్ల గెలలు అబ్బాయి
కోడళ్లు గలవారి యిళ్లముందర
కొట్టిన చాయపసుపు గుండలమ్మాయి
కోడలు గలవాడు తాను అన్నయ్య
కొట్టిన చాయపసుపు గుండ సీతమ్మ
అల్లుళ్లు గలవారి యిళ్లముందర
అంగైన జల్తారు పాగలమ్మాయి
అల్లుళ్లుగలవాడు తానుబాబయ్య
అంగైన జల్తారు పాగ సూరన్న.

౪౦

ఏరొచ్చె ఏరొచ్చె ఏటిగట్టుకి
ఏటవతల అన్నల్లు కట్టించె కలవ
పారవా పిట్టల్లు పంచటరుగుల్లు
నాయన్నదివాణం నేపుట్టినిల్లు
కరక్కాయి పొత్తులు కంచు దివిటీలు
కాంత నా శ్రీప్రియ కన్నవారిల్లు
మెత్తని పొత్తుల్లు మేలందనాలు
మెప్పులకు బరంపురం మేనమామల్లు
ఏరొచ్చె ఏరొచ్చె ఏటిగట్టుక్కు
ఏటవతలన్నలు కట్టండి కలవ
ఇంటిపేరు చెప్పంగ ఇంకదే కలవ
దొడ్డి పేరు చెప్పంగ దొరకదే కలవ
ఇంటిపేరు బూర్లారు రాజు కూతుర్ని
దొడ్డిపేరు శ్రీపాదారు దొరల కోడల్ని.

౪౧

ఉప్పమ్మవచ్చింది ఊరి వాడలకి
కప్పూరమనివిందు కాంతనాచెవుల
పసుపమ్మవచ్చింది పణతివాడలకు
బంగార మని విందు పణతి నాచెవుల

౪౨

నీళ్ల పాయసము నీకు చప్పిడాయె
నీచెలులతో చెలిమి నిష్కళంబాయె
పాలపాయసము తియ్యన్నాయె
బంధువులతో చెలిమి వేడుకలాయె.

౪౩

చల్ల చేసిన చేడె చక్కని చేడె
మీయన్న లొచ్చేరు చల్ల చాలించు
ఏదేది అన్నల్లు ఎంత దూరాన
ఏటవతలున్నారు ఏడు అడుగుల్లు
ముత్యాము బియ్యమ్మ మూడు వాయల్లు
ముద్దరాలు పుట్టిల్లు మూడు అడుగుల్లు
నలుతూము బియ్యమ్మ నాల్గు వాయల్లు
నాకు నాపుట్టిల్లు నాలుగడుగుల్లు.

ఖద్దరు

మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు (కవితాసామ్రాజ్యము)

బరువైనన్ ముదుకైనఁ బ్రాఁతదయినన్ బాగుండకే యున్న న
స్థిరమైనన్ మలినంబు నైనను శతచ్ఛిద్రంబు నై యున్న ఖ
ద్దరు వస్త్రంబు స్వదేశమాత ప్రియభక్తశ్రేణికిన్ భాస్వరా
చరణాలంకృత మాదుకూల మగుచున్ భాసిల్లు నెల్లప్పుడున్,



కీ. శే. భిడారం కృష్ణప్పగారు

మైసూరు సంస్థానపు ఆస్థాన సంగీతవిద్వాంసులు.



కీ. శే. పి. టి. శ్రీనివాసయ్యంగారు
సుప్రసిద్ధ చరిత్ర పండితులు.

శి—పరపతిసంఘములు స్థాపించి యిప్పుడు [illegible] నష్టములవాని బారిఁ బడకుండ రక్షించు ప్రయత్నములు చేయుచున్నారు కాఁబోలునే!

గు—అది [illegible], [illegible] ప్రాప్తము గాఁబోదు. [illegible] మైన [illegible] [illegible] [illegible]. ఒక [illegible] [illegible] [illegible] ప్రత్యక్షమైన [illegible] [illegible].

శి—[illegible] చేయరా ?

గు—[illegible] కాఁబోలు! అది [illegible]—[illegible] [illegible] — చేసినారు. [illegible] Customs [illegible]; [illegible] Excise [illegible].

శి—ప్రభుత్వ [illegible] [illegible] [illegible].

గు—[illegible] ప్రభుత్వము [illegible] [illegible], [illegible] [illegible] నిషేధించుచున్నది.

శి—ఎందుచేత?

గు—[illegible] [illegible] [illegible] గాని, [illegible] హేతువులు చెప్పలేను. [illegible] [illegible]. ఆరోగ్యహాని, [illegible] నాశనము, నీతినష్టము, ఇతర పాపకార్యప్రవృత్తి ఇట్టి [illegible] మద్యపానమువలనఁ గలుగును గనుక, సర్వ మహాపాతకములలో నొకటిగాఁ బరిగణింపఁబడుచున్నది. తాత్కాలిక ప్రమత్తతాసుఖముచే మానవులు మద్యపానమును వదలలేకున్నారు.

శి—వారు వదలలేకున్నఁ ప్రభుత్వమువారు తమ శాసనబలముచే మానిపింపరాదా?

గు—ధనతృష్ణచే మానిపింపఁజాలకున్నారు. తాము మానిపింపకపోవుటయే కాక, దాని నణఁగింపఁ బ్రజానాయకులు చేయు ప్రయత్నములకు విఘ్నములు కలిగించుచున్నారు. [illegible] నాదాయ [illegible] నిజ [illegible] యాదాయము.

శి—నాయకుల [illegible] బహిష్కారముచేఁ బరిపాలకులు [illegible] [illegible] [illegible] చేయుచున్నారని వినుచున్నామే!

గు—[illegible]; మన దేశపు [illegible] [illegible] [illegible] [illegible] కలిగించు [illegible] [illegible] [illegible] చున్నారు. "[illegible] [illegible] ప్రజలు [illegible] [illegible] [illegible]." అని 1927-28 సం. [illegible] పరిపాలనపు రిపోర్టులో [illegible] [illegible] యొప్పుకొనుచున్నారు.

శి—[illegible], ఇదియుఁ బ్రజాపదార్థ [illegible] [illegible] [illegible] మాట. ఇఁక నదవి [illegible] [illegible].

గు—అడవులు సంరక్షించి పెంచుటకొరకు, అనావృష్టి [illegible] [illegible] ప్రభువులు దేశక్షేమమే కాంక్షించుచున్నారు. అందులకు వారి [illegible] [illegible] కృతజ్ఞులమై యుండవలసినదే కాని "[illegible] విధానము ప్రజలకు [illegible] [illegible]; [illegible] [illegible] [illegible]...... [illegible] [illegible] [illegible] జనులప యోగించు [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పోయినవి. [illegible] లేక పశువులు చచ్చిపోవుచున్నవి. ప్రజలకుఁ [illegible] కలప [illegible] [illegible] మండేడిది. మోపున కింత మూల్యమిమ్మని [illegible] యిప్పుడేర్పాటులు చేసినారు" అని [illegible]గారు చెప్పినారు.

శి—కనుక నీస్వల్పాదాయములకొరకు జనులను సత్వహీనులను జేసి వారి [illegible] శక్తి [illegible] [illegible] మాట. ఇఁక రెయిల్వేలను గురించి మాటలాడుదము.

గు—అవియుఁ బ్రజల యార్థికస్థానికశక్తి కడ్డు వచ్చుచున్నవి. పాశ్చాత్య [illegible] [illegible] విదేశవర్తకులకుపకారమును, మనదేశపు వర్తకులకపకారమును,

గావించుచున్నారని వెనుకఁ జెప్పితిని; అది జ్ఞప్తిలో నున్నదా?

శి—ఉన్నది. వ్యయములనుగూర్చి ప్రసంగించుచుఁ జెప్పినారు.

గు—రెయిల్వేలు కేవలము అనర్థకారు లని యెవరును జెప్పసాహసింపరు. మితముగా వాణిజ్యావశ్యకతను బట్టి వేసికొను అయోమార్గములు దేశమునకు లాభకారులగును. అమితముగా అనావశ్యకముగా వేయఁబడి దుర్వినియోగము చేయఁబడు రెయిలుబాటలు దేశానర్థకములు గాకమానవు.

శి—నిజమే, మితముగా జాగ్రత్తగాఁ జేసిపెట్టుకొన్న నిప్పు చలిగాఁచుకొనుటకును వండుకొనుటకును ఉపయోగించి ఇంటివారిని సుఖపెట్టును. అదియే యనర్థస్థలములం దుంచినఁగాని అమితముగాఁ గూర్చినఁగాని, అజాగ్రత్తగా వాడినఁగాని, ఇంటికిని ఇంటివారికినిఁగూడ ముప్పుదెచ్చును.

గు—నీవుచెప్పినది నిజము. మనదేశమునకు రెయిల్వేలవలనఁ గలుగుకీడులు కొన్ని యిదివఱకు చెప్పితిని; అవి నీకు జ్ఞప్తిలో నున్నవా?

శి—ఉన్నవి. జీవనాధారములగు మనదేశపు ముడిసరకులు పరదేశములకుఁ గొనిపోవుట యొకటి. అనావశ్యకములయిన విదేశభోగపదార్థములను దేశములోఁ బ్రవేశపెట్టి ప్రజలను దరిద్రులఁజేసి, వారి పరాపేక్షనెక్కుడుచేయుట యొకటి.

గు—సరియే. అవిగాక పూర్వవృత్తుల క్షీణింపఁజేయుట మూడవవిపత్తు.

శి—అది నాకుఁ దిన్నగా బోధపడుట లేదు.

గు—బండ్లప్రయాణములు తగ్గినవి; కావడిమోఁతలు తగ్గినవి.

శి—రెయిలుకడకును, రెయిలునొద్ద బండియును, సామానులుమోసి జీవించుకూలివాండ్రు లేరా? బండ్లు తోలుకొని బ్రతుకువారు లేరా?

గు—"తగ్గినవి" అంటినిగాని, ఇప్పుడు "లేవు" అని చెప్పలేదు.

పూర్వము వ్యవసాయము చేసికొని జీవించువాని, కతని యెద్లు వర్షాకాలమునందుఁ బొలముదున్నుట కుపయోగించెడివి; వ్యవసాయము లేని రోజులలో సవారిబండ్లులాగి, యజమానున కుపజీవికను గల్పించి, డబ్బు సంపాదించిపెట్టెడివి. పొలముపను లయిపోయినకాలమం దిప్పుడు రయితు లూరక కూరుచుందురు.

శి—కనుక ఏఁడాదిలోఁ గొంతభాగము రయితును అతనియెద్దులునుగూడ, దేశభాగ్యాభివృద్ధికరములగు పనులేమియుఁ జేయక సోమరులై పడి యుందురన్న మాట. దేశానర్థహేతువులలో నిదియొకటి. ఇఁకఁ గృష్యుపకారములగు నీటివసతులనుగూర్చి చెప్పుఁడు.

గు—కృషివృత్తి జలాపేక్షకమైన వ్యాపారము. భూమి యెంతసారవంతమైనను, యుక్తకాలములోఁ గావలయు నీరు రాకున్నఁ బంటలు చెడిపోవక మానవు. అనాదిగా హిందూప్రభువులు తమ యన్నివిహితకృత్యములలోను ఇది ప్రధానతమమైన కృత్యముగా భావించుకొనెడువారు. ధర్మాత్ములు, పుణ్యసంపాదనముకొఱకు నూతులు చెఱువులు త్రవ్వించెడువారు; ప్రభుత్వమువారు నదుల కానకట్టలుగట్టి కాలువలుత్రవ్వించి, పొలములకు నీళ్లు పాఱించి, సేద్యకాండ్రకుఁ దోడ్పడెడువారు.

శి—ఇప్పుడు బ్రిటిషువారును అట్లు చేయుచున్నట్లున్నారే పాపము!

గు—కొంతవఱకుఁ జేయుచున్నారు. చేయవలయునంత, చేయఁగలిగినంత—చేయుచుండుట లేదు. అంత సొమ్మును రెయిల్వేలే మ్రింగివేయుచున్నవి. అవి పరిపాలకుల కనేకకారణములచేఁ బ్రియతమములైనవి. వానికిఁ బోఁగా మిగిలిన యల్పమూల్యము నీటివసతులకు వినియోగించుచున్నారు. దేశాభ్యుదయమున కది చాలదు. దేశములో సగముభూమి యింకను కేవలము ప్రజల స్వప్రయత్నమువలననే సాగుచేయఁబడుచున్నదని "షా" గారు వ్రాయుచున్నారు.

శి—ఇఁక వడ్డీవలన వచ్చు నాదాయమునుగూర్చి చెప్పెదను.

గు—ఈక్రిందిపట్టిక పరిశీలింపుము:—

హిందూదేశములో నిచ్చిన యప్పులమీఁద
వడ్డీమొత్తము (లక్షలలో)

మ్యునిసిపల్సంఘములు సంస్థానములు మున్నగువానికిచ్చిన యప్పులపైని	227
రెయిల్వేలు, ప్రావిడెంటుఫండు మొ. వానిపైని	42
రైతుల యప్పులపైని	31
చిల్లరయప్పులపైని	29
	329
ఇంగ్లండులోనిచ్చిన యప్పులపైని	327
నెరసి	656

ఎచ్చటెచ్చట నెంతెంత వడ్డికి ఋణము లిచ్చినారో, ఆవివరము పట్టీనిబట్టి స్పష్టముగాఁ దెలియదు. ఒక సంగతిమాత్రము మన మూహించి గ్రహించుకొనవచ్చును.

శి—అది నేనును జెప్పఁగొనఁగలను. హిందూదేశములో నిచ్చినఋణములకు దాదాపుగా సమానమైనమొత్తమును పరదేశస్థులకు అప్పిచ్చినారని తెలియవచ్చుచున్నది.

గు—దానివలన నష్టమేమో చెప్పఁగలవా?

శి—చెప్పలేకేమి? డబ్బులేక, ఋణము దొరకు మార్గములులేక యంతకంతకు క్షీణదశ నొందుచున్న వ్యాపారము లనేకములు మనదేశములోఁ గన్పట్టుచున్నవి. వాని పోషణమున కుపయోగింపఁబడవలయు సొమ్ము అన్యథా వినియోగింపఁబడినది.

గు—బాగుగానే గ్రహించినావు. సుప్రసిద్ధవాస్తు విద్యావిశారదుఁడును, అర్థశాస్త్రవేత్తయు నగు సర్ విశ్వేశ్వరయ్యగారు పూనాపట్టణ మందలి కళాశాలలో యువజనసంఘమున కుపన్యాస మిచ్చుచుఁ జెప్పిన యీ మాట లాలింపుము.

శి—చిత్తము.

గు—"మనదేశమందలి యీభాగములోనిపడుమవారు కొందఱు విద్యాసంగ్రహార్థము విదేశములకుఁబోయి కృతకృత్యులై వచ్చి యిట లాభకరములగు వ్యాపారములు బయలుదేరఁదీయుటకుఁ బ్రయత్నించి పెక్కుపట్ల పాపము! విఫలమనోరథు లైనారు. ఎందుచేత? పరిపాలకుల యవలంబనము లేదుగనుకను, దేశస్థులనుండి ధనముఁ గూర్చుకొని దానిని చక్కఁగా వినియోగించు నేర్పాటులు చేసికొను సామర్థ్యము ప్రజలకు లేదుగనుకను. ప్రభుత్వమువా రిట్టి యుద్యమములఁ బ్రోత్సాహపెట్టుటకుఁ దగినశ్రద్ధ వహించుచున్నట్లు కాన్పింపదు; వారి నట్టి శ్రద్ధవహించునట్లు చేయుశక్తి ప్రజాభిప్రాయమునకు లేదు."

శి—అనుభవశాలిగనుక నున్నపరిస్థితులు గనిపట్టి యథార్థము చెప్పినాఁడు.

గు—ఆయన మన నల్లయాయన యగుటచేఁ బక్షపాతబుద్ధితో నట్లుచెప్పినాఁ డని కొందఱు అనుకొనవచ్చును. తెల్లవారిలోనే యొప్పవాఁ డగు "సర్ డానియల్ హామిల్టన్"గారి నుండి వచ్చిన యీ సూక్తులు వినుము—

"పెచ్చుగానున్న పంటలను బైకి లాగివేయుటకు మనము వారికి రెయిల్వేల ననుగ్రహించినాము; కాని వాని మూల్యములను రాఁబట్టుకొని చక్కఁగా వ్యవహరించుకొనుటకుఁ జాలిన కొఠీలను (Banks) బ్రసాదింపలేదు. ప్రజలసస్యము సర్వత్రప్రపంచమునకును బోవుచున్నది; డబ్బు సాహుకారుచేతులలోను వర్తకుని చేతులలోను బడుచున్నది; పాపము! ప్రజలు సైతానుపాలగుచున్నారు."

శి—ఈయనయును, ఉన్నదున్నట్లే పలికినాఁడు. ఆయమూలములన్నియును అన్యదేశముల కుపయోగపడుచున్నప్పుడును, దేశక్షేమమునకుఁ బ్రతికూలములైన సంకల్పములు ప్రభుత్వమువారి హృదయముల నాక్రమించుకొని యున్నప్పుడును, దేశప్రజలు దరిద్రులు గాక ధనవంతులెట్లు కాఁగలరు?

గు—నేఁటి కీసంభాషణము గట్టిపెట్టుకొందము.

శి—అట్లైన సెలవు; నమస్కారము!

గు—శుభమస్తు!

'అన్యాపదేశశతకము"నుండి

కొమండూరు కృష్ణమాచార్యులుగారు

ఆతపఖిన్నులై పలువు రధ్వగు లొక్కమహావటక్షమా
జాతము సేరి రందొకఁడు చల్లని నీడకు మెచ్చ నొక్కరుం
డాతతశాఖలం దునిమి యష్టిసమూహ మొనర్ప నెంచె దు
ర్జాతుఁ డొకండు మ్రానుగొని చక్కని చెక్కలు గోయఁ దార్కొనెన్.

గ్రామవరాహశాబకజిఘాంసువులై చను శుష్కకుర్కుర
స్తోమము లుర్విఁ బుట్టి వెసఁ ద్రుంగిన భంగ మొకండు గల్గునే
శ్యామలశైలసానువుల స్వైరవిహారము సల్పఁగావలెన్
భీమమదేభకుంభముల ప్రీల్చవలెన్ మృగరాజు గావలెన్.

స్వజనుల వీడి దుస్తరవిశాలజలార్ణవమున్ దరించి దు
స్త్యజనిజజీవముల్ తృణవిధంబున నెంచి పటీరలోలతన్
బ్రజ లరుదెంచి నీదు విషవహ్నుల బెగ్గిలిపోయి రింక నో
భుజగమ! స్వస్థచిత్తమునఁ బొందుము చందనగంధసౌఖ్యముల్.

కకుబంతంబులదాఁకఁ గ్రుమ్మరి మహాకాంతారమున్ జేరి దై
వికలబ్ధంబగు భూరుహాగ్రముపయిన్ విశ్రాంతికై ముక్కునన్
ఒకఁడొక్కండుగఁ బుల్ల లేరికొని గూడొక్కండు నిర్మించి యం
దిక కాకంబు వసింపఁగోర వనవహ్నిం గాలె నక్కానయున్.

తీరమునందు గాల్నిలిపి దీర్ఘకరాగ్రము సాఁచి యుచ్చమై
వారిఁ గొనంగరాదె గజవల్లభ, కూలముఁ గూలఁద్రోచి యం
భోరుహషండముల్ వెఱికి పుష్కరిణీజలముల్ గలంచె దె
వ్వారల కెగ్గు మత్తుఁడ పిపాస జనించిన నీకుఁ గాదొకో.

కాకమ! యెంతకాల మిటు గ్రామకుటీతటులన్ వసింప నీ
యాఁకలి దీరు హంసవయి యంబుజనాళములన్ సరోవరా
నీకములన్ భుజింపు తను నీలిమ తెల్పొనరించుకొమ్ము నీ
కాకలహంస కాపయిన నంతర ముండిన నేన దండ్యుఁడన్,

ఘాతుకసత్వదంష్ట్రికలఁ గాసిలకుండ మృగాళిఁ బ్రోతువో
నీతిపథంబుఁ దప్పక వినీతులఁ గాతువొ మిథ్యసర్వముల్
లాతిమృగంబులెల్ల వనులం దనుపోమి మృగేంద్రనామవి
ఖ్యాతికి మెచ్చి వచ్చె హరిణాధిప! దర్శన మీయ భారమా?

సలిలావాస మొకింత సొచ్చితిని సుస్వాదూదకం బానితిన్
జలముల్ పైఁ జిలికించికొంటి మరలన్ స్వస్థానముల్ గంటి నా
తలఁ దప్పేమని యేనుఁగుండెను; సముత్థాతాబ్జినీషండమై
కలుషాంభోనివహంబునై చదిసె తత్కాసార ముత్కూలమై.

నదులకు నాయకుండ వవినశ్వరమూర్తివి సర్వదిగ్వధూ
పదముల నంటు నీయలఘువారితరంగము లింత నిక్కవం
బుదధివరేణ్య! దప్పిగొనియున్న మనుష్యు నుదన్య దీర్చువే
నది ఫల; మబ్ధి వైన గ్రహణావసరంబులఁ గ్రుంక నేకదా.

అంబుధి దాఁటి చండపవనాహతి కోర్చి జరత్తృణంబు గా
యంబని తెంపునేసి చన నాత్మ విషాదము నొంద నేలొకో
అంబరచుంబిసౌధముల హాయిగ నిద్దురవోయి లేవ హ
స్తాంబుజసీమ నిల్చును మహాధనరాసు లటంచు నెంచెవో.

తొలకరి వానకారులును దోయజవైరి సముద్గమంబులున్
బలుమరు వోయెఁ గాని జడవారిధి వేల నతిక్రమించఁగాఁ
దలఁ కెడు నంచు నెంచకుము దైవవిధిన్ విడివడ్డ మేదినీ
వలయము శూన్య మద్రు లను వార్తలు మిథ్య దిశల్ ఖపుష్పముల్.

వచ్చె వసంతలక్ష్మి వనపంక్తుల సంపద లింక హెచ్చునం
చిచ్చకముల్ వినంబడియె నెల్లెడలన్ దెలియంగరా దహో
యెచ్చటఁ జూచినన్ దరువు లెండిన రీతిని దోఁచె మోడులై
పచ్చనియాకు లేదు సుమవారము దూర మిదేమి చిత్రమో.

ఇమ్మడి అరికేసరి భూపాలుని వే(లే)ములవాడ శిలాశాసనము

భావరాజు వేంకటకృష్ణరావుగారు, బి. యే., బి. యల్.

ఈ శాసన ప్రతిబింబములను నేను హైదరాబాదు ఆంధ్రపరిశోధకసంఘమువారి వద్దనుండి సంపాదించి శాసనమును చదివి ప్రకటించుచున్నాను*. వారి శాసనముల (అముద్రిత) పట్టికయం దిది ౧౧ వదిగా గుర్తుపెట్టబడియున్నది. ఈశాసనమును శ్రీమాన్ దూపాటి వేంకటరమణాచార్యులవారు వే (లే) ములవాడలో సంపాదించినట్లు ఆంధ్రపరిశోధక సంఘమువారి ౧౯౨౩-౨౭ సంవత్సరపరిశోధకనివేదికయందు తెలిపియున్నారు†. ఆ నివేదికయం దీశాసనము దొరకిన తావును గురించి చదువగా ఇట్లున్నది:

“వేములవాడ దర్శనీయప్రదేశము. చరిత్ర మీగ్రామమున నిమిడి యున్నది. ఆంధ్రరాజన్యుల త్యాగముచే నీగ్రామము నిత్యము నైశ్వర్యముతో తులతూగుచున్నది. దీనిని వేములవాడయని, లేములవాడ యని నాగరికులు వ్యవహరించుచున్నారు. ఇట భీమేశ్వరాలయము మిగుల గొప్పది. అందలిలింగము, పానవట్టము మిక్కిలి యున్నతముగా బురుషప్రమాణమును మించి యున్నవి. ఆలయము ముందు ముఖమండపనిర్మాణ మత్యాశ్చర్యకరముగానున్నది. పలకలు పలకలుగా బైని శిలలనుగూర్చి ఎత్తు శిలలతో దీర్చబడిన యీ మండపప్రశస్తిని దెలుపుటకు జాలపుటలు పట్టును. ఈయాలయమున కెదురుగా బహిరంగస్థలములో నొక శాసనము గలదు. ఇది చాళుక్యరాజులది. శిల యంత ప్రశస్తమైనది గాదు. వర్ణములు సహితము స్ఫుటముగ లేవు. ప్రత్యంతరము దీసితిమి. ఈగ్రామము సుప్రసిద్ధుడగు వేములవాడ భీమకవి నివాసస్థానము. దక్షుడు యజ్ఞముగావించిన స్థలమగుటచేత క్షేత్రమహాత్త్వమునుబట్టి యీస్థలము ద్రాక్షారము. భీమకవికి వరప్రదాత యిచటి భీమేశ్వరమహాదైవతమే. ఈకవినిగూర్చి మేము సంపాదించిన చరిత్రాంశములు ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించిన కవిజనాశ్రయమున జర్పితములై యున్నవి. ఇపు డేమియు నూతనాంశములు తెలియలేదు. రాజేశ్వరాలయమునకు తరువాత బేర్కొనదగినది క్షేత్రరా

* ప్రతిబింబముల నడిగినవెంటనే ఒసగిన సంఘమువారికి నా కృతజ్ఞతావందనము లర్పించుచున్నాను. ప్రతిబింబములను సంపాదించి చాలకాలమయినను, నే నింతవఱకు శాసనమును అనివార్యములయిన కారణములవలన బ్రకటింపలేకపోతిని. చారిత్రకప్రియుల కీవిధముగా ఎగ్గు సలిపితినని విచారించుచున్నాను.

† బహుప్రయాసల కోర్చి త్రిలింగదేశము పర్యటనము గావించి శాసనములు సంపాదించిన శేషాద్రిరమణకవులు వందనీయులు.

జము గ్రామమున కానుకొని గొప్ప తటాకము. దాని కట్టపై నొకవిశాల స్థల మేర్పరిచి యం దీయాలయమును గట్టిరి. తటాకము మధ్య నొక గుండము గలదు. దాని ధర్మగుండమందురు. దీని సోపానములకు శాసనశిలలను నెలకొల్పిరనియు, ఎండలు బాగుగా గాసినచో నీ రింకి శాసనములు బయల్పడు నని చెప్పిరి. గుండమునిండ నీ రుంటచే శాసన సందర్శనమునకు వీలు కాదయ్యె. తటాకములలో నన్నివైపుల జైనవిగ్రహములుగలవు. ఎన్నియో విగ్రహములు పూడిపోవుచున్నవి. ఇట నున్నవిగ్రహములు కొన్ని పాము పడగక్రింద నున్నట్లును, మరికొన్ని ధ్యానదృష్టితో నున్నట్లును గానవచ్చును. ముఖద్వారమువద్దను ప్రాకారమునకు లోపలతట్టును గర్భాలయములోనికి బోవుచోటనుగూడ జైన విగ్రహములు వివిధములు వివిధాకృతులు గలవి పెక్కులుగలవు. వీనిని బట్టిజూడ నీదేవళము జైనాలయమేమో యను తలంపున కవకాశము గలుగుచున్నది. ఆలయములోనికి బోవుచుండ బ్రాకారములో నెడమచేయివైపొక మహమ్మదీయుని సమాధి కలదు. మహమ్మదీయులంతవఱకు వచ్చి పూజాదు లొనర్చుట కలదు. ఇందే విష్ణ్వాలయము కలదు. ఈ రాజేశ్వరాలయములో శూద్రాదులకుశివపాదములకు బదులు పెద్దపాదరక్షలు తలపై నుంతురు. ఇట్టి యాచార మిచట నేల యేర్పడెనో కారణము విచార్యము.

గర్భాలయమున కెడమవైపు రెండు శాసనములు గలవు. ఒక విశాలమగు శిలపై నొకవైపే వ్రాయబడినది. అక్షరములు మిగుల గుంటలుగ చెక్కలేదు. పైగ తీర్థసేవకులు తమ నూనెచేతులచే దాకుటచే శిలపై మట్టి పట్టినది. చెంత మరియొక శాసనము చాళుక్యరాజునాటిది సంస్కృతశ్లోకమయమగునదికలదు. నాలుగువైపుల వ్రాయబడినది. పశ్చిమచాళుక్యులలో నొకనిచే నిది స్థాపింపబడినది. ఈశాసనశిలపై దీపారాధనచేయుటచే నక్షరములు పూడిపోవుటగాక మయినము పైన పేరుకొని శాసన శిలయని సైతము గుర్తింప వీలులేక పోయినది. చాలశ్రమచేసి తాతిని బాగుగగీకి గుంటలచెక్కి ప్రతిదీసితిని. ప్రతి చాల బాగుగ వచ్చెను."

పరిశోధకనివేదిక, పుటలు ౬, ౭.

ఇంకగల చర్చనీయాంశములయిన వేములవాడ, భీమకవిజన్మస్థానము, దక్షవాటికానిర్ణయము, భీమేశ్వరుడు, మున్నగువాటితో నిపుడు నాకు ప్రసక్తి లేకపోయినను రెండు మాటలు మాత్రము దెలుపవలసి యున్నది. ఇక్కడశివాలయములనున్న దేవరకు భీమేశ్వరనామము ప్రాచీన కాలమునుండియు నున్నట్లు గాన్పించదు. ఇటీవలివా రెవరో ముడివెట్టియుందు రని నా యూహ. ఇందులకు మన మిపుడు ప్రకటించు శాసనమే ప్రమాణము. ఒకచోట శివుడు రాజేశ్వరనామమున బరగుచున్నాడు. మరియొకచోట బద్దెగేశ్వరుడని పరగుచున్నాడు. బద్దెగనృపాలుని పేరట

ప్రతిష్ఠింపఁబడిన శివాలయ మగుటచే నా పేరు వచ్చి యుండవచ్చును. ఇచ్చటి శివదేవరలకు రాజేశ్వరు డనియు (రాజాదిత్యేశ్వరుడు), బద్దెగీశ్వరు డనియు నీ శాసనమువలననే దెలియుచున్నది. స్వవిషయాభిమానముగల పండితులు బద్దెగీశ్వరుని, రాజేశ్వరుని తమ ఇచ్ఛవచ్చినట్లు భీమేశ్వరుని జేసి యిది దక్షవాటిక యని కల్పించి వేములవాడ భీమకవి జన్మస్థాన మిది యని ఋజువుచేయ పాల్పడిరి. వేములవాడ భీమకవి తెలుఁగునాఁడు (తెలింగాణము) వాస్తవ్యుడైనట్లు తోఁచదు. ఈగ్రామమునకు ప్రాచీనకాలమున నెప్పుడును వేములవాడయని పేరున్నట్లును గాన్పింపదు. కావున, ఈవిషయ మింతటితో వదలి శాసనాంశములకు మరలుదును.

రాజేశ్వరాలయమున గల రెండుశాసనములలో నొకశిలకు నాలుగు వైపులను అక్షరములు చెక్కఁబడిన శాసన మిది. శ్రీ వేంకటరమణాచార్యులుగారిది పశ్చిమచాళుక్యులలో నొకరిదై యుండవచ్చు నని వ్రాసినారు. ఈ శాసనప్రతిబింబమును మిక్కిలి శ్రద్ధతో దీసిన శ్రీ ఆచార్యులవారికిని, అంత యుత్సాహము గలవారికి సహాయముచేసిన హైదరాబాదు ఆంధ్రపరిశోధకసంఘమువారికిని ఆంధ్ర చారిత్రకలోకము సర్వదా కృతజ్ఞతతో నుండవలసి యున్నది.

శాసనమునందు మొత్తము నాల్గువైపులును కలిపి నూటయెనిమిది పంక్తు లున్నవి. మొదటివైపున ౨౮ పంక్తులును, రెండవవైపున ౨౭, పంక్తులును, మూడవవైపున ౨౯ పంక్తులును, నాల్గవవైపున ౨౪ పంక్తులును గలవు. శాసనము, శిలయొక్క పశ్చిమముఖమున ప్రారంభింపబడి, ఉత్తరపువైపున ముగింపబడినది. శాసనమంతయు నొకతీరు కత్తులో వ్రాయబడి యుండలేదు. ఇద్దరో, లేక ముగ్గురో ఈశాసనమును చెక్కిన ట్లున్నది. అట్లు గాకపోయిన అక్షరముల పోలికయందు విపరీతభేద ముండుటకు కారణము గాన్పింపదు. శాసనపు శిల మొదటివైపున అడుగుభాగమునకు పైభాగమునకు వ్రాతయందు వ్యత్యాసము స్పష్టముగా కన్పట్టును. అట్లే దక్షిణపువైపునను, తూర్పువైపునను గూడ అడుగుననున్న వ్రాతకు పైనున్న వ్రాతకు భేదము కనబడును.

శాసనలిపి

ప్రాచీనకాలమునాటి తెలుగు-కన్నడముల లిపియం దీశాసనము వ్రాయబడియున్నది. ఇందలి కొన్నియక్షరములు సౌష్ఠవము చెంది సుందరముగ నున్నవి. మరికొన్నిచోట్ల నవి రూపముచెడి ఎడమవైపునకో కుడివైపునకో వ్రాలియున్నవి. అక్షరములు రమారమి అరంగుళముకంటె కొంచెము పెద్దవిగా నున్నవి. ద్విత్వము చెందినచోట నవి అంగుళప్రమాణమును గల్గియున్నవి. శాసనము చెక్కిన శిల పదునాలుగు అంగుళములు వెడల్పును సుమారు అంతే మందమును గలిగి నాలుగడుగులు పొడవుగల్గినదై యుండ

వలయును. శాసనమంతయు నక్కడక్కడ తప్ప మొత్తముమీద చెడక మంచిస్థితియం దున్నట్లు గాన్పించును. ఈశాసనపువ్రాతకత్తె చాళుక్య రాజులశాసనములలో మూడవవిజయాదిత్యుడు, చాళుక్యభీముడు, విష్ణువర్ధన అమ్మరాజు, యుద్ధమల్లుడు మొదలగు తొమ్మిది పది శతాబ్దములవారి శాసనాక్షరములను బోలియున్నది. అందువలన నీశాసనము పదియవశతాబ్దారంభ కాలమునాటి దని యూహింపవచ్చును. అక్షరముల పోలిక యటుంచినను శాసనాంశముల బట్టి కూడ నీశాసనముకాలము పైరీతిగానే నిర్ధారణ చేయవచ్చును. శాసనమందు "అ" "ఆ" "ఇ" "ఈ" అను అచ్చులు మాత్రము వచ్చినవి. "ఇ" అనునది రెండు రూపములందు కానబడుచున్నది. దీనిరూపము ఒకచోట(౨౩ వ పంక్తి) మిక్కిలి ప్రాచీనమయినది. ౪౩ వ పంక్తిలోనిది తరువాతి కాలమునాటిది. సంయుక్తవర్గములో వచ్చిన వర్గాక్షరములు పూర్వసంప్రదాయము ననుసరించి వర్గానునాసికముతో కలిసియున్నవి. అయినను అందుకు భిన్నరూపములు గూడ అక్కడక్కడ గానబడుచున్నవి. రేఫమునకు బూర్వమందు హల్లు సాధారణముగా నిచ్చట ద్విత్వముగా వ్రాయబడియున్నది. లేకరి 'ళ' 'ల' లను రెండును వ్రాయగల్గినను ఎందుచేతనోగాని తరచుగా 'ల' వ్రాయవలసిన చోట్లనెల్ల 'ళ' యే వ్రాసియున్నాడు. నేను దానిని దిద్దక ప్రక్కను కుండలీకరణమున 'ల' వ్రాసియున్నాను. 'ళ' 'ల' లకును రెండు రూపములును చదువరి ౯, ౧౦ పంక్తులందు 'తిళకః', 'యుద్ధమల్లో' అనుమాటలయం దుదాహరణమునకై చూడగలడు. ఉపధ్మానీయమును లేకరి బండి 'ఱ' గుర్తుతో సూచించియున్నాడు.

శాసనమందలి భాష సంస్కృతము, గద్యపద్యాత్మకము. చివర కొన్ని కన్నడభాషలో నున్న బిరుదులు గలవు. కట్టకడపట వ్యాసగీతములకు బదులుగా మామూలు చాటుశ్లోకములు గలవు. శాసనమం దచ్చటచ్చట భాషాదోషములు నున్నవి. కవిత్వమంత మనోజ్ఞమైనదికాదు. ఉపజాతి, ఇంద్రవజ్ర, శార్దూలవిక్రీడితము, స్రగ్ధర, అనుష్టుప్ మొదలయినవృత్తములను కవి వాడినాడు. శాసనము రచించిన కవిపేరుగాని, శిలపై చెక్కిన అక్షర లిఖితాచార్యుని పేరుగాని యిందు తెలుపబడి యుండలేదు.

శాసనవిషయము

ఇందు రాజుయొక్క విజయరాజ్యవర్షములు గాని, శకవర్షములు గాని తెలుపబడి యుండలేదు. ఈశాసనములోని దానము ఒకానొక ఉత్తరాయణసంక్రాంతి పుణ్యదివసమున చేయబడినట్లు చెప్పబడినది. ఈ శాసనము చాళుక్యాన్వయమునకు జెందిన రెండవ అరికేసరి మహారాజు కాలమునాటిది. ఇందు ఆ రాజువంశక్రమ మిట్లు వర్ణింపబడినది. చాళుక్యకులతిలకుడైన యుద్ధమల్లు డను రాజొకడు సపాదలక్షపరిమితమైన భూమండలమును బరి

పాలించెను. అతనికి వినయాదిత్యుడని రెండవ పేరు గలదు. అతడు చిత్రకూటదుర్గమును పట్టుకొనెను. అతడు అనేకసామంతమండలేశ్వరులచే పరివృతుడై కొలువబడిన పాదపద్మములుగలవాడు. ఆతని కుమారుడు అరికేసరిమహారాజు. అతడు అనేకమంది శత్రువులను తన నిశితమైన ఖడ్గధారచే పరిమార్చిన మేటివీరుడు. వేంగీ దేశ మఖిలమును బలాత్కారముగా జయించినాడు. అతనికి నరసింహభూపతియను కొడుకుపుట్టెను. అతడు రాజాదిత్యాపరనామముతో నీక్షితిని పరిపాలించెను. ఆతని వెనుక (శాసనభాగము స్పష్టముగాలేదు) అనేకయుద్ధములందు జయముగాంచిన (శ్రీ) యుద్ధమల్లుడు జన్మించెను. యుద్ధమల్లనామాంకితులలో నితడు రెండవవాడు. తరువాత రెండవ నరసింహదేవుడు జన్మించి భూమిని మహాపరాక్రమముతో పరిపాలించెను. అతడు దుస్సాధతరులయిన పద్దురు నృపాలురను సమరాంగణమునందు నిర్జించి వారి రాజ్యభూములను చీకట్లుక్రమ్మిన మహారణ్యములుగా చేసివైచెను. ఎదుర్కొనిన ఘూర్జరరాజసేనను ఒక్కడే స్వయముగా ప్రతిఘటించి పోరాడి పారద్రోలెను. భీతులైన శత్రురాజకోటిచేత వినతు లందియుండెను. అతనివెనుక సాక్షాద్వీరుడైన (రెండవ) అరికేసరి తేజస్వియైన ఉదయభానునివలె పుట్టెను. అతడు, సమస్త సామంత మండలాధిపతుల సేనాసమూహములతో కోపావేశమున బిజ్జని (విజయాదిత్యుని) శిక్షించి యాతనిరాజ్యమును హరించుటకు గోవిందరాజు దండెత్తిరాగా, శరణాగతుడైన బిజ్జని రక్షించుటకు యుద్ధరంగమున నెదుర్కొని యోడించి తరిమివైచెను. అతడు పౌలోమివలె సుందరియయిన రేవక్కను భూమికిసవతిగానుండునట్లు పరిణయమాడెను. ఈమె ఇంద్రరాజు కూతురన్నట్లు తెలుపబడినది. ఇతడు అనేక సామంతమండలేశ్వరులచే కొలువబడినవాడనియు, శరణాయాతక్షితిపాల ప్రాణరక్షణదక్షవీరుడనియు, బంధురక్షణపరాయణుడనియు యశము సంపాదించెను. ఈ అరికేసరిమహారాజునకుసన్ధివిగ్రహియు, నాతని సమస్తరాజ్యభారనిర్వహణ దక్షుడును, సమస్తశాస్త్రపారగుడును, సమధిగతపంచమహాశబ్ద మహాసామంతాధిపతియు, చాళుక్యవంశోద్భవుడును త్రిభువనమల్లసామన్తచూడామణియు నగు గుణకరసు (గుణ్డయ) అను మహామంత్రిశేఖరుడు గలడు. అతనిని, బద్దిగ భూమిపాలునిచే నెలకొల్పబడిన సత్రమున కధికారియు, నాగమార్యుని కుమారుడును అగు పెద్దణార్యుడు అభ్యర్థించి, తన్మూలమున తనచే నిర్మింపబడిన ఆదిత్యగృహ మను సత్రశాలకు నిత్యముస్వామి సేవకై ఏతెంచు ఆగతాభ్యాగతతైర్థికులకు భోజన మొసగుటకై శ్రీమ దరికేసరిమహారాజువలన గుణకునికో, లేక మహారాజునకో (లేంబుళ వాటికపత్తనము) లేములవాడయందు శతనివర్తనసంఖ్యాతపరిమిత మైన భూమిని, మంచినీటి చెఱువునకై అష్టనివర్తన

ముల భూమిని దానముగా బడసెను. ఈ రాజేశ్వరాదిత్య (సత్ర) గృహామునకు బద్దెగీశ్వరుడు, నగరీశ్వరుడు, మల్లికార్జునవ్యక్తలింగము, విద్యాధరాదులు సాక్షులు. నగరశ్రేష్ఠు లయిన చస్ద్రిశ్రేష్ఠి ప్రభృతులు కూడ సాక్షులు. ఈ దానము ధర్మసిద్ధికొరకు చేయబడినట్లు తెలుపబడిది.

ఈ శాసనమం దీయబడిన రెండవ అరికేసరిమహారాజుయొక్క వంశక్రమము మనకు చాలా ముఖ్యమయినది. ఫ్లీటు పండితుడు * పంపకవికి పోషకుడైన రెండవ అరికేసరివంశమును ప్రకటించి, యీచాళుక్య రాజవంశము, వేంగీ, బాదామీచాళుక్యవంశములలో నెద్దానికి సంబంధించినదా యని వితర్కించి, ఏవిధముగనుకూడ నిర్ణయింపజాలక విడిచిపెట్టినాడు. ఈ శాసన మప్పటికి ప్రకటింపబడకపోవుటచే ప్రథమ-అరికేసరిమహారాజుయొక్క కొల్లిపర తామ్రశాసనమును ప్రకటించిన మత్ప్రియమిత్రులు శ్రీయుత మల్లంపల్లి సోమశేఖరశర్మగారును,తమశాసనములోని అరికేసరిమహారాజేవంశమువారితో సంబంధము గలవాడో నిర్ణయింపజాలకపోయితి మనిరి†. ఫ్లీటువ్రాసిన అంశముల నన్నింటిని మరియొకసారి విమర్శించి పంపకవి వర్ణించిన రెండవ అరికేసరివంశమును "ఇటు పూర్వచాళుక్యవంశముతోగాని, అటు బాదామి చాళుక్యవంశముతో గాని సమన్వయించి సంబంధము కలుపుదమన్న వీలుపడుట లేదు" అని వ్రాసి నిస్పృహజెంది విరమించిరి.

శ్రీశర్మగారు తమ తామ్రశాసనదాతయైన అరికేసరికిని, కర్నూలుప్రాంతమున దొరకిన చాళుక్య ఆదిత్యవర్మయొక్క తామ్రశాసనములో దెలుపబడిన ఆదిత్యవర్మయొక్క వంశమునకును సంబంధ మేదైనా నేమో యని సంశయించి, సమాధానము చేసుకొని, "అట్లయిన మనశాసనదాత (అరికేసరి) బాదామి చాళుక్యులలోని ఆదిత్యవర్మవంశమునకు చెందినవాడు కావలెను" అని నిర్ధారించిరి. పిమ్మట, "నదియే సరియైనచో నీఅరికేసరి క్రీ.శ. ఎనిమిదవ శతాబ్ది మొదటిపాదములోనివాడు అనగా క్రీ. శ. ౭౧౫-౭౩౦ నాటి వాడగును" అని కాలనిర్ణయము చేసిరి. ఇపుడు మనకు పంపకవి యిచ్చిన వంశావళియు, ఆదిత్యవర్మ ఇచ్చిన వంశక్రమమును, కొల్లిపరశాసనములోని వంశమును, యీశాసనములోని వంశచరిత్రమును,ఒకదానితోనొకటి సమన్వయించి ఫ్లీటుగారును శర్మగారును చేసిన యూహలును, కాలనిర్ణయములును విమర్శించి వాటినన్నిటిని సమన్వయించి సరియైనవంశక్రమ మొకటి ఏర్పరుపగలమేమో ప్రయత్నించి చూచెదము.

మనశాసనమం దుదాహృతమైన వంశక్రమ మీతీరున నున్నది:—

* Dynasties of the Canarese Districts (Bom. Gazetteer, Vol. 1, Part 1), p. 381.
† భారతి, ప్రమోదూతసంవత్సర శ్రావణమాసము సంచిక.

వినయాదిత్యాపరనాముడైన
మొదటి యుద్ధమల్లుడు
|
మొదటి అరికేసరి
|
మొదటి నరసింహాభూపతి
×
రెండవ యుద్ధమల్లుడు
×
రెండవ నరసింహాదేవుడు
×
రెండవ అరికేసరి మహారాజు.


ఈ వంశవృక్షమున మొదటి యుద్ధమల్లునకు అరికేసరియు, నతనికి నరసింహాభూపతియు పుట్టిరని చెప్పినవెనుక వరుసగా మూడు తరముల రాజులపేళ్లను రెండవయుద్ధమల్లుడు-రెండవ నరసింహాదేవుడు-రెండవ అరికేసరి యని, ఒకరాజు తరువాత మరియొకరాజు పుట్టినట్లు చెప్పబడియున్నది. ఇట్లు సంగ్రహముగా చెప్పుటకు గారణము ఈదానశాసనము శ్రీమదరికేసరి మహారాజు స్వయముగా వ్రాయించినది గాకపోవుటచేత కావచ్చును. ఇందు దానము చేయించినవాడు అతని సన్ధివిగ్రహి. రాజే స్వయముగా దానమిచ్చినయెడల ఆతని వంశక్రమ మింతకంటె సౌష్ఠవమును, నిర్దుష్టము నైన భాషయం దుండుటయే గాక సవిస్తరముగా దెలుపబడి దానమివ్వబడిన విషయము అజ్ఞగా తెలుపబడియుండును. ఇందట్లు కాకపోయినది. కావుననే వంశక్రమములోని కడపటి ముగ్వురకును నొకరితో నొకరికెట్టి సంబంధబాంధవ్యములు గలవో వివరింపబడియుండలేదు. పరిపాలించిన రాజన్యులపేరులే వరుసగా మొదటినుండియు తెలుపబడియున్నవి. ఈవంశక్రమమునకును పంపకవిని పోషించి కృతిభర్తయైన రెండవ అరికేసరి మహారాజువంశమునకు నేమైన సంబంధ మున్నదేమో పరికింతము.


విక్రమార్జునవిజయము రచించిన జైన బ్రాహ్మణకవి పంపడు తా నాగ్రంథమును క్రీ.శ. ౯౪౧-౪౨ ప్రాంతమున వ్రాసినట్లందే చెప్పకొన్నాడు. కావున నాతనిరాజగు రెండవ అరికేసరియు నాకాలమునందే రాజ్యము చేయుచుండవలయును. అతడు మహారాజుయొక్క వంశక్రమ మిట్లు వర్ణించినాడు*. చాళుక్యాన్వయమున యుద్ధమల్లుడను రాజు పుట్టెను. అతడు సపాదలక్షపరిమిత మగు ధరామండలమును పరిపాలించెను. అతనికి(మొదటి)అరికేసరి మహారాజుజన్మించెను. అతడు బంగెరివిషయా (వేంగివిషయా)ధీశుని దండనాయకులతో కలిసి నిరుపమదేవుని రాజ్యముపై దండెత్తిపోయెను. అతని కుమారుడు నరసింహాభద్రదేవుడు. అతనికి దుగ్ధ

* Dynasties of the Canarese Districts(Bomb. Gaz. Vol. I, Part II), p. 381. ఇందు ఫీట్సు ఇచ్చిన విక్రమార్జున విజయోదాహృతవంశ కథాసారమునుండియే యీవిషయమును గైకొనుచున్నాను. శ్రీ శర్మగారును అద్దానినుండియే తామిచ్చిన వంశావళిని ఎత్తివ్రాసిరని ఊహింతును. కాని వారిచ్చిన వంశక్రమమునందు కొన్ని ప్రమాదకరములయిన తప్పులు దొరలినవి. అవి ఎట్లు సంభవించెనో ఊహింపజాలకున్నాను.

మల్లుడును, దుగ్ధమల్లునికి బద్దెగ నృపాలుడును జనించిరి. బద్దెగ నృపాలుడు 'ఓటమిలేని మేటి జోదు' అని అర్థమువచ్చు 'సోలద గండ'డని బిరుదము ధరించెను. ఇత డొకప్పుడు నీటను జొచ్చి మొసలిని బట్టుకొనెనో యన్నట్లు కొలనుజొచ్చి భీము డనువానిని బట్టుకొనెను. ఇతనికి రెండవయుద్ధమల్లుడును, అతనికి నరసింహదేవుడును, రెండవఅరికేసరియు ఉదయించిరి. ఇమ్మడి నరసింహదేవునకు సుభద్రమునీంద్రుడను జైనయతి గురువు. ఇతడు సప్తమాళియముల నేలు అధిపతులను ఓడించి వశపఱచుకొనెను. ఎఱప అనునాతనికి రాజ్యమిచ్చి పదస్థుని జేసెను. ఘూర్జరరాజు నోడించి జయలక్ష్మిని వశపఱచుకొనెను. ఉత్తరదేశాధీశుడగు మహీపాలుని ఓడించి తన యశ్వరాజములను గంగాసంగమమున కడిగించెను. అతని కనిష్ఠసోదరుడు రెండవ అరికేసరి.ఇతడు రెండవయుద్ధమల్లునికి చంద్రాననాదేవియందు జన్మించినాడు. అత డేలిన రాజ్యమునకు 'జోళ' రాజ్యమని పేరు. జోళమనగా జొన్నలు. జొన్నలుపండు దేశ మగుటచే నా పేరు వచ్చి యుండనోపు. రెండవఅరికేసరి తన్ను శరణుజొచ్చిన విజయాదిత్యుని రక్షించుటకై గొజ్జిగ లేక గుజ్జిగ (గోవింద) రాజుతో నెదుర్కొని పోరాడి జయము గొని శరణాగతుడైన వాని ప్రాణమును, రాజ్యమును గాపాడెను.

మన శాసనములోని వంశక్రమమును, పంపకవి యిచ్చిన వంశావళిని నొకదాని ప్రక్క నొకటి ఉంచి పరిశీలించినచో నుభయవంశములకును నేమయిన సమన్వయము కుదురునేమో చూడవలసి యున్నది.—





×

|

రెండవ యుద్ధమల్లుడు

×

రెండవ నరసింహ దేవుడు

×

రెండవ అరికేసరి మహారాజు

పంపకవి ఇచ్చిన వంశమును శ్రీశర్మ గారు కొద్దిపాటి తప్పులతో తమవ్యాసమున ప్రమాదవశమున ప్రకటించిన ట్లున్నది. వారు మొదటి అరికేసరి కిరువురు తనయుల నిచ్చి నరసింహభద్రదేవ నామమును రెండుచేసి నరసింహుడని, భద్రదేవుడని పేరులు ఇచ్చిరి. ఇది యొకటి. బద్దెగనృపతికి యుద్ధమల్లుడనుకొడుకుండగా నాతనిపేరు దుగ్ధమల్లుడని మార్చిరి; ఇది రెండవది. సోలదగండని కుమారుడు యుద్ధమల్లుడుగాని దుగ్ధమల్లుడుగాడు. రెండవ యుద్ధమల్లునికి చంద్రాననాదేవియందు రెండవ అరికేసరి పుట్టినట్లుండగా వారు రెండవ అరికేసరిని, అన్నగారగు నరసింహరాజునకు నాతనిభార్య జాతవ్వకును తనయునిజేసిరి. ఇది మూడవది. మనమీ ప్రమాదజనితములయిన అంశములను సవరించుకొని యుభయవంశములకు సంబంధము గలదేమో చూతము. మొదటి పంపకవియిచ్చిన వంశములోని కడపటివాడగు రెండవ అరికేసరియు, మనశాసనములోనిమహాసామంతాధిపతి రెండవ అరికేసరియు నొక్కరే యని ఒక్కమారు రెండింటిని పరికించినవారికి తోచకమానదు. ఇరువురును శరణాగతుడైన బిజ్జని (విజయాదిత్యుని) రక్షించి గోవింద (గొజ్జిగ) రాజు నోడించినవార మని చెప్పుకొనుచున్నారు. ఈగోవింద, లేక గొజ్జిగరాజు రాష్ట్రకూట వల్లభుడైన నాల్గవగోవిందరాజు గావలయునని తోచుచున్నది. ఫ్లీటుకూడ నట్లే ఊహించినాడు. ఇతని శాసనములు, ఇతనిరాజ్యకాలము ఇంచుమించుగా క్రీ. శ. ౯౧౮——౯33-3౪ సంవత్సరములనడుమ యని తెలియుచున్నది. కావున నితడు రెండవఅరికేసరికి సమకాలికుడగుచున్నాడు. శరణార్థియైన బిజ్జ, లేక విజయాదిత్యుడు వేంగిచాళుక్యులలో కొల్లభిగండ డని అపరనామము గల నాల్గవ విజయాదిత్యు డని ఫ్లీటు అభిప్రాయపడినాడు. ఆయూహ విశ్వసనీయమైనదికా దని నా మతము. విరజాపురి యుద్ధమున క్రీ. శ. ౯౧౨-వ ప్రాంతమున కొల్లభిగండవిజయాదిత్యుడు రాష్ట్రకూటరాజయిన మూడవ ఇంద్రవల్లభునితో బోరి జయముగాంచి విజయచిహ్నముగ జయస్తంభమును నాటి ఇంటికి మరలిన వెనుక స్వర్గస్థుడైనాడు. ఇంద్రవల్లభుడు యుద్ధరంగమున మరణించి యుండవలయును. రాష్ట్రకూట రాజధానియందు నాల్గవ గోవిందరాజును, వేంగీదేశమున విష్ణువర్ధనఅమ్మరాజ రాజమహేంద్రుడును క్రీ. శ. ౯౧౮ సం॥న ఇంచుమించుగా నేకకాలమందే రాజ్యాభిషిక్తులయిరి. కావున నాల్గవ గోవిందరాజు, అమ్మరాజు తండ్రియైన కొల్లభిగండ విజయాదిత్యునిపై దండెత్తిపోయెననుటకు సావకాశము కన్పడదు. ఇకనెవరిపై దండెత్తిపోయెనాయని విచారించిన

అమ్మరాజేంద్రుని అగ్రసూతియగు బేత విజయాదిత్యుడు అగపడుచున్నాడు. అమ్మరాజు ౯౨౫ లో మరణించినాడు. అంతట బేతరాజు పట్టాభిషిక్తుడయ్యెను. ఆతడు పట్టాభిషిక్తుడయ్యెనో లేదో, నాల్గవ గోవిందరాజు పంపిన సైన్యసమూహముల సాహాయ్యమున నాతని రాజ్యము ప్రతిపక్షుడును దాయాదియునగు తాడపరాజు వశపఱచుకొనెను. అంతట వేంగీరాజ్యము అంతఃకలహములకు లోనై విప్లవార్ణవమున పశ్చిమభానునివలె గ్రుంకిపోయెను. నాల్గవ గోవిందరాజుయొక్క సైన్యములు వేంగీ రాజ్యముపై దండెత్తివచ్చిన కాలము క్రీ. శ. ౯౨౫-౯౨౬ కావలయును. ఇక నాల్గవగోవిందరాజునకు గొజ్జిగయనిపేరున్నట్లు నాతని సాంగ్లీ తామ్రశాసనము తెలుపుచున్నది గావున ఇరువురు నొక్కరగునా కాదాయని సంశయింపబనిలేదు. అయినను నాల్గవ గోవిందరాజు శిక్షింపదలచినది తూర్పుచాళుక్యరాజగు కంఠికావిజయాదిత్యుడెట్లగును. ఈతడు రాష్ట్రకూటులకు సామంతుడు గాడు. పైగా నితడు బేతరాజని మారుపేరున్నవాడు గాని బిజ్జడని పేరున్నవాడుగాడు. అదియును గాక, నీ బిజ్జని మూలమున ఇమ్మడి అరికేసరి, ప్రభువును, చక్రవర్తియు నగు నాల్గవ గోవిందుని సమరమున నోడించి మడియింపజేసినాడు. గోవిందరాజు క్రీ. శ. ౯౩౮ ప్రాంతమున మరణించినట్లున్నదిగాన, నీయుద్ధమా కాలముననే జరిగియుండును. అప్పటికి కంఠికా విజయాదిత్యుడు వేంగీ సింహాసనముపై లేనేలేడు. ఆతడు అంతకుముందే తాళరాజుచే కారాగృహమందుంచబడి, పిమ్మట తప్పించుకొని వేంగిభూమియందే రెండవచాళుక్యభీము నాశ్రయించి సామంతుడై యుండిపోయినాడు.*

పంపకవిప్రకారము రెండవ నరసింహరాజును, మనశాసనములోని రెండవ నరసింహరాజును నొక్కరే యగుదురనుటకుకూడ నేమియు సందేహము లేదు. ఇరువురు ఘూర్జర రాజసేనను ఎదుర్కొని జయశ్రీని హరించినట్లు గర్వోక్తిగా జెప్పుకొనిరి. అంతియేకాక దుస్సాధ్యులయిన సప్తమాళయాధిపతుల నిర్జించినట్లు చెప్పుకొనియున్నారు. ఈ సప్తమాళములు శ్రీనాధుడు వర్ణించిన సప్తమాడియములను తలపునకు దెచ్చుచున్నవి.† ప్రాయశఃనీ సప్తమాడియములు గోదావరి కుత్తరమున నున్న బస్తరుజయపురసంస్థానములున్న సీమలు గావచ్చును. ఇక రెండవ నరసింహదేవుడు రెండవయుద్ధమల్లుని తనయుడైనట్లు మనశాసనము సూచించుచున్నది. ఇది యిట్లుండ రెండవ

* చూడుము రెండవ అమ్మరాజుయొక్క గుండుగొలను తామ్రశాసనము, ఇండియను ఆంటిక్వేరి, సం॥ ౧౩, పుట ౨౪౮: తదగ్రసూనుర్బాల్యేలో విజయాదిత్యః పక్షమేకం. తమాక్రమ్యకారాగారేనిధాయ చాలుక్యభీమ పిత్రృవ్యో యుద్ధమల్లాత్మజ స్తాల నృపోమాసమేకం. పంక్తులు ౧౫-౧౬. మరియు Indian Antiquary, Vol.XII,p.247.

† అల్లాడవేమారెడ్డి ఆటోపము నభివర్ణనము సేయుచు శ్రీనాధుడు "సప్తమాడియరాయ చంద్రబింబాననా చికురపల్లవులపై చిన్నిపువ్వు" అని పొగడినాడు.

యుద్ధమల్లుని పైతరమువారిద్దరిని పంపకవి యిచ్చినవంశక్రమము ననుసరించి—బద్దెగ నరపాలుని, ఆతని జనకుడు దుగ్ధమల్లుని కూడ మన శాసనము పేర్కొనకున్నది. ఇట్లు పేర్కొనకుండుటకు కారణము, కవియే శాసనము రచించునెడ వదలియుండుటయో, లేక లేకరి దానిని శిలపై నెక్కించునపుడు ప్రమాదవశమునవిడిచియుండుటయో తటస్థించియుండును. ఏలన, దుగ్ధమల్లునికి పూర్వులు పంపకవి వర్ణించిన మూడుతరములవారును మనశాసనములోని మొదటి మూడుతరములవారితో సరిపోవుచున్నారు. ఇన్నికారణములవలన, పంపకవిని పోషించిన రెండవ అరికేసరియు, మనశాసనములోని రెండవ అరికేసరియు నొక్కరేయని నిశ్చయమగుచున్నది. పంపకవివ్రాసినవన్నియు చరిత్రాంశములనియు నొప్పుకొనక తప్పదు.

ఇక శర్మగారు ప్రకటించిన కొల్లిపర శాసనకర్తయగు అరికేసరిమహారాజునకును, మనరెండవ అరికేసరివంశమునకు ఏమయిన సంబంధ మున్నదాయను ప్రశ్నకు సమాధానముకావలయును. కొల్లిపరశాసనమందు వంశక్రమ మిట్లున్నది.

(చంద్రవంశమున)
సత్యాశ్రయుడు
|
పృథివీపతి
|
మహారాజు
|
రాజాదిత్యుడు
|
వినయాదిత్యుడు
|
అరికేసరి

ఇందు కడపటివాడగు అరికేసరి వినయాదిత్యుని కుమారు డని తెలియవచ్చు చున్నది. శాసనమందు మూలపురుషుడైన యుద్ధమల్లునికి వినయాదిత్యు డని అపరనామము గలదు. ఆవినయాదిత్య యుద్ధమల్లుడే యీ కొల్లిపర శాసనపు అరికేసరితండ్రియగువినయాదిత్యుడు కావలయును. మన శాసనపు వంశములోని మొదటి రెండుతరములును కొల్లిపరశాసనములోని కడపటి రెండుతరములును సరిపోవుచున్నవి. కావున మనశాసనములోని మూలపురుషు డగు వినయాదిత్యాపరనాము డగు మొదటి యుద్ధమల్లుడును కొల్లిపర శాసనములోని దానపతియొక్క తండ్రియు నొక్కరేయని నిర్ధారింపవచ్చును. ఈ యిరువురకును అరికేసరియను తనయులున్నారు. కావున ఇక వారిద్దరు నొక్కరే యగుదురుకదా!

ఇక శ్రీశర్మగారు ప్రకటించిన కొల్లిపర శాసనపతియగు మొదటి అరికేసరి మహారాజు వేంగీచాళుక్యరాజవంశములో నాల్గవ విష్ణువర్ధనుని కాలమువాడని నిర్ణయింపవచ్చును. ఏలన పంపభారతమున మొదటి అరికేసరి వేంగీశుని దండనాథులతో కలసి నిరుపమ రాజేంద్రుని రాజ్యముపై దండెత్తిపోయినట్లు వర్ణింపబడినాడు. నిరుపమరాజు రాష్ట్రకూట

రాజవంశములో నిరుపమ ధ్రువరాజుగా కన్పట్టుచున్నాడు. నిరుపమ ధ్రువరాజు మొదటి కృష్ణవల్లభుని కుమారుడు. రాష్ట్రకూటులలో "నిరుపమ" బిరుద మీ ధ్రువరాజునకు తప్ప తత్పూర్వుల కెవరికిని లేదు. ఈ ధ్రువరాజు యొక్క రాజ్యారంభకాలమెపుడో నిశ్చయముగా తెలియరాదుగాని యించుమించుగా నితడు క్రీ.శ. ౭౬౯ మొదలుకొని ౭౯౪-౯౫ సంవత్సరముల నడుమ రాజ్యము చేసియుండినట్లు ఊహింపవచ్చును[1]. ఇతడు తన తండ్రి మరణానంతరము రాజ్యము అగ్రసోదరుడును యువరాజును అగు (రెండవ) గోవిందరాజునకు రావలసియుండగా, నాతడు సింహాసనమెక్కి కొంత కాలము పరిపాలించినతరువాత ఆతని పరిక్రమించి ("జ్యేష్ఠోల్లంఘనము"గావించి) రాజ్యము సంపాదించుకొన్నాడు[2]. ఆసమయమున రెండవ గోవిందరాజు తనకురాజ్యము నిలువబెట్టుకొనుటకై శత్రురాజు లయిన మాళవ, వేంగీ, కాంచీ, గంగనృపతుల పెక్కండ్రను సహాయము తీసుకొని తమ్ముడగు నిరుపమ ధ్రువరాజుపై దండెత్తిపోయెను. కానిజయము మాత్రము చివరకు ధ్రువరాజునకే కైవసమయ్యెను[3]. ఆసమయమున రెండవ గోవిందరాజునకు సాయమరిగి నిరుపమ ధ్రువరాజు రాజ్యముపై దండెత్తినవారిలో నొకడీమొదటి అరికేసరి నృపాలుడు కావున, నితడును ఇంచుమించుగా క్రీ. శ. ౭౭౦-౭౯౦ నాటివాడు కావలయును. శ్రీశర్మగారు అరికేసరిని ఆదిత్యవర్మవంశముతో ముడిపెట్టి యితడు క్రీ. శ. ౭౧౫-౭౩౦ నాటివాడగునని యూహించిరి. వారి యూహ సరియైనది కావచ్చును. ప్రత్యక్ష ప్రమాణములు కాలనిర్ణయమునకు లభించనపుడును, ఇతరాధారముల బట్టి కాలనిర్ణయము చేసినపుడును ఏబది సంవత్సరముల కాలము వ్యత్యస్తముండుటంత దోషములోనిదికాదు. ఈ సంగతి వారే యొప్పుకొన్నారు. ఇంతకును వారుకూడ నావలె గాక తరమునకు ఇరువదియైదు సంవత్సరములు చొప్పున లెక్కించి కాలనిర్ణయము చేసినారు. అదియే యథార్థమని ఎవరు సిద్ధాంతముచేయగలరు? ఇదిగాక, శ్రీశర్మగారు ప్రకటించిన శాసనముయొక్క లిపిగూడ నావాదమునకే బలమిచ్చుచున్నది. అరికేసరి కొల్లిపరశాసన లిపి వేంగీరాజులలో నాకాలపు రెండవ

1. ఇందు క్రీ. శ. ౭౬౯ సంవత్సరము నిరుపమ ధ్రువరాజు అగ్రసోదరుడైన యువరాజు గోవిందవల్లభుడు మాసినదియొద్దున తన విజయ స్కంధావారమునుండి తన పాలితవిషయములోని గ్రామ మొకదానిని బ్రాహ్మణునికి దానము చేసెను. ఇక రెండవపరిమితి సంవత్సరమగు ౭౯౪-౫ సంవత్సరములో నిరుపమ ధ్రువరాజ సుతుడగు మూడవ గోవిందుడు, జినసేనునిజైన హరివంశమున, యువరాజుగా దక్షిణరాజ్యమును పరిపాలించు చున్నట్లు తెలుపబడినాడు. కావున యీ రెండుసంవత్సరముల నడుమ నితడు పాలించి యుండవలయు నని ఊహించితిని. Epigraphia Indica, Vol. VI, p. 208 ను,Dynasties of Canarese Districts, p. 394నుచూడనగును.

2. Indian Antiquary, Vol. VI, pp. 62, 69.

3. Dynasties of the Canarese Districts, p. 393.

విజయాదిత్యుని ఈడేరు[1] శాసనలిపిని బోలి యున్నదని వ్రాసినారు. నాకును అట్లే తోచు చున్నది. నరేంద్రమృగరాజాపరనాము డగు రెండవ విజయాదిత్యుడు క్రీ. శ. తొమ్మిదవ శతాబ్దాదిని రాజ్యమేలియున్నాడు. మొదటి విజయాదిత్యుని తామ్ర శాసనముల లిపికిని యీ కొల్లిపర తామ్ర శాసన లిపికిని కావలసినన్ని పోలిక లగపడుచున్నని. కావున మొదటి విజయాదిత్యునికిని రెండవ విజయాదిత్యునికిని నడిమికాలపులిపిలో వ్రాయబడిన కొల్లిపరశాసనపతి యాకాలపువాడే యగుట నిశ్చయముగదా !

[2]ఈకాలనిర్ణయ మింకొకవిషయము వలన కూడ స్థిరపడుచున్నది. రెండవఅరికేసరికి అగ్రజుడైన నరసింహదేవుడు మూడవ ఇంద్రునికి సైన్యాధీశుడైనట్లు గాన్పించుచున్నది. ఆతడు మహీపాలుడను ఉత్తర హిందూస్థానములోని యొకరాజును జయించినట్లు పంపకవి తెలుపుచున్నాడు. ఆ మహీపాల నామాంకితుడు కన్యాకుబ్జాధీశు డను, గూర్జరవంశజు డను ప్రథమ మహీపాలుడు. అతడు క్రీ. శ. ౯౧౪ సంవత్సరమునాటివాడు.

ఇంకొక విషయమున్నది. కొల్లిపర శాసనములోని పూర్వుల వంశక్రమము యథార్థమైనదియా, లేక కల్పితమైనదాయని చర్చింప వచ్చును. మొదటి అరికేసరికాలము క్రీ. శ. ౭౬౦-౭౭౦ అగుచో, నతనికి అయిదు తరములు వెనుక వాడగు సత్యాశ్రయుడు-తరమునకు సాధారణముగా నందరు అంగీకరించిన లెఖ్ఖగున ఇరువదియైదుసంవత్సరములు చొప్పున లెక్కపెట్టినను, అప్పటినుండి నూట యిరువదియైదుసంవత్సరములు వెనుకకుబోవలెను. అట్లయినచో నరికేసరికి మూలపురుషుడైన సత్యాశ్రయుడు క్రీ. శ. ౬౪౫-౬౫౦ ప్రాంతమువాడగును. అతడప్పుడు వాతాపి చాళుక్యులలో మహాతేజశ్శాలి యగు సత్యాశ్రయ రెండవ పులకేశివల్లభమహారాజు కావచ్చును. అతనికి తనయుడు కావచ్చును, పృథివీపతి పరనాముడైన ఆదిత్యవర్మ. కావున మన అరికేసరికి మూలపురుషుడు సత్యాశ్రయ నామాంకితుడగు రెండవ పులకేశి యని నిర్ధారణ చేయవచ్చును. అట్లయినచో నీ అరికేసరియొక్క వంశముకూడ బాదామిచాళుక్య మూలవంశమునుండి, వేంగిచాళుక్యుల వలెనే విడిపోయి ప్రత్యేకరాజ్యము సంపాదించుకొని స్వాతంత్రముగా నేలిన చాళుక్యవంశ మని ఏర్పడుచున్నది.

ఇక నీ చాళుక్యవంశమునకు రాజధాని యెక్కడ నిర్ణయింపవలయునను ప్రశ్నకు సమాధానము కావలయును. శ్రీశర్మగారు మొదటి అరికేసరి రాజ్యము ధార్వాడ ప్రాంతమున నుండజాలదనియు,నిజాంమండలమునందే యుం

1. Epigraphia Indica, Vol. V, p. 118.

2. జర్నల్ ఆఫ్ ది ఆంధ్ర హిస్టారికలు రీసర్చి సొసయిటీ, ఐదవ సంపుటము, పుటలు 51-58; Ep. Ind. Vol. VIII, Appendix II, Table no. 1.

డవలయుననియు అభిప్రాయపడిరి. ఇది మిక్కిలి సమంజసముగా నున్నది. ఇందులకు వారు చూపిన కారణము లన్నిటికంటె మరియొక కారణము బలవత్తరమైనది కలదు. ఫ్లీటు పండితుడు, బొంబాయి రాజధానిలో నున్న ధార్వాడ జిల్లాకు జేరి ఆగ్నేయ దిశగా నున్న మిరజ్ సంస్థానములోని లక్ష్మేశ్వరమే పులిగెరయనియు, నది బహుశః పంపకవి పోషకుడైన రెండవ అరికేసరి వంశము వారికి రాజధాని గావచ్చుననియు సూచించినాడు. ఇందులకు వారిని భ్రమియింపజేసిన కారణము, పంపకవి తాను 'మధురమైన పులిగెరకన్నడము'లో విక్రమార్జునవిజయము రచియింతునని చెప్పకొన్న గర్వోక్తిగా కన్పడుచున్నది. కాని యీనిర్ణయము సరియైనది కాదు. పంపకవి తాను ప్రశస్తమైన కన్నడమందు గ్రంథము వ్రాయుదు ననినాడు గాని, తనరాజున కా పులిగెరయే రాజధాని యని యెక్కడను ధ్వనియింపజేయలేదు. లక్ష్మేశ్వరము వారనుకొన్న పులిగెర కావచ్చునేమోగాని, యా పులిగెరయే మన మొదటి రెండవ అరికేసరి వంశమువారికి రాజధానియై యుండెననుట పొసగియుండదు. ధార్వాడజిల్లాలోని పులిగెర, మన రెండవ అరికేసరి కాలమునాడున్ను, తత్పూర్వమును గూడ రాష్ట్రకూట రాజ్యములో చేరియుండెను. రెండవ నరసింహదేవుడు రాజ్యము సేయుచున్న కాలము నాటికి రాష్ట్రకూట భూపతియగు మూడవ ఇంద్రవల్లభునకు సామంతుడైన మహాసామంతాధిపతి లెండెయరసు, "పులిగెర మున్నూరు విషయమును" పరిపాలించుచున్నట్లు ధార్వాడజిల్లాలోని హత్తిమత్తూరుశిలాశాసనమువలన స్పష్టపడుచున్నది. ఇది శాలివాహన శకవర్షములు ౮౩౮ అగు ధాతుసంవత్సరమునకు సరిపోయిన క్రీ. శ. ౯౧౬-౧౭ నాటిది. కావునయీపులిగెర ఎన్నటికిని మనచాళుక్యరాజవంశమునకు రాజధాని కానేరదు. ఇక వీరి రాజధాని యెక్కడనో త్రిలింగమందే (త్రిలింగాణము) యుండవలయును. మొదటి అరికేసరి తామ్రశాసనము కర్నూలుమండలములో దొరికినది; రెండవ అరికేసరి శిలాశాసనము నిజాంమండలములో జేరిన కరీంనగరుజిల్లాలో నున్న లేములవాడ గ్రామమున దొరకినది. కరీంనగరు గోదావరికి ఉపనదియైన మన్నేరు ఒడ్డున నున్నది. ఆ సమీపముననే చరిత్రప్రసిద్ధమై గోదావరికి కొంచెము దూరముగా దుర్గమస్థలమున రామగిరి దుర్గమున్నది. ఈ రామగిరి నగరమే పూర్వమీవంశమువారికి రాజధానియైయుండునేమో యని యూహ కలుగుచున్నది. ఇది వేంగీదేశమునకు సమీపమున నున్నది. సమీపరాజ్యము కావుననే వేంగివాస్తవ్యుడైన యీ జైన బ్రాహ్మణపంపకవి రెండవ అరికేసరిని ఆశ్రయించబోయినాడు. మరియు, ఈ శాసనము దొరికిన లేములవాడయు, శాసనమున లేంబుళ

† Dynasties of the Canarese Districts, p. 381.

* Indian Antiquary, Vol. XII, p. 224.

వాటకపత్తనమని యుదాహరింపబడుటచేతను, పట్టణమని చెప్పబడి యుండుటచేతను లేముల వాడయే రాజధానియా యని సంశయము కలుగుచున్నది. ఇచ్చట రెండవ అరికేసరికిని, మొదటి అరికేసరికినిపూర్వులయిన బద్దెగేశ్వర, రాజాదిత్య (రాజేశ్వర) నగరీశ్వరభట్టారకుల పేరట కట్టబడిన రెండుశివాలయము లుండుట నాయూహకు ప్రబలకారణ మగుచున్నది. ఒక వేళ రామగిరి రాజధానిగా నున్నను రాజ వంశమునకు కులదైవతముల ఆలయములు లేములవాడయం దుండెనేమో. అయినను ఈ విషయ మింకను విచారింపవలసి యున్నది.

పైన వ్రాసిన దానిని బట్టి పాఠకులకు రెండవ అరికేసరి మహారాజనియు, రాజాధిపు డనియు పరమభట్టారకుడని సందేహము కలుగవచ్చును. కాని యీశాసనమందు అత నికి వినియోగింపబడిన బిరుదావళినంతయు పరిశీలించిన నాతడు పరమభట్టారకుడును, రాజపరమేశ్వరుడును, మహారాజాధిరాజును గాడని నిస్సంశయముగా తోచగలదు. ఎచ్చ టను పైని చెప్పిన పరమభట్టారకాదిబిరుదా వళి అతనికి శాసనమం దుపయోగింపబడ లేదు. మీదు మిక్కిలి యొకచోట (పంక్తులు ౭౨, ౭౩, ౭౮) "మహాసామన్తాధిపతి" "త్రిభు వనమల్లచూడామణి" మొదలగు బిరుదవా చకము లుపయోగింపబడినవి కావున నితడు మహాసామంతులలో నొకడని యూహింపవలసి వచ్చుచున్నది.

ఇతని బిరుదములన్నియు కన్నడమందు గలవు. మరియు నీతడు కన్నడదేశీయుడు. కన్న డభాషను, మాతృభాష యగుటచే అభిమా నముజూపి, పోషించినాడు. ఇతని యాస్థాన మునందు వేంగీపురవాస్తవ్యుడయిన పంపకవి పోషింపబడి "ఆదిపురాణము", "పంపభార తము" అను నామాంతరము గల "విక్రమా ర్జునవిజయము" అను రెండు పద్యకావ్యములను గన్నడభాషలో రచించినాడు. మరియు పులి గెఱ కన్నడమందు వ్రాసినాడు. కావున అరికేసరిభూపాలుడు కర్ణాటాధీశులయిన రాష్ట్రకూటులకు మహాసామంతాధిపతులలో నొకడు గావలయును. రాష్ట్రకూటులు రాజ పరమేశ్వర పరమభట్టారకాది సామ్రాజ్య చిహ్నములయిన బిరుదములు గలవారు. ఇతని కాలమున రాష్ట్రకూటులలో నాల్గవ గోవింద రాజు పరిపాలించుచుండెను. ఈతని రాజ్య కాలము క్రీ. శ. ౯౧౮ మొదలుకొని ౯౩౩ వఱకునని గూడ నిర్ణీతమైనది. కావున రెండవ అరికేసరి మహారాజు నాల్గవ గోవిందునకు మహాసామంతు డనుమాట నిశ్చితమైనది. అయి నను ఇది ఎంతవఱకు సత్యమో పరిశీలింతము.

పంపకవియొక్క విక్రమార్జునవిజయమం దలి తొమ్మిదవ ఆశ్వాసమున ౫౨ పద్యానంత రమున వచన మిట్లున్నది. చూడుడు.—

"చళుక్యకులతిలకనప్ప విజయాదిత్యంగె గోవిందరాజం ముళిదు తళరగదె పెఱ గిక్కె కాద శరణాగత జళనిధియ పెంపుమం గొణ్డ

గనెంబ సకలచక్రవర్తి బెససి దందు వంద మహాసామంతరం మరలి ఱిదు గెల్దు సామంత చూడామణియ వీర్యోఽమును నతివర్తి యాగి మార్మలెవ చక్రవర్తియం కిడిసి తన్నం నంబిబంద బద్దెగదేవంగె సకలసామ్రాజ్య మనోరంతుమాడి నిఱిపి దరికేసరియ తోళ్వల ముమం సమదగజఘటాటోపంబెరసు నెలనది రెవందు తాగిద కక్కలన తమ్మనప్ప బప్పువ నం కాఱణనొందె మదాంధగంధ సింధుర దోళోడిసిద వైరిగజఘటావిఘట్టన నదటు మం పరచక్రంగళనంజిసిద పరసైన్య భైరవన మేగిల్లద బల్లాళ్తనముమం కండుం కెల్దుం సినగె సెణసశెంతు బగెబందపుదు"......

ఈ వచనతాత్పర్య మిట్లుండును :—

'శరణాగతులకు సముద్రమువంటి దయారసము గలవాడును, చళుక్యకులతిలకుడైన విజయాదిత్యునిపై కోపించి సకలచక్రవర్తియగు గోవిందరాజు ఆతనిశిక్షించుటకు సైన్యములంపగా శరణాగతుడైవచ్చిన విజయాదిత్యునిరక్షింపదలచి ప్రభువుతో వైరమని జంకక, గొజ్జిగరాజును ఆతని సైన్యములను బరిమార్చినవాడును, సకల ధరామండలమును బద్దిగదేవునికి విశ్వాసముంచి కోరగా చక్రవర్తి పట్టము గట్టినవాడును, తన మదాంధగంధసింధురముపై నెక్కి కక్కరాజున కనుజుడైన బప్పువును, ఆతని గజసైన్యములను చీకాకుగావించి పాఱద్రోలినవాడును, తుదకు బప్పువుచే మన్నన లందిగౌరవింపబడినవాడును, పట్టుకొనబడిన పరచక్రమండలేశ్వరులయొక్క గజఘటావిఘట్టనముచే భూమి కంపింపచేసినవాడును, సామంత చూడామణియు నగు (శ్రీ) మదరికేసరి మహారాజుపై నెవరికి ద్రోహబుద్ధి కలుగును ?'

విక్రమార్జునవిజయమందు మరియొకచోట ౧౨-వ ఆశ్వాసమున ౩౭-వ పద్యానంతరమున వచనభాగమం దిట్లున్నది :—

"గొజ్జిగనెంబ సకలచక్రవర్తిమలెయె తనగె శరణాగతనాద విజయాదిత్యనంకాద బల్లాళ్తనదొళ్ శరణాగత జళనిధియుం......"

(అరికేసరి) శరణాగతులకు జలనిధివంటి మహాబలశాలి గావున, శరణాగతుడైన విజయాదిత్యుని, సకలచక్రవర్తియైన గొజ్జిగ చక్రవర్తినైన యెదుర్కొని యోడించి, రక్షించినాడు. *

డాక్టరు లయొనెల్ డి బార్నెట్టుగారు ఈ రెండవ అరికేసరి స్వతంత్రరాజుగాడనియు, రాష్ట్రకూట నాల్గవ గోవిందరాజు సామంత కోటిలోనివాడనియు, మహా తేజశ్శాలియు, బలశాలియునగు మహాసామన్తాధిపతియనియు వ్రాయుచున్నారు.† ఇది సమంజసముగా గన్పడుచున్నది. మరియు నితడురక్షించిన చాళుక్య బిజ్జడను విజయాదిత్యుడును తూర్పు చాళుక్య వంశజుడుగాడనియు గొజ్జిగ దేవుని సామంతులలో నొకడు గావలయుననియు నిర్ణయించి

* ఇది భాషాంతరీకరణము కాదు, తాత్పర్యము.

† ఎపిగ్రాఫియా ఇండికా, ౧౩ వ సంపుటము ౩౨౮, పుట.

నాగు. ఈ చాళుక్యబిజ్జము లేక విజయాదిత్యుడు వేంగిచాళుక్యుడు గాడని యీవఱకే చర్చించినారము. ఇతడు వేంగిచాళుక్యుడైన చేతరాజు కాడనుటకు కన్పడు మరియొక కారణ మిది. అరికేసరి విజయాదిత్యుని సంరక్షించుటకై చక్రవర్తితో బోరాడి గెల్చెననియు నాసమరమున గొజ్జిగచక్రవర్తి హతుడైనట్లును, పిమ్మట రాష్ట్రకూట సామ్రాజ్యమును సమస్త సామంతచూడామణియైన శ్రీమదరికేసరి మహారాజు ముమ్మడి అమోఘవర్షుడను పేరుతో రాజ్యమేలిన ముమ్మడి ఇంద్రరాజు సోదరుడైన బద్దెగ దేవునికి పట్టము గట్టెననియు తెలియుచున్నది. మరియు నింకొకసారి కక్కలుడను వాని తమ్ముడు బప్పువు అనువాడు గజసైన్యముతో రాగా నాతని నోడించి వశపఱచుకొనెననియు పైదానినిబట్టి గ్రహింపగలుగుదుము. ఈ కక్కలుడు మాన్యఖేటపు రాష్ట్రకూటరాజులలో కడపటివాడగు రెండవ కక్కరాజని తోచుచున్నది. లేదా నాల్గవ గోవిందరాజునకు సన్నిహితబంధువులలో నొకడైన గావచ్చును. ఇన్ని నూతనవిషయములను పంపకవి పూర్వోదాహృతమైన తన విక్రమార్జునవిజయవచనభాగమున చెప్పుచున్నాడు. కావున ఇమ్మడి అరికేసరి మహారాజును శరణువేడినవాడు వేంగిచాళుక్య విజయాదిత్యుడు కాజాలడు.

శాసనము (మూలము[1])

పడుమర

౧. (శ్రీ)[2]మాన్భాను స్తమోహంతా దైత్యదర్పాపహారక పరం
౨. లోకైకలోచనక పాయా దపాయా ద్భువన త్ర(యం*)॥ (౧)
౩. స్వస్తి(।*)సమస్త విబుధా (ధ) జనసంస్తూయమాన స్సక
౪. ళ(ల)కళాకమళై (లై)కరాజహంసః (।*) కంసమథనైవ[3]
౫. కమళా(లా)కరీకృత వక్షస్థళ(ల)(ః*) స్థాణురివ భా(భ)స్మ
౬. సాత్కృత సమస్తారిపురః (।*) ప్రచణ్డ[4]ప్రవృక్షాలయ ప్రబోధితా
౭. శేష ప్రవాహాంభోజాన్వత్థీకృత వినయాదిత్య
౮. నామధేయ క ప్రసాధితాశేషదిఙ్మణ్డళ (ల)[5]శ్చ (।*) ప (ర*)
౯. మణ్డళై (లై)కరామ శ్చాళుక్యకుళ (ల) తిళ (ల) కః (।*) శ్రీయుద్ధ
౧౦. మల్లోనామ రాజా బభూవ॥ సోయం[6] కిళా(లా) శాసద

1. నాదగ్గర నుండిన శాసనప్రతిబింబములనుండి చదివినపాఠము. 2. శ్లోకము అనుష్టుప్. 3. ॰మథనఇవ॰ అని 4. ఇది సంస్కరించుటకు సాధ్యపడలేదు. 5. ॰దిఙ్మణ్డలశ్చ॰ అని. 6. శ్లోకము ఉపజాతి.

౧౧. నన్యశాస్యనపాదలక్షుం క్షితి మక్షతాజ్ఞః (।*) స
౧౨. మస్తరాజేన్ద్రకిరీటకోటిమాణిక్య రా(ర)శ్మిగ్ర ప్రక
౧౩. ర (రా*)ఞ్చితాంఘ్రిః॥ (౨*) యఃగ[7] [పాదనే సొధపుయా గజానాం][8] వి
౧౪. ధాయ వాపీమపి తైలపూరై స్స సర్వలోకం స
౧౫. తతం వితేనే భాస్వైః కుచానా మరిసున్దరీణాం॥ (౩*)
౧౬. సచిత్రకూటం[9] బహుచిత్రకూటం శక్త్యా సురేన్ద్రై రపి
౧౭. నోపయాతుం త్రివర్గ్గయుక్తగ్రహణతారివర్గ్గ
౧౮. స్స్వభావదుర్గ్గం కిళ(ల) తం జహార॥ (౪*) తస్యాత్మజో[10] ద
౧౯. క్షిణబాహుదణ్డ చణ్డాసిధారా హతవైరి
౨౦. షణ్డః । బాళా(బలా) ద్గృహీతాఖిళ (ల) వేఙ్గిదేశగపా
౨౧. తిస్మ పృథ్వీ మరికేసరీశః॥ (౫*) భూ[11] యోస్మన్న[12]
౨౨. రసింహధర్మ్మ నృపతి భూర్మిం సతాం పాలయ
౨౩. న్రాజాదిత్య ఇతి క్షమాపతి రతో శ్రీయుద్ధ మ
౨౪. ల్లోనృపః త్యక్తాయేన దరివివర్ణ్న[13] విభవ్యాధ్యః క్షితి
౨౫. భూభుజగప[ద్ధాద్ధదేశ రక్షిదాశర[14]] పరశ్రీయుద్ధ
౨౬. మల్లీశ్వరః॥ (౬*) తత[15] స్సరాజన్య శిరోమణీనా మ్వాదా (౭*)
౨౭. విన్దేన హృదోహరద్యః (।*) బభూవనామ్నా నరసింహ దేవ
౨౮. ధాత్ర్యా మభూ ద్భ్వారం ధృతాధిపాద్యః[16]। (౮*)య[17]స్తప్తదుస్సాధతరన్నృ

దక్షిణము

౨౯. పాణా న్నిర్జిత్యసద్యస్సమరాంగ
౩౦. ణేషువిన్యస్య కే హస్త మతోనతానాం
౩౧. తాన్మాళ (ల) వన్యః కరటీ చకార ॥ (౯*) ప్రత్యు[18]ద్గతాం
౩౨. గూ (ఘూ) ర్జరరాజసేనాం నిర్జిత్య రాజా స్వయమేక
౩౩. వర[19] కాళప్రియేరాజకద (౦*) బకస్య స్త[20] భాస్వశౌ

7. శ్లోకము ఉపజాతి. 8. కుండలీకరణము గావింపబడిన భాగ మర్థమగుటలేదు. 9. శ్లోకము ఉపజాతి. 10. శ్లోకము ఉపజాతి. 11. శ్లోకము శార్దూలవిక్రీడితము. 12 ౦ధూయోస్మిన్న౦ అని. 13. ౦విషణ్ణాం అని. 14. కుండలీకరణమయిన యీభాగము సరిగా తెలియవచ్చుటలేదు. 15. శ్లోకము ఉపజాతి. 16. ౦ధృతాధిపత్యః౦ అని. 17. శ్లోకము ఇంద్రవజ్రావృత్తము; ౦యస్సప్త౦ అని. 18. శ్లోకము ఉపజాతి. 19. ౦వీరః అని. 20. ౦కస్యస్తు౦.

౩౪. య్యాఀవిలిరేఖశైళే (లే) ॥ (౯*) తస్యో[1]దపాది బలవ
౩౫. త్పరచక్ర కుంభికుంభస్థళో (లో) ద్ధళన దక్షకృపా
౩౬. ణపాణిః (।*) భీతానతారినరపాళ (ల) కికీ
౩౭. టకోటిసంఘట్టితాంఘ్రిసరసీజవిరాజితా
౩౮. సః ॥ (౧౦*) శ్రీమా[2]న్మహీపతి స్సాహా న్నామ్నా వీరో
౩౯. రికేసరీ । ప్రాదుర్బ్బఀభూవ తేజస్వీ ప్రాత
౪౦. ర్భాను రివోదయాం ॥ (౧౧*) సమస్త [3] సామన్తశిఖా
౪౧. మణీనాం ప్రభా ప్రపాతాయిత శావ్వఀరాం స్వ
౪౨. సంచారనారీ నయనాంబుజానాం లక్ష్మీం హి
౪౩. మాసార ఇవా హారద్యః ॥ (౧౨*) [4] సామన్తా న్దణ్డను
౪౪. ఖ్యాన్నిజభుజపరిఘూః ప్రస్ఫురద్ఖడ్గధారాః
౪౫. నీరాంభోరాసిమగ్నాం స్తురగ కరి ఘటాపత్తిసం
౪౬. హత్తియుక్తాఀ కృత్వాపద్ధాయ్యాఀమాయ్యః స్వజనపరి
౪౭. జనై (*ః) సన్నిహాంత్యాజిరంగే కృద్ధేనోవిన్ద రాజ్యాహారణ
౪౮. ముపగతో రక్షితో యేనవిజ్జగి ॥ (౧౩) దేవీం[5] రేవకనిమ్మఀ
౪౯. డి[క్షితిప తేరిన్ద్ర]స్యపుత్రీ న్నుతాం పౌలోమీమివ
౫౦. వాసవప్రియమివ శ్రీమన్మరధ్వంసకః స్త్రీరత్నం
౫౧. పరిణీయ యేన నితరం తస్యాస్సపత్నీకృతా నూ
౫౨. నాం సప్తసముద్రముద్రితు (త) మహీమ్నానోన్న తే నాథు
౫౩. నా ॥ (౧౪) తేనభీతానతాఖిళ (ల) బళ (ల) వదిళా (లా) పాళ (ల) మా
౫౪. ళిమాణిక్యరశ్మిమాళా (లా) లాళి (లి) తచరణకమ
౫౫. ళ (ల) యుగళేన శరణాయాతక్షితిపాళ (ల) ప్రాణి

తూర్పు

౫౬. రక్షణ దక్షక్షత్రియాకోపలక్షిత్యేణ దక్షిణ
౫౭. భుజాగ్గఀళేన కాన్త్యా కాన్తకాన్తాజనమనోనయ
౫౮. ((న*) వల్లభేన కరేణుపుత్రావాహవ స్సకళ (ల) గజవి

1. శ్లోకము ఉపజాతి. 2. శ్లోకము అనుష్టుప్. 3 శ్లోకము ఉపజాతి. 4. శ్లోకము స్రగ్ధరావృత్తము.
5. శ్లోకము శార్దూలవిక్రీడితము.

౫౯. శా. రేవటేన, గేశమునే వైకన్తి తరళావ)[1]
౬౦. దవిధి రుద్రలేన రాజాత్మజేనేవ పరి (ర*) క్ష
౬౧. విధాన దక్షిణబాహు (బ*) లే (లే) నచ బన్ధురిక్షణే (న*)
౬౨. సనృపః । బన్ధుపరాయణేన ఈశ్వరేణచ
౬౩. విజితమనో (భ*) వేనోమ ప్రియేణ చ
౬౪. నారాయణేన చ గోవర్ధననాగధరేణ చ
౬౫. చతురాననేన చ చతురాననేన చ సక
౬౬. ళ (ల) కళానిళ (ల) యేన తరళాధిర (క ?) మధు
౬౭. ముదాగన్ధకిరేణ కాన్తిమతాచ వనజే (న*)
౬౮. బన్ధనేవప్రబోధిత బహుర బహు వ
౬౯. దనవనకేన నిరస్తారతి తిమిరేణ
౭౦. చ సహస్ర కిరణవ దతుళ (ల) తేజసా
౭౧. శ్రీమదరికేసరి మహారాజేన ॥
౭౨. స్వస్తి (।*) సమధిగతపఞ్చమహాశబ్ద మహా
౭౩. సామన్తాధిపతి సమస్తభువనసంస్తూయమా
౭౪. న చాళుక్యవంశోద్భవం పాంబరాంకుశనమ్మన గ
౭౫. న్ధవారణం గన్ధేభవిద్యాధర నారూఢసర్వజ్ఞ
౭౬. నుదాత్తనారాయణం[2] గెందుత్తిగెల్దాం గుణంనిధిగుణా
౭౭. ర్ణవం శరణాగతవజ్రపంజరం ప్రియగళ్ళం
౭౮. త్రిభువనమల్లసామన్తచూడామణి శ్రీ
౭౯. మదరికేసరియరసర తత్పాదపద్మోప
౮౦. జీవి సమస్తరాజ్యభారనిరూపిత మహా
౮౧. సన్ధివిగ్రహపదప్రతిష్ఠితం సమస్త
౮౨. శాస్త్రపారగం శ్రీమత్సన్ధివిగ్రహిగుణిక (ర)
౮౩. శేన ॥ తత్పాదాంభోజ......య ప
౮౪. త . వి . . .

1. ఈ కుండలీకృతభాగము స్పష్టము కాలేదు. దీనితరువాత గద్యయు అర్థము కాకున్నది.
2. °నారాయణ° అని శాబ్దోలును.

ఉత్తరము

౮౫. శ్రీమాన్సధి (ధీ)బ్బర్ద్దెగ[1]భూమి భర్త్తూర్న్న
౮౬. త్రాధిపాలో జని నాగమార్య్యః। గుణార్ణ్ణ
౮౭. వోర్వ్వీపతి తంత్రపాళ (ల)స్తస్యాత్మజో జాయ
౮౮. తే పెద్దనార్య్యః॥ (౧౫*) తేనార్థ్యర్థితో దేవతాం వన్ద
౮౯. న నిమిత్తమాగత స్వనిమ్మార్పి తాదిత్యగృహా
౯౦. మాగతాభ్యాగతజన సత్ర నిమిత్త ముత్తరా
౯౧. యణపుణ్య సంక్రాన్తిదివసే శతనివర్త్తన సం
౯౨. ఖ్యాతభూమిక్షేత్ర మష్టనివర్త్తన సంఖ్యాత
౯౩. దాసీయః[2]భూమిక్షేత్రం చ లేంబుళవాట
౯౪. కసత్తనే[3]లాన కేన[4](శ్రీ)మదరి కేసరిక్షితి
౯౫. పతి రదాత్॥ తత్ర రాజేశ్వరాదిత్యగృహా బద్ధ
౯౬. గీశ్వర నగరేశ్వరప్రభృతి చతుస్థానాది వా
౯౭. సం[5]స్సాక్షి మల్లికార్జ్జునవ్యక్తలింగి విద్యా (ధ*) రాధి (ది*)
౯౮. వ్యాఖ్యాని భట్టారకాశ్చ సాక్షిణః॥ చస్థ్సి శ్రేష్ఠిప్రభృ
౯౯. తయో న చ శ్రేష్ఠినశ్చ సాక్షిణః।
౧౦౦. నిస్పృహైకాగ్రణీ స్సూరిస్థానాదిష్ఠో యశా స్స్వయం
౧౦౧. ధాతవియాన్వయేజాతః పణ్డితమునీశ్వరః ॥ (౧౬*)
౧౦౨. స్వధర్మ్మవదయంధర్మ్మః పాళ(ల)నీయో ధరాధిపైః (ః*) ।
౧౦౩ స్వధర్మ్మార్ద్యయ [6]స్థితేస్స్వస్తః ప్రద్యు[7]దస్త కదాచన ॥ (౧౭)
౧౦౪. కాలక్షేపోనకర్త్తవ్యం ఆయుక్షీణే దినేదినే
౧౦౫. సమస్తకరుణాన్నాస్తి ధర్మ్మరైత్వరితాగతే ॥ (౧౮)
౧౦౬. అనిత్యాని శరీరాణి విభవోనయ్యో[8] శాశ్వతః ।
౧౦౭. నిత్యసన్నిహితోమృత్యుర్కర్త్తవ్యోధమ్మసంగ్రహా (ః*) (౧౯*)
౧౦౮. అస్య క్షేత్రస్య ద్వాదశ ద్రమ్మా[9] సిద్ధాయః ॥

---

1. శ్లోకము ఉపజాతి. 2. °పానీయ° అని చదువవచ్చును. 3. పట్టణే అని. 4. ఇది అర్థమగుట లేదు. 5. °నుస్సాక్షి° అని చదువవచ్చును. 6. °ధమ్మార్యాం అని. 7. °ప్రత్యుదస్తం అని. 8. °నైవ° అని. 9. °ధమ్మ° అని. ఇందు ఉపధ్మానీయమును ౪ అను గుర్తుచేత సూచించినాడను. శాసన తాత్పర్యము ముందే చర్చించినాడను గావున స్థలవిస్తర భీతిచే మరల వర్థ మిచ్చుట నొసగనైతిని.

పడమర

పశ్చిమము

తూర్పు

1 56
2 57
3 58
4 59
5 60
6 61
7 62
8 63
9 64
10 65
11 66
12 67
13 68
14 69
15 70
16 71
17 72
18 73
19 74
20 75
21 76
22 77
23 78
24 79
25 80
26 81
27 82
28 83
29 84

ఉత్తరము

విలయతాండవము*

శ్రీ డి. రాజశేఖర కవిగారు

సచరాచరప్రపంచప్రాణుఁడగు సూర్యభగవానుఁ డాదిమవంశకర్త
త్రిజగతీధానుష్కదీపకుండయిన రాముని సుతుండు లవుండు మూలపురుషుఁ
డల యగస్త్యాశ్రమఖ్యాత 'మాబూగిరి' నేకలింగేశ్వరుం డిష్టదైవ
మతిపావనము లయోధ్యావల్లభీపు లాదికాలమునాఁటి యాటపట్టు
లాశిలాదిత్యకనకసేనాదిరాజ - రాజపరమేశరణవిహారప్రతిష్ఠ
ఖండఖండాంతనగరవిఖ్యాతిహేతు; - వట్టి మేవాణ్నృపుల నెన్న నలవియగునె?

* * * *

"తతరమాఖండభారతఖండగగనంబుఁ దవులు మధ్యాహ్నమార్తాండమూర్తి!
బప్పరాయాన్వయాభరణషట్త్రింశ న్నృపాలకకులభూరివజ్రమకుట!
కగ్గార్ నదీతీర కదనాంగణమున మద్భ్రాత పృథ్వీసార్వభౌముఁ బాసి
పదుమూఁడువేల్ దొరల్ గదలఁ గల్యాణుండు పుష్పాస్త్రసముఁడు నాముద్దుకొడుకు
తన స్వయంవరమున కట్లు తరలిపోవ - నను, ననాథ, నపుత్రగా నునిచి పోతె?"
యని పృథాదేవి వగచి, నిన్ననుగమింప - సమసితే శత్రుగజసింహ, సమరసింహ!

'ప్రార్థింతు'వలవదీపని యంచు సంయుక్త కొనకాళ్లఁ బడి మొత్తుకొనిన వినక
ఘోరీని బిలిపించి, కొంప కగ్గి ఘటించి నృపచంద్రు సమరసింహేంద్రుఁ ద్రుంచి
పృథ్వీశు నట్టేట నిడి కుంకుమూడ్చి సంయుక్త వైధవ్యసంయుక్తఁ జేసి
యుర్వి యున్నంతకు నుగ్రాపకీర్తిమై రాజ్యంబు పారతంత్ర్యమున నిడితె?
కటకటా! కోటియుగములు గడచుఁగాక - పృథ్వివిభువంటి రాజరా జెచటఁ గలుగు!
ముగిసె సర్వంబు! భరతాంబ ముండమోసెఁ! - జెనఁటిజయచంద్ర! నిబిడదుష్కీర్తిరుంద్ర!

* * * *

'జాక్సార్టీసు' శ్రేష్ఠతమంబె, కాని, జాహ్నవియె లోకైకపూజ్యతకు తావు;
టిర్క్రు, ప్రశస్తమండలమౌను గాని, యార్యావర్త మమృతరసాత్మకంబు;
సమరఖండ మతియోగ్యమ కాని, ఢిల్లీపురము స్వర్గమునకు సర్గమగు తావు;
తురకలు స్వజనుఁ లౌదురె కాని భారతప్రజలు లోకోత్తరప్రాభవాంకు;
లింట నుండిన విశ్రాంతి యెసఁగుఁ గాని - రామ మాంధాత లేలిన భూమి గెలువ
ఘనతరైశ్వర్యములు గల్గి గణన గల్గు - ననుచు, బేబరు దండెత్తి యరుగుదెంచె!

* * * *

రౌద్రకేసరి కేసరముల నుయ్యెలలూఁగు నతిబలాఢ్యులు దేవరాధిపతులు;
కులపర్వతముల డీకొని పిండిగాఁ జేసి యంబుధిఁ గలుపు ఝూలావనీంద్రు;

* "రాణాప్రతాపసింహ" ప్రబంధమునుండి.

లుంకించి తాఁకిన నుర్వీతలంబు పై కెగిరించు సోనగుప్తేశ్వరులును;
ఫాలాక్షుతో మొడపట్టులు పట్టి గెల్వంగఁజాలిన హారవంశ్యమణులు;
జగము సర్వసంహారము సలుపఁగలుగు-నసమశౌర్యాలు చోండావదన్వయులును;
నడచు సంద్రంబు లనఁగ సైన్యములు గొనుచు-వచ్చి చేరిరి చిత్తూరు పట్టణంబు.

* * * *

ఉదయాస్తాచలమధ్యగంబగు జగం బుల్లాఁత లూఁగించె బె
ట్టిదుఁడౌ పుత్రుఁడు! శత్రుజిద్బలికిరీటిప్రాయుఁడై కీర్తి సం
పద నార్జించెను దండ్రి, యె ట్లితఁడు మేవాడ్ ప్రాజ్యసామ్రాజ్య శా
ఖఁ దినం జొచ్చిన పుప్పియట్లు పొడమెన్ గీర్తిన్ గళంకించుచున్!

* * * *

ముద్దుమోమున నాణిముత్యాలబాసికం, బద్దంపుఁ జెక్కిళ్లయందు నలుఁగుఁ
గాటుకచుక్కయుఁ, గాళ్లఁ బారాణియుఁ, బసుపు వన్నియ పెండ్లివస్త్రములును,
సర్వమంగళరూప సంపదతోఁ దనుత్రాణంబుఁ దొడిగి, హస్తమున ఖడ్గ
మలర, బ్రాణేశ్వరు నండ నిల్చుచు, సత్య నరకుసేనలనట్లు నఱికె రిపుల!
వెన్నముద్ద పిరంగియై వెడలివచ్చె!-భీతహరిణశాబము వేఁడిపిడుగె యయ్యె!
సజ్జనాళము బ్రహ్మాస్త్రమగుచు వెడలె నన, రణమొనర్చె నాపుత్త్రయనుఁగుఁబడఁతి.

* * * *

అకటా! సింధుకు బ్రహ్మపుత్రకును మధ్యన్ గల్గు నీసర్వధా
త్రికి రారాజవు, యుద్ధ మాఁపుతఱి, రాత్రిన్, గార్యనిమగ్నుఁ, శౌ
ర్యకృతిన్ జంపితి వెచ్చరింపకయె వీరవ్రాతశార్దూలు! నేఁ
టికి నీగొప్పతనంబు ధర్మమును బాటింపంగ లేకున్నదో?

* * * *

చిగురైనఁ జిదుమ నొచ్చెడుచోట, ముప్పదివేల పౌరులఁగూల్పఁ జాలి తెట్లు?
కఱవె భేరులు నీకుఁ? కడుపు నిండెనె? ప్రాఁతతోల్బొమ్మక్కలే కాని దొరకఁగలదె?
దివ్వెకంబముఁ గొంటె? తీరెనే నీదరిద్రత? కటా! భూరిసామ్రాజ్యపతివె?
కోట గెల్చితి గాక, కుంభుజయస్తంభ మేల కూల్చితి? లాభ మేమి నీకు?
గుడుల దివ్వె లార్చెదు పచ్చికూళలైనఁ - జేకొనరె! యెట్లు చేయాడె చిత్తురుపురి
ద్వారబంధముల్ గొన? చల్లపడెనె కనులు! - సరసగుణధామ, యక్బరుసార్వభౌమ!

* * * *

కులశైలోపమధైర్యభూధనశిరఃకోటీరకోటీమణీ
జ్వాలదారక్తరుచుల్ పదంబులు వహింపన్ జూచి యున్నట్టి క
న్నులతో, దారుణసంగరాంగణమునందున్ గత్తులన్ జీల్పఁగా
వెలికిన్ దూఁకెడు క్రొత్తనెత్తురులనున్ వీక్షింప నౌ నేమొకో!

పి. బి. షెల్లీ—స్వేచ్ఛప్రేమ

తెన్నేటి విశ్వనాథంగారు

[పి. బి. షెల్లీయను ఆంగ్లేయమహాకవి 1792 వ సం. మున జన్మించెను. 1822 లో చనిపోయెను. ఆంగ్లవాఙ్మయము చదివినవారు ఈ మహాకవియొక్క వాగమృతధారయు, భావనాప్రౌఢిమయు, రచనాచాతుర్యమును తప్పక గ్రహించియే యుందురు.]

ఇంగ్లాండుదేశమందు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయము పేరెన్నిక గన్నది. పందొమ్మిదవ శతాబ్దారంభమందు 1811 వ సంవత్సరమున ఆవిశ్వవిద్యాలయమువారు "నాస్తిక మతముయొక్క ఆవశ్యకత" అను చిన్న గ్రంథమును వ్రాసి ప్రకటించినఒకయువకుని, విద్యాలయమునుండి వెడలగొట్టిరి. ఆయువకుని పేరు పర్సి బిషి షెల్లి ఇతడు ససెక్సుప్రభువునకు కుమారుడు; మిక్కుటముగు ధనమునకు వారసుడు; చిరకీర్తిగల మహాకవి కానున్నవాడు. మహోన్నతమైనవాడు; పొడుగైన ఉంగరముల జుట్టు; కళల నెలియగ్రుమ్ము నీలములవంటి కన్నులు; గుండ్రని భుజంబులు; స్త్రీలాలిత్యమైన కంధరము. అతని అందము, ఆకర్షణశక్తిగల ఆకారము మగవారియొకల నైనను నిరంకుశమైనవి, స్త్రీలమాట చెప్పనేల! ముఖము స్త్రీత్వము గలదనికొందరందురుగాని, అందులో నిజము లేదు. ఆకాలమునందు అసాధారణమైన అభిప్రాయములను ఎక్కువగ అతను వెడలబుచ్చెడువాడు; నాస్తికుడు; 'స్వేచ్ఛప్రేమ' వాదకుడు—ఇంకేమికావలెను; విశ్వవిద్యాలయమువారు వీని నపతలకు తరుమగొట్టినారన్న ఆశ్చర్యమేమి? మీద చెప్పిన గ్రంథము వ్రాయకపోయినను తత్తుల్యమైన కార్యము వేరొకటి చేసి, సాంఘికరౌద్రమునకు పాల్గావలసినవాడే.

ఇటువంటిగుణములు గల్గిన యువకునకు పలురకములయిన ప్రేమవిహారములు సంభవించుటలో వింత లేదు. అయితే, షెల్లీయొక్క ప్రేమసంబంధములన్నియు గూడ ఏదో విధముగ దుష్టదైవపరిపాలితములై పరిణమించెను. అతనికథ నవరసభరితమై యొప్పెను. అతనియొక్క భావము మిగుల అందమైనదియు, అత్యాదర్శనాలోలమునై యుండెను. చెడుగనునది అసత్యవాదిమనసునందు వెతకుటకైనను లేదు. స్త్రీజాతియందు అతనికి అపారమైన గౌరవ ముండెను. వనితాసహాయాభిలాషి; అత్యౌదార్యవంతుడు.

చదువుకొనుచున్న చిన్ననాడు బడియందు అందరు తనను "పిచ్చిషెల్లీ" అని పిల్చేవారు. ఆక్స్‌ఫర్డువిశ్వవిద్యాలయమునుండి వెడలునాటికి, హారియటు గ్రోవు అను యువతియెడ అతను బద్ధానురాగుడై యుండెను. ఆ యువతి అతనికి అసలుచుట్టము. ససెక్సులో ఇంటను, అతను, అతనిసోదరి ఎలిజబేతు, హారియటును ఒకరి నొకరిని విడవకుండ నుండెడివారు. షెల్లి సాధారణంగా చర్చి తోటలలో కాలక్షేపం చేస్తుండేవాడు. అక్కడనే వీరిద్దరుకూడ అతనితో విహారించేవారు. ఇద్దరినడుములను తన రెండుచేతులలో బట్టి చేరతీసి జీవజిజ్ఞాస, తత్త్వము, ముఖ్యముగ తనకుగల స్వేచ్ఛప్రేమతత్త్వము గురించి వారలకు చెప్పుచుండెడువాడు. వారును అత్యాదరముతో అతను చెప్పునంతయు వినుచుండెడువారు.

కాని, షెల్లి దూరమైనకొలదిని, హారియట్టుకు అతనియందుగల అనురాగమును తగ్గుచు వచ్చెను. అతనియొక్క భావములందు గురి ఆమెకు నానాటికి తగ్గెను. విశ్వవిద్యాలయమునుండి వెడలి, తనతోపాటు వెడలగొట్టబడిన తనమిత్రుడగుహాగుతో లండను నగరము చేరుసరికి, ఇంకను అతను విఫలప్రేమవిషాద నిమగ్నుడైయుండెను. తండ్రియా తెగిలివేసెను; ధనమా లేదు. తనసోదరి పంపెడు ఏకొలదిమాత్రపు పైకముతోనొకాలము గడుపవలసివచ్చెను. ఆసమయములో తన యిద్దరు అక్కచెల్లెం

ద్రుడును క్లాపహాము విద్యాలయమునకు వచ్చియుండిరి. అక్కడ వారితో ఉండగా తన విఫలవిషాదము నిర్మూల ముగుటకు అవకాశము కలిగెను. అక్కడ హారియటు వెస్టుబ్రూకు అను యువతిని చూచెను. ఆమెవయస్సు పదునారేండ్లు; కోమలాంగి; చూచుటకు ఇంపైన తల జుట్టు; మనోహరముగుమైచాయ. ఇంట నామెకు సౌఖ్య ము లేదు; విద్యాలయమందు ఆమెగౌరవకుటుంబమునకు జెందనిదని ఒక అగౌరవము. ప్రభువుయొక్క కుమారు డైన షెల్లీతో సంబంధముగలుగునని ఆమెతండ్రి ఆశలూరు చుండెను. ఏమైనను, ఒకరాత్రి ఆమెదేహాము దుస్స్వస్థత యని పరున్నపుడు ఆమెదగ్గర షెల్లీని ఒక్కడిని విడిచి పెట్టి పోయెను.

తరువాత షెల్లీ వేల్సుదేశమునకు వెళ్లెను. అతడక్కడ నుండగా, బలవన్మరణము చేసికొనెదనని, హారియటు తనకు ఉత్తరము వ్రాసెను. షెల్లీ నాస్తికత్వము మొదలుగాగల తత్త్వముల నుపదేశించిన యాతడే గాని, ప్రస్తుతము భయాభిభూతుడయ్యెను. ఆమెయొక్క మేలుకీళ్లకు తనయొక్క ఉపన్యాసములు కారణము లని గ్రహించెను. దీని పర్యవసానముగ తిరిగి తాను లండనునగరము వెంటనే జేరెను. పరస్పరానురాగము నిద్దరు బయలుచేసికొనిరి; ఆమెను లేవదీసికొని తత్క్షణము అతను ఎడింబరో పోయెను. షెల్లీకి వయస్సు పందొమ్మిది; హారియటు వయస్సు పదునారు. ఆ ఊరు చేరుసరికి యిద్దరిచేత దమ్మిడియు లేదు. అయితే ఈతని సంప్రదాయము, కుటుంబపు గౌరవము విని యొక పురుషుడు వీరుండుటకు బస యిచ్చి ఖర్చునకు కొంత ధనము నొసంగెను.

స్వేచ్ఛాప్రేమవాదకులకువివాహాము నసహ్యము. అయినను అతని మిత్రుడగు హాగు "నాయనా, నీవా హారియెట్టును వివాహామాడుదువు" అని అంతకు ముందు పంతము లాడుచుండెడివాడు. వివాహాము చేసికొనక పోయిన హారియెటునకు పరువునష్టము, దుఃఖము సంభవించునని ఆతనియూహ. ఆకారణముచేత, షెల్లీ వివాహాముననంగీకరించెను. అతనిమిత్రులు వివాహప్రయత్నములు గావించిరి. వివాహాము చాల శోభగ జరిగెను. విందు ఫలారమయ్యెను. ఎడింబరో పత్రికస్నేహితుల యానందము మితిమీరెను. వారి సంభాషణయు మర్యాదల నతిక్రమించెను; సిగ్గుచే షెల్లీయున్ను, భార్యయున్ను వేరొకగదిలోనికి పోయిరి. అంతలో ఎవరో తలుపు తట్టిరి. షెల్లీ తలుపు తీసెను; తీయుసరికి యింటియజమాని నిషాగా "సగమురాత్రివేళ, షెల్లీ సంతురుకు విస్కీతో తలంటుట మాదేశాచార"మని కేకలువేసెను. జోడుపిల్లి పిస్తోలు చూపించి, షెల్లీ తత్క్షణము వానిని తరిమివేసెను.

హారియెటును లేవదీసికొనిపోవుట ఆలోచన పైని చేసినపని కాని మోహాంధ్యముచేత కాదని, షెల్లీ పదిమారులు అనుచుండెడివాడు. అయినను కొలదికాలములో ఆమె యందు మోహాము ముమ్మరించుచు పెరిగెను. హారియటు హాడ ఇంతగా అంతగా తెలివైనదే; చదువు కొన్నదియును. సంభాషణాసరసతయు కొంత గలదు. అయినప్పటికి ఇతరవిషయాసాభిలాష అతనికి కొంత యుండెను. తన మిత్రుడగు హాగు అంట లేదు. మిక్కిలి హింసించిరు అని చెప్పుదురు; మెకు గల బరిమిస్టెర్సు ఒక అతనికి స్నేహితురాలుండెను; ఆమెహృదయము అతనియందు లగ్నమై యుండెను. ఆసంగతి అతనికి తెలియదు కాని, తనయొక్కయు, తనభార్యయొక్కయు కాలక్షేపముకొరకు ఆమెను రమ్మని వ్రాసెను. "సుకుమారమైన నేనువివాహాము చేసికొనుటకు ఎట్లు అంగీకరించితినని నీ వడిగెదవు కాబోలు; రమ్ము, నేచెప్పెదను" అని వ్రాసెను. కాని ఆమె అంగీకరింపలేదు.

ఇంతలో హాగు వచ్చెను. ఇంగ్లండునకు పోయి తండ్రిదగ్గర ధనము కొంత లాలించి పుచ్చుకొనుటకు కోరికగల్గి, హాగును హారియట్టును ఎడింబరో విడిచి, షెల్లీ తండ్రికడకు పోయెను. హాగునకు హారియటునందు మోహాము కల్గెను. కాని ప్రమాదముమాత్రము జరుగలేదు. షెల్లీయొక్క సోదరియగు ఎలిజా అక్కడకు అంతటిలో వచ్చెను; హారియట్టుయొక్క శీలము భంగపడుటకు అవకాశము మరి కలుగలేదు. ఉదారమనస్కుడగు షెల్లీ ఈవార్త విన్నప్పుడు హాగును మన్నించెను.

షెల్లీతండ్రి, కొంతమంది మిత్రులు చెప్పినపైని కొంతపైకము సుతున కిచ్చెను.

వివాహమయిన కొంతకాలములో గాడ్విను అను ఒక మహారాజనీతివేత్తకును షెల్లీకిని పరిచయము కలిగెను. గాడ్వినుకు ఇద్దరు భార్యలు; అందు మొదటిభార్యకు మేరి యను ఒక కూతురు కలదు. ఆ మేరి మిగుల అందకత్తె.

మేరీని మా విపరిచయము కలుగ చేసికొనునాటికి షెల్లీకి హారియటువలన ఒకబిడ్డ కలిగెను. ఇప్పటికి వివాహమోహము తగ్గెను. హారియటునందు అనురాగము అతనికి తగ్గెను; అతనియెడ ఆమెయొక్క అనురాగమును గల్లబడెను రాను రాను ఎవరో, మేజరురా యను అనునాతనికి ఆమెకును స్నేహము ముదురుచున్నట్లు పుకారు బయలుదేరెను. ఇక్కడ షెల్లీకి గాడ్విను కుమార్తెలకున్న మిత్రత్వము హెచ్చాయెను. కాని, జేను ఇద్దరు యువతులు ఈతనిని దైవముగా చూచుచుండెడివారు. అంతలో, అప్పటివరకు స్కాట్లాండులో ఉన్న మేరి కూడ వచ్చెను: మేరీని చూచు భాగ్యమబ్బునని షెల్లీయొక్క మనసును ఉప్పొంగెను. ఏ మాదృశ్యము! తెలుపుగల బంగారపు మైచాయ; పల్చనై అంపముల రాశియగు ముఖము; కన్నులమిరుమిట్లు గొలుపు శిరోజములు; చేపకన్నులు. పదునారు పదియేడువత్సరముల వయసు గల యీసుభాంగిని చూచుసరికి కవితారసము షెల్లీయొక్క హృత్సాగరమునందు పొంగి పొరలజొచ్చెను. తనభార్యయగు హారియటునకును, ఈమెకును ఎంతవ్యత్యాసము కలదు? పైపై మాటలసొంపు, ఆలోచన శూన్యము, తనయెడ అనురాగచోదితయు అగు భార్య ఎక్కడ? నిగూఢభావనాయుతమగు మనసు, పరమవివేకపూరితమైనపలుకులతీరును, తనహృదయమునందు లీనమగు హృదయమును గల మేరీయొక్కడ? తాను ఆశాభావమందు ఎన్నుకొన్న పెన్నిధి చివరకగపడినదని షెల్లీ నిశ్చయించుకొనెను. ఈతడును కందర్పుడని మేరీయు నిశ్చయించుకొనెను. ఎంతవర్ణించినను అతనియందమునకు వర్ణన తీసికట్టగును.

అత డానందహృదయుడు గాడని ఆమె వెంటనే పోల్చుకొనెను. ఆమెకును, ఇంట సవతితల్లి యగుటచే, సౌఖ్యము తక్కువ. ప్రతిదినము ఆమె పోయి చర్చివెనుక తనతల్లి గోరికడ కూర్చుండి మనశ్శాంతి చేసికొనేది. అక్కడ కూర్చొని చదువుకొనేది.

ఒకదినమున కవియు ఆమె ప్రక్కనుండెను. తనప్రేమ పొంగులను పొంగనిచ్చెను. తనహృదయానురాగము వెల్లివిరియజేసెను. మేరీయు అతనికరములందు తన మెత్తనికరముల నిమిడ్చెను. కవి "క్వీన్ మాబ్" అని తాను రచించిన గ్రంథరాజము నామెకు ఇచ్చెను; ఆగ్రంథము ఆమె పేరట సరస్వతీదానము చేసెను. ఆగ్రంథము తీసి, చివరపుటయందు ఆమె యిట్లు వ్రాసెను:—

'ఈపుస్తకము మహాపవిత్రమైనది. మరెవరు దీని జూడరు కావున నాకుతోచినది నేను వ్రాసెదను. ఏమి వ్రాయుదును? ఏమనా? వర్ణనాతీతమగు ప్రేమతో నేనీ గ్రంథకర్తను ప్రేమించుచున్నాను. అయినను వియోగము సంభవించుచున్నది. ప్రియేశ్వరా, అన్యోన్యానురాగబంధనముల మనము పరస్పరముగ చేసికొన్న వచఃప్రతిజ్ఞలవలన, నేను నీదానను కాజాలకపోయినను, వేరొకరిదానను మాత్రము ఎన్నటికిని కానని యెరుంగుము'.

షెల్లీతో సంయోగము కలుగునో, లేదో, అని ఆమెకు కొంత సంశయము గలదు. కాని కొన్నిదినములలో ఆసంశయము నివారణము అయ్యెను. హారియటుకడకు పోయి షెల్లీ కడసారి "సెలవు" అని చెప్పెను. అయితే ఆమె అప్పటికి పూర్ణ గర్భవతి; ఈమాట వినుసరికి ఆమెకు జబ్బుచేసెను. అటువంటి దుష్పరిస్థితులలో ఆమెనువదలి ఎట్లుపోవుట? ఆమెయొక్క జబ్బు కుదురువరకు అతడు ఆమెపక్కనుండి ఏపురుషుడును పడని శ్రమతో ఆమెకు సేవ చేసెను. కాని ఇద్దరికి పొత్తు కలియుటమాత్రము సున్న. ఆమె జబ్బు కుదిరెను; అతని మనసుమాత్రము ఆమెయెడ కుదురలేదు. "ఏకపత్నీవ్రతమా—అందేమి సద్గుణము గలదు; ఒకప్పుడు అది దుర్గుణప్రధానము" అని ఆమెతో అతడే చెప్పెను. వివాదము చేయుటకు హారియటుకు శక్తి లేదు. తప్పంత మేరిపై

వేసెను. 'మాయలమారియగు మేరి, గోరీలమధ్యను జేరి, బూటకపు కపటగులతో తనవలయందు షెల్లీని వేసికొన్నది' అని ఆమె తలచెను. మేరిపై క్రోధము జేసికొనెను.

తనరాబడిలో కొంతభాగము హారియొటునకు ఇవ్వవలసినదని బ్యాంకుకు వ్రాసి, భార్యయు పిల్లలు సుఖముగ ఉందురని మనసు గట్టిచేసికొని, షెల్లీ మేరీని తీసికొని డోవరునకు గుర్రపుబగ్గీమీద పారిపోయెను. డోవరునుండి యూరపునకు ఎకాయెకి ప్రయాణమట. తెల్లవారుజామున నాలుగుగంట లయింది. మేరీయొక్క సోదరి క్లెరమాండవారివెంటబడినది. మేరీని లేవనెత్తుకుపోవునపుడు, ఆమెయొక్క సోదరిదగ్గర యెందుకు అని అతనికి తోచలేదు; ఆమెకు తోచలేదు. సాయంకాల మయింది. డోవరులో చిన్నపడవ బేరమాడి కలేకు ప్రయాణము. రాత్రిఅంత మేరీకి సముద్రపుజబ్బు; షెల్లీ తొడలపై తల నిడుకొనే పరున్నది. సగమురాత్రిసరికి బ్రహ్మాండమైన ఉరుములు, మెరుపులు, తుపాను. ఎలాగో తెల్లవారినది; సముద్రము శాంతిని పొందినది. నావ కలే జేరిరి. సామానుపడవకొరకు వేచియుండిరి. సామానుపడవయు వచ్చినది. కాని అందులో మేరీయొక్క సవతి తల్లియు వచ్చినది; ఎలాగైనా, మేరీ చేయునది తగినపని కాదని మరలించి తీసికొనిపోదునని ఆమెయూహ. అబ్బో! ఆమె మరలునా? పోనీ, ఆమెసోదరి జేనుమాట ఏమి? ఆమెయు తిరిగిపోదు. ఈయిద్దరును ఒకేతీరున, షెల్లీయొక్క పంకులతీయదనమున చిక్కికొన్నవారు. సవతి తల్లి నెత్తిమీద గుడ్డవైచుకొని తిరిగిపోయినది. వీరు పారీసు జేరిరి. సరి, చేతిలో దమ్మిడి లేదు. గడియారము, గొలుసు తాకట్టుపెట్టి కొంతసొమ్ము, తెలిసిన మరియొక ఆసామిదగ్గర అరవైపౌనులు అప్పు ఏలాగో సంపాదించేడు.

పారీసునుండి కాలిప్రయాణము; సామాను మోయుటకు ఒక గాడిద. సగంతోవలో గాడిదకాళ్లు తేలవేసింది. గాడిదను అప్పుడు అమ్మి ఒకకంచరగాడిదను కొన్నారు. తోవలో ఉండుటకు బసలు ఏవి? ఆసమయము యుద్ధానంతరసమయము. బసలు మంచివి లేవు. గదులు చీకటికొట్లు. అందుచేత రాత్రిసమయముల షెల్లీ, మేరీ, జేని ముగ్గురున్ను వంటపొయ్యిలకడ కూర్చొని, కాలక్షేపము చేసెడివారు. హారియొటునుమాత్రము షెల్లీ మరిచిపోలేదు. ఆమెమాట తలచుకొని విచారించేవాడు. ఇంతే కాదు, వీనివెర్రి చూల, ఆమెకు తనదగ్గరకు రావలసిందనిన్ని, తన వంటిమిత్రుడు వేరొకడు దొరకడనిన్ని, ఆమెయొక్క మనసుకు నొప్పి కలుగజేయకుండా ఉంటాననిన్ని, తనయొక్కయు మేరీయొక్కయు శోభను చూడవలసినదని ఉత్తరంకూడ వ్రాసేను. హారియొట్టుమాత్రం జవాబు ఇవ్వలేదు. ఏస్త్రీ అయితేమాత్రం జవాబు వ్రాయును!

స్విట్జర్లండు చేరినారు. కాని వారద్దెకు పుచ్చుకొన్న గదులు పాతవి. ఏమీ సౌఖ్యము లేదు. జేబు తడిమి చూచుకుంటే ఎనిమిది పౌనులుమాత్రము తను యావదాస్తి. ఏమి చేయుట? తిరిగి ఇంటికి అనగా లండనునగరమునకు 'శీఘ్రబుద్ధిః పలాయనే' అని తోచింది. ఎలాగో బండ్లవాళ్లను బ్రతిమాలి, పడవవాళ్లకు బాకీపెట్టి లండనునగరం జేరిరి. చేరగానే, బాధ ఎలాగైన నివారణచేసికో నిశ్చయించి, షెల్లీ తిన్నగా తనభార్యయగు హారియట్టు ఇంటికి పోయి కొంతపైకము అప్పు పుచ్చుకొనెను.

మేరీయెడ విసుగు జెందెడా, తిరిగి నాయెడకు రాడా యని హారియటు మనసులో తలచుకొనుచుండెను. కాని ప్రథాతలపుకదా యది. ఇంతలో ఆమెకు రెండవబిడ్డ (కొడుకు) ఉదయించెను; కుమారజననమైనను భార్యాభర్తలను గలుపలేకపోయెను. షెల్లీయు మేరీయు, ఎన్నికష్టములైన ఓర్చి మొత్తముపైని సౌఖ్యముగానే ఉండిరి. జేనికూడ, క్లేరాఅని పేరు మార్చుకొని వారికి తోడునీడగ నెంబడించియుండెను. ఆమె ఉండుట వారిద్దరికి కొంచెకొంచెము కష్టముగా తోచుచుండెను. ఆమెకు ఏదోబాధ అప్పుడప్పుడు కలుగుచుండెను. అసలురహస్యం, కవియందు ఆమెకును పూర్తియైన మోహ ముదయించెను.

ఇంతట షెల్లీకి ఎక్కడ చూచినను అప్పులు; వారంట్లు హెచ్చరయ్యెను. కొంతకాల మందుచేత అతను పరారిఅయిపోయి రహస్యముగా మేరిని కలిసికొనుచుండెను.

ఇంతలో షెల్లీయొక్క పితామహుడు మరణించెను. అతనిమరణము ఈతని భాగ్యము. ఈతనికి సంవత్సరమునకు వెయ్యిపౌండ్లు వ్రాసియిచ్చెను. షెల్లీ తత్క్షణము హారియటునకు ధారాళమైన మనోవృత్తి వ్రాసియిచ్చెను. మామగారికికూడ ఏదో కొంత సహాయము చేసెను.

అంతట మేరీకి గర్భోత్పత్తి, శిశూదయము, శిశుమరణము సంభవించెను. ఇంటను జాని (సోదరి) యుంటయు ఆమెకు కష్టముగ తోచెను. మాత్సర్యమే ముఖ్యకారణము. జాని తెలివైనది; ఒకవిధమైన ప్రచండధోరణి గల్గినది. అయినను, యువతిగదా. ఏమో! షెల్లీమనసు ఏలాగు పరువులెత్తునో అని ఆమెయొక్క అనుమానము. ఎలాగయితేనేమి జానీని పంపించివేసినది. అనురాగహృదయయగు జాని, షెల్లీయొక్క హృదయము నాకర్షించలేనందుకు చింతిల్లి, మరియొకనియొక్క హృదయమైన నాకర్షించి ప్రేమఫలముల పండింపనెంచి, బైరనుప్రభువను ఇంకొక కవిశ్రేష్ఠుని సాంగత్యము పొందెను—అది వేరే కథ.

స్విడ్జర్లండులో షెల్లీ మేరీల కలిసికొనుటకు బైరను ప్రభువు వెళ్లెను. అతనున్ను జానీయు కొంతకాలము కలిసియుండిరి. ఆమెపై తరువాత ఆతనికి అభిరుచి తగ్గెను. వారిద్దరికి కలిగిన ఏలిగ్రా అను పిల్ల అయిదున్నర సంవత్సరము లుండిచనిపోయెను.

షెల్లీ స్విడ్జర్లండులో ఉండగనే అతని జీవనాటకము విషాదాంతమగునేమోయను సూచనలు పొడగట్టెను. గాడ్విను మూడవకూతురగు ఫానీమాత్రము ఇంటికడ ఉండవలసిన అభాగ్యమబ్బెనని వగచుచుండెను. తన అక్కచెల్లెండ్రిద్దరు సాంఘికనిబంధనల నతిక్రమించి సౌఖ్యాలోలలయి యుండిరిగదా అని తలచుచుండెను. ఆమెకుకూడ షెల్లీపై అనురాగ మంకురించెనని వేరె చెప్పవలెనా!

ఇంగ్లాండు దేశమునకు షెల్లీ, మేరీ, క్లేరాలు వచ్చేపరికి, లండనునగరమందు ఫాని వారిని కలిసికొనెను. షెల్లీదగ్గర సెలవు పుచ్చుకొన్నప్పుడు ఆమెఅనురాగము యొక్క ఆకారమై కన్పట్టెను. బ్రిస్టలునగరమునుండి షెల్లీకి ఆమె యొకలేఖ తిరిగి రానటువంటి యొకచోటునకు తా నేగుచున్నానని వ్రాసెను. షెల్లీ ఆలేఖ నందుకొని వెంటనే బ్రిస్టలునకు వెళ్లెను. ఆమె అప్పటికి స్వాన్సీపట్నము చేరుకొనెను. మరునాడు ఆమెయొక్క శవమే మిగిలెను. తనవిూద మోహము అపుకొనలేక ఆమె బలవన్మరణము పొందెనని షెల్లీకి తెలిసింది. ఆతడు నిస్పృహుడయ్యెను. తనకు స్నేహితుడున్ను, మహావ్యాసకర్తయు నగు లే హంటు ఇంట కొంతమటుకు సేద తేరెను గాని, అంతకన్నను హెచ్చయిన విషాదవార్త యొకటి అతనికై వేచుకొనియుండెను. హారియటు మాయమైపోయెను. హూకుహాము అను స్నేహితుని ఆమెను వెతకవలసినదని ప్రార్థింపగా ఆస్నేహితుడు ఇట్లు జవాబు వ్రాసెను: "మిత్రమా! నీదగ్గరనుండి జాబు వచ్చి నెలదినములయినది. నేను జవాబువ్రాయలేదని నీవాశ్చర్యము చెందియుండవచ్చును. హారియటును, ఆమెబిడ్డలను గురించి కొంతభోగట్టా తెలిసికొంటిని. ఆమె—పాపము—మరణించెను. బలవన్మరణము చేసికొనెనట. అట్టివార్త మొదటను నే నమ్మలేదు. గతమంగళవారము నాడు సర్పెంటైనునదిలో ఆమెశవము దొరికినదట. పిల్లలు లండను నగరములో ఉన్నారట." మరునాడు టైమ్సుపత్రిక యందు, "గర్భవతియై ఆరువారములు అదనపు కగపడక యుండి, ఏదో మానవష్టముగు కార్యసంబంధమైన రహస్యము కప్పిపుచ్చుటకై నదిలో పడి ఒకస్త్రీ బలవన్మరణముగాంచెను. ఆమెవ్రేలిని ఒక ఉంగరము గలదు" అని ప్రకటన పడినది.

హారియటు ఇట్లు విషాదాంతము గాంచుటకు హేతువులు, ఆపరిస్థితులు ప్రస్తుతము అనవసరము. ఆమెయొక్కబంధువులు ఆమెపిల్లల తమ యింటికి తీసుక పోయిరి.

దుఃఖనిమగ్నుడై షెల్లీ జరిగినదానికి తా నెట్లు పూచీయని ధైర్యము తెచ్చికొనుచుండెను. తా నామెను ఎన్నడును ఇబ్బందియైన పెట్టలేదే! తాను చేసినయావత్కార్యములు ఒప్పేయని ఎంచుకొనెను.

హారియటు మరణించిన పదునైదు దినములలో, మేరీయు షెల్లీయు వివాహము శాస్త్రోక్తముగ చేసికొనిరి. తనయొక్క ప్రథమవివాహమువలన కలిగిన సంతానమును తనకు అప్పచెప్పుదురని అనుకొనెను. కాని ఛేన్సరీ కోర్టువారు వ్యతిరేకతీర్మానము చెప్పిరి. హారియటు బంధువులు కాని, షెల్లీ కాని ఆపిల్లల పోషణకు పనికిరాదని వారిని వేరొక సైనికవైద్యునిపోషణక్రింద ఉంచమనిరి. షెల్లీ నెల కొకసారి వారిని చూచుటకు అనుజ్ఞ యిచ్చిరి.

షెల్లీ జీవయాత్రయందు తిన్న దెబ్బలవలన క్రుంగసాగెను. భావనాప్రపంచము- అందు గల దివ్యస్థానములు- కవిత్వరహస్యము దివ్యతేజము అన్నియు అతనికి వింతలై తోచెను. ప్రాపంచికకాఠిన్యము, జీవకాఠిన్యము, మానవకాఠిన్యము కన్నెదుర కట్టినట్లయ్యెను.

గ్రేటు మార్లో యను పట్నమున, షెల్లీ ఒకభవనము కొనెను. అందు తాను, ఇద్దరుపిల్లలు, బైరను ప్రభువునకు క్లేరాకు పుట్టిన ఏలిగ్రా యను ఒప్పులకుప్ప యగు పిల్లయు కలిసియుండిరి.

నదీతీరమందే హెచ్చుగ కాలక్షేపము చేయుచుండెడివాడు. నదీప్రాంతముల నిరుపమానసౌందర్యముగల లోవల యందముల భావనాప్రపంచమందు పునర్నిర్మాణము గావించుకొనుచుండెను.

ఇట్లుండగా, చుట్టములు, స్నేహితులు, ఇంటికర్చును రోజురోజునకు ఎక్కువగుచుండెను. తాను, భార్య, మరదులు, వీరిపిల్లలు, లేహంటు, అతని భార్య అయిదుగురుపిల్లలు, ఒకొక్కప్పుడు మామగారి కుటుంబము. చెప్పనేల కర్చుమాట?

క్లేరాయున్ను, ఆమెచిన్నకూతురు ఏలిగ్రాయును తనయింట నుంట నగరమందు ఒకతప్పుగ అనుకొనుచుండిరి. ఏలిగ్రా షెల్లీకి పుట్టినదేయని అనుట ఆరంభించిరి. ఇదంతయు పడలేక, ఇటలీ పోదుమా యని షెల్లీ నిశ్చయించెను.

షెల్లీయొక్క జీవనము ఇటలీలో ఎట్లు వెళ్లినది హెచ్చుగ వ్రాయనక్కరలేదు. క్లేరాయొక్కపిల్ల ఏలిగ్రా వెనిసులో చనిపోయెను. క్లేరాతో షెల్లీయు, భార్యయు రోమునగరమునకు పోయిరి. అక్కడనుండి నేపిల్సునకు వెళ్లిరి. అక్కడ షెల్లీ రెండవ కుమారుడు జబ్బుచేసి చనిపోయెను. ఫ్లారెన్సులో నుండగా మేరీకి మరియొక పిల్ల కలిగెను. ఆమెకు పెర్సి ఫ్లారెన్సు అని నామకరణము చేసిరి. అక్కడుండగా ఎడ్వర్డు విలియం, అతని భార్య జాని, అతిలావణ్యసుందరాంగియు షెల్లీకి పరిచితులైరి. తనకు తెలియకుండనే షెల్లీ ఆ జానిపై మనసు నిలిపెను. అయితే చూపులతోనే ఆమోహబంధనము ఆగిపోయెను.

ఆరోజులలో ఎమీలియా యను యొక సుందరయువతిని షెల్లీ అక్కడ కాన్వెంటులో జూచెను. చూచుటే తడవుగ ఆమెపై మోహము నిల్పెను. ఆమెపై అత్యనురాగపూరితమైన పద్యము వ్రాయ నారంభించెను. షెల్లీ ఆమెను కలిసికొనవలెనని మేరిని బాధింప నారంభించెను. మేరీకి ఇదంతయు తలనొప్పిగా నుండెను. అయితే షెల్లీయొక్క పద్యధార పూర్తికాక మునుపే, ఆ ఎమీలియా ఎవరినో ఒకనిని వివాహము చేసికొని షెల్లీయొక్క ఆశాబుద్బుదముల చెడగొట్టెను.

ఆసమయమున షెల్లీపైని వేరొక అపవాదుద్భవించెను. క్లేరాకు అతనికి ఒకశిశువు కల్గినట్లును, ఆశిశువు ఎక్కడనో ఉన్నట్లు ఒక అపవాదు. క్లేరాను, మేరీని అతను బాధించుచుయున్నట్లు ఇంకొక అపవాదు. పైవారలకింత మనఃక్రౌర్యము ఏలయని అతడు చింతించుచుండెను. రానురాను అపవాదులు అడుగంటెను.

తరువాత కొన్నిదినములకు పడవపై సముద్రమునందు వెళ్లుచుండగ, తుపానువచ్చి అందు షెల్లీయున్ను, విలియమును చిక్కువడి ప్రాణముల గోల్పోయిన సంగతి అందరికిని తెలియును.



౧. జాన్ అల్ ఫోన్జో-స్పేను రాజ్యభ్రష్టుడు

ఈతనికి మరల రాజ్యముచేయవలెనని యింకనూ ఆశించుచున్నాడు.



౨. మనోఅలు-పోర్చుగలు ప్రాతరాజు

ఈయన కడకు ఇంగ్లండులో చనిపోయినాడు.



3. గ్రీసు రాజ్యభ్రష్టుడు జార్జి

ఖిలాడీ, పహిలా పచీస్, చిదానందపురుషుడు.



౪. బల్గేరియా ప్రాతప్రభువు ఫెర్డినాన్డు

నిశితమతియైన రాజ్యతంత్రజ్ఞుడు;

ఈయన అంచనా ఒక్కసారిమాత్రమే తప్పినదట.



౫. [illegible]



౬. [illegible]



౭. [illegible], ఆట[illegible]

ఈ [illegible]దేశపు [illegible]

[illegible]

[illegible]దేశపు [illegible]



౮. ఆఫ్గాను ప్రవాసితులు

అమానుల్లాఖాను, మునుపు త్రోసిన ఆతని పత్ని

సౌరియాయును [illegible] యువేషమును

[illegible] మిచ్చుచున్నారు.

రాజ్యభ్రష్టులు

పోర్చుగలు ప్రభువు 'మనోఅల్', గ్రీసు ప్రభువు 'జార్జ్', బల్గేరియా ప్రభువు 'ఫెర్డినాన్డ్', ఆస్ట్రియా ప్రభువు 'జిటా', హంగరీ ప్రభువు 'ఆటో', జెర్మనీ ప్రభువు 'విల్హెల్మ్', అఫ్గానిస్తాను ప్రభువు 'అమానుల్లా', హెడ్జాజ్ ప్రభువు 'హుస్సేన్' — అను వీరికి తోడు, రుమేనియా ప్రభువు 'కారోల్' వీడిపోయిన లోటు లేకుండ, స్పేన్ ప్రభువు 'అల్ఫోన్జో' చేరినాడు.

రుమేనియా ప్రభువు కారోలు తిరుగ సింహాసనము బడయుటచే ఈ నిండైన మకుటవర్జితరాజకులమున రిక్తమైన స్థానము ఆబక్క పలుచని పొడుగరి, స్పేను ప్రభువు, పదుమూడవ అల్ఫోన్జో పుణ్యమా యని నిండినది (ఈ పదుమూడన్న అంకెలో కీడేమియు లేదని యింకను కొందరనుకొనుచునే యున్నారు!).

ఇది ఒక వింతరకము కుటుంబము. ఇందు అన్ని ఆకృతులు, అన్ని పరిమాణములు, అన్ని ఛాయలు కలవు, —వేదాంతములో మునిగిపోను చైనీయయువకుడు మొదలు, మసకపైఖరిలో చియ్యబట్టిన అఫ్గానీయుని మీదుగ, మనసులో మెలుగువాడు హంగరీవనితవఱకు, చిఱునగవులో బూరిబుగ్గలు మెఱుగువారు బుడతకీచుని వఱకు పరగినవి వన్నెచిన్నెలు.

ఏసాంత్వన మెఱుగక, తనరాచగుండెను కొఱకికైచు బెంగయందే మునిగి కూర్చుండ దీరాచకొఱ. మాట వరుసకు, అల్ఫోన్జోను తీసికొందము: అతడు ఏగాలి కాచాప యెత్తెడు నైజము గలవాడు; మనసు సరిపెట్టుకొగలవాడు. ఘోరమగు మొట్టమొదటి రాజకీయ పరాజయమును దాటిన యీతడు అంత కుందువడియుండక, చీకుచింతలు లేక యేవో వ్యాపృత్తులు పెట్టుకొని కాలక్షేపము చేసికొను జమీందారునివలె ఇంగ్లండున కుదురుకొన్నాడు. ఇంగ్లండు ఆతని బంధునకు బుడతకీచునకాశ్రయ మిచ్చుచునేయున్నది. నిజమున కీదేశము మకుటము లూడిన ప్రభువులకు పరంపరాగత మగు ఆశ్రయసీమగా నున్నది.

మఱియు నాతడు తనప్రభుత్వమునకు చెందిన విషయములనే కాక, జీవితమున నింకను ఇతరము లగు ఆస్థలు మనసుపడి పెంచుకొన్నాడు. ఇంగ్లండునందును, ఫ్రాన్సునందును వ్యాయామప్రియులను సంపన్నులు పెక్కుర నాతడు చనవుచేసికొన్నాడు. వేట, చేపలు పట్టుట, పోలో ఆట, మోటారునడుపుట, బాండువాద్యము మున్నగువానియం దాతడు నేర్పరి.

చమత్కారసంభాషణ మన్నను, యుక్తము లగు చిన్నచిన్న విందు లన్నను ఆతని కిష్టము: ఈరెండును దొరకుతావు లేవో అరడజను రాజధానులం దాతని కెఱుకయే; త్వరలో ఈసంఖ్య పెరుగవచ్చును. పశుపాలనము, వ్యవసాయము, గుఱ్ఱములు, ఇప్పుడు తీరుబడి కావున మాటగల కొన్ని యితరవిషయములు, ఆంగ్లదేశపు పల్లెసీమల యింపైన వాతావరణము, ఇట్టివాని యం దాతనికి మెండగు తాత్పర్యము.

అల్ఫోన్జోకు ఇతరులగు రాజ్యభ్రష్టులు సాహచర్యమునకు కావలయుచో, ఇంగ్లండున సిద్ధముగ నుండనే యున్నారు, పోర్చుగలు ప్రాతరాజు మనోఅలు, అందకత్తెయగు నాతనిరాణియు, గ్రీసుదేశపు ప్రాతరాజు జార్జియును. కాపురము వచ్చిన యిరువదియేండ్లలోను మనోఅలు ఆంగ్లసంఘచిత్రమున సులువుగ హత్తుకొన్నాడు. థేమ్సునది సమీపమున ట్వికెన్‌హాముకడ అతివిశాలమగు మైదానమున ఈతనికొక కన్నుల పండువగు సౌధ మున్నది. ఈతడును, ఈతని భార్యయుగూడ

టెన్నిసు ఆటకు వాడుకపడిపోయినారు; పెద్దబ్రతుకులు బ్రతుకువారిలో ఏక్లబ్బను, ఏపైరివేటు టెన్నిసుపార్టీయును వారు లేక పూర్తికాదు. ఇక వింబిల్డనుపందెములందు ఈతడు టిల్డెనువలెను, హెలెన్‌విల్సువలెను అతిపరిచితమైన వ్యక్తి.

పెద్దపెద్ద విందులు, తీర్థములు, పెద్దరకము ఆహారశాలలు, నాటకశాలలు, వేటలు, మున్నగువిలాసములకు పోనక, వారు సంసారపక్షమైన పూర్వోత్తరపు ఇంగ్లీషు దొరలవలె కాలక్షేపము చేయుదురు. ఎప్పుడైన జార్జి చక్రవర్తితోడను, మేరీమహారాజ్ఞితోడను విందు గుడుతురు. అప్పుడప్పుడు తామే యొక సామాన్యమగు విందు సలుపుదురు.

ఏమయిన, ప్రవాసము మనోలను క్రుంగదీసినట్లున్నది. లిస్బనునగరమున ఒకరహస్యసంఘము రాజ్యాంగసంస్థల ప్రవేశించి, వానికి వేరుపురుగైనది; తన గూఢచారులను రాజనగరులందు సహా పరిచారకులగా చేనిపినది; 1910సం.రపు విప్లవము లేవదీసినది. ఈసంఘమువారు ఒక నిరాపనిందయు మనోలుపై మోపినారు; అదియు అతనిపతనమునకు కారణము కాకపోలేదు.

గ్రీసుప్రభువు జార్జి ఇంతికంటె చాల కష్టవాడు. 1923 నుండి యితడు ప్రవాస మనుభవించుచున్నాడు. ఇతడుమాత్రము లండను, పారిసునగరముల విలాసజీవనమునెడ మక్కువగలవాడు. లండనునందు అలమగమోజైన ఆహారశాలలకును, నృత్యప్రదేశములకును యాత్రలు కొట్టుచుండును. 'చారిటీ బాల్స్' అని జరుగు విందులందు ఈతనిదర్శనము చాలగ దొరకును. ఆ విందులలో ఏడాది కొక్కటైన తాము జరుపకున్న పరువు తక్కువయని భావించు యువతీమణులు అవయవసౌష్ఠవముతోడి ఆంగ్లయువకునివలె కానవచ్చు ఈ రాజబిడ్డ తమఉత్సవముల కొక నిండైనకళయని భావించి ముచ్చటలు సలుపుచుందురు. ఈతడు రుమేనియాదేశపు మేరీ మహారాణి యల్లుడు.

ఈత డింకను ఇంగ్లండునందు లోగిలి సంపాదింపలేదు. ఒకకారణము కావచ్చును; గ్రీసుదేశపు రాజకీయప్రవాహమున ఏ మలకో వచ్చి, తా నంతకొలదిలో వీడవలసివచ్చిన గద్దెకు ఏక్షణమున తన్నాహ్వానించిన నాహ్వానింపరాదటనుచు ఈతనికి గట్టివిశ్వాసము. నూతనరాజ్యాంగమునుండి ఉచితవేతనమును నిరాకరించి తన కొలదిసొంతరాబడిపయినే ఆధారపడి యుండురాజ్యభ్రష్టునికి బ్రిటనుదేశపుపన్ను ఎట్లు కిట్టును గనుక? ఈతడు కొంతసంస్కృతి గలవాడు.

ప్రాకారముతోడి తనఅందమైన భవనమున, పూలతోటల నడుమ, తెల్లనిగడ్డముతో, కొట్టవచ్చినట్లు కన్పడు నిడుపైనముక్కుతో, బల్గేరియాదేశపు వృద్ధప్రభువు ప్రశాంతముగ వసియించుచుండును. టర్కీదేశపు అబ్దుల్ (Abdul the Damned of Turkey) అను ఆయన నిష్క్రమించినవెనుక ఈయనయే యిరోపాఖండమునకెల్ల నిశితబుద్ధిగల తంత్రజ్ఞుడు.

తనరాజ్యమున సంపూర్ణప్రాభవము నెఱపు మనాతడు తనగూడు నింపుకొనెను. ఆతడు పలాయితుడగునపుడు తనవెంట దాదాపు 1,00,00,000 పౌనుల విలువగల సొత్తు కొనిపోయినట్లు లిప్పటికి నంచించుచుందురు. కాని అతడు చాల మితముగా భోగించును; పేరక యేదియు వ్యయింపడు; తనవెనుక గద్దెకు వచ్చిన యువకునికి రాజరీకపు హోదా నిలుపుకొనుటకు సాలీనా 7,000 పౌనులకంటె గతి లేకున్నదని తెలిసి యేమియు సాయముసేయ నొల్లడాయెనట. ఆతనియెడ నెప్పుడు నొకవిధమగు పిచ్చికళలు కన్పడుచువచ్చెను. ఈనడుమ కొలదిమాసములుమాత్రము ఆతని కళలను గూర్చిన క్రొత్తకథ యేమియు రాకుండ గడచినవి. ఒకప్పు డాతనికి పూర్తిగనే పిచ్చియెత్తినదట కూడ.

'విట్టెల్స్ బాచ్' కులస్వామియైన 'రుప్రెష్ట్' అనునాతనిని బవేరియాదేశపు కృషికులును, ఆతని అనుచరులును ఆదేశపురాజైనవాడనియు, విరాజకస్వామ్య (రిపబ్లికు) రోగము కుదిరినవెనుక జెర్మనీదేశమునకు చక్రవర్తి కాగలుగువాడనియు పరిగణింతురు. ఆతడు తన మేనత్తయగు బవేరియా యువరాజ్ఞి 'ఆర్నల్ఫ' తోడను, తనపిల్లలతోడను 'బెర్ఖ్‌టిస్‌గేడెన్' అనుచోట

తన దుర్గమున నసించును. ఆతడు ఎత్తరి. పాపిడి విడిగిన నరసిన వెంట్రుకలతో, నరసిన మీసకట్టుతో చక్కనివాడాతడు. ఆతనికండ్లు తీక్ష్ణమైనవి; ఆతని మనసు చురుకైనది. ఐరోపాపరిస్థితుల గూర్చి కొన్ని భావములుగల వాతనికి; అప్పటప్పట వినవచ్చినవారికిని, ముద్రింపవచ్చినవారికినిగాను, అతి డవి పటిష్ఠముగ ప్రతిపాదించుచుండును.

అతడు గడుసరి. యుద్ధవేషములను వర్జించి నాగరకవేషమునే తాల్చును. తానే న్యాయ్యముగ రాజనని చెప్పుకొనుటకు మాఱు, రెండుడజనుల జెర్మనుసింహాసనములను దొర్లించివుచ్చినవిప్లవసమయమున నున్న పేర, తాను 'యువరాజ' (Crown Prince) ననియే చెప్పుకొనును. గణరాజ్యధర్మము చేపట్టిన (federalised) జెర్మనీవిషయమున కాకున్నను, బవేరియాయందు కాలవశమున పునస్సంక్రామణము (రాజును తిరిగి సింహాసనమున బెట్టుట — restoration) జరుగకపోవదని యాతని కొకవిధమగు విశ్వాస మున్నది.

అధిరాజస్వామ్యము (monarchy) పక్షమున నాతనిగట్టివాది యేమనగా: రాజకీయధర్మి (politician) రాబోవు ఎన్నికనుగూర్చి తలపోయును; రాజ్యాంగధర్మియో (statesman) రాబోవు పురుషాంతరమును గూర్చి తలపోయును; రాజకీయధర్ములు నడపు విరాజకస్వామ్యము (republic) కంటె, అధిరాజస్వామ్యము ఎక్కువ రాజ్యాంగధర్మపరముగా నుండగలదు; ఈ కారణముచే ఐరోపాకు మరల అధిరాజులు కావలయును—అని.

పెద్దకైయిజరు తనకొడుకులు, ముఖ్యముగ బుల్లివిల్లీ (Little Willie), తనకంటె నెక్కువ స్వేచ్ఛగా తిరుగగల్గుటకు కొంత మచ్చరముతో నుండకమానడు. విల్లీ విప్లవపు మొట్టమొదటి యుబ్బున తనతండ్రి యంతటి గర్హితుడయ్యె, ఇపుడు బెర్లిను నగరమున విచ్చలవిడిగ తిరుగుచు, సైలీషియాయందు తనకోటలో తనభార్యతోడను, సంతానము ముప్వురితోడను, అంగరక్షకులు లేకుండ, హాయిగ నివసించుచున్నాడు మఱి.

విల్హెల్మ్ (పెద్దకైయిజరు) 'డూర్న్' అను (హాలెండుదేశపు) గ్రామమున ప్రష్యా ఆస్థానపు ఆచారములు యథావిధిగ పాటించును. అవమానమునకు, తలవంపులకు పాల్పడినవాడై, తనకు తోడుగ నుండు రెండవ భార్యను చేపట్టక ప్రవాసఖేదముల తాళుకోజాలకపోయె నతడు. తన ఉదాత్తమగు స్వధనమున కొంతవఱకు — జెర్మను న్యాయస్థానముల కెక్కకుండ కాకపోయిన పోయె—కాపాడుకోగలిగినాడు; ఆతని భార్యతాలూకు సైలీషియా దేశపు జమీలపై పన్నురాబడులు వేన్నిళ్లకు చన్నీళ్లు తోడుగ, సొంతరాబడి ఆతనికి దారిద్ర్యబాధ లేకుండ రక్షించినది.

ఈతని కెట్లుతోచునో!—అంత అస్తిమితమైన చురుకుదనముతో నుండెడువాడు; భవనము లేమి, కోట లేమి, యిరువదింటి నడుమ మహావైభవముతో బ్రదికినవాడు; ప్రతిదానితోను జోక్యము పెట్టుకొనుచు, ప్రతిదానియందును చేతులు కాల్చుకొనుచుండువాడు;— అట్టిది, తన యిరువదియొకరాలపోలాన, పాతికగదుల భవంతిలో, — కాకున్న పైగా ఒకపావురాయిల్లు, సొంత దేవళ మున్నవి,—ఎట్లు కాలక్షేపము చేయుచున్నాడు?

ఆతడు తనచిన్నక్రీడావనమున తిరుగును. చదువుకొనును. తనకోసమై కూర్చి పంపిన పత్రికాశకలములు క్షుణ్ణముగ పఠించును. 'ప్రష్యారాజ్ఞి'తోను, ఎడనెడ వచ్చెడు తనరాచఠీకపు టతిథులతోను, తనశాల్యతో ద్యోగులను అశ్వశాలాధ్యక్షు లిద్దఱితోను [పశ్చిమమున అశ్వశాలాధ్యక్షులు రాజసభలో చేరవగా ప్రవర్తింపగలరు] ఆయింతసేపు కూర్చుండి స్పష్టకృత్తుగా నారగించును. తనభార్యసంతానము—ఆతని రెండవభార్య ఐదుగురు పిల్లలతో వచ్చినదిలే — పంతులమ్మయొద్ద చదువుకొనుచుండ చూడ నేగుచుండు నతడు. ప్రత్యేక మొకబల్లకడ, వైద్యునిసలహా చొప్పున చాలవఱకు నిలిచియే, వ్రాసికొనును. మొత్తపెరుగకుండుటకుగా నొక వ్యాయామము —చెట్టు పడగొట్టి అంపాన గోయుచుండును. ఆతనిజుట్టును, గడ్డమును ఇపుడు తెల్లబడిపోయినవి.

మైచాయ ప్రాకుంచెను. కాని మనిషిలో మాత్రము ముదిమి, సలుగుడు బాగుగ కన్పించెను. ఆ నీడలుగట్టి దించుకపోయిన కండ్లు మాచిన పర్వపరాభవములు చెప్ప కొనుచు పాడెగట్టెను.

రాజ్యభ్రష్టులైనవారందరిలోను రాజ్యము వీడి వచ్చినది మొదలు ఆశ్రయస్థానమును వీడుటకు సాహసింపని దీత డొక్కడే.

ప్రాన్సుదేశపు నునువచ్చని మైదానమున ఒక చిన్న భవనమున వసింతురు ఒకప్పుడు రాణియయిన ఒక శాంతచిత్తయగు వనితయును, ఇప్పటికిని ఆతనిదే రాజ్యార్హతయని కొలదిమంది పాక్షికులు నాటుచుండు నొక బాలుడును. ఆమె మాంటినిగ్రోదేశపు మహారాజ్ఞి. ఈ మాంటినిగ్రో చిన్న రాజ్యము. యుద్ధానంతరము పారిసు సంధికర్తలు దీనిని సెర్బుల (సెర్వియాదేశమువారి) యొక్కయు, క్రోటులయొక్కయు, స్లొవెనుల యొక్కయు రాజ్యమున (యుగోస్లావియా) చేర్చిరి.

కాని ప్రత్యేకపక్ష మొకటి నిలిచిపోయినది. రాజరికమును మరల స్థాపించి హక్కుదారుడగు రాజును పాలింపవలయు ననువారితో ఆపక్షమువారు అప్పటప్పట పత్రికలను, విదేశాంగకార్యాలయములను బాగు పెట్టి వైతురు. ఒకప్పు డనుకొన్నారు, ఇటలీదేశ మేమైన ప్రాముకొనునేమోయని; ఏమంటే, ఇటలీరాణి మాంటినిగ్రోయింటి ఆడుబడుచు; మరి ముస్సోలినీ అడ్రియాటిక్ సముద్రము దాటగనే తన యిరుగుదేశమైన దానికి నడుము విఱుచుటన్న మార్గము పట్టబోవడుగా యని. కాని నేటివఱకా కోననుండి యేమియు జరుగ రాలేదు. రాజమాతయు నేమంత గందరగోళము చేయవలెనని లేదు; బెల్‌గ్రేడు ప్రభుత్వమునుండి యామె పింఛను స్వీకరించినది; తనకు, 'రాజు'నకు, అతని చిన్ని తమ్ములకు క్షేమమునుచుటకు ఆకారణమునే క్రియకు నమ్మకున్న ఉన్నమాట.

ఆస్ట్రియాదేశపు ప్రాతరాణి 'జిటా' ఇంత నిస్సహాయస్థితియందు బ్రుంగుడుపడి యిఱుకుపడుట లేదు. కాని యామె మితముగా గడపుకోవలెను. తన కొడుకు ఆర్చ్‌డ్యూక్ 'ఆటో'ను హంగరీదేశపు భావి రాజుగను, — ఆస్ట్రియాదేశమున 'సీపెల్' గారియు, ఆయన అనుచరులయు యత్నములు, స్వప్నములు ఎప్పటికైన కొనసాగిన, — ఉత్తమశ్రేణికి జెందు ప్రాభవముగల ఒక 'డాన్యూబుగణరాజ్యము' (a Danubian federation of States) నకు కాలక్రమమున చక్రవర్తిగను కావచ్చువానిగా చేసికోవలెనుగదా!

హంగరీ రాజ్యార్హుడగు ఆబాలుడు సన్నని వాడు. విద్యార్థివిశేషుం డున్నాడు. ఫ్రెంచివారివలె దుస్తులు దాల్చును. హాప్స్‌బర్గ్ వంశమునకు తుట్టతుది ఆశాకిరణ మాతడే. ఆతనితల్లి ఒక దారుణవ్యక్తి. ఆమె తనభర్త బ్రదికియున్నపు డాతనిపై ఆజ్ఞ చెలాయించెడిది. ఆతనితో ఆమె చాల గడ్డుగోజులు గడపినది. వియెన్నా, బుడాపెస్టు నగరములందు ప్రభుత్వము కూలిపోవుచుండ, రాజభక్తిగల తుట్టతుదివిశేషములును తమ్ము వీడిపోవ, తుదకు తమ అంతఃపురములకుసహా కావలి లేకపోవగా, ఆమె ఆతనితో పాఱిపోయి డాన్యూబు మైదానమందలి వేటయింటిలో పడినది [వేటాడబోయినపుడు మకాము చేయు ఇల్లు వేటయిల్లు].

సామ్రాజ్యమంతయు కండ్లయెదుట బ్రద్దలయి పోవుచుండ రాజ్యపరిత్యాగమున కడ్డుపెట్టిన దామె. 'నేనును మీతోపాటిక్కడనే మడిసెదను. పోనీ, ఆటో రాజ్యమునకు వచ్చును. అంతఃపురమును కూలిన—ఇంకను ఉన్నారు హాప్స్‌బర్గ్‌వంశమువారు' అని ఆమె తనభర్త కార్లుతో పలికిన పల్కు లోకరు విని వ్రాసిపెట్టినారు.

చివరకు, నీతి మర్యాదలు దాటరాదుగదాయని నచ్చజెప్పినమీదట ఆమె కార్లును సంతకము చేయనిచ్చినది; జెండాలు మాఱుట చూచినది.

దంపతులు కుమారునితో ఇటలీమకాము చేరిరి. కాని తొందరమనిషియగు కార్లు ఎవ్వరో సింహాసనమున కాసగొలుపుటచే, రెండుసార్లు తిరిగి యేగెను. రెండుసార్లును భంగపడెను. కార్లు చనిపోయెను. జిటాను మొదట ఒకలోగిటను, పిదప ఒకమఠమునను ఖైదీగా నుంచిరి. పిదప నామెకు ప్రవాసము వేసిరి.

ఆమె స్విట్జర్లాండులో నుండవలసి పోయినది. ఆమెకు చాల నిక్కచ్చి వచ్చినది. పోపు [ప్రధానమతాచార్యులు]గారి ప్రభుత్వము తెరవెనుకనుండి నాటకము నడిపినది; ఆమెను పిల్లలతో పారిసునగరము వెళ్లనిచ్చిరి; ఐరోపాయందలి యితరరాజాస్థానములకు జోలి వెళ్లినది: మతి,పాపము, చేత ఒక్కకానియున్న కాని లేదు ఆ నిర్భాగ్యకుటుంబమునకు. కటా ఒక చరిత్రప్రసిద్ధమైన 'ఫ్లారన్సు' వజ్రమును అమ్మకొనెంచినది. కాని 'సేంటు జెర్మేను' సంధి ననుసరించి ఆస్ట్రియా దేశము కొన్ని ఆస్థానపురత్నములను తనకు ఇచ్చుకోవలసియున్న దని ఇటలీ అడ్డుపడినది.

కటా కింక గతి లేపిన్నమాటయే. కాని యీ బెదరింపు హంగరీ ప్రభుత్వముపై కొంత పనిచేసినది: ఆ ప్రభుత్వమువారు హంగరీయందలివి ఆమె తాలూకు జప్తుపడిన జమీలమీద ఆమెకు కొంత రాబడి వదలిరి. ఆమె ఇంగ్లండునందు స్థిరపడుద మనుకున్నది. కాని ఆమె కాశ్రయ మిచ్చుటకు ఇంగ్లండు ఒప్పుకోలేదు. కావున అల్ఫాన్సుమహారాజు ఆమె 'లూవేను'కడ స్థిరపడుట కనుమతించినాడు. ఆమె యిపు డక్కడనే యున్నది: ఎప్పుడో హంగరీప్రజలు హాప్స్బర్గ్ వంశము వానిని రాజుగా చేయగోరి, తనకొడుకును ఆసనము నడుగగ ఆ సేంటుస్టీవెను బంగరుకిరీటముక్రింద ప్రాచ్య రాజభవనమున సక్షిప్తుని చేయగలగోజున నెదురుచూచుచు పుచ్చుమన్నది.

రాజులేని రాజ్యము హంగరీ ఏ విరాజకరాష్ట్రమో (republic) కాగోరుట సంభవము; లేదా, వేఱొకయింటివానిని రాజును చేసికోవచ్చు. కటామాత్రి మట్టి దేమియు జరుగదనియే ఆశతోడను, ఉత్కంఠ తోడను మెలగుచున్నది.

తమరాజ్యమున గగ్గోలు లేచి, నాదిర్ షా ప్రభుత్వము వహించిన పిమ్మట అమానుల్లాయును, పరదా వీడిన అతనిపత్ని సౌరియాయును ఇటలీదేశము చేరుకొనిరి. ఎంతెయు మనసు విఱిగి, విధవిలాసముల తలపోయుచు కూరుచుండిన అమానుల్లాకు రష్యాప్రభుత్వము (Kremlin) కావించిన వ్యాఖ్యానము ఒంటపట్టినది: అది యేమనగా, ఈవిప్లవమునకు బ్రిటిషువారికుట్రలు మూలకారణము లని; ఆతంత్రవేత్తలగు గాఢసామ్రాజ్యవాదులకు అఫ్గానిస్తానము దుర్బలమై, జర్జరమై యుండుట యిష్టమగును గాని, ఆధునికములగు ఆయుధములతోడను, విజ్ఞానముతోడను విలసిల్లుచు, శక్తిమంతమై ఐకమత్యము గల ఆసియాజాతిగ వెలయుచు, భారతదేశమునకు వాయవ్యప్రాంతిమున తిమ్మవై చికొనియుండుట కిట్టునా? —అని.

అతని కిట్టిభావము లుండుటవలననే, అధికారవేళ నాతని నంత గౌరవించినవారయ్యు,అవసరము వచ్చుసరికి ఆహ్వానించుటకు బ్రిటిషువారికి నోరు వచ్చినది కాదు.

ఏమైన నేమి? ఇటలీ అమానుల్లావంటివానికి సరిపడుచోటు కాదు; త్వరలో అతడు 'స్మర్నా'కు ఎత్తి కట్టినాడు. ఇప్పు డాతడు తనప్రాత రాజ్యము పొలిమేరలందు, అక్కడి గుంపులవాండ్రను లేవగొట్టి వేసమువాడ తనకు సాగుముగ చేకొని, రాజ్యము తిరిగి సంపాదింప వెదకుపై తిరుగుచున్నాడని ఇటీవల పత్రికలు చేసినవార్తలు.

'ఇగ్నసాఉద్' తాలూకు 'వహాబీ' నీచజాతుల వారు తనరాజ్యముపై ఉప్పెనగా విఱుచుకపడ్డప్పుడు, 1925 సం.న రాజ్యపరిత్యాగము గావించిన 'హెజ్జాజు' ప్రభువు 'హుస్సేన్ ఇబ్న అలీ' తనదుర్భాగ్యమును వేదాంతివలె సహించినాడు.

ఈతడు అరబ్బీచరిత్రయం దాద్యచారిత్రిక పురుషులైనహారి వరుససంతతివాడు. ఈతని రాజ్యము చూచిన, ఎఱ్ఱసముద్రమునకును పారసీకదేశమునకును నడుమ క్రుక్కకొనియున్నది; 'అరబ్బీరాత్రుల' కథలయందు చెప్పిన తరువాయిగ, నమ్మరానంత బంగారు సొత్తు. తానేమో [illegible] ఒక్క కొడుకు ఇరాకు దేశము పాలించినాడు; ఇంకొకకొడుకు ట్రాన్సుజార్డనియా పాలించినాడు.

నమోమ సంఖ్య.... ....

ఆతను సుస్థిరుడై, యుద్ధమున దక్షిణపార్శ్వము కాచినవాఁడనుటచే గర్వితుడై యుండెను; భారతమునకును, తూర్పుభూములకును జలస్థలమార్గముల రెంటికిని రాహదారీయను పట్టయిన అక్సోట హుస్సేనుకుటుంబమువారు బ్రిటిషువారి కనుపాలురై కూరుచుండుట మంచిదని యెంచిన బ్రిటనుసామ్రాజ్యవిక్రమము ఆతనికి బాసట.

అంతట అవతరించినాఁడు ఇబ్ను సాఊదు, ఎడారి విడిచి; బ్రిటను ఎవరికి ఓటక యున్న వారిని నెగ్గనిమ్మన్నది. ఆవృద్ధహుస్సేను సహోదీకత్తులధాటి తప్పించుకొని యొట్లో సముద్రము చేరవలసివచ్చినది. క్రమ్మరిలో మెల్ల, అదృష్టవశాత్తు కుటుంబాస్తి ప్రధానముగ బంగారము, నగలు అనుటచే నాడాఫు ముప్పదిలక్షలకాసులు(పౌనులు) వేసుకపోయినాఁడు. ఒక బ్రిటిషుయుద్ధనౌక అతనిని, అతనిసొత్తును 'సైప్రసు' ద్వీపము చేర్చినది. ధ్యానము చేసికొనుచు, నిర్భయుడై చదరంగమో ఆడుకొనుచు పైకి తృప్తి కనబఱుచుచు అతఁడిప్పు డక్కడనే సుఖముగా కాలక్షేపము చేయుచున్నాఁడు.

*   *   *   *

కాని ఒకచిత్రము: ఇంతింత రాజ్యములు పోయినవారు, ఆరాచకార్యములు, ఆనలుగుడు అంతయు వదలి, ఇదే బాగున్నది, తెలిపినిబద్ధామని సరిపెట్టుకోఁదగిన విషయమా యిది? రాజ్యము లేలుటకు పుట్టి పెరిగిన రాచబిడ్డలకు, బ్రదుకా అధికారమా యని ఆడిన ఆట మీఁదట, యుక్తిపైని, నోసటివ్రాతపైని నడచు ఆటలన్న చాల తేలికముగ తోపక మానవు. ఈ రాజులు పట్టి 'ఇస్పేటురాజులు' కారు మఱి, తమ ధర్మవిధు లెఱిగిన పరిపాలకులైరి.

['స్ఫియరు' పత్రికయందు సి. పాట్రిక్ తాంప్సనుగారు వ్రాసిన వ్యాసమునుండి.]

బౌద్ధ తేజస్సు

శ్రీ. శ్రీనివాసరావుగారు

౧

ప్రాతరాకాశమున పరంజ్యోతి యొకటి
వేనవేలు సీధితు లీని వెల్గిపోయె;
ఆర్పరాని ఆ తేజోదవానలమ్ము
కౌముదీ శీతలము, దెసల్ కాఱు కొనియె;

ఒక్క కరుణార్ద్ర నయనకవోష్ణధార
గగననది కెరటా లుడుకర్ల దహించు:
ఒక్కఎద ప్రేమచే మ్రోయునో, చరాచ
రాత్మకము విశ్వహృదియె విహ్వలతకాంచు.

౩

అది మహాంభోనిధానమైనది, తరంగ
నాట్యములలో ప్రశాంతి విన్నాణమొలికె:
దాన సంభూతమైన రత్నత్రయమ్ము
నేరుకున్నారు ముగ్ధమహీజనాలు.

౪

ఆహ్లాదంతిక మానయనాశ్రువృష్టి
సృష్టినుండి ప్రతిధ్వనుల్ చేదికానిమె!
ప్రాణులు విముక్తికాంచు నిర్వాణపదవి
జగ మెఱింగెను "బౌద్ధతేజస్సు" వలన!

ప్రాచీనగృహనిర్మాణము

ఏ. వి. రత్నముగారు

హిందూ దేశచరిత్ర పఠనగ్రంథములందు ప్రాచీన ప్రాకారగోపుర దేవాలయాదిపటములు లభించును గాని, ప్రాచీనగ్రామజీవనమును, గృహములను గనబరుచు చిత్రము లెవ్వియు గానరావు ఇట్టివి యూరోపీయ దేశచరిత్రములందు గాంతుము. చరిత్రప్రసిద్ధము లగు నయోధ్య, పాటలీపుత్రము, ఉజ్జయిని, కన్యాకుబ్జము మున్నగు పురములవర్ణననుబట్టి సామాన్యగృహనిర్మాణ పద్ధతి యెట్లుండెడిదియు నిర్ణయింపజాలము. గ్రామపట్టణ గృహనిర్మాణవిషయములను గురించి శిల్పశాస్త్రము లందును, వాస్తుశాస్త్రమునందును నేమి చెప్పబడి యున్నదో తత్పరిచయము నాకు లేశము కలుగమి, పూర్వ కాలమున గృహనిర్మాణపద్ధతి యెట్లుండెడిది చెప్ప జాలను. అయినను భారతీయనాగరకత సాంప్రదాయ పరంపరానుగతమై పూర్వాచారమును సన్మానించిన చ్చుచున్నది గాన, ఇప్పటికి నుండు గన్పట్టు పురాతన గ్రామగృహముల నిర్మాణపద్ధతులను బరీక్షించినచో కొన్ని గమనీయాంశములను నేర్చుకొందుము.

ప్రాచీనార్యాచార్యులు ప్రకృతి నారాధించుచు, ప్రకృతితో గలసి మెలసి ప్రకృతిప్రతిబోధితులగుటం జేసి, నిరాడంబరమును, నైసర్గికమనోహరమును, ధర్మయుత మును నగు నొక గొప్పదయిన జీవితదృష్టిని గృహనిర్మాణ మునందును, గృహస్థజీవనమునందును బ్రసరింపజేసి యుండుట గాననగును. అది క్రమేణ నాగరికము బలిసిన కొలది నగరములందు లోపించుటయు, జనపదములందు నిలిచియుండుటయు గూడ గాననగును. ఆ ప్రాచీన ధర్మము, ప్రాచీనదృష్టి దేవాలయాదిగృహనిర్మాణమునం దెట్లు వ్యక్తమయినదియు నొకింత విచారించుట, మార్పు చెందుచున్న యిక్కాలమున కప్రస్తుతము కాదని యెంచెదను.

దేవాలయములనుగాని, మనుష్యులు కాపురము చేయు గృహములుగాని, సత్రములనుగాని కట్టుటయందు ప్రాచీను లాకేదృష్టిని ప్రయోగించి గన్నచో మొదట వింతగ నుండకపోదు. దేవగృహములకును మనుజగృహములకును పోలి కేమి గలదని వెంటనే ప్రశ్న రావచ్చును గాని అది రూపసామ్యమునందు లేదు. ఆదృష్టి శీతోష్ణాదిపరిస్థితులను, కట్టడముల ప్రయోజనమును, ఆరోగ్య లాభములను గమనించి నిర్మాణక్రమము నెట్లాక్రమించి నది చూడవలెను.

ముందు దేవాలయ నిర్మాణ విధానమును గనుగొందము. వైదికయుగమునాటి యార్యులకు విగ్రహారాధనము లేదు.* వారికి "దేవతార్చన" విధి లేదు. వారన్యమతస్థులవలె నొక దేవాలయమున గుమిగూడి బిగ్గరగ దైవప్రార్థనము చేయువారు గారు. వారికి గుడిలోపల నుండవలసిన పని లేదు. వారు తపస్స్వాధ్యాయజపహోమతత్పరులు. ఇట్టివారిమధ్య విగ్రహారాధన మొక నూతనసంప్రదాయము నెలసినది. ఈనూతన సంప్రదాయమున, పూజావిధానమున, అగ్నిముఖమున హవిర్భాగములు గొను నింద్రాదిదేవత లంతరించి రాతిబొమ్మలందు మూర్తీభవించు క్రొత్తదేవత లవతరించిరి. కావున నీ రాతిదేవుళ్ల కెటువంటియిండ్లను గట్టవలెను? వాని ప్రయోజన మేమి? ఎవ్విధమున వానిని నిర్మింపవలెను? ఈరాతి దేవుళ్లు చైతన్యరహితములుగాన, వెలుతురు వాయువు

---

* ఇందుకు వైదికవాఙ్మయమే బలమయిన సాక్ష్యము. వైదికదేవతలగు నింద్రాగ్ని యమవరుణులకు దేవాలయములు లేకుండ పోవుటయే యొక గొప్ప నిదర్శనము. ఇంకను ప్రాచీనశిల్పచరిత్రము కూడ నీవిషయమును స్పష్టపరచును. అంతవరకు పోనక్కరలేదు. నేటికి వేదవిహితమగు వివాహము పవిత్రస్థానము లగు దేవాలయములందు జరుపబడకుండుటయే, దేవాలయము వైదికమతమునకు చెందినది కాదని గట్టిగ తెలియుచున్నది.

లేని చిన్న "గర్భగృహములను" నిర్మించి యందు ప్రతిష్ఠించి, వాని యాయు రారోగ్య భాగ్యము లర్చకునికి వదిలిపెట్టిరి. ఇది సర్వసామాన్యమయిన హిందూదేవాలయముయొక్క లోపలిసంగతి. ఇం తెంతకంటె విశేషమేమియు లేదు. ఇక, ఉన్నదంతయు దేవాలయము బయటనే యున్నది. ఆలయముయొక్క పైభాగమున కైలాసశిఖరము ననుకరించు గోపురములు; ముందట ధారాళమైన వెలుతురు వాయుప్రచారము గల విశాల మండపములు. దేవాలయము వెలుపలను క్రిందనుండి పైవరకు దేవతావిగ్రహములు, పౌరాణికగాథలు చెక్కబడి జనుల మనోబుద్ధుల నాకర్షించినవి. ఇందు శిల్పసౌందర్యము ప్రకాశించుచుండు, దేవాలయము చుట్టును ప్రకృతిసౌందర్యము నృత్యము చేయుచుండును. ఎట్లన, దేవాలయములు నదీతీరములందు లేనిచో నీటివసతి లోపము లేకుండ తటాకము లుండును. దేవాలయములచుట్టు చల్లదనమును, సౌరభ్యమును వెదజల్లు నుద్యానవనము లుండును. అందుచే దేవునిదర్శనము చేయవచ్చిన జనుల చిత్తములకు శాంతి, ప్రీతి, యుల్లాసము కలుగును. ఇట్లువిశాల దృష్టితో హిందూదేవాలయము నిర్మింపబడుట విశదమగును. అది దేవుని నిమిత్తము, దేవుని చూడవచ్చిన వారి యుపయోగార్థము మాత్రమే యుద్దేశింపబడి యుండలేదు. సత్రవులకునౌ బీదసాదులకును, మార్గశ్రాంతులకును విశ్రాంతి నొసగు పుణ్యారామస్థలములు కూడను. అన్యమతములవారి దేవాలయములు, ప్రార్థనమందిరము లిన్నివిధముల జనుల కుపకరించునట్లు నిర్మింపబడినవి కావు. అవి దైవప్రార్థనముకొరకై ప్రార్థనచేయువారి తాత్కాలికోపయోగార్థమే ముఖ్యముగ గట్టబడి యున్నవి. అంతకు మించి వారి దృష్టి వ్యాపింపలేదు.

ఇట్లు సర్వజనోపయోగముగ నిర్మింపబడిన హిందూదేవాలయము జాతీయజీవనమునం దొక యున్నతస్థానము నాక్రమించినది. దేవాలయమే గ్రామస్థుల కొక న్యాయస్థానము, విద్యాభవనము, నాటకరంగస్థలము; సత్కాలక్షేపమునకు దగినచోటు. ఇట్లనేక విధముల పౌరసమావేశములకు, సభలకు కేంద్రస్థానముగా బరిణమించినది. గుడిలో విగ్రహము నర్చింపుడు, అర్చింపకుడు; దేవాలయముమాత్రము హిందూమతమునం దొక గొప్పదైన ధర్మసంస్థగా బరిణమించి, ప్రజాజీవనము మీద విశేషప్రభావమును గలిగియుండెను. అట్టి దాని ప్రభావ మిప్పటికే వాలబడుచుండుటచే, దేవాలయభావిస్థితి యెట్లు పరిణమించునో తెలియబోదు గాని, దేవాలయమున కొక నూతనస్థితి ముందు రానున్నట్లు తోచెడిని. నవీనపరిస్థితులనుబట్టి యికముందు వివాహములు సర్వసర్వత్ర దేవాలయములలో నేజరుపుట సామాన్యము కానచ్చును. ఇట్లు బహువిధంబుల నుపయోగపడు దేవాలయము నవీన "గ్రామ పునర్నిర్మాణము" నందు పూర్వప్రభావముతో పునరుద్ధరింపబడునో, లేక దాని గతి కది విడిచిపెట్టబడునో కాలప్రభావము ననుసరించి యున్నది.

మన దేవాలయముల యొక్క బాహ్యాభ్యంతర నిర్మాణవిధానమును బరిశీలింప, ప్రకృతిశిల్పోపలబ్ధంబయిన తమ విజ్ఞానమును ప్రాచీను లేవిధముగ జీవితసౌభాగ్యముకొరకు వినియోగించినది తెలియుచున్నది. ఇది దేవాలయనిర్మాణ విధానము. ఇక మనుజులు నివసించు గృహనిర్మాణమునం దావిజ్ఞానము నెట్లు సార్థకపరచిరో చూతము. ఇచ్చటను జీవితసౌభాగ్యమును మదినెంచిన నావిశాలదృష్టియే వ్యక్తమగును. ఇందు నివసించువారు చైతన్యములేని విగ్రహరూపమున నెలసిన దేవతామూర్తులు గారు. శరీరధారులు; మానవమూర్తులు; గృహస్థులు; గృహస్థధర్మములను నెరవేర్పవలసినవారు. కావున ధర్మసాధనమునకు మూలమగు నీశరీరమునకు, దేవుళ్ళకువలె గర్భగృహములు, చీకటికొట్లు కట్టుటా? లేక ఆత్మసత్కారము మొదలతిథిసత్కారమువరకు నుపయోగించునట్లు బహిరంగగృహములను నిర్మించుటా? పరదేశులకు, నతిథి—అభ్యాగతులకు నాశ్రయము నొసంగవలెను. ఇంటిలోనివారి కారోగ్యప్రదముగను, హాయిగను నుండవలెను. బాలురు, స్త్రీలు, వృద్ధులు, రోగులు మున్నగువారి సౌకర్యములను జూడవలెను. కావున మనుజులకు వాసయోగ్యములగు గృహము లెట్లు కట్టవలెను? ఈవిషయమున ప్రయుక్తమయిన ప్రాచీనార్ష దృష్టి సంస్తవనీయమేగాక, యమోఘమును, నిరతిశయమును నై

యున్నది. బయట ధారాళముగ వాయువు వెలుతురు లభ్యమగునట్లే ఇంటిలోను వానిపూర్తిలాభములను పొందవలెను. గృహవిన్యాసము దేశముయొక్క శీతోష్ణస్థితిని, ఋతుపవనములను ననుసరించి యుండవలెను. ఇంటి చుట్టును విశాలమైన పెరడుండవలెను. నందనవనమువలె కన్నుల పండువుగ జేయబడు నావిశాలరమణీయప్రదేశము మధ్యను గృహ ముండవలెను. అదంతయు నొకయాశ్రమమును దలపింపవలెను. అట్టి గృహనిర్మాణపద్ధతి యెట్లుండవలెను? హిందూదేశమున సంవత్సరములో తొమ్మిదినెలలు కొంచె మెచ్చుతక్కువగ దక్షిణమునుండి గాలి వీచుచుండును. కావున పడకగదులు దక్షిణభాగమునం దుంచబడినవి. వంటిల్లు, నట్టిల్లు, పడమరవైపున. తక్కినలోపలిభాగ మంతయు నావడి. ఇందు మధ్యస్థముగ, లోపలికంతకు వెలుతురు పర్యాప్తముగాను విశాలమయిన మండువా.1 పైనుండి సూర్యచంద్రులు, నక్షత్రములు తిన్నగా ఇంటిలోనికి ప్రకాశించుచుందురు. ఇదిగాక ఇంటికి నలువైపుల నాలుగు ద్వారములు. ఇంకను సౌకర్యములు: ఇంటికి నాలుగువైపుల నాలుగు వసారాలు. నాలుగువైపుల విశాలమయిన అరుగులు. ప్రొద్దుటెండ, సాయంత్రపుటెండ, వర్షపుజల్లు లోపల పడకుండ నివారించుటకు వసారాలవలె నుపయోగించు సాధనములు మరేవియు లేవు. (వసారాలకు బదులు కిటికీల నెత్తిమీద 'టోపీలు' కప్పెడి నేటి డాబాయిండ్ల స్థితిని పరికింపుడు. పూర్వము కట్టబడిన గవర్నమెంటు కచ్చేరీలకు పాఠశాలలకు వసారాలున్నవి. ఇప్పుడు క్రొత్తగా కట్టించేవి వసారాలులేని యూరపు 'టోపీ' పద్ధతినే! దీనికంతయు కారణము ఆర్థికశాస్త్రవేత్తల ప్రభావము. ఆర్థికభావము హెచ్చినకొలది భావదారిద్ర్యము పెరుగుచుండును.) ఇక నరుగులవలని లాభమును గాంచుడు; చిన్నపిల్ల లాటపాటలందు దవిలి విశాలముగ దిరుగుటకును, బయట హోరుగున వర్షము కురియుచున్నను నాడుకొనుటకు స్త్రీలు వెలుపలనున్నపుడు (ఇప్పటివలె నూపిరాడని చీకటికొట్లలో నేయూలనో యొదిగియుండునట్లుగాక) నిర్మలవాయువును బీల్చుచు సుఖముగా కూర్చుండుటకు బరుండుటకు, రోగులు, వృద్ధులు స్వేచ్ఛగా బయట నుండుటకు, పరదేశులు, చుట్టాలు స్వేచ్ఛగా విశ్రమించుటకు ఇట్టియరుగుల యుపయోగ మెన్న మిన్నగ నుండును. మనదేశమునకు వచ్చిన యొకానొక కాలేజిప్రిన్సిపాలు దొరగారు అరుగులొసగు నాతిథ్యమును జూచి, 'మీ దేశమున తలుపుతట్ట నక్కఱలేకుండగనే యాతిథ్యము (Hospitality) దొరకు'నని తమ యాశ్చర్యమును వెల్లడించిరి. ఇది ప్రాచీనగృహనిర్మాణ సంప్రదాయము.2 ఎన్నియో నిర్మాణసౌకర్యము లున్నను నేడట్టి సంప్రదాయము లోపించుచున్నది. విశాలమైన మండువయిల్లు పోయి యెక్కడ జూచినను గర్భగృహములుగల 'డాబా'యిండ్లు లేచుచున్నవి. (వీనిని బోడియిల్లనుట బాగుంటుంది). "గర్భగృహములు", మేడలు మిద్దెలు గల పట్టనముల నాగరికతను దెలిపెడిని. మండువేసవిని గర్భగృహములు, "నిద్రా గర్భగృహం ప్రవిశతి క్లాంతేవ కాంతాజనైః సహ"3 అన్నట్లు సేవ్యములగునని వాని నభిమానింపవచ్చుగాని, చేత విసనకఱ్ఱ పుచ్చుకొని యా చీకటి గర్భాలయములందు సుఖములేని నిద్రను జెందుటో,

1. ఉష్ణదేశమగుఇటలీయందును, రోమనులయిండ్లు ఎత్తయినవిశాలమగు మండువాలను గలిగియుండెడివి. అది రోమనులు సామ్రాజ్యధురంధరులు కాకమున్న. మండువాకు లాటిన్‌లో 'Impluvium' అందురు.

2. ఈసంప్రదాయము యొక్క మూలము లెందున్నవో వెదికిచూచిన నవి మునిపల్లెలందును, ఋష్యాశ్రమములందును గన్పట్టును. మునిపల్లెలే 'యగ్రహారములు'గ గాలక్రమమున పరిణమించినవి. ఆశ్రమముల నడిమి బహిరంగమగు మండువాయిండ్లు వెలువడినవి.

3. ఇది మండువేసవి మధ్యాహ్న మెట్లుండునో వర్ణించు నొకానొక శ్లోకములోనిది. ఆశ్లోక మిది:—
ఛాయా సంశ్రయతే తలం విటపినాం శ్రాంతేవ పాంథైః సమం, మూలం యాతి సరోజలస్య జడతా గ్లానేవ మీనైః సహ, ఆచామ త్యహిమాంశుదీధితిరపస్తప్తేవ లోకైః సమం, నిద్రా గర్భగృహం సహ ప్రవిశతి క్లాంతేవ కాంతాజనైః,

అటుగాక వృక్షవాటికలమీదుగ బరతెంచు దక్షిణానిలములయొక్క దాక్షిణ్యమునకు జొక్కి బయటకు నుండు గదులందు సుఖనిద్రను జెందుటో — ఏది కమనీయమో, ఆరోగ్యప్రదమో విచారింపదగినది.

ఈమిద్దెలవలన మేడలవలన శరీరమునకుగాని, మనసునకుగాని యేవిధమయిన సుఖము ఆరోగ్యము లేదు. ఈడాబాలమట్టు నెన్నెని కిటికీలుండునుగాని, ఇంటిమధ్యభాగమున సరియైన వెలుతురు పడదు; వాయుప్రచారము మొదలేయుండదు. దక్షిణభాగముననుండువారికి మాత్రము కొద్దో గొప్పో తగులుచుండును. గట్టిగా ఎండవానలు కొట్టితే కిటికీలు మూసికొని కూర్చుండవలసినదే గాని మరేమి లేదు. నుయ్యిగొయ్యి వగైరాలు నంటింటిచాపునసే. అరుగు లసలే యుండవు. ఉంటే ప్రాదేశపరిమితము. పెరడు, వాకిలి యెంత తక్కువగా నుంటే యంత లాభము. అసలే లేకుండా ఉంటే అంతా లాభము. పైగ, ఆకొంచెము గాలియైనను రాకుండ చుట్టు కోటగోడలవలె యెత్తయిన ప్రహారీగోడలు. ఇప్పటి నవీనగృహముల పద్ధతి యిది. ఈపద్ధతి బాగుగ నాలోచించినచో నేమి తెల్పును? గృహస్థుల (లేక గృహయజమానుల) హృదయసంకోచమును, భావశూన్యతను, ధనాశను, స్వార్థపరత్వమును తెలియజేయును. పూర్వు లెన్నియో సౌకర్యముల నాలోచించి, "పారమార్థిక" దృష్టితో గృహములను గట్టిరి. ఇప్పటివారి జీవితపరమార్థము అర్థమేగాన, ఆర్థికదృష్టితప్ప వేరొండు గానము. ఇక నీబోడియిళ్లకు చక్కదనము తక్కువనునేమో యని పైమెరుగులకు, రంగురంగుల పూతలకు లోటులేదు. రేఖాసౌష్ఠవములేని నానారకముల లాజులు (arches). త్రిభుజములు మొదలు ద్వాదశభుజములవరకు గల క్షేత్రగణితానుసారములగు నాకారముల ననుకరించుపిట్టగదులు. ఇక లోపలిసౌభాగ్యమునకా, లోటు లేదు. గోడలందు చిత్రములప్రభ ప్రకాశించుచుండును. ఆమధ్య, మధ్యమధ్యను గ్రామఫోనుహార్మోనియముల సంగీతపు వెలుగు కూడాను. కాని సర్వవిధముల ప్రకృతిశోభతో లయ కలియు నిజమయిన "హార్మని" మాత్ర మీ మేడలందును, మిద్దెలందును లభింపదు.

విచారకరమగు సంగతి యేమనగా నేడు విద్యావంతులును, కళాకోవిదులును నగు ధనికులు, 'అగ్రహారములు', పల్లెలు విడిచివచ్చి పట్టణములందు క్రొత్తపంపిణిని (After the fashion of the day) డాబాయిళ్లు మేడలు కట్టుకొనియుందు రనేది. అంతకంటె విచారకరమగునది యేమి టంటే, పల్లెటూరిలో నుండువారు గూడ పట్టణములోనివారి ననుకరించుచుందు రనేది. ఆశ్చర్య మేమున్నది? శ్రేష్ఠు లాచరించుదానినే యితరులు ననుసరించుచుందురు.

నేను 'గ్రామపునర్నిర్మాణము'ను గురించి చాల చాల వింటున్నాముగాన, ఇకముందు నిర్మింపబోయేవి యెట్టుండిన బాగుండును? మునిపల్లెలవంటి అగ్రహారముల మాదిరిగనా? లేక పాశ్చాత్యగ్రామపద్ధతినా? గృహములు ('ఆరోగ్యనార' ప్రదర్శనములందు నమూనాగా చూపింపబడు పాశ్చాత్యగృహము లట్లు) క్రిక్కిరిసియుండు పట్టణములందలి డాబాల ననుకరింపవలెనా? అటుగాక విశాలగవ్యావనోద్దేశములందు కుటీరము లయినను మేలుగా నుండునా?

కావున గ్రామపునర్నిర్మాణమునకు ముందుగ నెక్కు డావశ్యకమయినది జీవితపునర్నిర్మాణవిచారము. అట్టి విచారము సేయకుండ, అర్థలాభము నపేక్షించియో, ఆడంబరమునకో, విలాసార్థమో నిర్మింపబడు "నిర్మాణములు" కల్యాణాస్పదములు కానోపవు.

పదవీ చిత్రము

చిట్టాప్రెగడ సీతారామాంజనేయులుగారు

౧

లోకగ్రంథకథాసక్రమము నాలోకించినన్ జక్రనే
మీకల్పంబయి క్రిందుమీదులను నమ్మేరల్ సమంబొందు నా
యాకాలానుగుణంబులై నడచు సత్యం బొప్పినన్—ప్రాభవ
ప్రాకట్యభ్రమ వీడ దిష్టముగ! దేవా! భక్తమూర్తీ! శివా!

౨

గ్రీకుల్, రోమను, లింకనెంద అధిక శ్రీమించినన్ వారలు
ట్లాకల్పంబుగ నిల్చిరే! ప్రభువు నేఁడన్యుండె యౌఁ గాక! మా
ర్పాకాలంబున సంతలో మరల నార్యావర్త మాఁస్థాన మం
దే కాలూను! సచ్చిత్రదృశ్యమిది నీదే! భక్తమూర్తీ! శివా!

3

గతిమందాకిని, లోఁ దెలుంగకయె దూరన్ బూను దత్వాఽనభి
జ్ఞత, మూలంబున కెల్ల ముప్పగుట—నాచార్యత్వ మావశ్యకం,
బతిసూక్ష్మానుభవైకమంత్రవిధు లభ్యాసంబునన్ గూర్చి, స
ద్గతిసౌఖ్యక్రమ సిద్ధులన్ నడుపఁగల్గన్! భక్తమూర్తీ! శివా!

౪

మతమో—రాచటికమ్మో—శాస్త్రవిధమో—మార్పించు నైమిత్తిక
క్రతువారంభము సేయు కాలపరిపక్వంబైన సద్వార్య దీ
క్షితుఁడౌ నీవె మహాత్మునిన్! తెలియ కాక్షేపించు సైతాను సం
తతులం దాహుతులౌ వెలుంగఁదగుఁగాదా! భక్తమూర్తీ! శివా!

౫

స్థితిమార్పయ్యెడి సంధిలో—స్వాగతులందే మూర్ఖపుం బట్టుఁ బ
ట్టి, తెగన్ లాగుట రాజయక్ష్మము వృథా 'డీ'కొట్టి, కీ విశ్వవి
స్మృతి నేకోదర భావనన్ గనుట శాంతిప్రేమ సత్వప్రథాఽ
కృతి యోగ్యం బిట 'భారతం'బెలుఁగఁగల్గెన్! భక్తమూర్తీ! శివా!

కవులు పెళ్లాడితే?

రెండు ప్రశ్నలున్నాయి. కవులు పెళ్లాడొచ్చునా? ఒకవేళ పెళ్లాడితే వారి భార్యలు కూడా కించిత్కవయిత్రులో, లేకపోతే, కనీసం కవితా కోమలహృదయలో, కావలెనా? ఈ రెండు ప్రశ్నల గురించీ తరచగా తేలిన నా అభిప్రాయం యేమిటంటే, కవులు పెళ్లాడ కూడదని—కారణం మనవిచేస్తా.

కవులు సామాన్యమైన యితరమనుష్యుల్లాంటివారు కారు. ఆ ప్రత్యేకత లేంది వారు కవులేకారు. కవుల్నీ, కాముకుల్నీ, వెర్రి వాళ్లనీ ఒక కొట్లో పెట్టేడు మహాకవి షేక్స్పియరు. మతిభ్రమణులకి దగ్గరసంబంధి కవియే అని లోకంలో వాదు. కవికుటుంబాల్లో కవులెందరో, వెర్రివాళ్లందరుండడం నేనెరుగుదును. అందుచేత కవికి మరోమనిషి (అందులో ముఖ్యంగా పెళ్లాం) సంపర్కంవల్ల సదుపాయం లేదేమో అని నా అభిప్రాయం.

సామాన్యమైన మనిషి తన భార్యకు ఉపజ్ఞ (Originality) ఉంటేగాని వీల్లేదని కోరడు. తనతోపాటు ఏదో నిరతిశయంగా, మనోవ్యాపక మేమీ లేకుండా సంసారం తట్టతగలేస్తే చాల్ను. కవితో వ్యవహారం అట్లా కాదు. కవియొక్క జీవితరథాని కెన్నడూ నిలకడ లేదు; వాయువేగంగా అన్ని దిక్కులకూ అన్ని దారులనూ పోతూవుంటుంది. అతని హృదయపిపాసకు శాంతి లేదు. ఆకర్షణీయంగావుండే ప్రతివస్తువూ అతనికాళ్లకు బందం. నూతనత్వంలేని ప్రతినిమిషం అతనికొక నరకం. ఆచారపు కట్టుబాట్లు కవి లక్ష్యించడు. అతని Fancy కి అడుపాజ్ఞలు లేవు. సామాన్యజీవిమైన తనభార్య కందని ఊహాప్రపంచాల్లో అతని బ్రతుకంతాను. దృష్టిపథాన్ని మీరిపోయే భువనాంతరాళమంతా అతనికి "అసివారుగా నేగునట్టి బయలు." తనకావ్యాల్లో సృష్టించే ప్రతిపాత్రమూ తానే జీవింప చూస్తాడు. అవ్యవధిగా, అప్రయత్నంగా మారిపోతూండే అతనికి అశాంతి కారణాలకి అవధి అంటూ వుండదు. అలాంటి, రెక్కలు కట్టుగునే మనిషిని పెళ్లాడమని యెల్లా చెప్పను?

శృంగార శ్రీనాథుడు వివాహితుడే అయితే, అతనిభార్య, తనయందు భర్త వ్యామోహం నిలుపుకోనేటందుకు, ఆకవి సార్వభౌముడు సృష్టించిన ప్రతి మోహనమూర్తినీ దిన మొక అవతారంగా ప్రదర్శించి వుండాలి. లేకుంటే "తింత్రిణీపత్రవిశాల విలోచనం" అని వర్ణింపబడ్డ యిల్లాలులాగ అర్థం తెలియకుండా ఆనందించే అమాయకపు ముద్దరాలేనా అయి వుండాలి. అలాంటి అమాయకత్వంవల్ల భార్యకు భర్తృసాహచర్యం యోగ్యంగానే వుంటుందిగాని, కవికే నూతనత్వాభావం సిద్ధిస్తుండి. బ్రౌనింగు దంపతుల్లాంటి అనుకూలకవితాదాంపత్యం లోకంలో తరుచుగా చూడం.

అయితే కవులందరూ బ్రహ్మచారులుగా వుండాలిసిందేనా అంటారేమో? అక్కర్లేదు. కవులుకి అనువైన భార్యలు లేకపోలేదు.

షెల్లీ కీట్సు యుగం ప్రారంభించుకుని తదనుయాయులైన కవులందరిలోను, గృహిణి అంటే ఒకవిధమైన అశాంతీ, అతృప్తీ ప్రబలిపోయేయి. అందుమీద, షేక్స్పియరుకి కూడా కట్టుకున్న భార్యవల్ల అట్టే సుఖం లభించలేదనీ, అందుచేతనే Avon విడిచిపెట్టి అతడు ఏకాకిగా లండను దొమ్మిలో కలిసిపోయేడనీ, అతని విల్లులో (మరణశాసనం సుమండీ, ధనుస్సుకాదు) భార్యవిషయం నామకాగా మెత్తేడనీ, చరిత్రలు పుట్టిపోయేయి. వాస్తవంచేత, యివన్నీ అనాధారమైన ఊజ్జాయింపులని తెల్తూన్నాయి. "నూనూగుమీసాల నూత్న యౌవనం"లో అతడు వ్రాసిన సానెట్టులో:—

"Let me not to the marriage of true minds
Admit impediments, Love is not love
Which alters when it alteration finds ;

* * *

If this be error, and upon me prov'd,
I never writ, nor no man ever lov'd !"
(Sonnet, 116).

ఈరీతిగా దాంపత్యప్రేమను ఆరాధించిన కవిరాజు Hathaway వంటి పల్లెటూరి యిల్లాలిని నిరసించి వుంటాడంటే, నమ్మరాని విషయం.

ఇక అడిదం సూరకవిగారిని గురించి ఒక మనోజ్ఞమైన ఇతిహాసం వుంది. ఆయనభార్య విద్యావతి అనికాని, కవయిత్రి అనికాని చెప్పడానికి వీల్లేదు. ఒకనాడు, కొడుకైన భాస్కరుడి (బాచన్న అని ముద్దుపేరు)మీద కవిత్వం చెప్పమని భర్తని ఆవిడ కోరింది. అప్పుడు సూరకవి

"బాచాబూచులు లోపల
బాచన్నే పెద్దబూచి పళ్లుం దానున్"

అని మహారసవంతంగా వర్ణించారు ప్రియసుతుణ్ణి. అయితే, అది కొడుకు అందాన్ని వెక్కిరించేటందుకు కాదు. తన భార్య యెంతో గర్వపడుతూ చూచుకుంటూన్న ముద్దు బిడ్డని అల్లా వర్ణించడం ఆమెతో పరిహాసానికి. అప్పుడు తనభార్యముఖంలో ఒకవిధమైన నూతన చైతన్యం స్ఫురింపకమానదు. అదిచాలదూ, కవిహృదయాన్ని ఆకర్షించడానికి? భగవంతుని ప్రత్యక్షసృష్టియొక్క అవుగాములను అక్కరచెయ్యకుండా, nothingness లో పునః సృష్టిచేసే, శిసలైనకవికి, ఎంత స్తబ్ధమైన మొద్దు భార్యనైనా metamorphose చేసుకోడం అశక్యంకాదు.

ఇంతకూ, ఫలశ్రుతి:—

కవి, లోకంవల్ల కోరేది పొగడ్తమాత్రమే అర్హమైన స్తుతీ, దానివలన కీర్తీ దొరక్కపోయినా, కటువైన ప్రతివిమర్శలేకుండా అలక్ష్యమైన అంగీకారం లభిస్తే చాలు; అతడు ధన్యుడు. ఏమందులుపత్రికలోనో ప్రతివిమర్శ పడ్డాదంటే, దట్టంగా యెర్రపెన్సిలుతో మార్కుచేసి జాగ్రత్తగా అతనికి అందజేసే

మిత్రులు ఉండనే ఉంటారు. అతడి ప్రాణం వినగడానికి యువికాక, యింట్లో భార్యకూడా చదువరిగినవై, రుచిభేదంకొద్దీ ఖండనం మొదలెడితే, అడిగేరా అతని బతుకు? అనుభవసిద్ధమైన నా అభిప్రాయ మేమంటే, కవి తన కలానికి అనుకూలమైన వాతావరణం నిర్మించే భార్యను కలిగివుంటే, అతని రచనలమోఘంగా వుంటాయి. ఇందుకై భార్య కవయిత్రి కానక్కర్లేదు. అతనియందు ప్రేమ, అతని ఆశయములం దనురాగము, అతని వ్రాతల నర్థము చేసుకొనుటకు కుతూహలము - ఈ మాత్రమున్న భార్యగల కవిదే భాగ్యము. తోడివారికి తన భర్త రచనములను చదివి వినిపించుచు మురిసిపోవు ముద్దరాలు, కవి హృదయమును కలేఖ్యమగు యోగ్యతాపత్రము.

మేఘుఁడు

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు

ఉత్సాహంబయి కలుసీల్లు తప్పఁద్రాఁగి
యొడలు మైకంబుఁగొనఁ దొట్రుపడఁగ నడుగు
చదలివీథుల బడి యూఁగి సాఁగిపోవు
మఱచిమేఘుండు తనదు గమ్యస్థలంబు.

గుట్టుమట్టును గాంచక బట్టబయలఁ
బగులు వీక్షింతు రను కొంకుపాటుఁగొనక
పైఁబడును రాచుకొనిపోవుఁ బట్టుకొనును
కౌఁగిలించును దారకాభోగినులను

ఎన్నఁడుంబోవఁ డిల్లాలి సన్నిధికిని
నేఁగు నేఁడాది కెపుడొ! యాదృచ్ఛికముగ
మొలఁత మేల్బంతి యంత నామొఱఁగుఁగన్నె
తఱిసి కూస్నలు నెఱపఁ గ్రుస్లుఱిమి కసరు.

ఒంటిపాటున విహరించుచుంద్రు మింట
మవ్వపుంగను లచ్చరపువ్వుఁబోండ్లు
తుంటరితనంబుఁ జూప నింద్రునకుఁ దెలిసి
నినుఁ గొఱఁతవేసి మేఘ, దండింపఁగలఁడు.

హిందూదేశపు ప్రభుత్వఋణము

చావలి వెంకటహనుమంతరావుగారు, M. A.,

హిందూదేశపు ప్రభుత్వఋణమునుగూర్చి విచారించి దానిలో ఎంతభాగము హిందూదేశపు లాభముకొరకై చేయబడినదో, ఎంత ఇంగ్లండుదేశము లాభముకొరకు చేయబడినదో విచారించి నిర్ణయించుటకొక సంఘమును కాంగ్రెసుసభవారేర్పాటుచేసిన సంగతి యెల్లరకును తెలిసినదే. ఈ సందర్భములో ఆఋణమునుగూర్చి కొన్ని ముఖ్యాంశములు ప్రజా సామాన్యమునకు తెలుపునుద్దేశముతో ఈవ్యాసము వ్రాయబడినది.

మనదేశపు ప్రభుత్వఋణము ఈస్టు ఇండియా కంపెనీ (East India Campany) వారు మనదేశమును పరిపాలించుకాలములో మొట్టమొదట మొదలు పెట్టబడినది. అంతకుపూర్వము ప్రభువులు, ప్రభుత్వములు ఋణములు చేసినప్పటికిని అవి ఆయా రాజుల స్వంతజవాబుదారిపైననే చేయబడినవే కాని ప్రజలయొక్క కాని, దేశముయొక్కగాని పరపతి నాధారము చేసుకొని చేసినవి కావు. కాని కంపెనీవారు మాత్రము దేశమును జయించునిమిత్తమును, వారి వర్తకపు హక్కులను, రాజకీయహక్కులను నిలుపబెట్టుకొను నిమిత్తమును ఎక్కువ యుద్ధములు చేయవలసియుండి, ఆయుద్ధపు ఖర్చులను భరించుటకై విరివిగ అప్పులుచేయవలసిన అవసరము కల్గినవారైరి. మనదేశమును జయించునిమిత్తము మనదేశమునందే అప్పుచేయుటయు, దానిని తీర్పుభారము మరల దేశముపైననే పడవేయుటయు చాల అన్యాయమగు విషయమని వేరుగ చెప్పవలయునా? ఇంగ్లండుదేశములో ప్రభుత్వఋణమనునది 17 వ శతాబ్దము చివరను మూడవ విలియం కాలములో మొదలు పెట్టబడి, చాలఉపయోగకారియగు సంస్థగా నుండుట కనిపెట్టి, కంపెనీవారు ఆ పద్ధతిని ఇచ్చటకూడ ప్రవేశపెట్టిరి. అట్లు మొదలుపెట్టబడిన ఈ జాతీయఋణము క్రమక్రమముగాను, ఒక్కొకప్పుడు చాల తొందరగాను పెరుగుచువచ్చి చివరకు ఒక గొప్ప బరువుగా దేశస్థుల మెడలకు చుట్టుకొనినది. ఈ ఋణమును గురించిన ముఖ్యాంశమును దానిలోని ప్రబలమగులోటునుకూడ ఈసంగతియే. ఏమన అప్పు ఎప్పుడును తీరుటకవకాశము లేకపోగా, వడ్డీకూడ ఏసంవత్సరమున కాసంవత్సరము తీరక కొంతభాగము మాత్రము ఆదాయములోనుండి తీరుటయు మిగిలినదానికి మరల అప్పుచేయుటయు జరుగుచుండును.

ప్రభుత్వమువారు దేశపు పరపతిపై అప్పుచేయుటకు పూనుకొనినపుడు అట్లు చేయబడిన అప్పువలన దేశమునకు లాభమును, పూర్తియగు ఉపయోగమును ఉండునని తోచినప్పుడే చేయవలెననియు, ప్రభుత్వపు ఖర్చు సామాన్యపు ఆదాయమునుండి సరిపోవు సమయములలో అప్పుచేయుట న్యాయ విరుద్ధమనియు ప్రప్రథమమున జ్ఞాపకముంచుకొనవలసి యున్నది. మరియు అప్పుచేసిన సొమ్ముతో చేసినపనులుకాని, కట్టబడిన కట్టడములుకాని కొంతకాలము పోయినతరువాతనైనను ఫలప్రదములుగానుండునని నిశ్చయముండినపుడే వాటినికట్టుటకు అప్పుచేయు విధానమును సమర్థించుటకు వీలుండును. అట్టి నిశ్చయము లేనప్పుడు వాటికొరకై దేశీయుల పరపతిపై అప్పు చేయుట చాల అరిష్టదాయకమగు పని. ఆ కట్టడములు ప్రజల ఆదాయము నభివృద్ధిపరచి వారిసౌఖ్యజీవనమునకు తోడ్పడునప్పుడు కాని వాటియందేవిధమైన న్యాయమును లేదనియే చెప్పవచ్చును. ప్రభుత్వమువారెప్పుడు ప్రజలసొమ్మును న్యాయము లేకుండ, ఆలోచన లేకుండ ఖర్చుపెట్టుటకు మొదలిడుదురో అప్పుడు ఆప్రభుత్వము ప్రజాహితమునకు వ్యతిరేకముగ ప్రవర్తించుచున్నదని గ్రహింపవలెను. ఈవిషయములను మనస్సునందుంచుకొని మన జాతీయఋణము విషయమునుగూర్చి ఆలోచించిన తేలు పర్యవసానమేమన: మనప్రభుత్వమువారు ప్రజాహితమును పాటించిచేసిన అప్పు కొంతయుండినప్పటికిని విస్తారభాగము ఇంగ్లండుదేశపు లాభముకొరకును, ఇంగ్లీషు

వారి రాజ్యవిస్తీర్ణముకొరకు చేసిన యుద్ధములకొరకును చేయబడినదని తేలును. పైన సూచించిన ప్రధానసూత్రముల ప్రకారము మన జాతీయఋణము చేయబడియుండలేదనికూడ విశదమగును.

మనదేశపు ప్రభుత్వఋణమును గురించి కొన్ని అంకెలను ఇచ్చుట ఈసందర్భములో సమంజసము. 1792 సంవత్సరములో అది సా. 70 లక్షలకు కొంచె మెక్కువగ నుండెడిది. క్రమముగ 1830 సంవత్సరము నాటికి 333 లక్షల పౌనులవరకును పెరిగెను. ఆఫ్ఘను శిఖుయుద్ధముల సందర్భములో యీ అప్పు 435 లక్షల పౌనులవరకును హెచ్చయ్యెను. వెలిస్లీ డాల్హౌసీ ప్రభువుల పరిపాలనక్రింద వారి రాజ్యకాంక్షవలనను, ఇతరకారణములవలనను సిపాయి తిరుగుబాటుకాలమునాటికి 550 లక్షలపౌనులవరకు ఈ అప్పు పెరిగెను. ఆతిరుగుబాటు వణచుటకు ప్రభుత్వమువారు చేసిన ప్రయత్నముల కారణముగ వారికి ఖర్చు పెరుగుటచే కంపెనీవారు ఆభారమునంతను మనదేశముపైననే రుద్ది వారిదివరలో రాజ్యముకొరకై చేసిన అప్పులను, ఇందుకొరకై చేసిన అప్పును కూడ దేశస్థులపైననే కట్టిరి. విక్టోరియారాణికి కంపెనీవారు ప్రభుత్వమును ఒప్పచెప్పునప్పుడు కంపెనీవారికి నష్టపరిహారముగా 120 లక్షలపౌనులను చెల్లించి ఆ ఖర్చునుకూడ మనదేశముమీదనే పడవైచిరి. సిపాయిల కలహపుసందడి తగ్గిపోయిన తరువాత అనగా 1862 సంవత్సరమునాటికి హిందూదేశపు అప్పు 1000 లక్షల పౌనులవరకును అనగా 20 సంవత్సరములలో సంవత్సరమునకు 190 రెట్లుచొప్పున పెరిగెను. న్యాయముగ ఆలోచించిచూచిన, రమేశచంద్రదత్తు మహాశయుడు చెప్పినట్లు ప్రభుత్వమువారు దేశమునందు శాంతిపరిపాలనను స్థాపించుటకై చేసిన అప్పును, ఇతరదేశములలోని యుద్ధములు చేయుటకు, రాజ్యమును విస్తీర్ణము చేసికొనుటకొరకు చేసిన అప్పులో తీసివేసి మిగిలినదానిని మాత్రమే హిందూదేశపు ప్రభుత్వఋణముగ స్థిరపరుచుట చాల ముఖ్యవిషయము. ఈపద్ధతిప్రకారము చేసిన హిందూదేశమునకు జాతీయఋణ మనునదియే యుండ వక్కర లేకుండపోవును. * * *

1860 సంవత్సరమునాటికి హిందూదేశముయొక్క మొత్తము రిజిస్టర్డు అప్పు 635 లక్షలపౌనులు. దానిలో సుమారు 285 లక్షలపౌనులు ఇంగ్లండుదేశమునందును, మిగిలినది హిందూదేశమునందును చేయబడినది. 1876లో విక్టోరియామహారాణి హిందూదేశపు చక్రవర్తినిగా చేయబడినపుడు హిందూదేశమునందు చేయబడిన అప్పుభాగము 72 కోట్ల రూపాయలును, ఇంగ్లండుదేశమునందు చేయబడిన భాగము 556 లక్షల పౌనులును అయివుండెను. 1890 సంవత్సరమునాటికి రూపాయి అప్పు (అనగా హిందూదేశములోచేసిన అప్పు) $102\frac{3}{4}$ కోట్ల రూపాయలును, ఇంగ్లండుదేశమందలి అప్పు $104\frac{1}{2}$ మిలియను పౌన్లవరకు హెచ్చాయెను. 1910-11 నాటికి ఇండియాదేశమందలి అప్పు 138 కోట్ల రూపాయలు, ఇంగ్లండుదేశమందలి అప్పు 1780 లక్షలపౌనులు. ఈ అంకెలవలన గ్రహింపవలసినవిషయము ముఖ్యమైన దొకటి కలదు. బ్రిటిష్‌ప్రభుత్వము మనదేశమందు స్థిరపడి రాజ్యమును చేయుట మొదలుపెట్టినప్పటినుండియు క్రమక్రమముగ ఇంగ్లండులో చేయబడిన అప్పుభాగము హెచ్చగుటయు ఇండియాదేశమునందు చేయబడినది తగ్గిపోవుటయు తటస్థించినది. 1927-28 సంవత్సరములో ఇండియాదేశమందలి అప్పు 416 కోట్ల రూపాయలుగా నుండగా ఇంగ్లండుదేశమందలి అప్పు అప్పటి మారకపురేటుప్రకారము 452 కోట్ల రూపాయ లుండెను. ఈవిధానమువలన మనదేశమున కెంతనష్టమో మనము ప్రతిసంవత్సరమును అప్పుపై చెల్లించవలసినవడ్డీ అంకెలను గమనించిన తేటతెల్లమగును. ఇండియాలో చేసినఋణములో చాల భాగము నూటికి సంవత్సరమునకు $3\frac{1}{2}$ మొదలు $6\frac{1}{2}$వరకు నున్న వడ్డీరేటుపై చేయబడినదై యున్నది. ఇంగ్లండునందు చేసిన అప్పు చాలవరకు నూటికి 7 వంతున గల వడ్డీరేటుపై చేయబడినది. దీనివలన నేర్చుకొనవలసిన విషయములు (1) తక్కువరేటుగల ప్రదేశములో మానివేసి ప్రభుత్వమువారు హెచ్చురేటుగల దేశములో అప్పుచేయుట (1) అట్లుచేయుటవలన ప్రతిసంవత్సరమును మనదేశమునుండి వడ్డీరూపకముగా అపారమగు ధనము ఇతరదేశములకు (ముఖ్యముగ ఇంగ్లండుకు) పోవు

చుండుట. (3) మనదేశమునందలి ధనమునకు సరియగు ప్రతిఫలము లేకుండపోవుట.

* * * *

ప్రభుత్వమువారు ఇదివరలో హిందూదేశములో అప్పునుచేయుటకు సరియగు ప్రయత్నము చేసియుండ లేదనిరో చెప్పవచ్చును. వారికి సొమ్ము కావలసివచ్చినపుడెల్లను ఇంగ్లండునందే ఎక్కువవడ్డీకి అప్పుచేయుట జరుగుచుండెను. ఇప్పటికికూడ ఆపద్ధతినే వారవలంబించుచున్నారు. ఇట్టి పరిస్థితులలో హిందూదేశమునందు ప్రభుత్వమువారికి అప్పుదొరకుట దుర్లభము అను వాదము నిరాధారము. సరిగా ప్రయత్నించి ప్రభుత్వమువారు వ్యవహరించినపుడెల్లను వారికి కావలసిన అప్పు వెంటనే తక్కువవడ్డీకి దొరుకుచుండుట వాస్తవమైయుండెగా హిందూదేశపు ద్రవ్యపుబజారు కొట్టుకపోయిన దనుటలో ఎంతసత్యమున్నదో గ్రహింపవచ్చును. ఈ విషయము పోయిన ఐరోపామహాసంగ్రామకాలములో యుద్ధపుఋణముక్రింద మనదేశస్థులు 3 సంవత్సరములలో 150 కోట్ల రూపాయ లిచ్చియుండినప్పుడు పూర్తిగ స్పష్టపడినది. ప్రభుత్వమువారు తమప్రకృతివిధానమును పూర్తిగ మార్చివేసి వారికి ఫలప్రదము కార్యములకు అప్పు కావలసివచ్చినపుడెల్లను హిందూదేశమునందే దానిని సేకరింపజూచుట చాలవసరము.

ఇంక మన ప్రభుత్వఋణముయొక్క వైఖరిని గురించి కొంత చర్చించెదము. 1820 సంవత్సరములో ఇంగ్లండు ఇండియా దేశములలో కలిపి ఈఅప్పుమొత్తము 36 కోట్ల రూపాయిలుండెను. ఒకశతాబ్దము కాలములో అనగా 1920 నాటికి ఇది 1000 కోట్ల రూపాయిలవరకును పెరిగిపోయెను. 1929 సంవత్సరము నాటికి ఈ అప్పుమొత్తము 1074.16 కోట్ల రూపాయిలైయుండెను. దానిలో సుమారు 763 కోట్ల రూపాయిలు లాభము లిచ్చునట్టియు ఫలప్రదమైనట్టియు పనులందు (అనగా రైల్వేలుకట్టుట, వ్యవసాయపు కట్టడములు తయారుచేయుట) వెచ్చింపబడెను; 171 కోట్లరూపాయిలు తిరిగి ఫలితములేని పనులకై (అనగా యుద్ధము, కాటకమును తగ్గించుట మొదలగునవి) ఖర్చుపెట్టబడెను; 136 కోట్లు రాష్ట్రములుచేసిన అప్పుభాగమైయుండెను; 80½ కోట్లు ఇతరపనులకై చేయబడెను. దీనియందు చాల భాగము రూపాయిమారకము ఒకషిల్లింగు నాలుగుపెన్సులు (అనగా కాసు 15 రూపాయిలు ఖరీదు)గా నుండినప్పుడు చేసిన అప్పుగా నున్నది. ప్రభుత్వమువారు దేశపు ఔన్నత్యమును పాటించువారైన రూపాయిమారకము హెచ్చుగా నున్నప్పుడు (అనగా రూపాయి 2 షిల్లింగులు విలువకలిగియున్నప్పుడు) రూపాయిపైన ఆధారపడియుండు అప్పు (Rupee debt)గా మార్చివేసి దేశమునకు లాభముకలుగచేసియుండెడివారు. కాని వారట్లుచేయక ఎప్పటి హెచ్చురేటు ప్రకారమే దానిని జరుగుచుండనిచ్చుటచే అప్పుమొత్తముపై నంతను హెచ్చురేటుప్రకారము వడ్డీ నిచ్చుకొనవలసిన బాధ్యత ప్రజలపై బడినది. ఈవిధముగా వడ్డీరూపకముగా ప్రతి సంవత్సరము మనదేశస్థులు 35 నుండి 40 కోట్ల రూపాయిలవరకు ఇంగ్లండు దేశమునకు సరుకులు కాని, వర్తకము మందముగా నుండునప్పుడు బంగారము కాని ఎగుమతిచేయుచుండవలసిన ఆవశ్యకము కలిగినది. ఈనిత్య ధన ప్రవాహమునే "Drain" అని మనదేశనాయకులు ఆర్థిక శాస్త్రజ్ఞులు చెప్పుదురు. ఈవడ్డీని ప్రతి సంవత్సరము చెల్లించు సందర్భములో మరల క్రొత్తఅప్పులు చేయుటయు, ప్రజలపై క్రొత్తపన్నులు విధించుటయు ప్రభుత్వమువారి కవసరమగుచున్నది.

పైనచెప్పబడిన విషయములనుబట్టి మనము తీయవలసిన సర్వసామాన్యము లీక్రింద పొందుపరచుచున్నాము:—

1. మనదేశపు ప్రభుత్వఋణములో చాలభాగము ప్రతిఫలము నిచ్చుపనులకొరకై ఖర్చుపెట్టబడినప్పటికిని నిజముగ దానిని ఫలప్రదమగు అప్పుగా పరిగణించుట కవకాశములు తక్కువగా నున్నవి. ఉదాహరణము: రైల్వేలు కట్టుటకై ప్రభుత్వమువారు సుమారు 600 కోట్ల రూపాయిలు అప్పుచేసి యున్నారు. దానిపై 1924-25 సం.పు లెక్కల ప్రకారము వచ్చిన ప్రతిఫలము 101½ కోట్ల రూపాయిలు. కాని ఈప్రతిఫలమును పొందు

టకు 98 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడినవి. కావున నికరాదాయము 3½ కోట్ల రూపాయలుమాత్రమే. దీనిని బట్టి ఆ అప్పు ఎంతలాభదాయకమో గ్రహింపనగును.

2. మనప్రభుత్వఋణము చాలభాగము ఇంగ్లండులో చేయబడినది. ఈ ఋణమునకై ప్రతిసంవత్సరము వడ్డీ మనము చెల్లించవలసియుండుటచే మనదేశము నుండి సరకులను ఎగుమతి చేయవలసియున్నది. ఇది దేశముయొక్క ఆర్థికదుస్థితికి తోడ్పడుటయేకాక మన వర్తకవ్యాపారాభివృద్ధికి ఆటంకముగ నున్నది. ఇంగ్లండులో చేయబడిన అప్పునంతను మార్చివేసి హిందూదేశములో రూపాయ అప్పుగాచేసిన మనకు చాల లాభదాయకము. ఇకముందు ప్రభుత్వమువారికి ఋణము కావలసివచ్చినప్పు డెల్లను హిందూదేశమునందే దానిని సేకరించుటకు ప్రయత్నించి, ఇక్కడ కావలసినంత సొమ్ము రాకపోయినప్పుడే ఇతరదేశములలో దానికొరకై ప్రయత్నించవలెను.

3. ప్రభుత్వఋణములలో సుమారు 170 కోట్ల రూపాయలు లాభమును, ప్రతిఫలమును నీయనట్టి పనులకొరకయి చేయబడినది. ఈయప్పు హిందూదేశపు లాభముకొరకుగాని, రక్షణకొరకుకాని, ఔన్నత్యము కొరకుకాని చేయబడియుండక కేవలము ఇంగ్లండుదేశపు లాభముకొరకై చేయబడినది. కాన ఈ అప్పు భారము నంతను ఇంగ్లండుదేశస్థులనే భరించునట్లుచేయుట న్యాయ్యము. ఇదికాక ప్రతిసంవత్సరమును మిలిటరీఖర్చుల కొరకై అప్పుచేయబడుచున్నది; మిలిటరీఖర్చు హెచ్చు చేయబడుచున్నది. ఇట్లు 1914 నుండి ఇప్పటివరకు సుమారు 10 కోట్ల రూపాయలు హెచ్చుచేయబడినది. ఇదికూడ హిందూదేశమున కేవిధముగను లాభములేని అప్పే. దానినికూడ బ్రిటిష్‌వారే భరింపవలెను.

4. ప్రభుత్వమువారు తమఋణమును వీలైనంత వరకు తగ్గించుటకు ప్రయత్నింపవలెను. ఎంత ఎక్కువ ఋణముచేసిన అంతవరకు మనదేశస్థులపై పన్నులు వేయుటకు వీలులేనట్టియు, ఎంచుటకు వీలులేనట్టియు బరువును పడవేయుటయేయగును. ప్రభుత్వము ఋణములకు సంబంధించిన ప్రధానసూత్రములను మనస్సునందుంచుకొని ఋణమునుచేయుట చాలముఖ్యము.

పాలయలుక

బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు

పనిపాటలను దీఱమి నటించి, క్రీగంటఁ జూచి, తఱి జూచినఁ జూడ్కి మలిపి
సాకునఁ బిలిచి, ముచ్చటలాడ, వెలిఁబాఱు చిఱునవ్వుతెరల వాతెఱ నడంచి
తళుకుఁజెక్కిలికిఁ జక్కిలిగింత నిడ, నింక "నోట్టుసుమీ" యంచు నోసరించి
అడుగులం బడి, బాస లిడఁబోవ, "నీ వెంత కేనిఁ జాలు" దని, సిగ్గూని తొలఁగి
అట్టె చని, కౌఁగిటం జేర్చినంతఁ గన్ను-గొలుకులఁ నీరు నించి, కాంతులఁ గరంచు
చెలుల పాలయల్కలే ప్రేమజీవకళలు-పానకమునకు మిరియంపుఁ బసలువోలె.

అళియరామభూపాలుడు

టి. శివశంకరంగారు

గుణాదర్శము*

ఆశౌర్యం బాసత్త్వం
బాశీలం బాపరాక్రమాభిలత్వం
బాశుద్ధవ్రత మెందు న
నాశములని భీష్ముఁ బెద్ద నమ్మితిమిగదే.

—భీష్మపర్వము, ప్రథమా. 56.

అళియరామరాజుయొక్క జీవితకథను సమగ్రముగ నాలోకించినపుడు రాయలకాలమునాటి సంఘపరిస్థితులు, రాజ్యతంత్రాదర్శములు, దండనీతి, విద్యావైశద్యము, లలితకళాకౌశలము, ప్రజల యార్థికవ్యాపారముల పెంపు, సనాతనధర్మానుష్ఠానములు, రాజభక్తి, పరార్థచింతనము ఇవియన్నియు ముకురమున ప్రతిఫలించినట్లు కననగును. తన తొంబదియారవయేట రామరాజు ఖడ్గము చేత బూని వారించినను వినక శత్రువుల నడుమ జొరబడి ముఖాముఖి వారితో పోరదొడరెనన్నపుడు ఆకాలపు జనసామాన్యముయొక్క శరీరపాటవమును, ధైర్యసాహసములును నిట్టివని యూహింపనగును. దేహము కేవలము సాధనమని భావించి సమయమునకు పనికివచ్చునట్లు దానికి శక్తిని సేకరించు రహస్యము వారు చక్కగ నెరిగియుండిరని యూహింపవలసియున్నది. తిరుమలరాజుసహితము తొంబదిరెండేండ్లు బ్రతికినాడనుట యీయూహకు మరియొక యాధారము. ఆకాలపు సమరనీతికి ధీరోదాత్తత లక్షణమనుట విశ్వనాథుని జీవితము వేనోళ్ల ప్రకటించును. ప్రజలలో నాకాలమున చదువను వ్రాయను తెలిసిన వారి సంఖ్య యెక్కువకాకపోయియుండవచ్చును. అయినను వారిచిత్తములు సంస్కరించు శక్తి నొసగు బోధనోపాయములు వివిధములై ప్రబలి వారి తెలివితేటలు మెరుగందియుండవలెను. ఇట్టి బుద్ధిప్రభ సామాన్యముగ రాజ్యమెల్లెడల వ్యాపించియుండదేని 'ఆముక్తమాల్యద', 'వసుచరిత్రము', 'కళాపూర్ణోదయము'వంటి యుద్గ్రంథములు రచింపబడుట యసంభావ్యము. రాజ్యముచుట్టు సముద్రతీరముల పర్వియుండుచువచ్చిన యరువది రేవు పట్టణములు అప్పటి వాణిజ్యమునకును, ఆర్థికసంపత్తి పెంపునకును సాక్షులు. శిల్పచరిత్రములవంటి లలితకళలు సహితము చక్కగ పోషింపబడుచుండెననుటకు హంపి, లేపాక్షి, తాటిపత్రి, మధుర, తిరుచునాపల్లె వంటి స్థలముల మిగిలియుండు నాటిదేవాలయములలోని పనితనము చెప్పకచెప్పు సాక్ష్యమై పరగుచున్నది. పరార్థసంప్రదాయమే గురిగాగల రాజ్యతంత్రమున దైవభక్తియు, పరార్థచింతనమును సహజముగ నెలకొనియుండెననుట విశేషముకాదు. జనులయం దప్పటి

---

* ఆంధ్రగ్రంథమాలయందు త్వరలో వెలువడనున్న 'అళియరామభూపాలుడు' అను గ్రంథమునందలి చరమాధ్యాయము.

మహమ్మదీయ క్రైస్తవ మతసహనము వారి చిత్తవృత్తియందలి యుదారస్వభావమును ప్రకటించునట్టిది.

రక్షస్తగ్గియుద్ధానంతరము నల్గురు మహమ్మదీయ సుల్తానుల వర్తనమును సూక్ష్మముగ విచారించి చూచితిమేని యిరుప్రక్కల వైరుల మనస్పర్థకు కారణము పరస్పరమత విద్వేషము కాదనుటయు స్పష్టమగును. అంతి యగాక ఉభయజాతులవారికి నాకాలమున సామరస్యము నెలకొల్పి జాతీయతను నిర్మింప వలెనను కోర్కెను విజయనగరపు ప్రభువులు గురియుంచుంచి దానికై యేర్పరచిన యుక్తులు వారి యుదార దేశభక్తిని ప్రకటించును. ఈ వైఖరి విజయనగరయుగపు సన్మానమునకే తిలకప్రాయమైనట్టిది.

రాజ్యతంత్రజ్ఞానమందేమి, ఆజ్ఞానమును సమయోచితముగ ననుష్ఠించి కార్యసిద్ధి కావించుకొనుటయందేమి, సంగ్రామక్రమమున సామాదిచతురుపాయములను సమయోచితముగ విన్యసించుటయందేమి రామరాజు చన్న రాజన్యవర్గములో నద్వితీయు డనబరగెను. అదివరకు భరతఖండము నేలిన రాజాధిరాజులలో నీత డొక డనునంతటి పేరుగన్నవాడని హీరస్ (Heras) పండితుడు విమర్శించి నిర్ణయించినవాడు. సదాశివుని చెరయందుంచి తాను సింహాసన మెక్కుట యీభూపాలుని శీలమునకు కళంకముగ కన్పట్టునేమోకాని యప్పటి సమయసందర్భముల సమగ్రముగ సమీక్షించితిమేని యావిపర్యాసము కేవలము సామ్రాజ్యసంగ్రహణార్థముకొరకే చేకొనబడె ననుట వ్యక్తమగును. తుంగభద్రయొడ్డున నిల్చి తనయొక్క బాహుదండముచే పైనుండి దిగివచ్చు తురకల నడ్డుకట్టి మరియొక దానిచే దక్షిణాపథమునందలి తీర్థక్షేత్రముల కభయదాన మొసగిన యీరాజన్యుని వ్యక్తిదృశ్యము ఒక్కటియే నాకు విభ్రమాశ్చర్యముల కల్గించునట్టిది. ఇట్టి శాస్త్రసాహసముల నిపుమ హిందూమహమ్మదీయసామరస్యమును ప్రజల మనసున పుట్టించి పోషించవలె నను కార్యదీక్ష ఆమహామహుడు తనలో పెంచుకొన్న దేశభక్తియొక్క సమగ్రతను చూపును. ఇంతటి సామ్రాజ్యసంసారమును నిర్వహించుటయందు విసుగక సందుచేసికొని వీణ నెత్తి స్వయముగ శ్రుతిగూర్చి పాడి రమింపనేర్చినవా డీ నెఱజాణ. సంస్కృతాంధ్రవాఙ్మయమున నారా జలవరించిన రక్తి భట్టుమూర్తివంటి కవిపుంగవుని తన సభాస్థానమున కలంకారముగ ప్రతిష్ఠించి 'రామరాజభూషణు' డని బిరు దొసగిన వితరణ ప్రకటించును. ఈవివిధములైన సన్నాహములందును, వేడుకలయందును పరార్థమును మరువక, వేదాంత చింతనమే గురిగా నంతర్ముఖుడై గురుసన్నిధియందు శాస్త్రవిచారముల సల్పి రాజధానినే వదలి అపుడపుడు విశ్రమించుకొనుట కలవడిన విచారపరు డీ వీరవరుడు. తన జీవితపు సోపానపరంపరలో ఒక్కొక్క మెట్టున నార్షధర్మమునే యనుష్ఠించి వర్తించిన సదా


సి.యస్.వెంకటరావు

చారపరాయణుడు. ఇతనికి తుదకు లభించిన మరణయోగము సహితము అతిసుందరమై ఘనమై యీ క్రింది భారతవాక్యముల కాచంద్రతారార్కముగ లక్ష్యమై పరగునట్టిది:

వసమయూరవృత్తము

"పార నొడ లస్త్రపరిపూతముగ ధీరో
దారతఁ బిఱిందికి బసం బడక ౹ ఏష్య
ద్వైరితతి నొంచి తెగువారగుటమేలు
ర్వీరమణకోటి కని వేదములు సెప్పన్.

కందము

దానాన్యుత్తమ కర్మవి
ధానంబుల బహుయుగంబు లుదాత్తిరణమునం
జా నేర్చువాని ననియొను
మానితగతిఁ బోలవంద్రము మహనీయాత్ముల్.

—భారతము, స్త్రీపర్వము, ప్రథమాశ్వాసము.


శతకమంజరి - భక్తిసంపుటము

వృషాధిప, సర్వేశ్వర, దేవకీనందన, ఒంటిమిట్టరఘువీర, నారాయణ, శ్రీకాళహస్తీశ్వర దాశరథి, రంగశాయి, శ్రీరామతారక, రామచంద్రశతకములు పది యిందు గలవు. ఒక్కొక్క శతకమునకు పెక్కు మాతృకలతో సరిచూచి చేర్చిన పాఠభేదములును, ఆయా శతకకర్తల చరిత్రమును, రచనమును, విషయమును విమర్శించిన విపులమగు పీఠికయును గలవు. ముచ్చటలు గూర్చునట్లు మేలి క్యాలికో బైండు వెల రు. ౧-౮-౦. శతకములు విడిగను దొరకును.

బసవపురాణము వెల 2-8-0

గ్రంథకర్త:— పాల్కురికి సోమనాథకవి   పరిష్కర్త:— వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

పండ్రెండవ శతాబ్దమున వెలసిన శైవమతప్రతిపాదకమగు ద్విపదకావ్యము. ఇందు శైవమతోద్ధారకు డగు బసవేశ్వరునియు, తత్పూర్వులు, తత్సమకాలీనులు నగు శివభక్తులయు చరిత్రములను సరసముగను, పాఠకులు మనసుకరగి తన్మయులగునట్లుగను కవి వర్ణించినాడు. గ్రంథమున మృదుమధురము లగు జానుదెనుగు పలుకుల జాలువార్చి రచనమున ముద్దులు గురిపించినాడు. గ్రంథము భిన్నభిన్న మండలములకు జెందిన పెక్కు తాళపత్రమాతృకలతో సరిచూచి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యమగు పీఠిక (129 పుటలు) ఇందుగలదు. ఆకాలపు టపూర్వసారస్వతచారిత్రకవిశేషముల లెక్కకు మిక్కిలిగ నందు పరిష్కర్త యేర్చికూర్చినారు. ఆధునికకవికుమారుల కిది యత్యంతోపకారకము.



డాక్టరు నిడమర్తి ఈశ్వరప్పగారు

కుసుమ గృహములఁ గష్టించి కూర్చికొన్న
రససమృద్ధిని నాయుంటిపిన నెఱింగి
వచ్చి దోఁచెదవే పట్టపగలె నరుఁడ!
చాటుమాటన కలయు బందిపోటుదొంగ!

పుష్పిణుల యధరసుధను బుక్కుటఁ గొని
వచ్చి దాఁచితి నాయుక్కుపట్టునందు
ఎఱుఁగు మది నీచపుచ్ఛిష్ట మెందఱిదియొ
తగదు నీకన నది దేవతలకె ప్రీతి!

ఖగవాహనుఁడను "జడ్జి"
మొగమోటమి లేక తీరుపునుఁ జెప్పెను మా
కగణితమగు సతిమోపని
"దగ దుచ్ఛిష్ట"మని యనఁగఁ దగ వేలనెదో?

ఏనీతికథలను నెఱుఁగక పెల్లునఁ
జాటమే మాజాతి సంఘబలము?
సాముగరిడిలేక శస్త్రముం బట్టక
మింటఁ జూపమె పోటుబంటుతనము?

కొలతబద్దలు లేక కోణసూచియు లేక
కట్టమే చిత్రపుఁ గదులమేడ?
రసవర్గ తత్త్వచర్చ యొకింతయును లేక
యింటఁ గూరుపమె "పేటెంటు" * తేనె?

వృత్తి ధర్మమునం దఱవీసమైన
నెవరిపాటున కేవాడ నీడు లేదొ
అట్టి మేమన్న ఘనతకుం బుట్టినిండ్ల
మవని మాయన్నమే తిందు రంద అహహా!

ఈఁదురు మీవలె మాలోఁ
గొందఱుసోమరులుహాయిఁ గులుకుచునింటన్!
గొందఱకష్టార్జితములఁ
దిందురు లోకులు హసింప దృష్టాంతముగా.

మేము గణించిన మధువును
దామెల్లరుఁ దిందు రేటి ధర్మము మీకున్?
బానరుఁడు కూర్చు హేమము
"భూమీశుల పాలఁ జేరు"పోలు పందురొకో?

మాధుకరవృత్తి జీవించు మాయెడ నను
కంప లేకగ్గిఁ జూపించి కొంప దోఁచి
పీడనము వెట్టి స్వస్వమ్ము వేడ్క మీఱు
మెక్కునరులార! మీరలు రక్కసులరె.

ఇంచుకయుఁ గష్టమున కోడ ల్వాంచ లేరొ?
జ్ఞానసంపన్నులయి శాస్త్రచర్చ లెఱిఁగి
సేయరాదె విశ్వామిత్ర సృష్టి నొక్క
మధువు మము మించి, మమ్మేల మాపవలయు?

* వేఱొకరు చేయరానిది.

భారతీయ మహిళా మండలి



శ్రీమతి లీలాదేవిగారు

డాక్టరు జి. టి. రెడ్డిగారి సతీమణి. వీరు నర్సారావుపేటలో బెంచి మేజస్ట్రేటుగా నియమింపబడిరి.



శ్రీమతి యస్, జే. రత్నమ్మగారు

దక్షిణార్కాడుజిల్లా తిరుక్కోయిలూరు తాలూకా బోర్డు గుమాస్తాగిరి యీయామె కీబడెను.



శ్రీమతియు.అభయమ్మాళ్ గారు,యం.ఏ.P.H.D.

ఈమె మైసూరు, మహారాణీకళాశాలయం దర్థ శాస్త్రోపాధ్యాయగా నున్నారు. ఈమె లండనులో P H. D. డిగ్రీని బడసినది.



శ్రీమతి బాలాంత్రపు
మహాలక్ష్మీసుందరి కన్యగారు

ఈమె 'హిందూ సుందరి' పత్రికా సంపాదకురాలగు శ్రీమతి బాలాంత్రపు శేషమ్మగారి కొమరిత. కాశీ విశ్వవిద్యాలయమున ప్రవేశపరీక్షలో రెండవతరగతియం దుత్తీర్ణ యాయెను. సంస్కృతాంధ్రహిందీ భాషలయందును ఈమెకు మంచి ప్రవేశము కలదు.



౧. కుమారి దీనా ఫ్రేంరోజు గాంధిగారు

(ఎల్ఫిన్‌స్టను బయస్కోపు మేనేజరు కుమారిత.)



౨. శ్రీమతి హంస దొరైకణ్ణుగారు


ఇంపీరియలు బ్యాంకిలో నుద్యోగమున నున్న శ్రీ దొరైకణ్ణుగారి భార్య.



3. శ్రీమతి కపిలమ్మగారు

అకౌంటెంటు జనరలుగా నుండిన శ్రీ భీమసేనరావుగారి సతీమణి.

ఈ మువ్వురు చెన్ననగరమున గౌరవ-మేజస్ట్రేటులుగ నియమింపబడిరి



చెన్నపురి హైకోర్టు ప్రధానన్యాయమూర్తి సర్ వేపా రామేశం పంతులుగారు

శ్రీ టి. ఆర్. మహాలింగముగారి పెన్సిలు చిత్రమునుండి.

గర్వియగు రాజు

శ్రీ రాజా విక్రమదేవవర్మగారు

కన్న [illegible] గా [illegible]
[illegible] మా [illegible]
[illegible] గాను
[illegible]
[illegible] నిపుణు
[illegible]
[illegible] మా [illegible]
[illegible]

నాట్యకళ

తులాభారము

దేవులపల్లి అప్పల నరసింహముగారు

(శ్రీ మెహెర్ బాబా నాటక కంపెనీవారిచే కుంభకోణమందు గావింపబడిన ప్రదర్శనము.)

"నాటకము దేవతలకు మనోహరమగు నేత్ర యజ్ఞమని బుధులు గణింతురు". ఇది కాళిదాసోక్తి. ముఖ్యముగా భక్తి శృంగారరసములతో నిండియుండు నాటకములకు దేవతలను సంతోషింపజేయు శక్తి గలదు. పురాణప్రసిద్ధులును దేవాంశసంభూతులును అగు స్త్రీ పురుషుల పాత్రలను ఆశ్రయించుకొని భక్తిమాహాత్మ్యము ముఖ్యాదర్శముగా గలిగి శృంగారరసమును సాధనముగా గైకొని యిదివరకు నీ తులాభారకథాంశము దేవ మానవులను సంతోషింపజేసి మానవులను ఉత్తమమార్గమున నడిపింపజాలును.

ఇట్టి నాటకమును ప్రదర్శించుటలో ముఖ్యకృషి చేసిన కపిలవాయి రామనాథశాస్త్రిగారు ప్రధానులుగా గల మెహెర్ బాబా కంపెనీవారు 19-5-31 తేదినాటిరాత్రి ఆంధ్రభాష తెలియని సభయెదుట ఈ యూరిలో "తులాభారము" అను నాటకమును ఆంధ్రభాషలో ప్రదర్శించుటకు సాహసించి మెప్పు బడసిరి. జగద్విదిత మగు రామనాథశాస్త్రిగారి పాటలున్నూ పద్యములున్నూ, రుక్మిణీవేషధారియగు రఘు రామయ్యగారి వేణువు లేకనే చేతివ్రేళ్లతోనే వేణుగానముచేయు చక్కని నేర్పున్నూ కొనియాడబడినవి. రామనాథశాస్త్రిగారి స్వరము గ్రామఫోనులోనున్నంత లక్షణముగా వినపడలేదని మాత్రము చాలామంది అనుకొనిరి. సత్యభామ రామతిలకమ్మగారు గొంతు సన్ననిదైనను స్త్రీభావప్రదర్శనమునందున్నూ, పాటయందునుకూడా మెప్పునొందిరి. భాష తెలియనిసభను విశదమగు నుచ్చారణచేతను, గానకౌశలముచేతను వీరలెల్లరో రంజింపగలిగిరి. ఆంధ్రనటులు తమిళసభను మెత్తమిూద రంజింపజేయగలిగినందుకు ఆంధ్రుడనగు నేను ఈ వ్యాసము మూలముగా నటులను, కంపెనీవారిని అభినందించుచున్నాను.

కాని కళాభిమానులను ఖిన్నులను చేయు కొన్ని యంశములు ముచ్చటింపవలసియున్నవి. ప్రదర్శనమందు ఇది నాటకమా, పాటకచ్చేరియా యను సందియము చూపరులకు కలుగుట నాటకమునకు మూలచ్ఛేదము గాదా? పాట ప్రధానమగు నాటకములను ఇంగ్లీషు వాఙ్మయమున వేఱుగా "ఆపెరా" లని నామకరణము జేసియుందురు. "సంగీతనాటకము" లని మన ఆంధ్ర వాఙ్మయమునను గలవు. వీటియందు సంగీతము ప్రధానాశయము. దాని కనువగునట్లు అతితీవ్రములు లేక అతిలలితములు, అత్యద్భుతములు నగు కథాపట్టులు ఆవశ్యకములు. ఇట్టి పట్టులు గల కథల నీ సంగీతనాటకములందు వస్తువులుగా గ్రహింతురు. నాటకములన్ననో మానవజీవితప్రతిబింబమునే ముఖ్యాదర్శముగా గలిగియుండును. ప్రకృతి ననుకరించు పాత్రపోషణము, సంభాషణము, కథాపట్టులు ఇట్టివానికి ఆవశ్యకములై యుండును. వీటిలో సంగీత ముండవచ్చును. శృంగారాది భావములు తీవ్రములగుటచే విస్తరించి తెలుపుట అవశ్యమగు పట్టులయందు పద్యములు ఉపయోగింపబడు చోటులయందును కొంచెము సంగీతసాహాయ్యము నపేక్షింపవచ్చును. గాని నాటకములందు రాగతాళ సహితమగు సంగీతమును తరుచుగా జొనుపుట దోషము గాని గుణము గాదు. ఈ తులాభారప్రదర్శన మిట్టి దోషమును ముఖ్యముగా గనుపరచెను. ఈ దోషము నటకుల యభిరుచులవలన అధునాతన రంగమున సంభవించుచున్నదా లేక ప్రేక్షక సభికుల యొక్క అభిరుచులవలన సంభవించుచున్నదా? తప్పెవరిదైనను దిద్దుకొనవలసినదే. కళాధిదేవతోపాసన

నిష్కళంకము గానిచో సభికులను, నటకులను, దేశమును వింతమార్పుల నొందించును. దేవతల కానందము కలిగించుటకుబదులు "ఇదియా మానవలోకము" అను నట్లు విసుగును, విచారమును కలుగజేయును.

అదియునుగాక, శ్రుతివాద్యము మొదలగునవి రంగస్థలమునందలి గానమునకు అనుకరణములు. ఇవి గానమును ముంచివేసి గానమందలి మాటలను శ్రోతల చెవులలో బడకుండ నీకాకు చేయున ట్లుండకూడదు. మృదంగము, సన్నాయి, పిడేలు ఇట్టి యనుకరణము వెనుకనాడబడి పెద్ద సభలకు తగినట్లు హార్మోనియము అమర్పబడినది. ఇది రంగమున కొకప్రక్కను సభికులకు కనుబడకుండా అమర్చబడినచో నిజముగ అనుకరణమే అయియుండి పాటకు తోడ్పడి మనోరంజకముగా నుండును. వీధినాటకములయందుగూడ తాళము, మృదంగము, సన్నాయి ఒకప్రక్కకు ఒదిగి నిలుచుండుట ఆచారము. మహారాష్ట్రి, పార్సీ నాటకములయందు కూడా నిట్టి యాచారమే యున్నట్లు నాకు జ్ఞాపకము. ఈ యూరి కాలేజీయువకులు సంస్కృతనాటకములాడినప్పు డిట్టి వాడుకయే గూంచితిని. ఎంతయు శ్రుతిరంజకముగా నుండెను. ఆంధ్ర తమిళ నాటకప్రదర్శనములందు ఈరీతి మార్చబడి హార్మోనియము నటకులకు శ్రోతలకు నడుమ నమర్చబడుట కేమికారణమో రంగగానచతురులును, రంగవిమర్శక చతురులును ఊహించి తగిన మార్పుచేయుదురు గాక!

నారదపాత్రము భక్తిపాటలకు ప్రసిద్ధమైనను కథాసందర్భమేమియు లేకయే రంగస్థలమున చరించుట, కూర్చుండుట మొదలగునవి రంగనియమములకు విరుద్ధము. ఇది నటకుల తప్పే. నారదవేషము గూడా దేవముని, నరముని, గోసాయివేషము లన్నిటికిని తప్పి యున్నది. అయినను ఒకవిధముగ ఇంపుగనే యుండెను.

ఇంకొకటి: రుక్మిణీ పాత్రధారి రంగస్థలమునకు తనచేటితో వచ్చి సభ నొకింతసేపు తిలకించి తిన్నగా హార్మోనియమునకు దగ్గరగావచ్చి హార్మోని చేతివ్రేళ్లతో పిల్లనగ్రోవి గానమును చేసెను. కాని దీని కెట్టిసందర్భమును లేకపోయెను. చేటితో సంభాషణయును లేదు. సంభాషణమువల్ల తన మనోహరుడు దగ్గర లేనందున అతనికి ప్రియమగు వేణుగానమును అనుకరించి ప్రొద్దుబుచ్చుచున్నట్లు తెలుపుచు జేసినయెడల నీ గానమునకు చక్కని సందర్భము అమరియుండెడిది. ఇదియును నటకులలోపమే అయియుండవచ్చును. గ్రంథకర్తయిట్టి పట్టును సందర్భశూన్యమును అర్థశూన్యమును ఒనరించునని నమ్మజాలను.

నీచపాత్రములును, మధ్యమపాత్రలును ఎట్టిసందర్భమును అవసరమును లేకుండనే రంగమున అటునిటు పరుగిడుచుండుట మిక్కిలి అసహ్యముగా నుండెను. వీథినాటకములయందు గూడ నిట్టి నియమోల్లంఘనమును నేను చూచియుండలేదు. ఈనటకులకుగాని, వీరికి నటనాభ్యాసము చేయించినవారికి గాని నాట్యకళయందు సరియైన గౌరవములేదని దీనివలన తెలియుచున్నది. ఇక విదూషకుని మాటలకుగాని, కుచేష్టలకుగాని కథాంశముతో నెట్టిసంబంధము లేదు; సరికదా, చివరను ఈ విదూషకుడే చెప్పడగిన వస్త్రాదివేషములమార్పు లేమియు లేకుండ త్రాగుబోతు మంగలిగా రంగమున విజృంభించుట నాటకమున కంతకును కళంకమును తెచ్చినదని నుడువుటకు చాలా చింతిల్లుచున్నాను. ఈతడే "నేను రెండవబెఫ్లాలో" అని సాభినయముగా నొకసారి పాడ నారంభించగా సభికులు కోపమును, అసంతృప్తిని బిగ్గరగా తెలుప సాహసించిరి. నటకు లిట్లు నిర్లక్ష్యముగా బాధ్యతను గుర్తెరుగకుండా వ్యవహరించుచో రంగస్థలము కళాధిదేవతోపాసన కనువగు నాలయముగ నుండనేరదు. కళాభిరుచి నెన్నటికిని పెంపొందజేయ జాలదు.

నటుడు వేషధారియని యెల్లరకును దెలియును. కాని కొంతవరకు ఆవేషము పాత్రమునకు తగియుండవలెను. ఆదర్శనీయముగ నుండవలెను. కృష్ణవేషమునందు తప్ప తక్కిన వేషములలో పాత్రౌచిత్యము గనుపడలేదు. రుక్మిణీసత్యభామల వేషములు రాణులకు తగినట్లు ఎంతమాత్రము గనుపడలేదు. ఈ కంపెనీవారు నటాలంకరణము, రంగాలంకరణము—వీనియందు ఔచిత్యము నేమాత్రమును గమనించినట్లు తోచదు. పోలుగూడ

లభించుసామగ్రిని తమ ఆదర్శమునకు తగినట్లు ఏర్పాటుచు కొనవచ్చును. అట్టి ఊహ వీరికి ఉన్నట్లు వీరి ఏర్పాటుల వల్ల కనుపడలేదు. అవస్థకు తగినట్లు పాత్రములకు కొంత వరకైనను వేషము మార్పు చేయవలసి యుండును. అట్టి దేమియు జరుగలేదు. వేశ్యాపాత్రమునకును, రాణి రుక్మిణికిని దుస్తులయందు వ్యత్యాస మేమియు చేయబడలేదు. వేశ్యాపాత్రమునకు తగని నటుని ఆనటనకు నియోగించియు, ఆపాత్రమునకు నృత్యసమయమున నుండతగిన ప్రసాధనవిధిని సమకూర్పకయు సభికుల కేవగింపు కలుగ జేసిరి. మాధుర్యముగాని, సమయౌచిత్యము గాని లేనటువంటి యీవేశ్యాపాత్రము యొక్క నృత్యమును, పాటలను రెండుసారులు రంగమున ప్రవేశపెట్టుటలో సభికుల మనమునుగాని, నాటకకళ యొక్క ముఖ్యాశయమును గాని, తమకంపెనీప్రతిష్ఠను గాని యీనాటక సమాజమువారు గమనించిన ట్లగుపడదు. రఘురామయ్యగారి గానకౌశలము ఇట్టి ప్రదర్శనలోపములవలన సభికులకు గలిగిన ఏవగింపును కొంతవరకు అణచుటకు కారణమాయెను. కాని అదియును హారస్థితముగాని మణివలె తగిన శోభను పొందజాలక పోయెను.

పైని పొందుపరచిన ప్రదర్శనలోపములు గాక నాటకమునందలి యొకపెద్దలోపముగూడ నాకు కనుపడినందునను, అది సాధారణముగా ఆంధ్రనాటకములందు కనుపడుచున్నందునను ఇంచుక దానిని గురించి యీ సందర్భమున ముచ్చటించుచున్నాను. వచన సంభాషణ కన్న పద్యములు ఎక్కువగా నుండెను. ప్రదర్శనము సులభమగుటకొరకు నటులు కొన్ని భాగములను వదలి యుండవచ్చును. కాని సంభాషణ లెక్కువగుటచే నాటకమునకు జీవకళ తగ్గెను.

సత్యభామ తనయింటికి వచ్చెనని విన్నపుడు "ఏమిది సత్యభామ..." యను నొక ఉత్పలమాల పద్యమును ప్రయోగించుటకన్న తన సదయోదారభావములను వచనమున వెల్లడించుట స్వాభావికముగను ఇంపుగను నుండెడిది. సవతిని దెప్పుటయందు ఆమెకు ఇష్టము లేనటుల సందర్భమువల్లను, నడవడివల్లను తత్సమయమున చేష్టలవల్లను తెలుపబడెను. అట్టి ఉద్దేశమున్నచో పద్య ముపకరించును. నిండు దయాస్వభావముతోను ఆతురతతోను ఆదరించునపుడు పద్యము భావమునకు అడ్డుతగులును. చీటికిమాటికి పద్యములల్లుట కవిత్వగౌరవమును తగ్గించును. నాటకములో భావములు అతిశయలాలిత్యమునుగాని, తీవ్రతను గాని పొందునపుడు పద్యములు ఉచితముగానుండును. నాటక సంభాషణకు వచనము తగిన ఔన్నత్యమును ఇవ్వజాల దని తలంపబడుచో వచనసదృశములగు ద్విపదలను వాడతగును. ఉత్పల చంపక శార్దూలాది వృత్తములు భావములు విజృంభించు పట్టుల యందుమాత్రమే గనవంతములుగ నుండునని నా యభిప్రాయము. సంస్కృతనాటకములయందు ఈ విధానము గననగును. షేక్స్పియర్ నాటకములయందు ఉత్తమ పాత్రసంభాషణల కుపయోగింపబడిన బ్లాంక్ వెర్స్ (Blank verse) ఉన్నతి వచన సరళినే గలిగియుండును. దీనిలో క్లిష్టకవిత్వ పద్యసరళి భావముల కలవరమున్నచోటులయందుమాత్రము గనుపడును ఇప్పటి యింగ్లీషునాటకములలో పద్యప్రయోగము మృగ్యము. ఈ తులాభారనాటకకర్తయే సత్యాకృష్ణులు ఉద్యానవనవిహారము జేయు సీనులో అలంకారసంభృత మగు గద్యనే ఉపయోగించియున్నారు. అందులో కొన్ని పద్యములుండిన బాగుండెడిది. నటులు వదలిపెట్టిరేమో నాకు తెలియదు. ఈనాటకమును నేను చదివియుండలేదు.

ప్రదర్శనము చూచుచున్నంతసేపు నాకు గోచరించిన లోపములను, నాటకమునకును గానమునకును ఉండతగిన సంబంధనియమములను గురించి యీవ్యాసమున వ్రాసితిని. సాహిత్యప్రియుడ నగుటచేతను, ఆంధ్రనాటకకళాభివృద్ధిని కోరుచున్నవాడ నగుటచేతను నేను ఈ వ్యాసమున వ్రాసిన అభిప్రాయములను సాహిత్యవిచక్షణులును, నాటక కళాకోవిదులును, రామనాథశాస్త్రి గారినిబోలు ప్రసిద్ధ నటవరులును ఆదరముతో గ్రహించి విమర్శించి, ఆంధ్రనాటకరంగమును దేవమానవమనోహరముగా నుండునట్లు జేయుదురుగాక యని కోరుచున్నాను.

బృందావనమునం దొకరాత్రి



ఆంధ్ర మహాసభలు, 1931 - గుంటూరు

పదునెనిమిదవ ఆంధ్రమహాసభ

28-6-1931.

శ్రీయుతులు వరాహగిరి వెంకటజోగయ్య పంతులుగారు, అధ్యక్షోపన్యాసమున ఆంధ్రుల పూర్వపుటున్నతస్థితిని చాటిచెప్పిరి. ఇప్పటి హీనస్థితికి కారణము నిట్లు నుడివిరి:

ఇట్టిగొప్పస్థితి గల మనదేశమునకు ప్రస్తుత హీనస్థితి ఈస్టు ఇండియా కంపెనీవారు మనదేశ ప్రభుత్వము వహించి నప్పటినుండి ఆరంభమాయెను.

వారు మన శాస్త్రపరిశ్రమమును, నౌకాపరిశ్రమమును అనేకపన్నులు వగైరాలు విధించియు, నితర ఉపాయములు బన్నియు, నిర్మూలము జేసిరి. ఇంతేగాక లేనికారణములు గల్పించి, మనలను సైన్యమునుండి తొలగించి మన సాహసశౌర్యములను, యుద్ధచాతుర్యమును క్రమేణ తగ్గుమార్గముల నవలంబించి మనలను పిరికిపందలుగ జేసిరి. సైన్యములనుండి తప్పించుటయేగాక మనలను రాజ్యాంగవిధానములలో (కరల్ అడ్మినిస్ట్రేషనులలో) గూడ పూర్వీగల అన్ని ఉన్నతపదవుల నుండి తప్పించిరి. యీవిధముగ మన స్వతంత్రయోచనాశక్తులను నాశనము జేసిరి. మన హైందవదాస్యము పూర్తిజేయుటకు మనకు పాఠశాలలు వగైరాలలో జెప్పువిద్యయే కారణము. పాఠశాలలోని చిన్నతరగతుల నుండియు బ్రిటిషువారు హైందవులకంటె గొప్పవారనియు, శూరులనియు, విద్యావంతులనియు దెలుపు పుస్తకములను చదివించి మనయొక్క న్యూనతను బ్రిటిషువారి ఔన్నత్యమును, ఉగ్గుపాలతో బోధించిరి. బ్రిటిషు శూరుల చరిత్రలను జదివించిరి. మనశూరుల గుణసంపత్తులను తెలుపు చరిత్రలను వెనుకబెట్టిరి. ఈచర్యవలన హైందవ స్థైర్యస్థైర్యములు చెడి దాస్యభావము వృద్ధియయి విదేశీయుల రాజ్యపరిపాలనవలన గలుగు హీనస్థితినిగూడ మనకు స్వాభావికమని భ్రాంతిపడుచుంటిమి.

మరల పూర్వపుటున్నతస్థితికి వచ్చుటకు గ్రామపునర్నిర్మాణపద్ధతి యత్యావశ్యక మనిరి. అందుకు ముఖ్యములగు సాధనములివి అనిరి:

1. గ్రామపంచాయితీలు, 2. నడాకులు నేత మొదలగు పారిశ్రామికములు, 3. వ్యవసాయము, 4. విద్య, 5. పారిశుద్ధ్యము, 6. సహకారోద్యమము మొదలగునవి.

తరువాత నా సాధనముల తత్త్వమును చక్కగా వివరించిరి.

తదుపరి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను నొక్కిచెప్పిరి. ఆంధ్రోత్కళ సమస్యను గూర్చి విరివిగ చర్చించుచు గంజాము మండలమునందలి ఆంధ్రులను, ఆంధ్రరాష్ట్రమునందే చేర్చుటావశ్యకమని గట్టిగా చెప్పిరి.

కడచిన సంవత్సరకాలమున సంప్రాప్తించిన దేశనాయకుల మరణములను గూర్చిన విచారపు తీరుమానములు, ఒకటిరెండు అభినందనపు తీరుమానములు నయినతరువాత కొన్ని ముఖ్యము లగు తీరుమానములను గావించిరి.

తీరుమానములు

స్వరాజ్యనిర్మాణమునకు భాషాప్రయుక్తరాష్ట్రము లావశ్యకములుగాన రాబోవు రాజకీయపుసంప్రతింపులలోను, రాజ్యాంగనిర్మాణమునందును ఆంధ్రదేశమును ప్రత్యేకరాష్ట్రముగ నిర్మించు నేర్పాట్లు గావింపవలెనని యీసభవారుమహాత్మగాంధిగారికివిన్నవించుచున్నారు.

ఆంధ్రమహాసభను ఆంధ్రరాష్ట్రీయసభతోపాటుగాక ప్రత్యేకముగ నికముందు జరుపుట కేర్పాటు చేయవలయు ననియును, ప్రతిమండలమునందును ఆంధ్రమహాసభా స్థాయిసంఘమున కనుబంధసంఘము లేర్పాటు చేయుచు, సభలను చేయుచు, సత్వరముగా ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకుగాను తీవ్రమైనప్రచారము చేయవలయుననియును, ప్రతిమాసమునందును నొకసారియైనను స్థాయిసంఘము గూడవలయుననియును, మొదటిసమావేశము మద్రాసునందు ఆగస్టుమాసమునందు జరుపవలయుననియును ఈసభవారు తీర్మానించుచున్నారు.

ఆంధ్రమహాసభా స్థాయిసంఘము: అధ్యక్షులు: శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావుగారు; కార్యదర్శులు: శ్రీయుతులు పుల్లెల శ్యామసుందరరావుగారు, సుసర్ల నృసింహంగారు; శ్రీయుతులు కొండ వెంకటప్పయ్యపంతులుమున్నగువారు మరిముప్పదినలుగురుసభ్యులు.

పంద్రెండవ ఆంధ్రరాష్ట్రీయమహాసభ

గుంటూరు 27-6-1931.

శ్రీ టంగుటూరి ప్రకాశము పంతులుగారు తమ యధ్యక్షోపన్యాసమున భావిరాజ్యాంగవిధానమునకు వలసిన దేశాభివృద్ధికరములగు పెక్కువిషయములనుగూర్చి చర్చించి తమ యమూల్యాభిప్రాయములను వెల్లడించిరి. భాషాప్రయుక్తరాష్ట్రవిభజన మత్యావశ్యకమని సిద్ధాంతము చేయుచు నిట్లు పలికిరి.

భాషలనుబట్టి దేశమును వివిధరాష్ట్రములుగ విభజించుటయే ఫెడరలువిధానమునకు మూలాధారము. మొదటి రౌండుటేబిలుసభకు వెళ్లిన ఆంధ్రప్రతినిధులు ఎవ్వరును యీవిషయము గూర్చి ప్రస్తావింపకుండుట చాల విచారకరము. పర్లాకిమిడిరాజాగారు ఉత్కళరాష్ట్రమును విడదీయగోరిరి. సింధురాష్ట్రమును, సరిహద్దురాష్ట్రమును విడదీయవలెనని సర్ జానుసైమనుగారు వాదించిరి. ఈ రెండువిషయములపట్లను రౌండుటేబిలు సభవారు సుముఖతను జూపిరి. అట్టిచో రౌండుటేబిలు సభయందున్న ఆంధ్రులుగాని ఇతరులుగాని, భాషాప్రయుక్తరాష్ట్రవిభజనముగూర్చి తొలుదొల్త ఆందోళనము ప్రారంభించినవారు ఆంధ్రులేయను విషయమును ఆసభలో తెలుపకుండుట మిక్కిలి శోచనీయము. ఆంధ్రరాష్ట్రమును విడదీయవలెనను ఆందోళన వీటన్నింటికన్న పూర్వమే ప్రారంభింపబడినదని వారు తెలుపలేదు. ఈసిద్ధాంతమును వెనుక రాష్ట్రీయశాసనసభవారును, భారతశాసనసభవారునుగూడ ఆమోదించియుండిరి. ఇందులకు ప్రతికూలురు కొందరపుడును, ఇపుడును కలరు. ఇకముందుగూడ నుండగలరు. కాని దేశముమీద అధికసంఖ్యాకులు ఆమోదించియేయున్నారని చెప్పకతప్పదు. కాంగ్రెసువారు పదేండ్లకుపూర్వమే యీసిద్ధాంతము నంగీకరించి రాష్ట్రవిభజనము గావించియున్నారు. భాషాప్రయుక్తరాష్ట్రవిభజన మత్యావశ్యక మనుటకు కాంగ్రెసువారు ఈపద్ధతి నవలంబించుటయే ముఖ్యనిదర్శనముగ నున్నది. భాషాప్రయుక్త రాష్ట్రవిభజనము కోరినచో నూతనరాష్ట్రనిర్మాణము చాల ఆలస్యమగుననియును, అందువలన ఫెడరలువిధానములులోనుంచుట ఆలస్యమగుననియు గౌ॥ వి. ఎస్. శాస్త్రిగారు మున్నగువారు భయపడినట్లు తోచుచున్నది. అది నిజమే అనుకొనినను నూతనరాజ్యాంగవిధాన మేర్పడిన కొంతకాలములోగా భాషాప్రయుక్త

రాష్ట్రవిభజనము అమలులోనికి రావలెననుమరతు చట్ట ములో చేర్చుటకు నాకట్టి ఆభ్యంతర మగపడదు. అందుల కిపుడైన కాలాతీతము కాలేదు. కావున ఇట్టి మరతును చట్టములో చేర్చవలె నని గాంధిమహాత్మునకు మనము సూచింపవలసియున్నది. ఈమరతుచేర్చుటవలన నూతనరాజ్యాంగవిధానము అమలులో పెట్టుట కభ్యంతర ముండదు.

ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులుగ నియమింప బడినవారు తమధర్మమునుగుర్తించి సరిగా నిర్వ హింపకపోవుట చాల విచారకరము, లజ్జాకర మును. ప్రజలలో నధికాంశము కోరువానిని సంపాదించుటకు ప్రయత్నించుట ప్రతినిధుల పని. ప్రజలకోరికలు తమకిష్టము లేకున్నను, ప్రజలకోరికలనుగూర్చి చర్చింప తమకు ధైర్య ము చాలకున్నను, ప్రతినిధులు తమప్రాతినిధ్య మును మానుకొనుట సమంజసము.

అజ్ఞానమును, విశ్వాసమును కారణ ముగా పుట్టిన హిందూమహమ్మదీయభేద మంతరింపవలయుననిరి. సమష్టినియోజకవర్గ ముండుటయే శ్రేయమనిరి. సంఘవిభేదము లంతరింపవలెనని చెప్పుచు నిట్లు నుడివిరి :

భారతదేశమున ఒక్కజాతీయత యేర్పడవలెనని నను, మనమందరము ఏకముఖముగ పనిచేయవలెనని నను, మతవిషయమగు దురభిమానము పూర్తిగ వదలవలె నని ప్రతిహిందువును, మహమ్మదీయుడును స్పష్టముగ గ్రహించుట యవసరము.

మారకపు రేటు షి. 1 పె. 4 నుండి షి. 1 పె. 6 కు హెచ్చించుటయే భారతదేశ ముయొక్క ఆర్థికదుస్థితికి కారణమని పేర్కొ నిరి. ఆరేటు మరల తగ్గినయెడల దేశదారి ద్ర్యము తొలగుననిరి. భారతదేశము స్వాతం త్ర్యమును బడయుటకు సత్యాగ్రహమే శర ణ్యమనిరి. సత్యాగ్రహ విధానమునకు భార తీయులు చక్కగా తయారయి యున్నారనిరి. బ్రిటీషువా "రీదేశములో నధిక వ్యయము తోగూడిన సైన్యమునుంచుకొన వలసిన యవ సరముండగూడ" దనిరి. ఎల్లజాతులయు, తర గతులయు ప్రజలయొక్కయు హక్కులు సమానముగ నుండవలయుననిరి.

భాషాప్రయుక్తరాష్ట్రవిభజనము, బర్మా తిరుగుబాటు, బర్మా ఆంధ్రులు, గాంధి-ఇర్విను ఒడంబడిక భంగము, శాంతియుతమగు పికెటిం గు, ఖద్దరు, గ్రామోద్యోగుల పునరుద్ధరణము, గ్రామపునర్నిర్మాణము మున్నగు వానిని గూర్చిన తీరుమానములు కావింపబడినవి.

ఎనిమిదవ ఆంధ్ర హిందీమహాసభ – గుంటూరు (27-6-31)

అధ్యక్షుడు: శ్రీరౌత రామచంద్ర వామననాయక్ గారు

ముఖ్యములగు తీరుమానములు

ఆంధ్రదేశములో హిందీభాషను అభిమానభాషగా ప్రవేశపెట్టిన హైస్కూళ్లయొక్కయు, కాలేజీలయొక్కయు అధికారులను యీసభవారు గభినందించుచున్నారు. ఇంకను ఇట్టి యేర్పాటుగావింపనట్టి పాఠశాలాధికారులు తమపాఠశాలలందు వెంటనే యిట్టి యేర్పాటు గావింపవలసినదిగా గోరుచున్నారు.

గ్రామములందు నివసించుచున్న ప్రజలు హిందీ నేర్చుకొనుటకు కధికోత్సాహమును జూపుచున్న కారణమున తాలూకాబోర్డు అధ్యక్షులందరు తమక్రింది నున్న ప్రాథమికపాఠశాలలందు హిందీయుపాధ్యాయులను నియమింపవలసినదిగా ఈసభవారు సూచించుచున్నారు.

ఆంధ్రదేశమున కంతకు నొక ప్రత్యేక హిందీప్రచారకార్యాలయము మదరాసు మూలముచేత దక్షిణభారత హిందీప్రచార సభవారు బెజవాడయం దొకకార్యాలయశాఖ నేర్పాటు చేయవలసినదిగా యీ సభవారు గోరుచున్నారు.

భారతదేశముయొక్క వాణిజ్యరాజకీయసారస్వతసంబంధము లగు వ్యవహారము లన్నిటియందును గూడ ఆంధ్రయువకులు పాల్గొనగలుగుటకు హిందీభాషాజ్ఞానము అత్యంతావశ్యకమని యీసభవా రభిప్రాయపడుచున్నారు. కాబట్టి ఆంధ్రదేశమందలి అన్ని పాఠశాలలందును, కళాశాలలందును హిందీభాషను నిర్బంధింపవలసినదిగా మద్రాసుప్రభుత్వమువారికిని విశ్వవిద్యాలయాధికారులకును ఈసభవారు విన్నవించుచున్నారు.

ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెసుసంఘములో సభ్యులుగా నెన్నుకోబడగోరువా రందరికిని హిందీభాషాజ్ఞానమును నిర్బంధింపవలసినదిగా యీసభవారు రాష్ట్రీయకాంగ్రెసుసభవారిని గోరుచున్నారు.

అయిదవ ఆంధ్ర గాయకమహాసభ - గుంటూరు, 27-6-31

అధ్యక్షులు బ్రహ్మశ్రీ అజ్జాడాదిభట్ల నారాయణదాసుగారు

ముఖ్యములగు తీరుమానములు

'సరిగమపదని' యను స్వరకల్పన సభలలో బొత్తిగాపనికిరాదని చెప్పువారి మాటలను నిరసించుచు సమయానుకూలముగా స్వరమును సభలలో నుపయోగించుటయే పాటకునికి నుత్తమమార్గమని ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు సంగీతమునుగూడా తమవిద్యాప్రణాళికయందు చేర్చినను ఆంధ్రదేశమున కళాశాలలయందును ఉన్నతవిద్యాలయములయందును నిప్పటికిని ఆచరణ పెట్టలేదు. కాన వెంటనే అమలు పెట్టుటకు ఆంధ్రయూనివర్సిటీవారిని ఈసభవారు కోరుచున్నారు.

గ్రామఫోను సంగీతరికార్డులమీదను, విదేశీయులచే తయారుచేయబడ్డ సంగీతపరికరములమీదను పన్ను వేశి ఆరాబడిని దేశీయసంగీతమునకై వినియోగించవలెనని గవర్నమెంటువారిని ఈసభవారు కోరుచున్నారు.

పదునాలుగవ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ

గుంటూరు (30-6-1931)

శ్రీయుత బుఱ్ఱా శేషగిరిరావుగారు విజ్ఞానదాయకములగు విషయములు బహుళముగ గల తమ యధ్యక్షోపన్యాసమున గ్రంథాలయాభివృద్ధినిగూర్చి పెక్కుసలహాల నొసగిరి. గ్రంథాలయముల ప్రకృతస్థితి నిట్లభివర్ణించిరి:

మరియొక సంగతి. ఈ యుద్యమము ప్రారంభింపబడిన రోజులలో ఒకరినిచూచి ఒకరుగా పలుతావులలో గ్రంథాలయములు స్థాపించిరి. క్రీడాసంఘములు, వినోదపు కాలక్షేప క్లబ్బులు, యువజన సంఘములు, నాటకసభలు మున్నగు విలాససాధనసమాజము లేర్పడినట్లే, అదియొక విలాసముగానో, నాగరికతా సూచికగానో, మరియొక వ్యాసంగమో, వ్యాపారమో లేకనో, నలుగురిలోనూ పెద్దలనిపించుకోవలె ననియో గ్రామికులను కొందఱజ్ఞానులు పెట్టుబడి పెట్టి యున్నచోట్ల గ్రంథాలయ స్థాపనమునకు తోడ్పడి వారు తప్పుకొనిరి. అంతటితో నంతవరకు వాని జీవితములు సమాప్తి గాంచినవి. కాని యట్టి గ్రంథాలయములు జ్ఞానపరులగు నియంతలు లేక శీఘ్రముగా క్షీణించినవి. దానం జేసి యజ్ఞానులగు ధనికులవలని యార్థిక ప్రోత్సాహ మీయుద్యమమునకు సన్నగిల్లినది. ముచ్చటకొరకు తెరువబడిన గ్రంథాలయములు కొన్ని కొన్నిచోట్ల విలాససంఘముల యువజనుల పేకాటరంగములై చిక్కియు చిక్కుమను వన్నె దక్కియున్నవి. ఇట్టివే "రిక్రియేషను క్లబ్బు"లను కబుర్ల క్లబ్బుల యధీనములోనున్న గ్రంథాలయములు. అవి జీవచ్ఛవములై కొన్ని గ్రామములలో కలహకారణములు గూడ నగుచున్నవి. గ్రామమునందలి యైక్యతయు విశిష్టతయు తమ జ్ఞానవిన్యాసవిధానముల వలన కాపాడి పెంపుచేయగల గ్రంథాలయములే వాటికి భంగము వాటిల్లజేయుట గలచోట నట్టి గ్రామాభిమానులు తగినచర్య తీసికొని వాటిని బలపరచుటయే యుత్తమమని తోచకమానదు. అట్టి ప్రయత్నములో గ్రంథాలయోద్యమ కార్యకర్తలును సాయముచేయుట ఘనకార్యమే. ఇంత కఠినముగా నీయవసరమున నేల చెప్ప సాహసించితిననగా కొన్ని గ్రామములలో ప్రభుశక్తియుతులను పెద్దలిట్టి కలహకారణములుగా గ్రంథాలయములను దండియుంచుట నాస్వానుభవములోనికి వచ్చినదిగనుక. కాగా గ్రంథాలయములను జనోపయోగకరములుగా చేయగలుగు వాటిని స్థాపించువారి భావనలు, ఆశయములు, ఉత్సాహము, కార్యదీక్ష, జ్ఞానపరిపక్వము మున్నగు గుణములపై నాధారపడియున్నది. జ్ఞానపరిణతి లేని పాలకవర్గము చేతిలోనున్న గ్రంథాలయ ముండినను లేకుండినను నొక్కటేయగును. "ప్రజయార్తియెరుగని ప్రభువు నాకమునుండి వచ్చెనేమి పోయెనేమి" యన్నట్లు "ప్రజలశక్తుల ప్రకటింపజాలని పుస్తకాలుండేమి పోయేనేమి" యనవలసివచ్చును. లయిబ్రరీసంఘముల నేర్పరచు మార్గములను గూర్చియు పుస్తకసంపాదన విధానములను గూర్చియు గ్రంథపట్టికలు తయారుచేయుటను గూర్చియు లయిబ్రరీ వార్షికోత్సవాదికృత్యములను గూర్చియు నుపన్యసించు మన కాలములో నొక సదుపాయమైనను మన గ్రంథాలయోద్యమ నాయకులు యే గ్రంథమెట్లు చదివిన లాభించునో, ఏ గ్రంథమందేమి మాధుర్యమున్నదో చదువవలెనని ప్రఖ్యాతిగాంచిన కావ్యములలో నట్టి విజ్ఞానవిశేషములు గలవో బోధించుటలో వినియోగపరచి యుండిన మన గ్రంథాలయోద్యమము ప్రస్తుతపు హీనస్థితికి వచ్చియుండకపోవును.

గ్రంథాలయములలో జ్ఞానదాయకములగు గ్రంథములకు స్థాన మధికముగా లేకుండుట విచారకర మనిరి. సుజ్ఞానదాయకములగు

గ్రంథములకే స్థానమును గలిగించవలయునని గ్రంథాలయాధికారులను హెచ్చరించిరి. ఈ పట్టుననే భారతినిగూర్చి యిట్లుపలికిరి :

పత్రికలలో "భారతి"కి ప్రచార మెక్కువ. "భారతి" వంటిదిగాని మరియొకరీతిగా సరియైనది గాని వేరొకమాసపత్రిక యాంధ్రమున లేనేలేదు. ఇంతవరకిది ప్రశంసనీయమే....ఎట్లెంత చూపినను తీరదుగాని కలకత్తా మాడర్న్ రివ్యూవలె నుత్తమ వైజ్ఞానిక పత్రికగా ప్రారంభింపబడిన మన "భారతి" క్రమక్రమముగా విలాసలాలసులకు వారికి వినోదము కల్పించు స్త్రీ పురుష భావనలను చేష్టితములను వర్ణించుపత్రికగా మారిపోవుచుండుట ముఖ్యముగా గ్రామములందు నివసించు మన యాంధ్రావళి దురదృష్టపరిణామ మనవలసి యున్నది.

వ్యాపారరీత్యా ఈ మార్పట్టి లాభకారియైనను ప్రజలమనస్సులను విజాతీయములగు నడితెలలోనే లగ్నముచేయు సాధనమైనయెడల నిరూపకనవలాపఠనమువలె భారతీ పత్రికాపఠనమును చిత్తచాంచల్యకల్పనమునకు హేతువగును. పాశ్చాత్యములయందలి యిట్టి గర్హ్య రహస్యములు గ్రహించి గ్రంథాలయాధికారులు పాఠకుల మనంబులను జ్ఞానపరములగు రచనలలో హత్తింపవలసి యుండును.

ఆంధ్రదేశమే యింకను ఉత్తమవిజ్ఞానమును పత్రికలద్వారమున పాఠకులకు ప్రసాదింపదగిన సుస్థితియందు లేకుండుటను వీరు గుర్తింపజాలరైరి. విజ్ఞానధనుల ప్రాపున వెలయుచున్న మాడర్న్ రివ్యూతో భారతి తులతూగ లేదనిరి. అట్లు చేయవలసినవారు దేశమున గల విద్యాధికులు. పత్రికలు కేవలము విద్యాధికుల విజ్ఞానమును దేశీయులకు పంచిపెట్టు సాధనములుమాత్రమే యగును. ఆంధ్రదేశమున విద్యాధికులు పెక్కురు లేకపోయిరి. ఉన్న కొలదిమందియు తమ విజ్ఞానమును దేశమునకు ప్రసాదింపక యుండుట పంతులుగారికి తెలియనిది కాదు.

తరువాత వీరు గ్రంథాలయములకు స్థానికవిభాగములు, అనగా, గ్రామీణనాగరికవిభాగములను సకారణముగ నిరసించినారు. ఇది మెచ్చదగినది. ఇట్టి విభాగ మనర్థదాయకము. ఈవిభాగముకారణమున గ్రామీణులకును, నాగరికులకును విజ్ఞానాభివృద్ధి సమముగా గాజాలదు. గ్రంథాలయములయం దుండవలసిన గ్రంథములనుగూర్చి చెప్పుచు విద్యాశాఖాధికారుల సర్వజ్ఞంమన్యతను పురస్కరించుకొని గ్రంథాలయములకు నిషిద్ధములుగ భావింపబడుచున్న గ్రంథముల విషయమున నిట్లు సెలవిచ్చిరి :

ఇక గ్రంథాలయములకు రాజ్యాంగాధికారుల లామోదింపని గ్రంథములు సేకరింపగూడదని యొక నియమము బాధకమగుచున్నది. "బసవరాజీయ" మను గ్రంథ మేదియో గీదారుకథయో యని భ్రమపడి కాబోలు ఒక మాండలిక విద్యాశాఖాధికారి యొక గ్రంథాలయమునకు నిషేధించెను. ఇట్టినిషేధింపులు సాధారణముగా సూక్ష్మవిమర్శతో జరుగుచున్నట్లు కనబడదు. నిదర్శనములు నాయనుభవములోని విచట చేర్చకున్నచో విద్యాశాఖాధికారుల సర్వజ్ఞత్వమునకు భంగము కలుగును. ఇక నిట్టినిషేధములు జ్ఞానపరులుగాని రివిన్యూ అధికారులు చేయుటకు దిగినచో గ్రంథాలయముల కెట్టి పాట్లు ఘటిల్లునో యూహింపుడు. కనుక ప్రకృతసంపాదనమున గ్రంథాలయములకు గల స్వాతంత్ర్యమును సర్వవిధముల గాపాడుకొనదగియున్నది. దానికి ప్రతిబంధకమగు నెట్టి సహాయమును గ్రంథాలయాధికారు లంగీకరింపగూడదు.

పదపడి గ్రంథాలయాధికారులు, గ్రామస్థులు, గ్రంథాలయములవలన లాభములను గ్రామీణులు జక్కగా బడసి తమజ్ఞానసంపదను పెంపొందించుకొనుటకు నాచరింపవలసిన మార్గముల నిట్లు పేర్కొనిరి:

వృత్తివిద్యలను గూర్చిన గ్రంథములు కొన్ని, ఐతిహాసికములు కొన్ని, ప్రపంచవృత్తాంతబోధకములు కొన్ని, ఉత్తమసాహిత్యగ్రంథములు కొన్నియు నుంచినచో నెట్టి గ్రంథాలయమైనను మిక్కిలి యుపయోగకారి కాగలదు. బడులలో గ్రామమందలి పిల్లలకు లభించు జ్ఞానమును వృద్ధిపరచు గ్రంథములును, గ్రామజీవితమును తగురీతిని సంస్కరింపగలయంశముల నుపన్యసించు గ్రంథములును ముఖ్యముగా పాఠకలోకములోనికి ప్రచారమునకు దెచ్చుటకై గ్రంథాలయాధికారులు ప్రయత్నపడవలెను. అట్టి ప్రయత్నములో ధనసహాయమునకు లోటుండదు.

గ్రామస్థులకు తమతమ గ్రామములందభిమానములును, బాధ్యతలును వృద్ధిపడునట్లుగాను గ్రామచరిత్రలు దెలుపు పుస్తకములును గ్రామపరిపాలనవిధానములను గూర్చిన పుస్తకములును చేకూర్చుకొని గ్రంథాలయములం దట్టి యంశములను గూర్చి ప్రసంగములును కావ్యశ్రవణమును చేయించవలెను. గ్రామములోని పురాతన కుటుంబముల చరిత్రలు సంపాదించి పూర్వులు గ్రామముకొరకు చేసిన దానధర్మములను విశదపరచవలెను.

గ్రామాభివృద్ధికి కావలసిన ప్రత్యేకకార్యములందు కావలసిన జ్ఞానము నిచ్చు గ్రంథములను గ్రంథాలయములోనుంచి వాటినిగూర్చి యవకాశము గలిగినప్పుడెల్ల ముచ్చటించుచుండవలెను. గ్రామస్థులకు తీరుబడి గలతరుణములు కనిపెట్టి పురాణపఠనములుగాని ప్రపంచచరిత్రనుగాని కాలమానస్థితియందలి మార్పులను గూర్చిన ప్రసంగములుగాని గ్రంథాలయములో జమచేసి వారికి వినిపించవలెను. గ్రామమునకు వివిధవిద్యలలో ప్రవీణులను రావించి గ్రంథాలయమందు వారి విద్యాప్రకాశనములకు ప్రోత్సాహ మొసగవలెను. ఇట్లు గ్రంథాలయములను జ్ఞానమార్గమునకు దించినయెడల వాటికి బహుజనసమాదరణమును, గ్రామస్థులకు సత్సాంగత్యలాభమును సమకూరును. సత్సాంగత్యమువల్ల నిర్మోహత్వమును దానివలన చిత్తనిశ్చలతయు కలిగి జీవితము పవిత్రమై నడవడికి మూఢవిశ్వాసముల దాస్యమునుండి విముక్తి కలుగును.

అనంతరము, జాతీయత లోకకల్యాణకరమనియు, జనసామాన్యముమనస్సు జాతీయతయందే లగ్నముకావలెననియు నుద్బోధించుచు నేటి మనయాంధ్రకవిత్వము స్థితి నిట్లు ప్రదర్శించిరి :

మన యాంధ్రకవిత్వము స్థితి చూడుడు. నాలుగు పద్యము లల్లగలయాతడు కవి. పూర్వ ఛందస్సులను కాదని, తా నేర్పరుచుకొన్న ఛందోనియమ మైనను సరిగా పాటింపనేరక, భాషను భావములను విశదపరచుటకుగాక దాచిపెట్టి గ్రహణవీధికి రాకుండాచేసి యంతయును అనవసరమగు విచారసాగరములో ముంచువాడు నవకవి. ఆంగ్లమందలి లిరిక్కు పద్ధతి ననుకరింపబోయి దానితో టాగూరుమహాకవి రచనలయందలి వ్యంగ్యతను జోడీచేయబోయి మన నవకవులు శృంగారరచనలను గావించి భావకవిత్వమని క్రొత్తనామకరణముచేసినారు. ఇది శృంగారమో, శృంగారాభాసమో, శృంగారవికారమో, విప్రలబ్ధమో, శృంగారప్రేరితకరుణమో లాక్షణికులే నిర్ణయింపజాలరు. ఒకటిమాత్రము నిజము. పరాకున పీథిగుమ్మములో కార్యాంతరమున నిలుచు యువతీమణు లీరచనలకు గురియగుచున్నారు, వీథిలో పోవు పిచ్చివాని రాతికి గురియైనట్లు. అయినను ఈరచనలలో మన తొల్లింటి ప్రాబంధికశృంగారకవులు చూపిన తేజముగాని, వైవిధ్యముగాని, చిత్రకళగాని, రసభావభాషానాగరికతగాని, గేయలాలిత్యముగాని, కళారహస్యపాండితిగాని తుదకు మానసతత్త్వవివేచనగాని సరిగా కనబడవు. ఇట్టి కవితలకు పత్రికాసంపాదకుల యనుగ్రహము ప్రకాశనసాధనమగుచున్నది.

"భారతీ" పత్రిక సాముగిరికి యరుగుచున్నది. దానంజేసి జనసామాన్యమునందు తగిన ప్రచారము కలుగుచున్నది. ఇందలి నూతనసత్త్వము 1. వ్యావహారికభాషను ప్రౌఢపద బంధములలో నిర్జించుట. 2. ఉత్తమనాయకనాయికా హృదయ విన్యాసమును మనవాటి వెనుకటి కవుల కట్టించి వర్ణింపబడుట. "వైకో అనడీనసు" మానసతత్త్వ విచారసృష్టిని మాలినయోషల ప్రపంచములో తీరనేరని యింద్రియవాల్యమును భావప్రపంచములో తీర్చుకొన ప్రయత్నించుట యని చెప్పవచ్చును. మన నవకవు లుత్సాహవంతులు, స్వాతంత్ర్యులు, యువకులు, నియమములను శృంఖలములుగా తలచినారు, సనాతనాచార కోమలభ్యాసయులు, ప్రౌఢప్రపంచమును నిర్జింపవలెనని యుద్విగ్నులైనారు, ప్రతిభావంతులు, పేరు ప్రతిష్ఠలు సంపాదించి కాలసముద్రపు టిసుకతిన్నెలలో తమ పదచిహ్నములను విడువవలదినారు. సంసారయాత్ర ప్రారంభింపవలసినవారుగానున్నవారు. ఇట్టివారి తమకవితలలో సమాలోచనావిలోకనము లేక యారోగ్యవంతములుగా గ్రహింపకొని యింద్రియలోలత్వమే కవిత్వమని భ్రమపడి పరిశీలించి విమర్శింపదగిన కళానైపుణ్యమును లోక కల్యాణ. కవులను నుత్తమాశయములను వర్జించుటలోను ఉత్తమాదర్శముల విశేషించుటలోను వినిర్గమింపజేయుట మిక్కిలి శోచనీయమై యున్నది. మన యాంధ్రావని గురుప్రవృత్త మనవలసియున్నది. ఇట్టి గడుసలు ప్రస్తుతపు పరిస్థితులలో కేవల మసంగతములు. జాతీయ కవిత పరిణామములు మిక్కిలిగా కలిగి యాంగ్లదేశమును ప్రధానతరగతి రాజ్యముగా చేయవలసిన గతులలో స్పెన్సరు మిల్టనుకవులు, మన నవకవులవంటి విద్యాపరులను యువకు లెట్టి యాశయాను ప్రాణితములగు కవితలను మెరయించిరో మన నవకవులు విశేషించి చదివిన బాగుండును. కావున్న తొల్లింటి యాంధ్రకవి శేఖరులు తమ కవితలలో మెరయించి యుండినట్టి లోకజ్ఞతనైన పరిగణించి కార్యశూరతకు చదువరుల మనస్సుల దీకొల్పగల రచనలు చేసి తామే సంచార కార్యాలయములై గ్రంథాలయములను బలపరచి జన సామాన్యమున కుపకరించి తమ యార్థికాశయ సాఫల్యమును గాంచగల్గుదురు గాక యని యుపోద్ఘాతించుచున్నాను.

కవిత్వ మిట్టి స్థితికి వచ్చుటకు విద్యాగ్రస్తాధికారసాహిత్యము, విషయవ్యవస్థ లేమి కారణములు. కాని వెనుకటి ప్రబంధములవంటి గ్రంథములు నిచియుండకున్నను నేటి యువకులయందును నిసవత్కవిత్వము చెప్పగలవారు పలువురు గలరు. కవిత్వమందలి గుణముల నరయుటకు గ్రంథవిస్తార ముపకరింపదు. దోషభూయిష్ఠమగు కవిత యేకాలమునను గలదు. ఆదరములేక యట్టికవిత నశించి యుండును. కాన నేడు కానరాని యట్టి కవిత్వము లేనే లేదనియు, నేడే యట్టికవిత పుట్టుచున్నదనియు విచారింప బనిలేదు. అనాదిగ నాంధ్రకవిత యుత్తమమధ్యమాధమవ్యవస్థల నొప్పుచు శృంగారమునకు గురియైయుండుట సత్యము. కావున నిపుడు లోకకల్యాణకరములగు నుత్తమాశయములను బోధించుకవిత యావశ్యకము.

మఱియు నెల్లశాస్త్రములును కవితాబద్ధములయి వెలసియుండుటను సప్రమాణముగా చెలిపిరి. గ్రంథాలయ స్థాపన పరిపాలనాదులు విద్యావిధానముగా మార్పుచెందవలయు ననిరి. ఈమహాసభవారు కావించిన తీరుమానములలో ముఖ్యములు :

౧. స్థానికసంస్థలు, స్థానికప్రజలు ఆంధ్రదేశమందున్న అన్నిపట్టణములయందును పల్లెలయందునుగూడ గ్రంథాలయములను కాని పఠనమందిరములను గాని స్థాపింపవలెను.

౨. గ్రంథాలయములకు స్థానికసంస్థలు ధనసహాయ మొనర్చుట చాల అవసరము. అట్టియెడ ప్రభుత్వము వారు ఔచిత్యముకలిగించుకొని అడ్డు తగులకుందురుగాక!

3. గ్రంథాలయములకు ప్రభుత్వమువారొసంగు చున్న ధనసహాయ మత్యల్పము. ఏతత్సహాయమును పొందుచున్న స్వల్పసంఖ్యాకములగు గ్రంథాలయములకు సహితమయ్యది విశేషించి ప్రయోజనకారిగా నుండుట లేదు. కావున గ్రంథాలయముల సహాయార్థము ప్రభుత్వమువారు ఎక్కువ సహాయము చేయవలయును. అద్దానిని (కఠిన) నియమబద్ధత లేక యొసంగు చుండవలయును.

౪. పుస్తక భాండాగారములను, పత్రికాముద్రణాలయములను ౧౯౬౦ సం. 3౧ సెం. ఆక్టునసుసరించి రిజిష్టరు చేయుటకు చెల్లింపవలసిన రుసుమును తీసుకొనకనే రిజిష్టరు చేయించుటకు ప్రభుత్వమువా రంగీకరించవలెను.

భారతసమువారిచే ప్రచురింపబడు పారిశ్రామిక ఆరోగ్యాదివిషయక ప్రచురముల నన్నిటిని, జిల్లా గెజటులను, ఆంధ్రభాషయందు ముద్రింపబడు గ్రంథములపట్టికలను ఆంధ్రదేశమందలి గ్రంథాలయము లన్నిటికిని ఉచితముగా ప్రభుత్వమువారు ఒసగవలెను.

ఆంధ్రదేశ మధ్యమున అనుకూలమైన స్థలమందు ఆంధ్రభాషయందు ప్రచురింపబడు గ్రంథముల నన్నిటిని, చెన్నపట్టణ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమందలి యితర అముద్రిత గ్రంథప్రతుల నన్నిటిని జేర్చి, ఆంధ్రదేశమందలి యితర గ్రంథాలయములకు సహాయభూతముగ నుండునట్లు గ్రంథాలయము నొకదానిని ప్రభుత్వమువారు నెలకొల్పుట అత్యావశ్యకము గనుక అట్టి గ్రంథాలయమును త్వరలో ప్రభుత్వమువారు స్థాపింపవలయును.

౫. ఆంధ్ర దేశమున గ్రంథాలయోద్యమమును స్థాపింపజేయుటకును, గ్రంథాలయములను సర్వజనోపయోగకరముగను జనాకర్షకముగను చేయుటకును కావలసిన విధానమును దేశమంతటను వ్యాపింపజేయుటకు ఏర్పడిన ఆంధ్రదేశ గ్రంథాలయసంఘమును పునరుద్ధరించుటయును, "గ్రంథాలయ సర్వస్వమును" తిరిగి ప్రారంభించుటయును ఆంధ్రదేశమున గ్రంథాలయోద్యమాభ్యుదయమునకు అత్యంతావశ్యకము గనుక, ఆంధ్రులెల్లరు అట్టి ప్రయత్నములకు తోడ్పడవలయును. ఆంధ్రదేశమంతటను గ్రంథాలయోద్యమమును వ్యాపింపజేయుటకై సంచారకార్యదర్శి నొకనినైన నేర్పాటు చేయవలయును. దానికి కావలసిన ద్రవ్యమును సమకూర్చుటకు అందరును సహాయపడవలెను.

౬. మదరాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయములో నున్న, ఆంధ్రదేశపు ప్రాచీన చారిత్రకసాంఘిక సారస్వతాది పరిశ్రాంశములకు నిధానమైనట్టి లోకల్ రికార్డ్సు వాఙ్మయము చాల శిథిలదశలో నున్నను, అనర్ఘ్యములు అలభ్యములై యున్నను, వాని నుద్ధరించి ప్రచురింపవలసినదిగా పెక్కు నాళ్లనుండి ఆంధ్రులు కోరుచున్నను ఇంతవరకట్టి ప్రయత్నము గావింపని మద్రాసు ప్రభుత్వమువారి చర్యకు విచారపడుచు, ఆంధ్రవిశ్వవిద్యాలయమువారుగాని లేదా ఆంధ్రమహాశయులైనను వాని నుద్ధరించుటకు వెంటనే పూనుకొందురుగాక!

౭. ఆయా జిల్లా కాంగ్రెసు సంఘములవారు గ్రంథాలయములను పునరుద్ధరించుటకుగాను జిల్లా గ్రంథాలయసంఘములను విద్యాభిమానులగు సభ్యులతో ఏర్పాటు చేయవలయును.

నాటకకళాపరిషత్తు

గుంటూరు-౧౯౩౧.

గుంటూరునందు జరిగిన ఆంధ్రనాటకకళా పరిషత్సమావేశమున, తదధ్యక్షులు శ్రీ హరీంద్రనాథచటోపాధ్యాయగారు భారతదేశమున సరియైన నాటకశాలలే లేవనియు, ఇతరదేశముల నాటకశాలలు ఎట్టి యెల్లరి ప్రదేశాలలో నున్నను పలుపలిధ్వని లోని వారికి విన బడని పద్ధతిని కట్టబడియుండుననియు, రంగస్థలము లనేకవిధములుగ క్రిందికి పైకి దింపుటకు, ఎత్తుటకు వీలయినవి, ఏవైపు కయినా తిరుగుటకువీలయినవి, పెక్కుభాగము లుగ విడదీయుటకు వీలయినవిగ నిర్మింపబడి యుండుననియు చెప్పుచు తెరలనుగూర్చి యిట్లు చెప్పిరి :

చపలంగా వుండే ఈ తెరల విషయం కొంత చెప్పాలి. భారతదేశంలో నాటకరంగాల మీద చూసే ఈచపలపు తెరల్లాంటి అసహ్యం పుట్టించే వస్తువులు మరెక్కడా చూడబోము. ఎందువల్ల నంటారా? చెప్తా వినండి. మొట్టమొదట వీటివల్ల మీకు స్వభావసిద్ధంగా వుండే దృశ్యాల్ని చూపించడానికి వీలవుతుంది అనుకుంటే వాట్లో కనుబడేంత కృత్రిమం, అస్వాభావికం మరెచ్చటా వుండబోదు. తెరల్లో ముఖ్యమైన ప్రధాన భాగం ఏవయ్యా అంటే ఆతెరరాసిన ఏ "నరసింహాచారి"గారి పేరో నడుంగా రాయబడిన భాగం (నవ్వు). అందుచేత దానిముందు మీరు విషాదాంత నాటకాన్ని ఆడితే సుఖాంతంగాను, సుఖాంత నాటకాన్ని ప్రదర్శిస్తే విషాదాంతంగాను మారుతుంటుంది. (నవ్వు) గోదుమవన్నె కాగితం తీసుకోండి. ఒకవైపు నునుపుగా, మెరుగ్గా వుంటుంది; రెండో వైపు గరుగ్గా వుంటుంది. ఒకదాని కొకటి అంటించండి. దీంతో మీరు నన్నేమి చేయమంటే అదిచేసి చూపగల్ను. మనోహరంగా, రమణీయ్యంగా, నయనానందకరంగా వుండే వనం చేయమంటారా? ఆకాగితంలోనె ఆకుల్లాగ చిల్లులు కత్తిరించండి. అంతటనూ అందంగా ఆలాగె కత్తిరించండి. పసుపు, ఆకుపసుపు రంగుల సన్నని, పల్లి పొర కాగితం వెనుక భాగంలో అంటించండి. కత్తెరతో దానిపైన కొమ్మలు రెబ్బలు, పువ్వులు గుత్తులూ కత్తిరించండి. దానిమీద ఒక "గాజు" తెర వేయండి. వీలైతే నీలం-బూడిద రంగు, బూడిదరంగు-ఆకుపసుపు రంగుల రెండు 'గాజు' తెరలు వేయండి. వెనుకవైపునుంచి మంచికాంతిగలదీపంతో ఆకులు వెలిగేటట్టుచేయండి.

చిన్న చిన్న విషయాలని గూర్చి, ప్రత్యంశాన్ని గూర్చి వాటివాటిగల బాధ్యతను, ప్రాముఖ్యాన్ని గురించి మన మిక తెలుసుకోవాలి. నాయనలారా! ఏమంటే రంగస్థలంమీద కేవలం నటులె ప్రధానం గాదు. రంగం మీద కనుపించె ప్రతినీడ గూడా గమనింపవలసి వుంటుంది. ప్రతివెలుగూ, ప్రతికాంతీ, ప్రతిరంగూ, ప్రతి కుర్చీ ప్రతివస్తువుకూడా ముఖ్యమైందే.

నటకులు పూసికొనవలసిన రంగులను కట్టవలసిన బట్టలను గూర్చి యిట్లనిరి :

వేషధారణంలో గుడ్డలవిషయం చాలాజాగ్రత్త పడవలసి వున్నది. మీరాడే నాటకం ఏకాలందో ఆ కాలపు ఆచారవ్యవహారాల్ని బాగా అవగాహన చేసుకోవాలి. బహదూర్ షా వేషంలో పంపుషూలు (పాదరక్షలు) వేసుకొనివస్తే లాభం లేదు. మరీ విశేష మేమంటె మన భారతదేశంలో నటులెల్లప్పుడూ ముఖాలకి రంగువేసుకుంటేనే కాని పనికిరామని నమ్ముతారు. ఎందుకో తెలియదు. పూతమీద పూతగా ముఖాలమీద ఆరంగంతా పులుముకోటం, ఆప్రయాసంతా అనవసరం

గా ఎందుకు పడాలి? అలా రంగుపులిమిన ముఖాలతో మీరు బాగా సున్నంపట్టించిన తమలపాకుల్లాగ వుంటారు. మన భారతీయులకు అద్భుతమైన దేహకాంతి వున్నది. ఇతరదేశస్థులు సైతం ఈ మన దేహ కాంతిని చూచి ఆశపడతారు. అలాంటి స్థితిలో మీ రాశ్వేత ముఖుల్లాగ కనుపించాలని వార్ని అనుసరించడం ఎందుకు? మీ ముఖాల్ని శుభ్రంగా, పరిశుద్ధంగా కడుక్కోండి. నిర్మలంగా వుంచుకోండి. కొంచెం బలంగా కనుపించాలంటే కొద్దిగా రంగువేయవచ్చు. రంగులువేసుకోటం ప్రత్యేకంగా అభ్యసించవలసిన విద్య. అది నేర్చుకుంటే ఒక్కగీతతో ఎలా మార్చుకోవాలంటే అలా మార్చుకోవచ్చు వేషం.

శ్రుతినిగూర్చి యిట్లు పలికిరి :

హార్మోనియానికి నాటకాల్లో తావు లేకుండా చేయాలని కోరుతూవున్నాను. హార్మోనియం స్వయంగా నేను వాయించగలను. భారతదేశంలో అపస్వరాలకు, అపభ్రంశపు గొంతుకలకు హార్మోనియం కారణమైనట్టు మరేది కాలేదు.

కాబట్టి మీరు మీ నాటకరంగాల్లో తంబుర శ్రుతి పెట్టుకొని పాటసాధన చేయండని నా సలహా. ప్రపంచంలో దాదాపు అన్నివాద్యవిశేషాల్ని నేను విన్నాను. సంగీత శ్రవణంలో సూక్ష్మగ్రహణశక్తి కొంచెం నాకు వుందనుకునేవాణ్ణి. కాని ప్రపంచములో వున్న సంగీత సాధనాలన్నిట్లోకీ తంబూరవంటి సర్వోత్కృష్టమైంది లేదు.

హార్మోనియం మీ కంఠస్వరాల్ని మింగేసి, మీలో అనేకమందిని మంచి గానపాటకులుగ నమ్మించేటట్టు చేస్తూండటంవల్ల దాన్ని వదలలేకుండా వున్నారు.

ప్రకృతము మనకు ఎట్టినాటకము లావశ్యకములు? దీనినిగూర్చి ఉపాధ్యాయగారు

మనకు కొత్తనాటకాలు చాలా అవసరం. మన నాటకాల్లో యిప్పుడు దేవుళ్లు, దేవతలు, రాజులు, రాణులు నిండివుంటారు. వీరందరికి వెంటనే పింఛను యిప్పించి సాగనంపటం చాలాఅవసరం. నీవే దేవుడవని మరువవద్దు. నీలోనే దేవుడున్నాడు నీ నూతనపథం నదాటి కడ్డుగానున్న పురాతన సాంప్రదాయా లన్నిటిని ఛేదించేస్తున్నదని నమ్మండి. మానవసమస్యలతో, మనుజమాత్రుల కష్టసుఖాలతో సంబంధం కల నాటకాలు స్వల్పంగావున్న అవే నిజంగా నాటకాలు. మీ రాజమందిరాలు, హంసతూలికాతల్పాలు, ప్రణయకలహాలు, ఆ కాఫీలకు సంబంధించినవి కావు. సంఘాన్ని పీడిస్తున్న సమస్యలను చర్చించాలి.

పశ్చిమదేశాల్లో ప్రచారంలోవుండే గొప్పగొప్ప ఉత్తమనాటకాల్ని దేశభాషల్లోకి తర్జుమా చేయటానికి భాషాంతరీకరణసమాజా లేర్పడాలి.

అనిరి. ఠాగూరువారు కళ నిట్లు నిర్వచించిరి :

నాకు కళ అనగా ప్రబోధము. కళ ప్రబోధానికి విరుద్ధముకాదు. ప్రబోధము అనగా ఏమి? ప్రబోధము అన్నప్పుడు సంకుచితమైన జాతీయప్రబోధ మని నా అభిప్రాయం కాదు. నా ప్రబోధము సర్వకాలాబాధితమును శాశ్వతమును నగు ప్రేమస్వరూపము. దానికి ఎల్లలుగాని సరిహద్దులుగాని లేవు. ఉపనిషత్తు దానికి మాతృభూమి. అట్టిది నా ప్రబోధము. కళను గురించి మాట్లాడేవారంతా సౌందర్యాన్ని గురించి పలుకుతారు. సూర్యోదయాన్నిగురించి, సూర్యాస్తమయాన్ని గురించి వర్ణించి వర్ణించి విసుకెత్తడం లేదా మనకు? ఎప్పుడూ పక్షుల్ని గురించి, పక్షుల గానాన్ని గురించి వ్రాసివ్రాసి సిగ్గుపడటం లేదా? అనాకారాన్ని కురూపత్వాన్ని గురించి ఆలోచించారా? అది మీ కంఠాలకు పొసగట్టదా? ఖడ్గమృగాన్ని గురించి ఎన్నడైనా మీరు వ్రాశారా? వధ్యశాలకు కొనిపొయ్యే పశువు పడు ఆవేదనను గురించి రాశారా? శిశువుయొక్క పక్కటెముకల దంతధావళ్యాన్ని గురించి ప్రశంసించారా? మరేవిటి రాశారు? మీరు వ్రాయబోవు నాటకాల కివి కథావస్తువులు గావా? ఈవిషయా లన్నిటినిగూర్చి చదివి, అనుభవించి తెలుసుకోనండి! బయటనున్న పరితాపంలో నిండా మునిగి తేలండి!

కన్నీటికాలువలో ఈవిచారాన్ని గొంతుకబట్టి తాగండి! పిమ్మట యింట్లకుపోండి! "మూడవతరగతి రైలుబండిలో తల్లో చక్కటి గులాబీపువ్వులు తురుముకొన్న ఒక స్త్రీ ...ని" గురించి వ్రాయకండి! ఆవిడ అలా సుఖంగా, అనాయాసంగా ప్రయాణం చేయడానికి అనుకూలంగా ఆరైలును నిర్మించిన కోట్లకొలది కూలివాండ్రను గురించి రాయండి!

ముందుముందు నాటకసంఘములెట్లు ప్రారంభించవలెను? హరీంద్రనాథ్ గారి యభిప్రాయమున నాటకసంఘాలు:

ఆర్టిస్టులు కలసి ఒక చిన్న సమాజంగా బయలుదేరండి. ఒక్కొక్కరు వంద రూపాయలు మూలధనం సంపాదించండి. మీరు శ్రద్ధాభక్తులుగలిగి యుంటే ఏ స్నేహితుడైనా మీకామాత్రం సహాయం చేస్తాడు. తెరలు మొదలైన వానికిగాను ఆరంభంలో రు 50 లు వ్యయపరచండి. కొద్దికొద్దిగా ప్రారంభం చేయండి. ఏదైనా నూతనంగా కనిపెట్టండి. "ఒక పేదవాణ్ణి ఒక ధనికుడు బరువు మోయమని నిర్బంధపెట్టడం, ఆపేదవాడు మోయలేనని చెప్పుకోవడం, అంత ధనికుడు కండ్లెర్రజేసి కాలుచేత తన్నటం, కొరడాతీసి కొట్టడం..." ఇలాంటి వేవో రాయండి. ఇలాంటివే వేలకొలది ప్రేక్షకులని ఆకర్షిస్తాయి. బహుశా మొదటిరాత్రి రు 200 లు మాత్రమే డబ్బు వసూలవుతుం దనుకోండి. ఈ రెండు వందల్లో ఒకవందరూపాయిలు మీ చిన్ననిధిలో వుంచుకొని మిగిలింది ఆర్టిస్టులుసమానంగా పంచుకోండి. దీనివలన వ్యాపార దృష్ట్యం నశిస్తుంది. దీని మూలంగా మీ కళలు కని, వాటిని రంగమీద ప్రదర్శించటాని కవకాశం ఏర్పడుతుంది.

తరువాత ఠాగూర్ గారి నాటకాలను ప్రశంసించినారు. స్త్రీపాత్రములను స్త్రీలే ధరించవలెనన్నారు. పదపడి ప్రతివ్యక్తియు, కళాభివృద్ధికి, తన్మూలమున దేశాభివృద్ధికి, స్వారాజ్యప్రాప్తికి స్వయము స్వార్థరహితమగు సేవను కావింపవలయునన్నారు. వీరియుపదేశము లాచరణ యోగ్యములు.

ఈపరిషత్తువారు చేసిన తీర్మానములలో ముఖ్యములైనవి:

తీర్మానములు

విశ్వవిద్యాలయ పఠనప్రణాళికయందు నాట్యవిద్యను ఒకపఠనీయ విషయముగా అంగీకరించి ఆంధ్రనాటకకళాభివృద్ధికి తోడ్పడవలయుననీ, ఆంధ్ర విశ్వవిద్యాలయమువారిని యీసభవారు ప్రార్థించుచున్నారు.

నాటకసంఘములవారి ప్రయోగ సౌకర్యార్థమై రయిల్వేకంపెనీలవారు సామాజికులకు వారి సామానులకు తక్కువరేటు ఒసంగవలసినదిగ రైల్వేకంపెనీలవారిని ఈ సభవారు కోరుచున్నారు.

ఆంధ్రదేశములోని నాటకసంఘములవారును, నాటకులును, వేషధారణమునకు అవసరములైన రంగులు, గుడ్డలు మొదలైన వస్తువులన్నియు స్వదేశమునందు తయారు చేయబడిన వానినే విధిగ ఉపయోగించి, తద్వారా స్వదేశీపరిశ్రమను ప్రోత్సహింపవలసినదని ఈ సభవారు కోరుచున్నారు.

దేశకాలపరిస్థితుల కనుగుణముగను, సదాచారములనుబట్టి నూతన నాటకముల రచనను ప్రోత్సహించుటకై ప్రతిసంవత్సరమును కనీసము మూడు గ్రంథములనైన రచించుటకై గ్రంథకర్తలకు నిధినుండి పారితోషికము లొసంగు ఏర్పాటుచేయవలసినదిగ ఈ సభవారు కోరుచున్నారు.

ఇరువదవ ఆంధ్రసాహిత్య పరిషన్మహాసభ

విశాఖపట్టనము 23,24-5-1931

మహాసభాధ్యక్షులు బ్రహ్మశ్రీ, మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రి గారు పాండిత్య ప్రకర్షను చాటు తమ యధ్యక్షోపన్యాసమున ఆంధ్రవాఙ్మయాభివృద్ధికరములగు కొన్ని మహోపదేశములను కావించిరి. అందు వారు మనవాఙ్మయమున మనకు లభింపని జ్ఞానమును ఇతరభాషలనుండి అనువాదముల మూలమున సంపాదింపవలసి వచ్చిన దనియు, అట్లు చేయు టంత ప్రశస్తము కా దనియు, స్వతంత్రముగ గ్రంథముల రచింపవలయు ననియు చెప్పిరి. అనువాద విధానమును పేర్కొనుచు, శాస్త్రగ్రంథముల యనువాదమును గూర్చి యిట్లనిరి :

సంస్కృత వాఙ్మయమున విస్తృతముగ లేని ప్రకృతిశాస్త్రము మొదలగువానిని నాంగ్లభాషలో నాయాశాస్త్రములలో నిష్ణాతులగువారు పూనుకొని దేశభాషలోని కనువదింప వలయును. అట్టివారి కాంధ్రభాషలో విశేషపరిజ్ఞానము లేకున్నను, వారి కభ్యాసములోనున్న గ్రాంథికమునఁగాని, వ్యావహారికమునఁగాని, గ్రామ్యమునఁగాని వ్రాయవలయును. క్రమముగా నవసరమైనచో ననుకూలమయిన భాషలోనికిఁ బరివర్తనము చేయుట సులభమగును. మొదట వ్రాయువారిని నిర్బంధింపఁగూడదు. అటులయినచో సరియైన జ్ఞానము మనకు రాఁజాలదు. ఆంధ్రభాషలోఁ బ్రావీణ్యము కలిగి యాయాశాస్త్రములందు విశేషపరిజ్ఞానము లేక సామాన్యజ్ఞానము కలిగినవా రాంధ్రభాషలోఁ దెచ్చుటకుఁ బ్రయత్నించిన సరియైనజ్ఞానము రాకపోవుటయగాక విపరీతజ్ఞానము గూడ వ్యాపించుట కవకాశము గలుగును. అది యనర్థదాయకము. సంస్కృతవాఙ్మయమున నున్న శాస్త్రగ్రంథముల పైని నేఁజెప్పిన విధమున నాయాశాస్త్రములలోఁ బరినిష్ఠితు లగువారి మూలమున నాంధ్రీకరింపఁబడవలయును.

ఆంధ్రీకృతములయిన న్యాయసూత్రములు, బ్రహ్మసూత్రములు, నిర్ణయసింధువు, గౌతమ ధర్మసూత్రములు, సంస్కృత లోకోక్తులు, కావ్యాదర్శము, దశరూపకము, మొదలగు గ్రంథము లపార్థాది దోషజుష్టము లని సోదాహరణముగ నిరూపించినారు. పదపడి

పైరీతి నాంధ్రాలంకారశాస్త్ర గ్రంథములను బాహ్యగ్రంథములనుగా నియమించి విశ్వవిద్యాలయము వారాంధ్రభాషాజ్ఞానము నభివృద్ధిచేయఁ బ్రయత్నించుచున్నారు. ఈప్రయత్నమువలన నెట్టిఫలము సంభవించునో గమనించి యీపరిషత్తువా రుచితమార్గము నాలోచింపం బ్రార్థితులు.

అని పరిషత్తు వారిని హెచ్చరించినారు.

సంస్కృత నాటకాంధ్రీకరణములయందు గూడ "వ్యంగ్యభూతములగు రసభావాదులటులుండఁ జాలచోటుల వాచ్యార్థమే భేదించె"నని తామనుకొని కొండొక ఉత్తరరామచరిత్రానువాదమున నుండి యుదాహరణమును జూపి,

ఇటుల సరిచేసి చూచినచో నూటికిఁ దొంబదిలో భేద ముండకమానదు. కొంతకాలమున కీ యాంధ్రీకరణ

మూలం జూచి తృప్తి నొంది సంస్కృతములోని సార మాంధ్రభాషలోనికి వచ్చినదనియు సంస్కృతముతో మన కవసరము లేదనియు నభిప్రాయము లోకమున వ్యాపించినచో మన జ్ఞాన మెంత హీనదశ పొందునో యని భీతి కలుగుచున్నది.

అనిరి. అనువాదముల జేయగోరువారు జాగరూకత వహించి యథామూలముగ నాంధ్రీకరింపజాలిన నే యట్టిపనికి దొరకొనదగుదురు. ఊరక సాహసించి వాఙ్మయమున కనర్థమును దెచ్చిపెట్టుట న్యాయ్యము కాదు.

ఇక వ్యాకరణములనుగూర్చి చెప్పుచు 'ఆంధ్రభాషానుశాసన'మను వ్యాకరణమును విమర్శించిరి. అందు సూత్రములకు నుదాహరణములకు గల సంబంధమును సందేహించి ప్రాజ్ఞుల నాలోచింపగోరిరి.

సంస్కృత వ్యాకరణమున మంచిజ్ఞానము గల వారి సహాయమును గూర్చుకొని వ్యాకరణరచన చేయవలయునుగాని కేవలాంధ్రపండితులు చేయదగినపని కాదు.

అని వీరు తలంచుట యెల్లరు నంగీకరింపదగినది.

ఆంధ్రభాషకు సంస్కృతజ్ఞాన మావశ్యకమునుచు

వ్యాకరణజ్ఞానపూర్వకసంస్కృతజ్ఞానమును మన మభిలషింపవలయును. ఇప్పటి విద్యా సంవిధానమున సంస్కృతములో వ్యాకరణమును మూలఁద్రోసి కొంచెపు భాషాజ్ఞానమును సహకారముగఁ జేసికొని తెలుఁగునందు ప్రవీణులగుటయే కాక యుభయభాషాప్రవీణులు గూడ నగుచున్నారు. అట్టిజ్ఞానము భాషకు విశేషించి యుపకరించునది కాదు. ఇపుడు (1) శిష్టవ్యావహారికము (2) గౌరవనీయులు (3) బానిసేయులు (4) ప్రాముఖ్యత మొదలగు పదములు నూతనముగ గ్రాంథికము లగుచున్నవి. ఇది భాషకుఁ గళంకమని నా తలంపు. ఇట్టి కళంకమును దొలఁగింపఁ బ్రయత్న మత్యావశ్యకము.

అనిరి. విద్యాసంవిధానమున నీదోషము తొలగుట పరమావశ్యకము.

ఈసభవారు కావించిన తీరుమానములలో ముఖ్యములు.


౩. విశ్వవిద్యాలయములలో నుత్తమాంధ్రపరీక్షల నేర్పాటుచేసియున్నారు గాన నట్టియుత్తమవిద్యాభ్యాసమునకు వలయుపుస్తకములను బండితులచే ననువాదము చేయించుటకును, రచింపఁ జేయుటకును, వాని నీపరిషత్తువారు సంస్కరించుటకును, వలయువానిని బ్రకటించుటకును నిర్ణయింపఁబడియెను.

౪. ఇదివఱకుఁ బ్రకటితములై యున్న పొత్తములలోఁ బెక్కులు దోష సహితములై యున్నందున వాని యొక్క సవరణ మీపరిషత్తు నిర్ణయించుటకును, ఈపరిషత్తు వారిచేఁ బరిష్కరింపఁబడిన గ్రంథములే పాఠ్య పుస్తకములుగా నుండునట్లు చేయుటకును నిర్ణయించుటయైనది.

౫. ఈపరిషత్తువారిచే నామోదింపఁబడిన పుస్తకములే పాఠ్యపుస్తకములుగా నుండునటులు నిర్ణయించుటకు విశ్వవిద్యాలయముల వారిని, పాఠ్యపుస్తక నిర్ణాయసంఘమువారి నీసభవారు కోరుచున్నారు.

౬. ఆంధ్రభాషా ప్రతినిధులుగా నేర్పఱుపఁబడిన వారిద్దఱిలో నొకరీపరిషత్తువారిచే నిర్ణయింపఁబడినవారుగా నుండవలయు నని యీసభవారు విశ్వవిద్యాలయమువారిని గోరుచున్నారు.

౭. ప్రాచీన పుస్తకములలోని శృంగారవర్ణనములశ్లీలము లని భావించుట యుక్తము కాదు కావున నందువిషయమై ప్రభుత్వమువారెట్టినిబంధనముల మూలమునను నిషేధింపఁగూడదని యీ సభవారు ప్రార్థించుచున్నారు.



గడ్డము

గడ్డంగల మనిషిని చూశేటప్పటికి అనేకభావాలు మనస్సును ముట్టడించినవి. "గడ్డం" అని ఇంటిపేరు కలవారున్నారు కాని వా రందరికీ గడ్డా లుండవు. వారి వంశ మూలపురుషునకు గడ్డ మున్నదేమో చెప్ప లేము. దేవుళ్లకు మ్రొక్కుకున్నవాళ్లు, భార్యలు కడుపుతో వున్నవాళ్లు, జబ్బుపడిలేచినవాళ్లు, క్షౌరమునకు మంచి రోజు కుదురనివాళ్లు, ఏదైనా పట్టుదల కొనసాగించ దలచుకొన్నవాళ్లు, దేశం విడిచి వెళ్లి చాలరోజులకు వచ్చినవాళ్లు, యోగాభ్యాసకులు, ఆధ్యాత్మికచింతా పరులు, బైరాగులు, ముసలివాండ్లు, ముసల్మాన్ సోద రులు సాధారణంగా గడ్డం పెంచుకుంటారు. గడ్డం లేకుం డడమే అందమని యెంచే యీ నవనాగరకయుగంలో కూడా, గడ్డం పెంచుకోవడమే షోకని తలచి అలా చేసే వాళ్లు లేకపోలేదు. ఇప్పటివాళ్లకు కొంచెము గడ్డ మెది గేటప్పటికి యేమీ తోచక అయోమయమై, అది సెలూ నులోనో, స్వయంక్షౌరంవల్లనో వదిలిపోతే గాని, ఛిద్రం వదలినట్లు నిద్రపట్టదు. ఐనా, మన హిందువులు స్వాభా వికంగా నిరాడంబరులై, శరీర సౌందర్యమున కంతగా పోషణచేయరు కనుక ఎదిగినగడ్డాలు ఎక్కడ చూచినా కనిపిస్తుంటవి. కాని పాశ్చాత్యులలో అలాకాదు. క్యాథ లిక్ ఫాదరీలను విడిచిపెడితే, గడ్డం గలవారు వారిలో చాలతక్కువ. ఫ్రెంచి రిపబ్లికు క్రొత్త అధ్యక్షు డగు డూమరుకు చతురాకారముగల గడ్డము కలదట. అతనికే కాక అతను యెన్నుకొనిన ఫ్రెంచి రాజ్యాంగ సభలోని ముఖ్యసభ్యు లందరికీ అలాటిగడ్డాలే కలవట. ఇది చూచి ఇప్పుడు ఫ్రెంచిదేశంలో చాలామంది గడ్డాలు పెంచు కోవడమే Fashion గా యెంచుకొని గడ్డాల పిచ్చిలో పడ్డారట. ఎవరైనా ఒకరు నలుగురినీ ఆకర్షించే యేపని చేసినా అదేఅందరూ అంధగజన్యాయంగా అనుకరించ డం మానవస్వభావంగా పరిణమించింది,

గడ్డములో ఏమున్న దనుకుంటాము. ప్రాచీప్రతీచీ దృగ్విభులకు గడ్డమే సరిహద్దు. యోగికిని యోధునకును గల భేదము గడ్డములో కేంద్రీకరింపబడ్డది. గడ్డంలోని తత్వాన్ని గ్రహించలేని మనము అది పెద్దల చాంద సాలలో ఒకటి అనుకుంటాము. గడ్డమున్నవాళ్లలో మనకు తాతయ్యపోలికలు కనుపిస్తవి. బైబిలులో వచ్చే పాత్ర లన్నిటికీ గడ్డాలున్నై. మనఋషులంతా గడ్డాలు కలవాళ్లే. ప్రపంచములోని గొప్పమతా లన్నిటికీ మన ఆసియాఖండమే పురుటింటిఉయ్యాల. ఒకబుద్ధుడు తప్ప ఈమతస్థాపకులంతా గడ్డాలుకలవాళ్లే. బుద్ధుడికి గూడా గడ్డమున్నదేమో చెప్పలేముకాని అతనిప్రతిమలలోను పటాలలోను గడ్డమున్నట్లు కనుపించదు. మతస్థాపకులే కాక మతశాఖలను ఏర్పాటుచేసిన జ్వింగ్లి (Zwingli), కాల్విన్ (Calvin) వంటివారలుకూడా మంగలకత్తిని బహిష్కరించినట్లే కనబడుతుంది. గడ్డముమహత్వలక్షణ మేమో! గాంభీర్యమునకు, యోగ్యతకు, అనుభవమునకు గడ్డము బాహ్యచిహ్నమేమో. జనులను తరింపజేయ తలచిన మహనీయులలో ఏకొద్దిమందో తప్ప అందరూ గడ్డాలను ధరించినవాళ్లే. గ్రీకుకావ్యాలలోని జ్యూస్

(Zeus) దేవుడూ, ప్లేటో అనువేదాంతి, సోఫోక్లీసు అను నాటకరచయిత, ఆఖరికి కేవలకవియైన హోమరు, గడ్డాలతోనే చిత్రింపబడ్డారు. మన పురాణపురుషులలో శివునకు గడ్డమున్నది. విష్ణువునకు లేదు. అభినవ రష్యా ప్రవక్తయైన కార్ల్‌మార్క్సు గడ్డము ధరించకపోయి నట్లయితే తనకన్న నెంతో సమర్థుడగు లాస్సేల్ కంటె ఎక్కువపలుకుబడిని అనుచరులను సంపాదించలేక పోయేవాడే. టాల్‌స్టాయిగడ్డము రష్యాలో నవ్యమతి విజృంభణమునకు మూలకందమైనది. రవీంద్రుని జ్ఞానారణ్యము అతనిగడ్డములో నిమిడియున్నదేమో. ఒక్క మహాత్ముడే గడ్డంలేకుండా జగత్తుపైన మత్తుమందు చల్లగలిగినాడు.

ప్రతీచి ప్రపంచయోధులకు పుట్టినిల్లు. యోధాగ్రేసరు లెప్పుడూ గడ్డమంటే అసహ్యించుకొన్నట్లే కనబడుతుంది. అలగ్జాండరు, తన సైనికులు గడ్డాలు పెంచుకుంటే శత్రువులు దాన్ని పట్టి లాగి నరికేసి కొంటారనే భయంచేత గడ్డాలు పెంచుకోకుండా ఆర్డరు చేశాడు. పీటరు తనరాజ్యంలోని గడ్డాలకు పన్నులు వేశాడు. సెలీముకు గడ్డమంటేనే గిట్టేదికాదట. నెపోలియను, సీజరు గడ్డాలను తీయించుకొనేవాళ్లు.

గడ్డములో నేదో మర్మమున్నది. ముఖం తీరును మార్పగలశక్తి దానికున్నది. అదియొక మాయవేషముగా నుపయోగపడగలదు. గడ్డమున్న వాళ్లంతా యోగ్యులని భ్రమపడగూడదు. ఇట్టిగడ్డాన్ని ధరించియే అజ్ఞానియు, క్రూరుడును గర్వియునగు రస్పుటిన్ అను రష్యన్ కర్షకుడు రష్యాప్రభుత్వమునకు సింహస్వప్నమై, దాని నాశనమునకు కారకుడై, గొప్పరాజకీయనాయకుడు కాగలిగెను. గడ్డ మింత పనిచేస్తుందా అని ఆశ్చర్యపడకూడదు. జగన్మోహినియైన క్లియోపాత్ర కనుముక్కుతీరులో కాసంతవంకవున్నా ప్రపంచచరిత్ర తారుమారైపోయేదే అని జనవాక్యం లేదా?

మొత్తంమీద గడ్డం ఆధ్యాత్మికము. అది లేకుండడం ప్రాపంచకము, పాంచభౌతికము. గడ్డం యోగి లక్షణం, అదిలేకుండుట యోధచిహ్నం. గడ్డం బ్రాహ్మం, సాత్వికము. అదిలేకపోవడం క్షాత్రం, రాజసం. గడ్డం వైదీకం—ఛాందసం. అది లేకపోవడం నియోగం—నీటు.

శ్రీకర్లపాలెం కుటుంబశాస్త్రి, బి. ఏ.

తర్జుమా

హిలేరుబెల్లాకుగారు ఆక్సుఫర్డునందు 'తర్జుమా'ను గూర్చి ఉపన్యసించిరి. తర్జుమాకు మూడు ప్రధానసూత్రము లున్నవట: చేయువాడు తన మాతృభాషలోనికి తర్జుమా చేయవలయును; తర్జుమాభాష సాధ్యమయినంత సమగ్రముగా లోంగుబాటున నుండవలెను; స్థల పరిమితియు, రచనానియతియు భాషాంతరీకర్తను అరికట్టగాదు. ఈసూత్రములను బెల్లాకుగారు వివరించి ఉదాహరణములు చూపిరి.

భాషాసంప్రదాయము (idiom) తర్జుమా చేయుటనుగూర్చి ప్రత్యేకము ముచ్చటించిరి. సరిగా మాచిన భాషాంతర పర్యాయము లన్నవి (literary equivalents) లేవనిరి. ఇందులకు ఫ్రెంచి, ఇంగ్లీషు సమార్థకముల అన్యోన్య భావభిన్నతలు నిదర్శించిరి. ఫ్రెంచిభాషయందలి 'terre' అను మాటకు ఇంగ్లీషున 'land',—'soil',—'ground',—'earth' - ఇన్నిటిలో ఏదైనకావచ్చు; ఇట్లేమఱికొన్ని నిదర్శనములు చూపిరి. ఇంకొక విశేషము: ఇతర భాషతో భాషాంతరీకర్తకు అమితపరిచయ మున్నచో, అందలి భాషాసంప్రదాయము నతడు తనభాషయందు చొనిపిన, కంగా రేర్పడవచ్చును. మాతృకకంటె భాషాంతరీకరణము దాదాపు సర్వదా పెద్దదిగనే యుండవలసియుండును కాన పరిమాణము విషయమున స్వాతంత్ర్య ముండదగునని నొక్కి చెప్పిరి. అవసరమైనయెడ రచనానియతిని మార్చుటకును స్వేచ్ఛ యుండవలె ననిరి.

పద్యరచనను తర్జుమాచేయు విషయమునుగూర్చి చెప్పుచు, అది గద్యమున చేసిననే బహుశః సర్వదా యుక్తముగ వచ్చుననిరి. "పూర్వ మెన్నడు నెఱుగనంత యెక్కువగా జరుగుచున్నది యిపుడు తర్జుమా ; అంత

కంటె పొడుగ జరుగుచున్నదికూడ. చెవులగ్గుమాలు చాల ప్రమాదకరములు; ఏలయన, అవి యితరజాతుల వాఙ్మయము గొప్పతనమునెడ అపనమ్మకము తెచ్చిపెట్ట గలవి" అని పల్కిరి.

ప్రాచ్య పాశ్చాత్య గాంధర్వకళ

[టాగూరుగారికిని, ఎయిన్‌స్టీనుగారికిని జరిగిన సంభాషణ]

('కల్చరల్ వర్ల్డు' అనుపత్రికలో నీసంభాషణము ప్రకటిత మయినది.)

ఎయిన్‌స్టీను—(హిందూగాంధర్వమున) ఛందో నియతి చాల కఠినమైనదా?

టాగూరు— ఆ, అవును. పద్య నియమమును దాటిపోరాదు; ఎన్నిపోకడలు పోయినను గాయకుడు లయ, తాళమానము చూచుకొనుచునే యుండవలెను. అదియు మారనిది. మీఐరోపీయ సంగీతమున లయవిషయమున స్వేచ్ఛ యున్నది; అట్లు 'రంజనము' విషయమున లేదు. భారతదేశముననో, రంజనము విషయమున స్వేచ్ఛ యున్నది, లయయందు లేదు.

ఎయిన్‌స్టీను— భారతీయ సంగీతము మాటలు లేకుండ పాడవచ్చునా? మాటలు లేనిపాట అర్థమగునా?

టాగూరు—ఆ. మాకు అర్థము లేని శబ్దములతో పాట లుండును; ఆశబ్దము లూరక స్వరముల ఆనిక కుపయోగపడును. ఉత్తరహిందూస్థానమునసంగీతము స్వతంత్రమైనకళ; వంగదేశమునవలె పదములకు, భావములకు వృత్తి కాదు. అది చాల జటిలమైనది, సూక్ష్మమైనది; అది తానే యొక నిండైన మాధుర్యలోకము.

ఎయిన్‌స్టీను— అది బహుమేళకము (Polyphonic)* కదా?

టాగూరు— వాద్యములు వాడుదురు, కాని సమ్మేళ (Harmony) రచనమునకు కాదు; లయ కొలుపుటకును, విస్తరగాంభీర్యములు[అనురణన, రంజనములు] పెంపుచేయుటకును మాత్రమే అవి వాడుదురు. సమ్మేళమువలన మీసంగీతమున ఆలాపము (Melody)† ఏమైన నష్టపడునా?

ఎయిన్‌స్టీను—ఒక్కొకప్పు డంత మూసుకపోవదు కాని, ఒక్కొకప్పుడు సమ్మేళము ఆలాపమును పూర్తిగ మ్రింగివైచును.

టాగూరు—ఆలాపమును, సమ్మేళమును చిత్రములకు రేఖలు, వర్ణములు వలెనో అట్లు. ఒక సాదా రేఖాచిత్రము సమగ్రసుందరమై విలసిల్లవచ్చును; వర్ణము మార్పుటచే అది అస్ఫుటమై సమగ్రత కోల్పడవచ్చును. అయినను వర్ణము రేఖ మేళగింపుతో, వానిసొంతునులిమి వానివిలువ చెడగొట్టకుండునంతవఱకు, గొప్పచిత్రముల నిర్మాణమునకు కారణభూతము కావచ్చును.

ఎయిన్‌స్టీను—మంచి అందమైన పోలిక యిది. వర్ణముకంటె రేఖ చాల పురాతనమైనదికూడ. మీఆలాపమున మాదానికంటె గొప్పతంత్ర మున్నటు లున్నది. జాపానీయసంగీత మట్లే కన్పించును.

టాగూరు—మా మనస్సులకు ప్రాచ్య సంగీతము విన్నపు డెట్లుండునో పాశ్చాత్య సంగీతము విన్నపు డెట్లుండునో విభజించి చెప్పుట కష్టము. పాశ్చాత్యసంగీతము విని నేను లోతులలో కదలిపోయితిని — అది గొప్పదని అనిపించుచున్నది నాకు; దానితంత్రము చాల విస్తృతమైనది; కల్పన (composition) చాల ఉదాత్తమైనది. మాసంగీతము నాకు మఱింత లోతులలో తగులును, అందలి రసస్ఫోరకత (lyrical appeal) ను బట్టి. ఐరోపీయ సంగీతము పురాణము వంటిది: దానికి

---

* పాశ్చాత్యసంగీతమున ఒక ఆలాపరీతికి సమ్మేళముగ ఇతరరీతులు ఒకే సమయమున కూర్చుచుందురు. ఇట్లు అనేకమేళగతులు ఒకేసారి జరుగుటను Polyphonic లేక Contrapuntal పద్ధతి యందురు. అట్టి యితర మేళమువకు Counterpoint అని పేరు.

† Melody అన్నది ప్రధానమైన మేళము. మన గేయ రచనయందలి 'ధాతువు' ఈ Melody కి పర్యాయమే. Harmony అన్నది దానికి తోడుగా మఱికొన్ని మేళములు కూడుట, సమ్మేళము.

విశాలమున స్త్రీకి సొన్న్న: నిరా ... [illegible] ... గా నుండెను.

ఎయిన్‌స్టీను—ఒక ప్రశ్న సొన్న్న, ...కో. యులకు సమాధానము చెప్పజాలనిని — మే మెంత వాడుకపడిపోయినాము మాసంగీతమునకు. మా సంగీతము ఆచారముగా నమ్ము అనుభూతియా, గా ...లయ్రుత్తి యను మానుషానుభూతియా? 'సంవాది' 'వివాదిము' లను భూతము లొనర్చుకొనుట యన్నది స్వాభావికమా, లేక అనుస్యూతమగు ఆచారమా, మేమిటు లవలంబించుచున్నది? ఇది మేము తెలిసికోగోరుదుము.

ఠాగూరు—ఏమో కాని, ఈ ప్రశ్నయో మాత్రము నన్ను గండరగోళ పెట్టును. అంతకంటె ఏడేలన్న నాకు చాల సంతోషము.

ఎయిన్‌స్టీను—చిన్నతనమున నన్ను నేను ఐరోప యసంగీతముపైనని భారతీయునికొకని కనిపించిఉండిని కెట్లుండునో పరీక్షించుచు ఉన్నట్టు గారిప్పి కొమయము.
[హిందూస్థాన్ స్వతాను బంధము, ౨౮-౯-౩౧]

జె. సి. కుమారప్ప గారు



ఆంధ్రదేశమున సంచారము చేయుచున్నారు. గురుశిష్యసంవాదము అనుపేర భారతియందు ప్రకటితములగుచున్న వ్యాసములు వీరు వ్రాసి 'యంగ్ ఇండియా' యందు ప్రకటించిన వాని సారాంశములే.

చిత్రపరిచయము

గడియారములు

ఇట్టి గడియారములను నారిసులో నొకబుద్ధిశాలి తయారుచేయును. యంత్రసాహాయ్యము లేక, పరికరముల నన్నిటిని తానే సొంతముగా చేసికొనును. ఈ గడియారములు కాలమును సరిగా తెలుపును.

౧. ఈగడియారము పొడుగగల గాజుపాత్రలలో రసాయనమిశ్రణములు గలవు. గడియారమునందలి ముల్లును నడుపగలశక్తి యామిశ్రణములకు గలదు.

౨. ఈగడియారమొక చెట్టుకొమ్మతోను, ఒక బంతిదారముతోను తయారుచేయబడినది. పరికరములన్నియు నాలో మ్మయందలి కర్రతో చేసినవి.

వింత ప్రాకుడుజంతువు

'యేలు' (అమెరికా) విశ్వవిద్యాలయము వస్తుప్రదర్శనశాలయందు ఈ అస్థిపంజరము గలదు. ఇది ౭౦ అడుగుల పొడవు, ౧౬ అడుగుల ఎత్తు ౬౪టన్నుల బరువుగలది. ప్రపంచమునగల ప్రాకుడుజంతువులలో నెల్ల నిది పెద్దది. విశ్వవిద్యాలయశాస్త్రపరిశోధకు లిది ౧౨౦,౦౦౦,౦౦౦ సంవత్సరము లుండు ననియు, బ్రతికియున్నపుడు దీని బరువు ౩౭ మొదలు ౮౦ టన్నులవఱకు నుండెననియు వక్కాణింపబడెను.

పక్షులను మ్రింగు సాలీడు

దక్షిణ-అమెరికాలో నిట్టివి గలవు. అవి కాళ్లను విస్తరించినపుడు మూడడుగులు వ్యాపకలవు, పక్షులనుపట్టిదిగమ్రింగును. అవి గూళ్లనుకట్టుకొనవు. కలుగుల మొగ్గుల క్రింద నుండు రాళ్లక్రిందనుండును. ఇవి రాత్రులయందు సంచరించునవి. ఇవి విషజంతువు లేకాని మనుష్యులకుఅపాయకరములుకావట.

మేడమీది తోట

లండనునగరమునందలి ఒక గొప్ప మేడపైనున్న తోట. ఇచ్చట చుట్టుప్రక్కల వ్యాపారము చేయువారందరు వేసవిసాయంకాలముల నిచ్చట తేనీరు త్రావి వినోదించుచుందురు.

స్వాతంత్ర్య దేవత

వాషింగ్టనులోని 'క్యాపిటల్ డోము' పయినున్నది. ఈవిగ్రహము తల నలంకరించుచున్న యీకలు నాగ్లను పైరిసు. ఫోర్మను.



శ్రీ భగవద్గీత

(సంస్కృతము, తెలుగులిపి)

శ్రీ బెల్లంకొండ రామారావుగారి భాష్యార్క ప్రకాశవ్యాఖ్యానముతో నాలుగుసంపుటములు, దాదాపు 1420 పుటలు, రాయలుసైజు, చక్కని కాగితములు, ముచ్చటలుపూర్చు అచ్చు, అందమైన బైండు: వెల సంపుటము 1-కి రు. 1-8-0.

ఉపనిషత్తుల సారము భగవద్గీతలు. దీనికి పలువురు వ్యాఖ్యానముల గావించియున్నారు. అందు శంకరావతారులు శంకరాచార్యుల వ్యాఖ్యాన ముత్తమమైనది. శంకరభాష్యమునకు ఖండనరూపమైనది రామానుజభాష్యము. ఆరామానుజభాష్యమును సయుక్తికముగ విమర్శించుచో శంకరభాష్య మసమానమగునని తలచి గుంటూరుమండలములోని పమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. బెల్లంకొండ రామారావుగారు భాష్యార్క ప్రకాశ మను వ్యాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్క ప్రకాశము శంకరభాష్యమునకు మెరుగువెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయకవదిలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు పదాన్వయమును గావించిరి. సంస్కృతమున కొంచెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థముచేసికొనదగినంత సులభశైలిలో నీవ్యాఖ్యానము వ్రాయబడి యున్నది. అందరును ఈగ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింతురుగాక!

పుస్తకముల కీక్రింది విలాసమునకు వ్రాయవలయును:—

మేనేజరు, ఆంధ్రపత్రిక,
తపాలుపెట్టె 212, మద్రాసు.

పాఠశాలలు - వాఙ్మయము

'కోదండరాముడు' అను గ్రంథమును చెన్నపురి సి. కుమారస్వామినాయుడు అండు సన్సువారు 1930 వ సంవత్సరమున ముద్రించి ప్రకటించినారు. క్రౌనుసైజు, పుటలు 144, వెల 0-9-0. ఈపుస్తకమున రామాయణ కథ వర్ణింపబడినది. దీనిని రచియించిన వారెవ్వరో తెలియరాదు. ఇయ్యది మాధ్యమికపాఠశాలల బాలురకొరకు రచింపబడినట్లు తోచుచున్నది. ఈగ్రంథము పాఠ్యగ్రంథ నిర్ణాయకసంఘమువారి యంగీకారముద్ర నింకను బడసినటులు కానరాదు.

గ్రంథరచన మపశబ్ద, అపార్థ, అసంబద్ధార్థభూయిష్ఠము. రామాయణకథ యగుట యొక్కటియే యిందలి సుగుణము. ఇట్టి గ్రంథములు ఆంధ్రభాషావల్లరికి వేరుపురువులు. విద్యాశాఖాధికారు లిట్టి యధమగ్రంథములు

బాలుర దరికి చేరకుండ జూడవలయును. అట్లు చూడ లేని మున్నొకమారు కీ. శే., బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయ శాస్త్రిలుగారు సెల విచ్చినట్లు విద్యాశాఖాధికారులు విద్యాశాఖ– అధిక – అరులు (విద్యాశాఖకు, అధికశత్రు వులు) అగుదురు.

గ్రంథమునుండి స్థాలీపులాకన్యాయము ననుసరించిన కొన్ని యుదాహరణములు:—

పు. 4. సాధించువాడును యగు; పు. 8. సరయూాయను = సరయువను; పు. 9. నీతివంతము = నీతిమంతము; పు. 14. తాటకి = తాటక; పు. 14. దుర్మార్గనడత = దుష్ప్రవర్తనము; పు. 15. కావలుంచి = కావలియుంచి; పు. 18. జనకమహారాజు శాస్త్రపరిశీలనలయందు మిక్కిలి సమర్థుఁడై...శాస్త్రపరిశీలనయందు అనగానేమి?; పు. 21. జనకుని తమ్ముఁడు జయధ్వజుడట; కాదు, కుశధ్వజుఁడు; పు. 29. కైకదశరథునకు 'ప్రియబాలపత్ని'; పు. 35. సాష్టాంగముగ; పు. 40. సంభ్రమముగ వర్థిల్లుచుండు ననుకొంటివా!; పు. 43. శృంగిబేర పురము = శృంగిబేరపురము; పు. 46. రాముడుండాశ్రమము = రాముడుండు నాశ్రమము; పు. 49. జ్యేష్ఠభ్రాతుఁడు=భ్రాత; పు.54. 'నీటిచే నావరింపఁబడిన దీవి' – నీటిచేనావరింపబడిని దీవులు కలవా?; పు. 55. విశ్రావసు, కేశిని. కాదు. విశ్రవసుడు, కైకసి. అని; పు. 56. విద్యుజ్జిహ్వుఁడు శూర్పణఖ భర్తయట. కాదు విద్యుజ్జిహ్వుడు. శూర్పణఖ కుమారుడు జంబుకాసురుడు కాని శంభుకుమారుడు కాదు; పు. 64. ఛెండాలా=చండాలా; పు. 93. ఆపదోద్ధారకుడు=ఆపదుద్ధారకుడు.

వాక్యరచన.

పు.72. అతని వీరులలో కొందఱొకనాడు ఋష్యమూకపర్వతదాపున నొక మెట్టపైనుండ. కొందఱు–వీరు నరులా, వానరులా? రామాయణమున వానరులకు వాలములున్నట్లును, లంకలో ఆంజనేయునితోకకు నిప్పువంటించినట్లును గాక; పు. 78. నాయొద్ద శత్రువులనుభిన్నాభిన్నములుగచేయునట్టియు,హింసించునట్టి యస్త్రములును, నాచేతి కనుమాత్రము, శత్రువులను గడగడలాడించు కోదండమును, నాపాదుగాటి యుక్కువంటి భుజముల నమర్పబడియు యిప్పుడవి యన్నియు నిష్ప్రయోజనములై యున్నవే. చక్కనివాక్యము! పు. 79. తనవింటినారితో ఝుంకారము కావించెను. ఝుంకారమా, టంకారమా? పు. 81. అతనివెంట మహాశూరులగు అంగద, నల, జాంబవంతు, నీలుఁడు మొదలగువారిని పోయి.... పు. 103. కాలపాశమువలన దుర్బుద్ధిగలిగిన రావణుఁడు హనుమంతుని చేతులకు నిప్పంటించి మేళతాళవాద్యములతో నూరంతయు త్రిప్పి యతనిని యవమానపఱచవలెనని యుత్తరవు చేసెను; పు. 105. రాక్షసులలో వృద్ధ, బాల, గొప్ప, స్వల్పనెల్లఱు ప్రాణముల తప్పించుకొనుటకు దారితోపక యల్లాడుచుండిరి; పు. 115. విమ్మట రావణుడు, కోదండపాణియై తమ్మనితో నిల్చియున్న రాముని సంఘటించెను; పు. 118. ఆయస్త్రమతని తలను చ్ఛేదించి నామమాత్రమైన లేకుండజేసెను.

అమూలాగ్రము నిట్లు దోషములు రోమకంబళి న్యాయము ననుసరించి లెక్కకు మిక్కిలిగ గలవు. శకటరేఫములయు, అర్థానుస్వారములయు మాట చెప్పబనియేలేదు.

సీతాదేవి యగ్నిప్రవేశము మాట లేదు.

శ్రీకృష్ణవాస్తు శాస్త్రము

గ్రంథకర్త: పేరు సోమల గణపయామాత్యుడు. ప్రకాశకులు: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండుసన్సు, 292, ఎస్ప్లానేడు, చెన్నపురి.

వాస్తుశాస్త్రము పలుతెరగుల బరగునది. అందు గృహవాస్తువు సర్వజనోపకారకమగుట ముఖ్యమైనది.

దానిని సమగ్రముగ నిరూపింపజాలిన గ్రంథ మాంధ్రమున నిదివరకు వెడలకుండుట తీరనిలోపముయి యుండెను. ఇప్పటి కది తీరిన దననగు. ఆంధ్రపద్యరూపమున వెలయు శ్రీకృష్ణవాస్తుశాస్త్రము గృహవాస్తువును సమగ్రముగ జక్కగా నిరూపింప జాలియున్నది. ఇయ్యది శ్రీకృష్ణున కంకితమగుటచే శ్రీకృష్ణవాస్తు శాస్త్ర మనబరగె. వాస్తుసారసంగ్రహ మనియు దీనికి పేరుగలదు. గృహనిర్మాతలందరు తప్పక నదువదగిన గ్రంథము. పాఠకుల సౌకర్యార్థ మాంగ్ర తాత్పర్యము గూడ జేర్పబడి యున్నది.

ఇట్టి యుత్తమగ్రంథము నాంధ్రలోకమున కొసగిన ప్రకాశకులు ప్రశంస్యులు.

ఆంధ్రచంద్రాలోకము

గ్రంథకర్త: తామూరి లక్ష్మీనరసింహరావు పంతులుగారు, రాజమండ్రి.

సంస్కృతచంద్రాలోకమున కియ్యది యాంధ్ర పద్యానువాదము. చంద్రాలోకమును రచించినవాడు జయదేవకవి. కాళిదాసుడు దీనిని రచించెనని కొందరందురనియు, గోదావరీమండలమువారి కట్టితలంపే గలదనియు, తాము నామండలమువారే యగుట తాము నట్టి తలంపే గలిగియుంటిమనియు మన యనువాదకులు పీఠికయందు వ్రాసికొనియున్నారు. పలువుర తలంపున నిది జయదేవరచితమై యుండ తా మన్యథా అభిప్రాయపడుచుండుటకు వీరు కారణముల నొందురెంటిని చూపి యుండిన బాగుండెడిది.

అనువాదము మూలానుసారియై చక్కగనే యున్నది. శైలియు సరళముగ నున్నది.

కాని యనువాదమం దటనట లక్షణములును, లక్ష్యములును మూలము నతిక్రమించి యుంట కాననగును. కొన్నింటిని జూడుడు—

చిత్రము (పుట 26)

ఎందు విపరీతఫలముకై యిలబ్రయత్న
మాచరింపంగబడు జిత్ర మందు గలదు
తనర ముల్లోకముల నేలుదానికంటె
నెక్కువయుగోరి సజ్జనుల్ మ్రొక్కుచుంద్రు.

మూలము—విచిత్రం తత్ప్రియత్నశ్చే ద్విపరీతః ఫలేచ్ఛయా। నమంతి సంతః త్రైలోక్యా దపి లబ్ధుం సమున్నతిమ్.

ఫలేచ్ఛయా విపరీతః ప్రయత్నశ్చేద్విచిత్రం నామాలంకారః, ఇష్టవిపరీతాచరణమితి యావత్. అని వ్యాఖ్య.

ఫలమునకు విపరీతమగు ప్రయత్నము - ఇష్టవిపరీతాచరణము- విచిత్రము అని మూలము. సమున్నతికి విపరీతమయినది నమనము. అనువాదమున నట్టిదేదియు గానరాదు. పైగా లక్షణముకూడ విపరీతముగ కన్పట్టుచున్నది.

ప్రత్యనీకము (పుట 33)

ఇలబ్రత్యనీక మనబడు
బలవద్రిపుపక్షచరుల బాధింపంగా
కలువలు తము గెలచిన యా
చెలికన్నుల దవిలికొలుచు చెవులను వంచెన్.

మూలమునందలి యధఃకరణమున కిట వంచుట. కలువలు చెవులను వంచలేదు, అధఃకరించినవి, అనగా క్రిందుజేసినవి, తిరస్కరించినవి.

ప్రౌఢోక్తి (పుట 35)

ధరణి బ్రౌఢోక్తి యగు గ్రియోత్కర్షమునకు
గారణము లేక కారణకల్పనమ్ము
అల్ల యమునానదీతీరమందు గల త
మాలలతలట్లె కొప్పులు నీలమయ్యె.

మూలము—ప్రౌఢోక్తిరుత్కర్షాహేతౌ తద్ధేతుత్వప్రకల్పనమ్,......

ఉత్కర్షమునకు హేతువుకాని దానియందు హేతుత్వము కల్పించుట ప్రౌఢోక్తియని. అనువాదము విపరీతముగ నున్నది.

లేశము (పుట 38)

ఒక్కదోషంబునకు నొక సుగుణంబును
నొక్క సుగుణమునకు నొక్కదోష
మమరునట్లు కల్పనము సేయ నలదాని
లేశమండ్రు ధరగవీశులెల్ల.

మూ—లేశస్స్యాత్ దోషగుణయో ర్గుణదోషత్వ కల్పనమ్.

దోషమునకు గుణత్వము, గుణమునకు దోషత్వమును జెప్పుట లేశము. ఇటును ననువాదము అనన్వితముగ నున్నది.

ఇట్టి వింకను గలవు. శాస్త్రములయం దుండరాని వివి. ఎటులో ఇందు దొర్లినవి. అనువాదకు లికముందు ఇట్టివి లేకుండ రచనలకు గడంగ దగుదురు.

ఆంధ్రాక్షరములు

మ॥ రా॥ శ్రీ, రాజా పానగంటి పార్థసారథి రాయనింగారిచే రచింపఁబడిన "ఆంధ్రాక్షరములు" అను వ్యాసమును నేను మిక్కిలి కుతూహలముతోఁ జదివితిని. "భాషయం దుపయోగింపఁబడు ధ్వనుల నన్నిటిని దెలుపుటకుఁ దగినన్ని యక్షరము లుండవలెను" అని వీరు వ్రాసిన సమంజసమగు సిద్ధాంతముచొప్పున "ఆంధ్ర వర్ణసమామ్నాయముతో సమముగ నింకే వర్ణసమామ్నాయముగాని సంపూర్ణస్థితికి సమీపించి యుండ లేదు" అనెడి వీరియభిప్రాయము సత్యమైయున్న దనుటకు సందియము లేదు. యుక్తముగా సవరింపఁబడినచో నీలిపియే యెల్ల దేశభాషలకు నుపయోగించుననెడి వీరి యుద్దేశము కేవలము సంభావ్యమై యున్నది.

I. "ఒక్కొక్క ధ్వనిని గుర్తించుట కొక్కొక్క సంకేతమే యుండవలెను...ఒకధ్వనిని స్ఫురింపఁజేయుట కనేక సంకేతములుగాని యనేకధ్వనులను స్ఫురింపఁ జేయుట కొక్కటే సంకేతముగాని యుండరాదు."

II. "ఒక్క యక్షరమే యొకప్పు డొక ధ్వనిని, మఱియొకప్పుడు మఱియొకధ్వనిని స్ఫురింపఁ జేయఁ జనదు."

III. "ఒకధ్వనిని స్ఫురింపఁజేయుట కొకప్పు డొకయక్షరమును, మఱియొకప్పుడు మఱియొక యక్షరమును నుపయోగించుట తగదు."

IV. "ఒకయక్షరముండిన నది యొకధ్వనికి గుఱుతుగా నుండవలెనే గాని యూరకుండరాదు."

అని యిట్లు వీరు కొన్ని యక్షరతత్త్వశాస్త్రోచితములగు నియమముల నేర్పఱచికొని యాంధ్రలిపికి మహోన్నతస్థితిని గలిగించుటకయి కొన్ని సవరణములను జూపియున్నారు. అయ్యవి యావశ్యకము లనియె నా యభిప్రాయము. ఆంధ్రలిపియందుఁగల యిట్టిలోపము లీనడుమవచ్చిన గొలుసుకత్తులిపి మున్నగువానికారణమున వచ్చెనాయని యాలోచింపవలసియున్నది.

ఆంధ్రశబ్దచింతామణియందును, వికృతివివేకమునందును నాంధ్రలిపిస్వరూపము దిఙ్మాత్రముగ నీక్రింది రీతిని రూపింపఁబడియున్నది.

శ్లో. "బాలేందుపరిధిశృంగా వర్తుళగ్రంథిదాత్ర పరశు సమాః । ఆద్యా ఇభకరతుల్యా స్తద్దీర్ఘా ఋల్వాల సన్నిభావన్యా ॥ దరశార్ఙ్గపిప్పలదళాంకుశపన్నగ సన్నిభాః క్రమా త్పరుషాః । స్తంభవిలేఖాధిక్యే తఏవ వర్గద్వితీయవర్ణాద్యాః ॥ కీరతరిహస్తిమస్తక శుక్తితులాసనవి తర్దిసీరసమాః । అంతస్థా శ్చోష్మా ణో దంత్యచజౌ గురురలౌచ బిందుయుతౌ ॥"
(ఆంధ్రచింతామణి.)

శ్లో. "పంచవర్గాదయోవర్ణా శ్శంఖశార్ఙ్గాదిసన్నిభాః। తిర్యగ్రేఖాయుజశ్చోర్ధ్వం దండరేఖాన్వితా అధః॥ తఏవచ ద్వితీయాః స్యు రూర్ధ్వరేఖాద్వికాన్వితాః । ప్రథమాస్తు తృతీయాస్యు స్తృతీయా స్తే చతుర్థకాః ॥ రేఖాద్వయాధోదండేన యుక్తాస్స్యు రనునాసికాః । మిళద్దండద్వయోపేతాః ప్రథమా లిప

యస్స్మృతః । పూర్ణేందుసదృశః పూర్ణ స్త్వర్ధ
స్త్వర్ధేందుసన్నిభః ॥”

(వికృతివివేకము.)

నన్నయాదిసర్వజ్ఞులు పయికీతి, నుచ్చారణమున నెట్లు వర్గాదిమవర్ణము లే మహాప్రాణాద్యావేశమున వర్గ ద్వితీయాదిరూపముల నందుచున్నవో యట్లే లేఖనము నందును వర్గాదిమవర్ణానుమాపక రేఖల నుండియే స్వల్పము లగు మార్పులతో వర్గద్వితీయాదివర్ణానుమాపక రేఖలును వెలయుచున్నవని నిరూపించి యాంధ్రలిపియొక్క యుత్తమోత్తమస్థితిని వెల్లడించియున్నారు. ప్రాచీ నాంధ్రపండితాదృతమగు నీలిపియం దిట్టిలోపము లగ పడవు. ఏది యెట్లయినను నిపుడు నాదుకాలమునికి వచ్చి యున్న లిపిలో శ్రీ రాజాగారు చూపిన లోపములు సవరింపఁదగినవేయని నా యభిప్రాయము. ఉన్నదానిని మార్పరాదనుచుఁ బ్రతిఘటించుటయుక్తము కాదుగదా!

ఇప్పటి ముద్రణములయందుఁ బ్రాజ్ఞులగు ముద్రణ సంస్కర్తలచేఁ బ్రాచీనతాళపత్రమాతృకల లిపియందలి యెన్నెన్నిలోపములు తొలఁగింపఁబడి యుండలేదు? సున్న యూఁది పలుకఁబడుటకును దేల్చి పలుకఁబడుట కును వ్యావర్తకముగా నూఁది పలుకఁబడునపుడు పరహ ల్లునకు లేనిపోని ద్విత్వము నియమముగాఁ దాళపత్ర మాతృకలలో లిఖింపఁబడుచుండెడిదిగాదా? అట్టి లేఖన ము సరికాదని యప్పకవి యీక్రిందిరీతిని నిరసించి యుండలేదా?

క. “బలుబొట్టులపై వర్ణం
బులు క్రింపట నవియె మరల మాఢముతులు జ
డ్డులుచేసి వ్రాయుచుందురు
విలిఖింపరు వాని నెందు ద్విత్వము లార్యుల్.

(అప్పకవీయము, ౨ ఆ. ౮౫ ప.)

సున్న తేల్చి పలుకఁబడుటకు గుఱుతుగ నిపుడు వ్రాయఁబడుచున్న యర్ధానుస్వారలిపి యప్పటికిఁ బండి తులచేఁ గల్పింపఁబడమింజేసి తాళపత్రమాతృకా లేఖకు లట్లు వ్రాయుచుండెడివా రనియూడఁ జెప్పుటకు వలను పడదు. ప్రాచీనవైయాకరణు లరసున్నలిపిని దమవ్యా కరణములలో స్పష్టముగా నీక్రిందిరీతిని నిరూపించియే యున్నారుగదా?

శ్లో. “పూర్ణేందుసదృశః పూర్ణ స్త్వర్ధ స్త్వర్ధేందుసన్నిభః.”

(ఆంధ్రశబ్దచింతామణి.)

వర్ణసమామ్నాయసంఖ్యానమునందును నాంధ్ర శబ్దచింతామణి పూర్ణార్ధానుస్వారములను వేర్వేఱుగాఁ బరిగణించియున్నది.

శ్లో. “ద్వివిధాదిదు రేదోతో ఉచో వక్రతమా వనుస్వారౌ”

శ్లో. “సిద్ధ స్సాన్స్య శ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః।
ప్రసంస్యా త్పూర్ణో ఽప భవే ద్దీర్ఘాచ్చేత్ఖండపసక్షోయః.”

(ఆంధ్రశబ్దచింతామణి.)

వీనిలోని “అర్ధ, ఖండ” శబ్దములుగూడఁ బ్రాచీన పండితస్వీకారసమగు నర్ధానుస్వారలిపిని నిరూపింపఁ జాలియున్నవిగదా!

క. “...నిమ్నపులమీఁదిబిందులరబిందు లగుఁ.”

“నసింహః ప్రమాద్ధాస్యా ద్వైకృతే ఽత్ర కదాచన.”

(వికృతివివేకము.)

పయివ్యాకరణములకుఁ దర్వాత వ్రాయఁబడినవే యిప్పుడు మన కుపలబ్ధము లగుచున్న తాళపత్రమాతృక లెల్ల ననుటకు నెవ్వరును విప్రతిపన్నులు కాఁజాలరు గదా!

మఱియు నప్పకవి తనకాలపుఁ దాళపత్రమాతృక లలో వ్రాయఁబడుచున్న వలపలిగిలుకను నీక్రిందిరీతిని నిర సించియుండలేదా!—

తే. “మొదల రేఫాక్షరంబునాపిప దాని
జడ్డియును గూర్చి యొకటిగాఁ జదివికొనుమ
ముందు జడ్డియు నస రేఖమునకు బదులు
గిలుక విభజించియు లిఖింతు రిలఁ గుమతులు.”

(అప్పకవీయము, ౨ ఆ. ౮౧ ప.)

పయిసందర్భమును బట్టి యాయాకాలములందలి జన సామాన్యముచే నపరిశీలితముగాఁ బూర్వపూర్వాభ్యా సాదుల వశమున లిపులు లిఖింపఁబడుచుండుననియు,

భాషాపండితుల నాగరకత ప్రబలినకొలఁది నట్టి లిపుల లోని లోపములు పండితులచే సవరింపఁబడుచు వచ్చు చుండుననియు నెవ్వరికేని యంగీకరింపక తీరదుగదా!

"ఉచ్చారణమునందు శకారవ్యయమును బలు కుచు "శ్లు" అని వ్రాయుట యుక్తము కాదు" అనెడి శ్రీరాజాగారి యభిప్రాయము మిక్కిలి సమంజసమై యున్నదనుటకు సందియము లేదుగదా! అలఘు లకార ముతో నవ్యవహితోత్తరముగా సంయోగించు లకార మును లఘువుగాఁ బలుకుట చతురుర్ముఖునకేని శక్యము కాదుగదా! ఇట్టి యసంభావ్యమగు నలఘులఘు లకార ద్వయసంయోగము బాలసరస్వతులు మున్నగు నిటీవలి యాంధ్రవైయాకరణులు చింతామణికిఁ జేసిన ప్రామా దికవ్యాఖ్యలవలన బయల్వెడలినదనియు, నాంధ్రశబ్ద చింతామణికర్తృప్రభృతి ప్రాచీనుల కయ్యది యభిప్రేత ము కాదనియు నాచే వ్రాయఁబడిన చింతామణి వ్యాసములలో విపులముగఁ జర్చించి యుంటి యున్నందున నిట విస్తరభీతిని మరల వివరింపనైతిని.

పయిరీతి నాంధ్రలిపిలోఁగల లోపములను సవ రించుటయే గాక శ్రీరాజాగారాంధ్రలిపికి మఱికొన్ని లోపములను బాపుచు నపూర్వమగు నందమును గూర్చు మైపుపద్ధతిని గూడఁ గల్పించి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులగుచున్నారు.

అట్టిపద్ధతిని గల్పించుటలో సౌకర్యార్థముగ సంయుక్తాక్షరములను విడఁదీసి లిఖించుమార్గమును జూపి యున్నారు. ఇట్టిరీతి నాగరలిపిలోను, నఱవలిపిలోను ఈవఱకుఁ గొంత వెలసియున్నది. దీనిమూలమున నుచ్చా రణమునకు విలక్షణముగ వ్రాయఁబడుచున్న తెలుఁగు వ్రాఁతలోని క్రమవిపర్యాసదోషము తొలఁగి యుచిత మగు నుచ్చారణానురూపాక్షరక్రమ మేర్పడుచున్నది. మఱియు నిట్టిరీతిని మన మంగీకరించిన పక్షమున 'మైపు పద్ధతి' యాంధ్రమున సుకరమగుటయేగాక ముద్రణసౌక ర్యముగూడ సంభవించుటచేత ముద్రింపఁబడు నాంధ్ర సారస్వతమున కితోధికాత్యంతవ్యాప్తి సంభవింపఁగలదు.

ఉత్తరోత్తరౌన్నత్యాలాలసులగు నాంధ్రపండిత మహాశయులు శ్రీరాజాగారి యభిప్రాయములనాదరించి యాచరణములోనికి వచ్చునట్లుగఁ దోడ్పడి కృతార్థు లయ్యెదరు గాక!

వ. చి. సీ. రా. శా.

గ్రంథ స్వీకారము

గృహవిచ్ఛిత్తి

నవల. గ్రంథకర్త: రాయసం కృష్ణమూర్తిగారు, సరస్వతీగ్రంథమాల, కాకరపఱ్ఱు, తణుకుతా, ప. గోదావరిజిల్లా. డెమ్మీసైజు ౧౯౪ పుటలు వెల ౧-౮-౦.

ల వం గ ల త

సాంఘికనవల. గ్రంథకర్త: కోసూరి రంగయ్య గారు, నరసాపురం, ప. గోదావరి. విచిత్రనవలా గ్రంథ మాల. డెమ్మీసైజు ౧౭౬ పుటలు. వెల రు. ౧-౮-౦.

కపింజలసంహితా

సంపాదకులు: పా. సీతారామానుజాచార్యులు గారు, భద్రాచలము, తూ. గోదావరి. శ్రీపాంచరాత్రా గమశాస్త్రసర్వస్వము. డెమ్మీసైజు ౧౫౬ పుటలు, వెల 3-౦-౦. ఉత్తమప్రతి ౪-౦-౦.

మా రు తి

కర్త: మోచర్ల రామకృష్ణయ్యగారు, బి. ఏ., ప్లీడరు, నెల్లూరు. క్రౌనుసైజు ౪౫ పుటలు (౧౦౦ పద్యములు) వెల రు. ౦-౪-౦.

శ్రీ వివేకానందస్వామిజీవితము

(ప్రథమభాగము) గ్రంథకర్త: బులుసు వెంకటే శ్వర్లుగారు. పుస్తకములు దొరకుచోటు—బులుసు వెంకట శ్రీరామమూర్తిగారు, కాకినాడ. డెమ్మీసైజు ౨౫౮ పుటలు వెల రు. ౧-౦-౦.

---

1. ద్వాదశనామసహస్రాష్టోత్తర స్తోత్ర రత్నాకరము.

డెమ్మి ౧౬ సైజు, ౭౧3 పుటలు వెల ౧-౮-౦

2. శివసహస్రనామస్తోత్రమ్.

పై సైజు, ౫౯ పుటలు, వెల ౦-౪-౦.

పైరెంటికి ప్రకాశకులు: బి. జె. కృష్ణశాస్త్రిగారు, హాలహర్వి పోస్టు, బళ్లారిజిల్లా.

సర్వేశ్వర శతకము

(పూర్వభాగము) కర్త: చెముడుపాటి వెంకటకామేశ్వర కవిగారు (చెముడిపాటి కామేశంపంతులుగారు ఛత్రపూరు, గంజాము జిల్లా.) వెల ౦-౪-౦.

---

౧. ఋతుసంహారము(ఆంధ్రపద్యానువాదము)

అనువాదకులు: తాడూరి లక్ష్మీనరసింహరావు పంతులుగారు. డెమ్మిసైజు ౨౪ పు. వెల అ. 3.

౨. రసమంజరి (తెలుగు)

అనువాదకులు: తాడూరి లక్ష్మీనరసింహరావు పంతులుగారు. డెమ్మి, ౫౫ పు. వల అ. ౬.

3. సనత్సుజాతీయము(తెలుగుపద్యకావ్యము)

గ్రంథకర్త: తాడూరి లక్ష్మీనరసింహరావు పంతులుగారు. డెమ్మి, 3౭ పు. వెల అ. ౪.

పైమూటికి గ్రంథకర్త పేర రాజమండ్రికి వ్రాయవలయును.

బంధుప్రేమ

డెమ్మిసైజు, పుటలు ౧౦౪, వెల ౦-౮-౦.

గ్రంథకర్త. నిష్ఠల వేంకటసోమయాజిగారు.

ప్రకాశకులు: సిద్దాబత్తుల సుబ్బారావు గారు, విశాఖపట్టణము.

కేసరి (చారిత్రక నవల)

కర్త: నిష్ఠల వేంకటసోమయాజిగారు.

ప్రకాశకులు: లీలావతీగ్రంథమాల, రాజమండ్రి. వెల రూ. ౧-౫-౦.

లోకములు, లోకాంతరములు

డెమ్మిసైజు, ౧౭౬ పుటలు, వెల రు. ౧-౦-౦.

గ్రంథకర్త: ముక్తినూతలపాటి గోపాలకృష్ణమూర్తిశాస్త్రిగారు.

ప్రకాశకులు: కనుపర్తి మార్కండేయశర్మగారు సంపాదకులు, స్వధర్మప్రకాశిని. నెం. ౮౨, పూనమల్లి హైరోడ్, బృందావనం, కీలుపాకు, మదిరాసు.

శశిరేఖాపరిణయము (నాటకము)

డెమ్మిసైజు, పుటలు ౯౧, వెల ౦-౮-౦.

గ్రంథకర్త: నిష్ఠల వేంకటసోమయాజిగారు.

(విలాసము లేదు)

శరణాగతి

(వంగమాతృకా) ప్రణేత: నిత్యలీలాప్రవిష్ట ఠాకుర భక్తివినోదులు. (తమిళ) భాషాంతరీకర్త: పి. యస్. శంకరనారాయణ అయ్యరు, బి. ఏ., బి. యల్.

డెమ్మి ౧౬ సైజు, ౧౨౧ పుటలు వెల ౦-౬-౦.

ప్రకాశకులు:— శ్రీ గౌడీమఠము వారు, ఉత్తరగోపాలపురము, క్యాథిడ్రాల్ పోస్టు, మదరాసు.

గ్రామ పునర్నిర్మాణ వ్యాసములు

గ్రంథకర్త: అన్నంరాజు శ్రీరాములు గారు, స్టోనుహౌసు పేట, నెల్లూరు. క్రౌను సైజు: ౨3౦ పుటలు. వెల రు ౧-౦-౦

పత్రికా స్వీకారము

ఆంధ్రవైద్యసమ్మేళన పత్రిక

దశమవార్షిక సంచిక

సైజు క్రౌను ఆక్టవో. సంపాదకులు: వేటూరి శంకరశాస్త్రిగారు, ముక్త్యాల. చందాదారులకు పది అణాలు, ఇతరులకు ఒకరూపాయి.

సాభిప్రాయవిశేషములు

ప్రపంచపరిస్థితులు సర్వత్ర భయభ్రాంతులను గలుగజేయుచున్నవి. భావములందు, శాంతికార్యములందు సమరము వర్తమాన సమయమునందు ప్రపంచావస్థగ నున్నది. స్వార్థపరత్వము, ప్రజ్ఞావాదము, కపటప్రవర్తనము రాజనీతికి పరమలక్ష్యములైనవి. ప్రజలన్నాతురులై దుఃఖవేదన ననుభవించుచున్నను రాజనీతిజ్ఞులు సమరసన్నాహములకై సంపదలను వినియోగించుచు ప్రపంచమును దుఃఖమయము చేయుచున్నారు. ఫ్రాన్సు రాజ్యము జర్మనురాజ్యమును పీడించి గ్రహించుచున్న కోట్లద్రవ్యమును ఆయుధధారణమునకై వినియోగించుచు సంగ్రామసన్నాహములను ప్రపంచమునందంతటను వ్యాపింపజేయుచున్నది. వర్తమానకాలము నందు ఫ్రాన్సు చూపుచున్న కాఠిన్యము సమరమార్గమునకు సాధనమగుచున్నది. ఫ్రాన్సు కోశాగారము బంగారముతో నిండియున్నది. సైన్యములు, విమానములు, యుద్ధనావలు, ఫిరంగులు మొదలగు సమరసన్నాహములన్నియును సంగ్రామమునకు సంసిద్ధముగ నున్నవి. ఏకోపామహాసంగ్రామముల కాదికాలమునుండియును ఫ్రాన్సుదేశము రణరంగమై యూరపుఖండముతోపాటు ప్రపంచమును భస్మపటలము చేసినది. కడపటి సంగ్రామదావానలము చల్లారకపూర్వమె ఫ్రాన్సు చేయుచున్న సంగ్రామసన్నాహములు ప్రళయాంతకములుగ నున్నవి. యూరపురాజ్యములవలంబించిన దండనీతి సుందోపసుందోపాఖ్యానమునకు లక్ష్యముగ నున్నది. యూరపు రాజ్యాంగవేత్తలు గుణించునటులు సంగ్రామము ౧౯౩౮ నందు జరిగినను, జరుగకున్నను సంగ్రామము సంభవమని నిశ్చయింపదగియున్నది. రుష్యా, జర్మని మొదలగు దేశములందు ప్రజలన్నాతురులై దుఃఖవేదన ననుభవించుచున్నపుడు రాజ్యాధికారులకు సంగ్రామము శరణ్యమగుచున్నది. సంగ్రామములకు మూలము సామాన్యముగను నర్థసంబంధముగాని ధర్మసంబంధము గాదు. వర్తమానకాలమునందు జర్మని, రుష్యా మొదలగు దేశములనుభవించుచున్న దుర్దశ యూరపురాజ్యములందు సంచలనమును గలుగ జేసినది. రుష్యా దుస్థితిని తలపోయకపోయినను జర్మని దుస్థితిని తలపోయవలసివచ్చినది.

* * * * *

జర్మని దుస్థితి

గతమాసమునందు జర్మని దేశమునందు వ్యాప్తమైన ఆర్థికదుస్థితి వర్ణనాతీతము. ధనాగారములు వ్యాపారమును నిలుపుదల జేసినవి. ధనాగారములతోపాటు వ్యాపారము,

పరిశ్రమలు నిలిచిపోయినవి. హూవరు గారి విధానము కొనయుగాలితోనున్న జర్మని దేశము నకు గండమును తప్పించినది. లండనునందు గూడిన ఆర్థికప్రముఖుల సమావేశము జర్మనికి సహాయము చేయవలసిన యవసరమును గ్రహించినది. అమెరికా గ్రేటుబ్రిటనులు జర్మనిబ్యాంకులకు ధనసహాయము చేసి నిలిచిపోయిన వ్యవహారమును తిరిగి ప్రారంభింపజేసినవి. హూవరుగారి విధానము జర్మనికి తాత్కాలికముగ నుపశమనమును గలుగజేసినను నష్టపరిహారములందు మార్పుగలుగనంతవరకును జర్మని దుర్దశ యథాప్రకారము భయభ్రాంతులకు గారణంబుగా గలదు. మహాసంగ్రామబీజములకు మూలాధారమైన ఆయుధధారణమునందు మార్పు గలుగనంతవరకును ప్రపంచావృతమైన యార్థికసంక్షోభ ముపశమించుట యసంభవము. జర్మని దేశమునకు సంప్రాప్తమైన దురవస్థయె పరాధీనస్థితియందున్న భరతవర్షమునకును సంప్రాప్తమై ప్రజలయందు సంక్షోభమును గలుగజేయుచున్నది.

భరతవర్షము - ఆర్థికస్థితి

భరతవర్షమునకు సంప్రాప్తమైన ఆర్థిక దుర్దశకు పరాధీనస్థితియె మూలమని నిత్యవ్యవహారములు వేయినోళ్లను చాటుచున్నవి. పరపరిపాలన మత్యంతవ్యయోపేతమై ఆర్థిక చైతన్యమును స్తంభింపజేసినది. సైన్యవ్యయము, ఉద్యోగవ్యయము తగ్గనంతవరకును బ్రిటీషు పరిపాలనమునందు వ్యయభారము తగ్గజాలదు. విదేశవ్యాపారము, ౧౮ పెన్సుల మారకపు రేటు మొదలగు దుర్ణయములు దేశావస్థను దుర్భరముచేసినవి. భారతీయస్వరాజ్య సమస్యకు మూలాధార మార్థికస్వాతంత్రము నందే గోచరంబగుచున్నది. బర్మాయందు దోపిడులకును సంయుక్తరాష్ట్రములందును, చెన్నరాష్ట్రమునందును, నితర రాష్ట్రములందును సంక్షోభమునకును దుర్భరమైన ప్రజల దారిద్ర్యమె మూలముగ నున్నది. లండనునగరమునందు రౌండుటేబిలు సమావేశమునందును, సమాఖ్య విధానమునందును నిర్ణయముగావలసిన ప్రధానవిషయ మార్థికస్వాతంత్ర్యము. రాజ్యాంగములందు రక్షణోపాయములను నిర్ణయించుటయందు భేదాభిప్రాయములు గలుగుటకు మూలకారణ మార్థిక నిర్ణయములందే గలుగుచున్నది. రక్షణము

స్వరాజ్యమును గోరెడి భరతవర్షమున క

మనుట నిర్వివాదాంశమైనను భాగ్యభో

ననుసరించి బ్రిటీషు రాజ్యాధికారులు

ప్రతిఘటనము నిరాశాజనక

గాంధి-ఇర్వినుసంధియందు

భరతవర్షమున కేర్పడవల

నను గ్రేటుబ్రిటన

ఘటనము నిర

గాంధిమహ

స్వాతంత్ర

గ్రెసు

అప్ప

కాం

స్వీకరించినది. నిర్ణయవిధినిషేధములందు భేదాభిప్రాయము లుండవచ్చును. సిద్ధాంతము నందు మాత్రము భేదాభిప్రాయము లుండజాలవు. లండను సమావేశములందు వాదప్రతివాదము లార్థికనిర్ణయములందే గలుగుట సహజము. ఆర్థికసమస్యలను భారతీయయోగక్షేమములకై నిర్ణయించుటకు కాంగ్రెసు పక్షమున గాంధిమహాత్ముని రాయబారము సకలవిధములను యోగ్యముగ నున్నది. కరాచి నిర్ణయించిన మహాత్ముని రాయబారమునె బొంబయియందు గూడనున్న అఖిలభారత కాంగ్రెసు సంఘమును నిర్ణయించుట సహజము. ఆ నిర్ణయమున కనుగుణముగను గాంధిమహాత్ముడును [illegible]గష్టు 29వ తేదీని లండననగరమునకు బో[illegible] స్వరాజ్యసంపాదనమును జేయుటకు [illegible] ననుగ్రహించుగాత! ఇతరపక్ష [illegible] ప్రతినిధులును నేకాభిప్రాయముతో స్వరాజ్యసంపాదనము నందు గాంధిమహాత్మునకు [illegible]విధములను దోడ్పడవలసియుందురు. [illegible]ను కాంగ్రెసు లక్ష్యముతో నేకీమిత[illegible] కాంగ్రెసుమార్గము నవలంభవింపక పోయినను [illegible]కముగ నున్నది. హిందు[illegible]బించుట శుభసూచ[illegible] [illegible]ను సాంఘికలక్ష్యములును, మహమ్మదీయుల[illegible] జాతీయలక్ష్యమును విసర్జించి భారత [illegible]లాయందు నవలంబించుట సమంజసము. అకో[illegible] [illegible]త్రక్రింద విజయరాఘవాచారిగారి యధ్యక్ష[illegible] [illegible]గెసు [illegible]గూడనున్న హిందూమహాసభ కాంగ్రెసును నవలంబించి ఫెడరలువిధానమ

విశాలవంతము చేయుటకు దోడ్పడుట ధర్మము.

* * * *

గాంధి-ఇర్విను ఒడంబడిక

గాంధిమహాత్ముని లండను ప్రయాణము సంధినియమములను పాటించుట యందు గలదని వారి ప్రసంగప్రవర్తనములు విస్పష్టము చేయుచున్నవి. కాంగ్రెసుప్రచారము నందు కాంగ్రెసుప్రచారకులు చూపుచున్న స్వాతంత్ర్యము నిరంకుశాధికారమున కభ్యస్తమైన యధికారవర్గమునకు కోపావేశములను గలుగజేయుట సహజము. సిమ్లాయందు హృదయపరివర్తనము కొంత గలిగినను రాష్ట్రప్రభుత్వములందు పరివర్తనము గలుగనివిధమును నిత్యవ్యవహారములు ఋజువుచేయుచున్నవి. ముఖ్యముగను చెన్నరాష్ట్రమునందీ విషయము విశదమగుచున్నది. కృష్ణా గోదావరీ మండలములందు పన్నులను వృద్ధిచేయుట, లింగరాజుగారి శిక్ష, నిర్బంధశాసనముల ప్రయోగము, పోలీసువారి ప్రవర్తనము, సర్ ఉస్మాన్ సాహేబుగారి ప్రసంగప్రవర్తనములు మొదలగు విషయములన్నియును నీవిషయమునకు మహావ్యాఖ్యానములుగ నున్నవి. కల్లు, సారాయి అంగడులను విదేశవస్త్ర దుకాణములను పికెటింగుచేయుటయందు నిరంకుశాధికారవర్గము చూపుచున్న ప్రతిఘటనము శాంతికి భంగమును గలుగజేయుటకు విషమచిహ్నములుగ నున్నవి. గాంధిమహా

త్ము డనవరతము కాంగ్రెసుప్రచారకుల నీ విషయమై చేయుచున్న హెచ్చరిక సర్వత్ర తెలిసియున్నది. రాష్ట్రాధికారు ను నీ విషయమై క్రింది యధికారులను హెచ్చరించవలసిన యవసరము విస్పష్టముగ నున్నది. కాంగ్రెసు ప్రస్తుత ము శాసనోల్లంఘనప్రస్థానమును విరమించి నిర్మాణకార్యవిధానమునందు ప్రచారకుల లక్ష్యమును లగ్నముచేయ నిర్ణయించినది. ఆనిర్ణయమునకు తోడ్పడి శాంతిని సంరక్షించుట దేశక్షేమమునకు పరమావసరము. ప్రభుత్వాధికారులు ప్రయోగించెడి నిర్బంధవిధానప్రయోగము శాసనోల్లంఘనప్రస్థానమునకు సాధనము గాకుండుట ప్రభుత్వమునకు ప్రయోజనకరము. బొంబయి, సిమ్లాయందలి అధికారవర్గ మవలంబించెడి సామోపాయమును మద్రాసు ప్రభుత్వమును నవలంబించి గాంధి-ఇర్విను ఒడంబడికను శాంతిరక్షణమును సార్థకముచేయుట పరమధర్మము. బొంబయియందు సమావేశముగానున్న అఖిల భారతకాంగ్రెసు సంఘమును నీధర్మసంరక్షణమునకు బూనుకొనుట ప్రయోజనకరము.

*   *   *

అఖిలభారత కాంగ్రెసు సంఘము:

ఆగస్టు ౬వ తేదిని బొంబయి యందు గూడగల అఖిలభారత కాంగ్రెసు నిర్వహింపవలసిన భార మపారముగ నున్నది. జాతీయ పతాక నిర్ణయము, ప్రజల హక్కుల నిర్ణయము, హిందూ మహమ్మదీయ సమస్య నిర్ణయము, అప్పుల నిర్ణయము, అహింసాధర్మ నిర్ణయము మొదలగునిర్ణయములను జేయవలసి యున్నది. కాంగ్రెసు పూనిన అహింసాసిద్ధాంతమును స్వారాజ్య సంపాదనమునకును, ప్రపంచ శాంతికిని, మానవధర్మస్థాపనమునకును కాంగ్రెసుసంఘ మాత్మగౌరవమును గాపాడుటకు సమర్పించవలసి యున్నది. బొంబయి, బెంగాలు రాష్ట్రములం దవలంబింపబడిన హత్యామార్గమును నిరసించుట కాంగ్రెసు ధర్మము. ఈవిషయమునందు గాంధిమహాత్ముని ప్రవర్తనము లోకమున పరంజ్యోతివలెను ప్రకాశింపగలదు. నిరంకుశ ప్రభుత్వమును, హింసామార్గమును దండనసాధనమునను గాకను సామసాధనమునను నుపశమింపజేయుట ప్రయోజనకరము. పహాలానా షౌకతాలిగారు దేశమునం దంతటను ప్రతిధ్వనింపజేసిన సాంఘికాభిమానమును నుపశమింపజేయుట భారతజాతీయవిజయమునకును, శాంతిస్థాపనమునకును పరమసాధనముగ నున్నది. జాతీయపక్షపు మహమ్మదీయులవలెను హిందువులును, నీపరమధర్మమును గ్రహించుట ప్రయోజనకరము. అధికసంఖ్యాకులైన హిందువులమీదను భారతజాతీయధర్మసంరక్షణమును జేయవలసినభారము గలదు. అఖిల భారతసంఘము కోపావేశమును విసర్జించి ప్రశాంతచిత్తముతోను, విశా[illegible]ము తోను సాం[illegible] సము. జా[illegible] దుపసంఘ[illegible] నీయము [illegible]




త్యాగమునకును లక్ష్యమైన కేసరి - రంగు వస్త్రము పతాకమునకు వస్త్రముగను, కృషి లక్ష్యమైన రాటము చిహ్నముగను గ్రహింప బడుట యుక్తముగ నున్నది. అప్పువిషయ మునను, ప్రజల హక్కుల విషయమునను మితవాదాతివాదుల వాదప్రతివాదము లేర్ప డినను కాంగ్రెసుసంఘసమావేశము జయ ప్రదముగను గాంధిమహాత్ముని నాయకత్వము క్రిందను నిర్వహింపబడునని విశ్వసింపదగి యున్నది. కాంగ్రెసుసంఘ సమావేశము భగవదనుగ్రహమువలనను జయప్రద మగు గాత !

భారతి - అష్టమ సంపుటము - భా ౧.

వ్యాసకర్తల అకారాది సూచి

వ



చిత్రములు

శబరి

చింతా దీక్షితులు గారు



రామాయ రామభద్రాయ, రామచంద్రాయ వేధసే;
రఘునాథాయ నాథాయ, సీతాయాః పతయేనమః.

౧

[మతంగమహామునివనము. అందులో ఆశ్రమము. చుట్టూ పెద్దవీ చిన్నవీ చెట్లు. చెట్ల నల్లుకొని తీగలు. అన్నిటికీ వాడనిపువ్వులు. చెట్లమధ్యకుటీరము. ఆ కుటీరము చూరుకు కట్టిన తడికాషాయవస్త్రములు. కుటీరములో కృష్ణాజినములూ, వ్యాఘ్రాజినములూ కనుపిస్తున్నవి. అరుగుమీద కమండలమూ రెండుమూడు దండములూ పడి ఉన్నవి. వాటి కెదురుగా కుటీరము ముందు ఒకనెగడులో కర్రలు కాలుతూ పొగవస్తున్నది. కుటీరముకు కుడిపక్క ఇంకో చిన్నపూరిగుడిసె. వెనుక చెట్లమధ్యనుంచి సముద్రపునీరు అవుపిస్తున్నది. దూరముగా ఆకాశము నిర్మలముగా కనుపిస్తున్నది. కుటీరములకు రెండు ప్రక్కలా కొండలు ఏటవాలుగా ఉన్నవి. వాటిపక్క చెట్లూ పెద్దపెద్దరాళ్లూ ఉన్నవి. రాళ్లమీద కోతులు ఆడుకొంటున్నవి.

కుటీరానికి ముందు పంపాసరస్సు. దానికి తూర్పుగా ఋష్యమూకపర్వతము. పర్వతముమీద నుంచి సూర్యు డప్పుడే ఉదయిస్తున్నాడు. సూర్యుని పసుపు కిరణాలు పంపాజలములమీద కుటీరములమీదా పడ్డవి.

కుటీరముల ముందుభాగ మంతా అలికి ముగ్గులు పెట్టివున్నది. అక్కడ శబరి నిలబడి ఉన్నది. [illegible] సంవత్సరముల వయస్సుండవచ్చు. తల సగము నెరిసింది, అట్టకట్టి ఉంది. ఆదుబ్బుజుత్తు నశిరస్త్రిమీద ముడి వేసుకొన్నది. మొలచుట్టూ కృష్ణాజినము చుట్టుకొన్నది. మెడలో రుద్రాక్షమాల వేసుకొన్నది. మెడలో ఒళ్లు పటిమతగ్గుతూ ఉన్నట్లుంది. నల్లనిశరీరము, కోల మొగము, మొగము తేజస్సు సూచిస్తున్నది. శబరిముందు విభూతిబుర్రలూ రుద్రాక్షమాలలూ కావిదోవతులూ కమండలం బుర్రలూ దండాలూ ఉన్నవి. ఇంటి ముందున్న నెగడిలోకి పుల్లలు తోసి అరుగుమీది దండములూ కమండలమూ తీసుకొంటూ ఉండును.]

శ బ రి

అయ్యో, అయ్యో, ఎలాగ బతకడం! విడిచిపెట్టి ఎలాగ బతకడం! ఇక గడియకో అరగడియకో వస్తుంది కాబోలు విమానం! విమానం వచ్చాక - అమ్మయో! వచ్చాక- వచ్చాక-నే నెలాగ బతకడమ్!

[శబరి గబగబా కృష్ణాజినాలు చుట్టపెట్టి కట్టలుగా కట్టడం, రుద్రాక్షమాలలు వేరు వేరుగా చిక్కుపడకుండా ఉంచడం మొదలైన పనులు చేస్తుంది.]

తపస్సు అయింది కాబోలు వస్తున్నారు గురువుగారు! ఆయన వస్తువు లన్నీ ఆయనకు వప్పచెప్పాలి. అయ్యో, ఈవేళ ఇంత మంద మతి వచ్చిందేమిటి నాకు? అప్పుడే సూర్యోదయ మయింది. ఇంకా దర్భలూ పువ్వులూ తేనేలేదు.

[తూర్పుగా గబగబా నడుస్తూ వెళ్లుతుండగా మతంగముని పెద్దకుటీరములోనుంచి బయటికి వస్తాడు. అతడు ముసిలి పండు. తెల్లటిజడలజుట్టు నడినెత్తిమీద ముడి వేసుకొన్నాడు. తెల్లటి పొడుగాటిగడ్డం రెండుపాయలు తీసి మధ్యకు ముడి వేశాడు. కాషాయ వస్త్రం ఒకటి కట్టుకొన్నాడు. ఇంకోటి కప్పుకొన్నాడు. నల్లనిశరీరము. ముఖమునుంచి బ్రహ్మవర్చస్సూ, కళ్లలోనుంచి సాత్త్విక తేజస్సూ, బయటికి వస్తున్నవి. చేతివేళ్లకు దర్భాంగుళీయాలున్నవి. పాంకోళ్లమీద నడుస్తున్నాడు. చిరునవ్వుతో శబరిని చూచి నెగడు ముందు నిలబడి]

మ తం గు డు

శబరీ! శబరీ! ఎక్కడికి వెళ్లుతున్నావు?

శ బ రి

[కంగారుపడి వెనక్కువచ్చి మతంగుడికి సాష్టాంగ నమస్కారము చేసి]

స్వామీ! స్వామీ! అపరాధం వచ్చింది. దర్భలూ పువ్వులూ...

మ తం గు డు

లే, లేచి నిలుచో; ఈవేళ తపస్సు చెయ్యడం అయిందన్నసంగతి మరిచావు. ఈ వేళతో నాకూ నీకూ సరి. ఈఆశ్రమం...

శ బ రి

[లేచి నిలుచుండి చేతులు జోడించుకొని]

అవును స్వామీ! మందమతిని. ఈవేళ వెళ్లుతారనే మీవస్తువు లన్నీ చేర్చి మూటలు కట్టి—

మ తం గు డు

[మీసం గడ్డం మధ్యనుంచి నవ్వుతూ]

అయ్యో, వెర్రితల్లీ; నేటికి నాతపస్సు ఫలించింది. ఇంకో అరగడియకు నా వనాన్నీ ఈనాఆశ్రమాన్నీ నీకు వప్పచెప్పి వెళ్లుతున్నాను గదా! ఇంకా పువ్వులూ దర్భలూ ఎందుకూ!

శ బ రి

[నోరు తెరిచి శూన్యదృష్టితో మతంగుని చూచి]

స్వామీ! స్వామీ! [అని మోకాటబడుతుంది]

మ తం గు డు

[దగ్గిరికి వచ్చి లేవదీసి తల తడుముతూ]

ఇంత దిగు లెందు కమ్మా వెర్రితల్లీ!

శ బ రి

స్వామీ! చిన్నప్పటినుంచీ మీపూజకు పువ్వులు కోయడంవల్ల నావేళ్లు కాయలు కాచినవి. దర్భలు కోయడంవల్ల చేతులు కాయలు కాచినవి. నెగళ్లకు కర్రలు మోయడంవల్ల బుజాలు కాయలు కాచినవి. ఇక మిమ్మల్ని చూడకుండా ఉంటే నాకళ్లు కాయలు కాయవా?

మ తం గు డు

నీపరిచర్య నాహృదయాన్ని ఆకర్షించింది. గురువులకు పరిచర్య చేసేవారికి ఇష్టసిద్ధి కలగకుండా ఉంటుందా అమ్మా!

శ బ రి

నాభక్తికి ఇంతవరకూ మీ రే లక్ష్యము,

ఇప్పుడు నాకటువంటిలక్ష్యము లేకపోతే నేను జీవించగలనా ?

మ తం గు డు

అటువంటిలక్ష్యము నీకు చూపకుండా వెళ్లనులే !

శ బ రి

అమ్మో ! వద్దు నా కితరలక్ష్యాలు వద్దు. నాకు మీ సన్నిధానమే స్వర్గము. మిమ్మల్ని విడిచి ఒకక్షణమైనా ఉండలేను.

మ తం గు డు

[రుద్రాక్షమాల ఒకటి కుడిచేతితో తీసుకొని ఇటూఅటూ తిప్పి చూస్తూ]

ఎన్నిమార్లు నీకు చెప్పలేదు భౌతిక వస్తువులమీద మోహము పెట్టుకో రాదని ? స్త్రీస్వభావాన్ని జయించలేకపోతివి గదా అని వగస్తున్నాను.

శ బ రి

[భయముతో] మీరు సంతోషముగా ఉన్నప్పుడు మీకు నేను వగపు తెచ్చిపెట్టి అపచారము చేస్తున్నానా! స్వామీ! మనస్సు దిటవు చేసుకొంటున్నాను. కాని——

మ తం గు డు

[ఉత్సాహము చూపుతూ] కాని ?

శ బ రి

భౌతికవస్తువు లన్నారు. నాకు భౌతిక వస్తువులమీద కోరిక లేదే ? మిమ్మల్ని అందులో కలుపుకోవడం న్యాయమా ?

మ తం గు డు

ఇప్పుడు నేనయ్యాను. రేపు ఇంకోటి కావచ్చు.

శ బ రి

నాయిష్టదైవతము కారా మీరు ?

మ తం గు డు

నామీద భక్తికొద్దీ ఈరీతిగా అంటున్నావు కాని నీయిష్టదైవతము వేరు. నాద్వారా నీయిష్టదైవతము సిద్ధించవచ్చు.

శ బ రి

[సందేహముతో]

నాయిష్టదైవతము వేరా? వేరా ? పోనీ వేరైతేనేమి ? మీసన్నిధానంలోనే ఉండి నాయిష్టదైవాన్ని నే పొందరాదా ? మీతో రా రాదా నేను ?

మ తం గు డు

నీభక్తి యింకా ఫలించలేదు శబరీ ! సగంమట్టుకు మాత్రం నీప్రయాణ మైనది; మిగిలినసగం పూర్తి చేస్తేనే కాని......

శ బ రి

ఎలాగ చెయ్యడం ?

మ తం గు డు

ఇక్కడ నీ వొక్కర్తెవూ ఉండి......

శ బ రి

అమ్మయ్యో ! ఉండలేను, ఉండలేను ! స్వామీ, రక్షించవా ?

మ తం గు డు

ఏమిటి ఈపామరత్వము శబరీ ! ఇంత కాలమూ నీవుచేసిన సాధన యీరోజున మంటకలుపుతావా ?

శ బ రి

నేను మీతో రా లేకపోతే బతికే సాధనం......

మ తం గు డు

అలాగ అడుగు, చెప్పతాను—ఇంత వరకూ నీవు పరిచర్య చేస్తూ ఉండడమువల్ల నీమనోభీష్టము సిద్ధించడానికి అవకాశము కలిగింది. పామరత్వము విడిచి ఇకముందు కూడా భ_క్తిశ్రద్ధలతో, పాటుపడితే మోక్షము నీ కరిచేతిలోదే అవుతుంది.

శ బ రి

గురువుగారిఆజ్ఞ నాకు అనుల్లంఘనీయము కదా!

మ తం గు డు

నన్నొడ బాయడంవల్ల నీకు విచారము కలుగగూడదు సరికదా, సంతోషం పొంగి పొరలాలి.

శ బ రి

నా హృదయము విశాల మైతే మీకూ నాయిష్టదేవతముకూ అందులో చోటుండ వచ్చు గదా!

మ తం గు డు

సరే, కాని నేనే నీహృదయమంతా ఆక్రమిస్తున్నా నిప్పుడు. అందుచే నీయిష్ట దైవతానికి చోటుండదు. కాబట్టి నేను వెళ్లు తున్నప్పుడు సంతోషము చూపిస్తూ నన్ను దిగబెట్ట వలసి ఉంటుంది. తరువాత...

శ బ రి

సరే, విచారము దిగమింగుకొన్నాను. మీకు సమ్మతమైన విధముగానే ఆచరిస్తాను. కాని...

మ తం గు డు

పరార్థముకై ఆత్మార్పణము చేయడములో నీవు అగ్రగణ్యావన్నమాట ఎరుగుదును...

శ బ రి

కాని......

మ తం గు డు

నీహృదయము బోధపడ్డది. నావనము కనిపెట్టుకొని ఉండు. ఈ ఆశ్రమము యధా విధిగా ఉంచు. నేను లేకపోయినా ఉన్నట్టే నీహృదయము గ్రహిస్తుంది. అయినా...

శ బ రి

సరే స్వామీ!

మ తం గు డు

అయినా, నాఆర్ద్రవల్కలములూ నారు ద్రాక్షలూ నాదండకమండలాలూ నా అజినములూ నీవశము చేస్తున్నాను. వాటివల్ల నీకు సంతృప్తి కలగవచ్చు.

శ బ రి

శిష్యులకు గురువు లెంతప్రియులో వారి యిష్టవస్తువులుకూడ అంతప్రియము లేకదా!

మ తం గు డు

ఇక నీవు ఇక్కడ చేయవలసిన పని సంగతి చెప్పతాను విను.

శ బ రి

స్వామీ! తమ రాజ్ఞ యిచ్చినవిధంగా ప్రవర్తిస్తాను. కాని ఆపనులకు అంతరాయాలు కలుగుత వేమో?

మ తం గు డు

ఏలాగు?

శ బ రి

అప్పు డెప్పుడో వాలి దుందుభిని చంపి ఆ మృతకళేబరము స్వామివారి ఆశ్రమములో పడవేసి శాపము పొందినాడు.

నేను ఆడుదానను, ముసలిదానను, ఆత్మ సామర్థ్య మెరుగనిదానను... .....

మ తం గు డు

ఇకముందు అట్టిపనులు జరుగకుండా రక్ష చేస్తున్నాను.

శ బ రి

మృగభయము, రాక్షసభయము, కిరాత భయము......

మ తం గు డు

నీయిష్టములేనిదే ఎవ్వరూఇక్కడికిరాలేరు.

మృగాదులు నీకార్యాలకు తోడ్పడుతవే కాని అంతరాయాలు కల్పించవు. ఇక విను...

శ బ రి

సావధానను స్వామీ!

మ తం గు డు

ఇంతదాకా నన్నేరీతిగా కొలుస్తున్నావో ఆరీతిగా నీయిష్టదైవాన్ని కూడా కొల వాలి శబరీ!

శ బ రి

మనస్సులోనా స్వామీ?

మ తం గు డు

మనోవాక్కాయాలతో.

శ బ రి

నాయిష్టదైవతం ఎవరో నాహృదయం కనుక్కోలేకుండా ఉంది స్వామీ!

మ తం గు డు

నీమనస్సులో ఎప్పుడూ ఒక్కటేమూర్తి నిలవాలి. ఒక్కమూర్తినామమే నీ వెప్పుడూ నాలుకపై నివసింప చేయాలి. ఒక్కమూర్తిని గురించే నీవు సకలకార్యములూ ఆచరించాలి.

శ బ రి

ఇంతవరకూ మీవిషయములో సంచరిస్తున్నట్లేనా?

మ తం గు డు

అంతకన్న వెయ్యిరెట్లు భక్తితో, ఆవేశముతో.

శ బ రి

ఎవరిని గురించి స్వామీ?

మ తం గు డు

సర్వకాలసర్వావస్థలయందూ ఒక్కటే పని. నిలుచున్నప్పుడు, పండుకొన్నప్పుడు, భుజించేటప్పుడు, మాటాడేటప్పుడు......

శ బ రి

మేలుకొన్నప్పుడు, నిద్రించేటప్పుడు, కల గాంచేటప్పుడు........

మ తం గు డు

జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలలో ఒక్కటే మూర్తి, ఒక్కటేధ్యానము, ఒక్కటేకోరిక, ఒక్కటేపరమావధి.

శ బ రి

ఎవరు నాయిష్టమూర్తి దేవా!

మ తం గు డు

ప్రకృతి యిచ్చే సౌందర్యమంతా ఆమూర్తికే ధారపొయ్యాలి. మానవహృదయంలో ఉండేమాధుర్యమంతా ఆమూర్తికోసమే వెచ్చించాలి. శరీరంలో ఉన్న ఓపిక అంతా ఆమూర్తిపూజకే వినియోగించాలి.

శ బ రి

ఆదివ్యమూర్తి యెవరు స్వామీ?

మ తం గు డు

లోక మంతా నీవు వశం చేసుకోవాలి. నీమూర్తికి నీవు వశం కావాలి.

శ బ రి

ప్రేమామృతం చల్లితే వశం కాని దేమిటి? ఆలాగే లోకాన్ని వశం చేసుకొంటాను. కాని నాదివ్యమూర్తిపేరు చెప్పారు కారు.

మ తం గు డు

లోక మంతా నీకు ఒక్కస్వరూపమై ఉండాలి. ఆస్వరూపము ఈ దివ్యమూర్తి. లోకానికి ఆ మూర్తి నీలో గోచరము కావాలి.

శ బ రి

నేను విద్యావిహీనురాలను. నవరదానను. నాకు సాధ్యమేనా స్వామీ యీపని?

మ తం గు డు

నీవు నా శిష్యురాలవు అన్నిటికన్న ముందు! నీకు సాధ్యము కాని దేది?

శ బ రి

ఎవరు నా యిష్టదైవతము, నా మనోహరమూర్తి, నా ప్రణయలక్ష్యము? సెలవియ్యరు స్వామీ!

మ తం గు డు

నాకు పరిచర్య చేయడంవల్ల కాయలు కాచిన నీచేతులు నీమూర్తిని పూజించడానికి సముచితములు. నాకోసము నీకళ్లు కాయలు కాయవు. నీ మూర్తికోసము నిరీక్షించడమువల్ల నీకళ్లు కాయలు కాయాలి.

శ బ రి

ఎవరు నాయిష్ట దైవతము స్వామీ?

మ తం గు డు

నిరీక్షణములో విసు గుండరాదు. ఆశలో విచార ముండరాదు. అప్పుడు నీ దివ్యమూర్తి నీకు ప్రత్యక్షమవుతాడు.

శ బ రి

ప్రత్యక్షమే! ఎంత అదృష్టవంతురాలను! ఎవరు నాదివ్యస్వామి దేవా! నా హృదయం వారి పరిచర్యకై అప్పుడే తొట్రుపడుతున్నది.

మ తం గు డు

అయితే విను. సాధురక్షణము చేయడానికీ, దుష్టశిక్షణము చేయడానికీ పరమేశ్వరుడు భూమిమీద అవతరిస్తూ ఉంటా డని చెప్పినాను, జ్ఞాపకమున్నదా?

శ బ రి

జ్ఞాపకము లేకేమి? ఆ రవతారముల చరిత్ర కర్ణరసాయనముగా విన్నదాననే.

మ తం గు డు

ఏడవ అవతారపురుషుడు ఉదయించినాడు.

శ బ రి

ఏమిపుణ్యాం! ఏమిపుణ్యాం! నాజీవితకాలంలో అవతారపురుషుడు! ఎక్కడ? ఎప్పుడు? ఎవరు?

మ తం గు డు

అయోధ్యలో, ఇరవై యెనిమిదివత్సరము లైనది. దశరథమహారాజుకు కౌసల్యాదేవికి ముద్దులకొడుకయి అవతరించినాడు శ్రీమన్నారాయణమూర్తి.

శ బ రి

ఎంతటిపుణ్యాపురుషులో వారు-భగవంతుని పొత్తిళ్లలో పెట్టుకు ముద్దాడ గలగడానికి!

మ తం గు డు

ఆమహాపురుషుని శరీరకాంతి ఆకాశము. కన్నులతెజము సూర్యచంద్రులు. అతనినవ్వులలో నక్షత్రపు తళుకులు. ప్రకృతి అతని విగ్రహాములో ప్రతిఫలిస్తున్నది. అతనిదక్షిణ బాహువులో అమృతమూ, హాలాహలమూ ఖూడా కలవు.

శ బ రి

హాలాహలమే!

మ తం గు డు

దుష్టుల కది హాలాహలము, శిష్టుల కమృతము.

శ బ రి

ఆ పరమపురుషునిపేరు?

మ తం గు డు

లోకాతీతుడైనపరమాత్మ పాంచభౌతిక శరీరముధరించి వచ్చినాడు.

శ బ రి

ఆ మహాపురుషుడే నాయిష్టదైవతము. నాహృదయ మాయనకోసము అప్పుడే తొందరపడుతున్నది.

మ తం గు డు

పధ్నాలుగుసంవత్సరములు వనవాసము చేసి పితృవాక్యపరిపాలనము చేయదలచినాడు.

శ బ రి

ఎంతకష్టము! ఎందుకోసమో అవతారపురుషున కకష్టములు?

మ తం గు డు

సర్వమూ నీకు ముందుముందు తెలియగలదు. ఆయన నీకోసము వచ్చి నీ అభీష్టము నెరవేరుస్తాడు.

శ బ రి

నాయిష్టదైవతాన్ని ఎలా ఆరాధిస్తానో గదా! ఎలా ఆదరిస్తానో గదా!

మ తం గు డు

అతనిస్మరణ నీవెప్పుడైనా మరచినా నాఉపదేశక్రమము తప్పినా...

శ బ రి

గురువుగారి ఆజ్ఞ ఎన్నడైనా యీ సేవ కురాలు మరిచిందా!

మ తం గు డు

అతని పవిత్రనామమే నీకు శరణము. వింటివా? ఆమహామహునిపేరు శ్రీరాముడు.

శ బ రి

[ఉత్సాహముతో నవ్వుతూ గంతులు వేస్తూ]

శ్రీరాముడు, శ్రీరాముడు, శ్రీరాముడు!

మ తం గు డు

శ్రీరామనామ స్మరణము ఎల్లప్పుడూ చేస్తూఉంటే శ్రీరామచంద్రుడే నీకు ప్రత్యక్షమవుతాడు.

శ బ రి

గురువుగారికి నామీద ఎంత అనుగ్రహము!

మ తం గు డు

ఇప్పుడు ఆమహారాజు చిత్రకూటము ప్రవేశించినాడు.

శ బ రి

నిరీక్షిస్తాను ఆమహాత్ముని దివ్యసందర్శనార్థము, స్వామీ!

మ తం గు డు

మరవరాదు సుమా, చింతనమూ సేవా.

శ బ రి

నా హృదయముపైన ఆ దివ్యనామము అచ్చుగుద్దినట్లు అయింది అప్పుడే స్వామీ, మీఉపదేశప్రభావముచేత.

మ తం గు డు

శ్రీరామపాదసేవ చేసినపిమ్మట నాదగ్గరకు స్వర్గానికి రాగలుగుతావు శబరీ!

శ బ రి

చిత్తము స్వామీ! ఉపాసనామార్గము నాకు చూపరా స్వామీ!

మ తం గు డు

శబరీ! శ్రీరామనామోచ్చారణకు మించిన మంత్రములేదు. శ్రీరామచరణసంస్మరణానికి మించినపూజ లేదు. కాబట్టి అలా చెయ్యి. పునశ్చరణ మరవకుసుమా!

శ బ రి

నాతండ్రి! నాతండ్రి! పునశ్చరణ మరవను స్వామీ! మరవను. మీరు నాకిచ్చిన ఈ ఆధారాన్ని వదిలిపెట్టి నేనేమి కావలసినది? శ్రీరామచంద్రమూర్తి తప్ప నాకు ఈ లోకములో కావలసినదింకే మున్నది స్వామీ?

మ తం గు డు

అదుగో వస్తోంది విమానం. శబరీ, వెళ్లుతాను.

[మతంగుడు మోకరించిన శబరితలపై చేతు లుంచి]

నీఅభీష్టము నెరవేరును, శబరీ!

[అని ఆశీర్వదించును]

[కనులు మిరుమిట్లు గొలిపే విమానము భూమికి దిగును. మతంగుడు అందులోకి ప్రవేశించును. శబరి అతడు ఎక్కేటప్పుడు బయట

విడిచిన పాదుకలు చేతితో ఎత్తి ముద్దుపెట్టుకొని శరీరమును వాటితో తాకి విమానములో పెట్టును.]

వెళ్లుతా, శబరీ. మరిచిపోకుమా నాఉప దేశము!

శ బ రి

చిరకాలపరిచయమువల్ల కలిగిన ప్రేమకు ఎడబాటు...

మ తం గు డు

చూడు, శబరీ. నేను యాగము చేసిన స్థలము లన్నీ మారకుండా ఒక్కమోస్తరుగా ఉంటవి సుమా!

శ బ రి

చిత్తము.

మ తం గు డు

అవి తపోమహిమ కోల్పోవు. నేను స్నానము చేయడానికి తెప్పించిన సప్తసాగరములూ నీ వున్నంతవరకూ ఇక్కడనే ఉంటవి. నాతడిబట్టలు నీ వున్నంతవరకూ ఆరీతిగానే ఉంటవి.

ఈనాడు ఏరీతిగా ఈవనములో పుష్పములూ, చిగుళ్లూ ఉన్నవో ఆరీతిగానే నీవు ఇక్కడ ఉన్నంతవరకూ ఉంటవి. అవి వాడవు, రాలవు.

శ బ రి

చిత్తము స్వామీ! వాటిలో మి మ్మెప్పుడూ చూస్తూ ఉంటాను.

మ తం గు డు

నేను నీహృదయానికి గోచరుడనే శబరీ! కాని నీహృదయం శ్రీరామమూర్తిది సుమా!

[విమానము పైకి లేచును]

శ బ రి

వెళ్లుతున్నారా, నామహాస్వామీ!

[విమానము ఆకాశానికి క్రమక్రమముగా లేచును. శబరి రెప్పవేయకుండా దానికేసి చూస్తూ కన్నీరు కార్చును.]

మ తం గు డు

వెళ్లుతున్నా నమ్మా! నావెర్రితల్లీ! శబరీ!

శ బ రి

మహాస్వామీ! మతంగమహాముసీ! అప్పుడే వెళ్లిపోతున్నారా?

మ తం గు డు

[ఆకాశముమీద విమానములోనుంచి]

దిగడు శబరీ, దిగడు. వెళ్లుతున్నా దివమునకు! మరిచి పోకుమీ!... శ్రీ రామచంద్రుడు.

శ బ రి

[విమానము కేసి చూస్తూ]

శ్రీరామచంద్రుడు! శ్రీరామచంద్రుడు!

[విమానము అదృశ్యమయ్యేవరకూ దానికేసి చూచిచూచి అది అదృశ్య మయిన తరువాత కూడా అటే చూస్తూ చేతులు జోడించి]

నామహాస్వామి, నామహాస్వామి, శ్రీరాముడు, శ్రీరాముడు. నమస్కారము స్వామీ! శ్రీరాముడు. [తెర]

(తరువాయి గలదు.)

గౌతమీ!

కల్లూరి వెంకటసుబ్రహ్మణ్య దీక్షితులు గారు

తరుణి! గౌతమి! ఏధన్యతముని జీవ
నముల నిలుపఁగఁ దలఁచితే రమణుఁడంత
రంగముంజొచ్చి కలఁచె? నుత్తుంగ భూధ
రాగ్ర సానువులందుండి రయమున దిగి
విసురుగా నేగుచుంటి నీ వింతహొయలుఁ
గాంచి యెటకేగెదనుచుఁ బ్రశ్నించు టశుభ
మౌఁగదా? ఏమె? అని వెన గాడితమ్మ
ప్రణయలక్ష్యంబు; గమనింప బయలువడదె?

*   *   *

మొన్న నొనాను మేఘుఁ డాసన్నుఁడై న
గాగ్రపర్యంతభూముల నధివసించె
నతఁడు నీతోడ నేమేమొ ఆలపించె
నతని గంభీరభాష ణావ్యక్త కలక-
లారవమె దిగ్వితాన మలంకరించె
నద్రిగుహ లెల్ల మార్మ్రోగ నపు డమంద
మారుతకిశోరసంతతుల్ మలసెఁ బ్రియుని
ప్రేమవార్తామృతంబు వర్షించె ననుచుఁ
గాదె ఉప్పొంగి తలయెత్తి తాదరమున?

*   *   *

ఆతఁ డందిచ్చినాఁ డేదొ? అందికొంటి
వర నిమునమేనిఁ బట్ట దొయ్యారివాదు
తళుక్కుమనునంతలో లోన దాఁచికొంటి
వింత నెఱజాణతనము నీచెంతఁగలదె?

*   *   *

ధగధగను మెఱసె మీననేత్రాంచలంబు
చకచకితభావ బంధురాశ్చర్యలలిత
కళలదీపించె కనకరేఖామయూఖ
మాలికాలోలమణి సముత్కలితాంశు-
మండలము నిండ నాకాశ మండలమున

*   *   *

అదియ కావచ్చు నీప్రియుఁ డంపినట్టి
కనుల మిఱుమిట్లు గొలుపు బంగారు మెఱపు
వలపుకమ్మ; అదెంతగా వ్రాసినాఁడొ?

*   *   *

మగఁడు రత్నాకరుండు శ్రీమంతుడౌట
అదియ కా దెంతసుభగుఁడో; ఆతడెంత
రసికశేఖరుఁడో; యనురాగ మదర
జాతిరత్నంబులేర్చి కాంచనపురేక
లకు నమర్చి సువర్ణమాలికలుచేర్చి,
ప్రణయరసవాహినులు పొంగిపరువులెత్త
నాత్మభావంబులందు సువ్యక్తపరచి
ప్రాణినంతాపహరుఁడు జీవనప్రదుండు
నైనదూతకు నిచ్చి నీయంతికమున
కంపినాఁ డెంత వాల్లభ్య మమరె నమ్మ!

ప్రణయరసభావ బహిరభివ్యక్తలీల
లెఱిఁగి, యూహించి పలుకుట లింతెకాని;
సహజసరళ ప్రశాంత శాశ్వతనిగూఢ.
నిస్తుల ప్రేమరసవాహినీతరంగ
మాలికాడోలికలను నుయ్యాలలూఁగు
ప్రణయిజనమాన సాంభోజ పరిమళములఁ
బట్ట నుంకింప నెవ్వారివశము తల్లి?



ఎంత పని చేశారు!

కర్త

పూడిపెద్ది వెంకటరమణయ్యగారు.



౧

కామేశ్వరరావు:— ఔధానులు గారూ, మీకుఱ్ఱవాడి కెన్నోయేడూ?

అవధానులు:—పదహారు వెళ్లేయి బాబూ!

కామే:—ఏమిటి చదువుతున్నాడు?

అవ:—మొన్ననే కూలిపైని ప్రాసు చేసేడు.

కామే:—అతనికి విరాహం చెయ్యరూ?

అవ:—తగిన సంబంధం వస్తే చెయ్యకేంచేస్తాను?

కామే:—ఇంకాచదివిస్తారా? లేక పనిలో ప్రవేశపెడతారా?

అవ:—మఱి చదివించలేను బాబూ! ఏదో నెలకోముప్పయ్యైదురాళ్లిస్తారుగదా, ఏడాదికీ నాలుగువందల యిరవైయూపాయీలన్నమాట! నాకు మునుపు భూమిమీద మూడువందలే వచ్చేవి. సంసారం మెల్లిగా "దేహీ" అని ఒకనికి చేయిచాపకుండా సాగించేనుకానూ? అధికార్ల దయ ఉంటే అదే పెద్దనౌఖరీ అవుతుంది. ఎక్కడికి? సంతుష్టి ఉండాలా?

కామే:—నౌఖరీకి యెక్కడయినా ప్రయత్నం చేస్తున్నాడా?

అవ:—ఓ! అన్నిప్రయత్నాలూ చేస్తున్నాం. మన డిప్టీకలక్టరు రాజారావునాయుడు గారితో మనవిచేసేను. "సరే చూస్తాం దరఖాస్తిచ్చి వెళ్ల"మన్నారు. అధికార్లు! అంతకంటె యెక్కు వేమంటారు? అటుపయిని మా అదృష్టం.

కామే:—(చిరునవ్వుతో) నాతో చెప్పేరుకారేం? ఈపాటికి నౌఖరీ వేస్తునే?

అవ:—అయ్యో! మీదాకా రాకుండా అయింది! బాబూ! ....

ఇంతకీ మనం మసం ఒకశాఖవాళ్లం బాబూ! కూటికి పేదరికంగాని కులానికి పేదరికమా?... చిత్తం! చిత్తం! చిత్తం!

కామే! —ఒకటి చేయండి అయితే! మాలలిత నిచ్చేస్తాను మీపిల్లవాడికి చేసుకోండి. అటుపయిని ఆతని నౌఖరీబాధ్యత నాదేను. రివిన్యూడిపార్టుమెంటంతా నాచేతిలో ఉంది. తెలుసునా?

అవ:—చిత్తం చిత్తం! నేనెరగనూ, కలె క్టరు కచేరీశిరస్తాదారు డంటే సామాన్యం పలుకుబడా? వెనకటికి వెంకన్న పంతులు శిర స్తాదారుడుగానే ఉండి ఏకచక్రం యేలేశాడు కాడూ? సుగ్రీవాజ్ఞ! అతనిమాట లేకుండా పిట్టలు నీళ్లు త్రాగేవి కావు! కలెక్టరుకూడా గడగడ లాడేవాడు అతనిముందర.

కామే:—(మూతి బిగించి తలయూచి) ఈ సంబంధంవిషయమయి మీభార్యతో మాట్లాడి నాకు చెప్పండి. మాయింట్లో కూడ చెప్తాను.

అవ:—నా భార్యతోనా? ఎందుకూ బాబూ! ఆగొడవక్కరలేదు. అబ్బే! నేను నరసింహదీక్షితులుకొడుకు నండో! నే నెలా చెపితే అలాగు నాకుటుంబమంతా వినవలసిందేగాని మరోలా నడవడానికి వీలు లేదు. ఆడముండావాళ్లు సలహా యేమిటి బాబూ? మీఅంతవా రొచ్చి పిల్ల నిస్తామంటే గనికి మరివకళ్ల సలహా కూడానా? నామాటకు మరి తిరుగులేదు బాబూ! మీయిష్టమే నా యిష్టం. పిల్లవాణ్ణి చూచేరా? సెలవయితే సాయంత్రం ఇంటికి పంపుతాను. మనవాళ్లకు వాణ్ణి చూపెంచండి.

కామే:—ఎలా ఉన్నా సరేనండీ! ఆరోగ్యంగా ఉంటే చాలును! అంద మేలా? స్వయంవరమా యేమిటి?...... వచ్చే నెలలో ముహూర్తముందట! పెండ్లి చేసేద్దా మయితేను. సింహాచలమయితే మన ఉభయులకూ సులువేనూ? ఏమంటారు?

అవ:—ఓ! అభ్యంతరం యేమిటి? అలాగే కానీయండి. తూగడాని కేముంది. ఆమిగిలిన వీసం అమ్మేస్తాను. అటునుండి నరుక్కురమ్మన్నాడు మీ దయ ఉంటే ఒక్కయేడాదిలో ఎనిమిది వీసాలు మానరసింహమే కొంటాడు. (ఆనందంతో వాని మొగ మెఱ్ఱపడ్డాది.)

కామే:—సరే, వెళ్లండి. రేపు దశమి, మంచిరోజూ; మీ రొకమాటు వస్తే నిశ్చయ తాంబూలం ఇచ్చేస్తాను.

అవ:—అవశ్యం! చిత్తం చిత్తం! శలవు తీసుకొంటాను. రేపు ఉదయమే వస్తాను! శలవా!

౨

నరసింహం పాలచెక్కు లెఱ్ఱపడ్డాయి. తురాయినుండి తెగిన ముత్యాలకోవలాగు చెమటబిందువులు నొసటినుండి జారేయి. పలుచని యెఱ్ఱని వాని లేతపెదవి వడకింది. "ఉఁహూ!" యని తలయూచేడు. ఉంగరాల ముంగురు లుయ్యాల లూగేయి.

అవ:—ఏమిటీ! వద్దంటా వేమిటికొంప దీసి! రంభలాంటి పిల్ల! పెద్దయింటి సంబంధం! సాంప్రదాయం చెప్ప నక్కరలేదు.

నరసింహం:—రంభేమిటి నాన్నా? ఆపిల్లను చూచేను. కోతిలా గుంటుంది. రంభయిలాగా ఉంటుంది?

అవ:—కోతేమిటిరా? కొంచెం నల్లగా ఉంటుందిగాని మొగం మెంతలక్షణంగా ఉంటుందో చూడూ!

నర:—ఏం లక్షణం? ఎగ నోకన్నూ, దిగనోకన్నూ, బక్త్రిముక్కూ, బండమొగం. తుట్టపెదవులూ, టొంకరికాళ్లూ!

అవ:—అలా నోటికి వచ్చినట్టూ అనకురా! పెద్దయింటి పిల్ల పిలిచి పిల్లనిస్తామంటే కులంమెత్తనా? కుఱ్ఱాడివి. నీ కేం తెలియదు. పెద్దవాళ్లాలోచించి పెండ్లి చేయాలిగాని పసిపిల్లల సలహా లేమిటిరా? ఊరుకో! నేను నీమేలాలోచించి చేస్తానుగాని నిన్ను పాడు చెయ్యనుగదా? రూపంఎందుకూ? కొరుక్కోతింటా వేమిటి? కామేశ్వరరావుగారికి మిగిలే అర్థోపెద్దో నీకే ముుతుందా? పైవాళ్లకిచ్చేస్తాడా? అదికాక నీకు నౌఖరీ చెప్పిస్తాడా? ఇంట్లో తిండికి చాలక మలమలా మాడిపోతున్నాం! నీవు రెండురాళ్లు తెచ్చి మమ్మల్ని పోషించాలా?

నర:— నౌఖరీ దొరక్కపోతుంటే, నాన్నా; ఏకచేరీలోనయినా దూరేస్తాను. నౌఖరీకోసం ఆకోతిని పెళ్లాడమంటావా?

అవ:—ఒరేబాబూ! నీ వలా పదేపదే అంటే నాకు కోపం వస్తుంద సుమా! నీకెందుకూ యీ ఘోషంతానూ? పందులాటి నౌఖరీ పాడుచేసుకుంటా వేమిటి? ఏదరిద్ర దేవతనో నీకు తెచ్చికడితే అక్కడికవుతుంది. "తిండికి మెతుకులు లేవు. తిలోత్తమనేగాని కన్నెత్తిచూడ నన్నాట్ట" వెనుకటి కెవడోను. ఒంటినిండా నగలు పెడితే ఆపల్లే బాగుంటుంది. నగలుపెడితే తాటాకుబొమ్మవంటిది తళతళ లాడుతుంది. ఈపిల్లకిమాత్రం కన్ను గ్రుడ్డా? కాలుసొట్టా? నీవు పెద్దజీతగాడవయితే నీపెళ్లాన్ని యిలా బంగారంమలాము చేసేదువుగాని. సాగేదేదో అది చూసుకోవాలిగాని చిన్నతనంచేత గజలక్ష్మిని కాలతంతావా?



నర:— మంచి గజలక్ష్మిలాగే ఉంది. ఆగజలక్ష్మి నాకొద్దు నాన్నా! ఇప్పటినుండీ నాకు పెళ్లెందుకూ? ఎక్కడేనా నౌఖరీ అయి నాల్గురాళ్లు తెచ్చుకుంటూఉంటే పెళ్లి కాక పోతుందేమిటి? కాదనుకో, పోనీ, నేనిలా బ్రహ్మచారినయే ఉంటాను.


అవ:—నౌఖరీ యెలా అవుతుందిరా? వెఱ్ఱివాడిలా గున్నావు! కామేశ్వరరావుగారి మాటకాదని యీ జిల్లాలో బతకగలవూ?

కామయ్యదగ్గరా కఁయి కుఁయులు? నేనింతా కష్టపడి భూమిా యిల్లూ అమ్ముకొని నీకు చదువుచెప్పిస్తే దాని సార్థకత లేకుండా చేస్తానంటా వేమిటి? మిాఅమ్మగానీ వద్దంటూం దేమిటి? అదేం చక్కగా ఉంది? నేను పెళ్లాడేశానూ? బాబూ, లేనిపోని వేషాలు వెయ్యక నేను చెప్పినట్లూ విను; నిన్నెంతవాణ్ణి చేస్తానో చూడు; నీబాధ్యత నాదికాదట్రా!

నరసింహంవిశాలనేత్రాలు చెమ్మగిల్లేయి; ముఖం వెలవెలబారింది. వానికి నిలువు పాటున దేనిలోనికో కూలిన ట్లనిపించింది.

అవ:—నరే. అవతలకు పోయి ఆటో, చదువో యేదో చూసుకో. నీకెందుకూ ఈ వ్యకుండ కెసన్లూ?

సింహం అద్దాని కెదురుగా నిలబడి "క్రా"ముడి సవరించుకుంటున్నాడు.



3

అవధానులు:— బాబూ చూచేవా? అరవై అయింది. మిామామగారి పలుకుబడి చూచేవా? ఏడాదిలో నిన్ను శిరస్తాదారుడు గానూ, తరవాత తాసీల్దారుడుగానూ చేస్తానన్నాడు. చేస్తాడు. మనకోసం చేస్తా డేమిటి? వాళ్ల పిల్లే సుఖపడుతుంది. రాయఘడాఅట. ఆవూరు మంచిదే అన్నాడు. మంచి కేముంది? నోరు మంచి అయితే ఊరు మంచి. వారం రోజులలో వెళ్లి చార్జీ పుచ్చుకోవాలట. నీ వక్కడకు వెళ్లి ఇల్లూ అవీ చూచి మాకు వ్రాస్తే నేనూ మిాఅమ్మా వస్తాం. వచ్చేమాసంలో ముహూర్తం కుదిరితే కార్యం చేసుకొని నీభార్యనుకూడా తెచ్చుకుందువుగాని. నర

తండ్రిమాటలు విని త్రుళ్లిపడి నాకింకా అర్థరు రాలేదే! నీ కెలా తెలిసింది నాకు బదిలీ అయినట్టు? అన్నాడు

అవ:— (నవ్వుమొగంతో) ఆశ్రమం ఊరికే పోతుందట్రా బాబూ! ప్రొద్దున్నే మామూలుప్రకారం మిామామగారి దర్శనానికి వెళ్లేను. ఆయన చెప్పేరు. నాతో అబద్ధం చెపతాడా? పిన్న పెద్దమనిషి! నిజమేనూ!

నర:—రాయఘడావా?

అవ:—అవును.

నర—ఏజన్సీ నాన్నా! జ్వరం తగులు కుందంటే మరి వదలదు. అక్కడరవయిరూపాయిలకంటె ఇక్కడ ఇరవై నయం.

అవ:—పల్లెటూరివాళ్ళలా గలాటి పిచ్చి నమ్మకాలు పెట్టుకోకు. నాకు నలభైదాటి యేభయ్యోపడి నడుస్తూంది. ఎన్నిఊళ్లో తిరిగేను. ఇవాళ్ల వరకూ జబ్బని చీదలేదు. మనం జాగ్రతగా ఉంటే ఏరోగాలూ రావు. నీళ్లు పల్లిడిచేస్తే అలా అనుకుంటారు. అదికాక ఇవన్నీ మీమామగారాలోచించేశుంటారు. తెలివితక్కువపడి ఆయనతో రాయకుడా వెళ్ల నన కేం! ఈపని నీకోసం చాలాకష్టపడి సంపాదించేడు. నీ విప్పుడు కాదంటే ఆయనకు కోపం వస్తుంది. ఒడిసా, రాయీ, కూడా పోతుంది. వెళ్లు, ఇటువైపు రావాలంటే యెంతలో మళ్లా రప్పించగలడు! అన్నీ ఆయన చేతులోనే ఉన్నాయి. వెళ్లునాయనా! ఫరవా లేదు. నామాట విను. వద్దనకు—

నర:—అలా అద్దంలో నీడ చూసుకుంటూ నిలబడిపోయాడు. ఆలేతబుగ్గలు, చొచ్చుకొనిపోయినట్టు, ఆనున్నని ఫాలం ఇగిరి ముడుతలుపడ్డట్టు, ఆయెఱ్ఱనిపెదవి నల్లబడినలిగినట్టు, ఆనీలపుముంగురులు తెల్లబారినట్టు, ఆబొద్దు ముంజేతు లెండి కట్టెకట్టినట్లు నీడ వానికి కనబడింది. చలిలోవలె లోపలినుండీ ఒకకుదుపు వచ్చినట్టనిపించి గడగడా వడకేడు. వానిచూపులలో నిరాశ తలచూపింది. చెక్కులు తెల్లబారేయి. తలయూచి యీాత డిట్టు వితర్కించికొన్నాడు.—

౪

“ఎవరి సౌఖ్యము వారిదేగాని యెదుటివా డేమగునన్న ఆలోచన యెవ్వరికీ ఉండదుకాబోలు! ముచ్చొకడబ్బులుకోసం నన్ను మృత్యుముఖాన్న చొరబడమంటున్నాడు మానాన్న. పెద్దనౌఖరీఅయితే పిల్లసుఖపడుతుందని ఏజన్సీ కెగబెడతున్నాడు మామామగారు. లోకం ఇలా ఉన్నప్పుడు మన మేం చేస్తాం? అంతే కాకుండా ఈపెండ్లి చేసికొన్నదగ్గరనుంచీ నాకేదేశానికేనా వెళ్లిపోవా లనిపిస్తూంది. తలిదండ్రులను విడిచి వెళితే విశ్వాసఘాతుకుడంటారేమో అని సంకోచిస్తున్నాను. కొన్నాళ్లు దూరంగా ఉంటే కిళవళపడుతూన్న నామనస్సు కాస్త కుదుటపడుతుందేమో! రోగం వచ్చి శరీరం చెడుతుందన్న బెంగేలా? ఈశరీరాన్ని పెంచిమాత్రం ఏంచెయ్యాలి! అనందానికి పనికి రాని యీ శరీరం శుష్కించి, జీర్ణమయిపోతేనే మంచిది. శరీరమారోగ్యంగా ఉండి నేను తిరుగుతూఉంటే ఆపిల్లను నేను సరిగా చూడకపోత లోకులు నన్ను నిందిస్తారు. ఈలోపుగా రోగపీడితుడ నయినానంటే నిందలేకుండా దాటేస్తాను.” వాని కన్నులు నీటితో నిండిపోయేవి. కన్నీళ్లతో తెల్లనిచొక్కా తడిసింది. గోడవైపు తిరిగి కళ్లొత్తుకొని కడతేరా దుస్తులు వేసికొని కచేరీకి వెళ్లిపోయేడు.

౫

అవ:—ఔనే! అది బాబుబండీయె కాబోలు చూడూ! వస్తున్నానని వాళ్లమామగారికి తంతి పంపించేడట ఇది వచ్చేవేళేను. చప్పునవెళ్లి వీధితలుపు తీసిచూడే! కదురు పంచలో పెట్టి వస్తున్నాను.

బండి నిలబడ్డది. అయిదు నిముషము లయింది. ఎవరూ దిగిగారు, అవధానులు గబ గబా బండీదగ్గరకు వెళ్లేడు. పొంగి వెల్లబారిన బుగ్గలూ, బూరటించి నిగనిగలాడుతూన్న కడుపూ, బొటమరించిన గుండెయెముకలూ, చర్మమంటుకుపోయిన చేతులూ కాళ్లూ, లోతుకు పోయిన కళ్లూ, లొటలొటలాడే



మోకాళ్ళూ నరసింహం ఆ బండిలోనుండి మెల్లమెల్లగ లేచి దిగడానికి ప్రయత్నిస్తు న్నాడు. ఎఱ్ఱబడినముక్కుపుటా లెగసిపడు తున్నాయి. పొడపొడలై పగిలి యెండిపోయిన పెదవులు తెల్లతెల్లని నాలుకకొనతో తడుపు కొంటున్నాడు. అవధానులు చేయూతయిచ్చి వానిని దింపేడు. లోనికి తీసికొని వెళ్లేడు. అవ ధానులు భార్య అలా నిలబడిచూస్తూంది. త్రుళ్లిపడ్డది. పిండిబొమ్మయి వెలవెలబోయింది. భర్తను చుఱచుఱా చూచింది. గబగబా వెళ్లి నరసింహాన్ని కౌగలించుకొంటూ—

"ఏమిటండీ యిది? అయ్యో! నావెండి మువ్వ! నావెన్నముద్ద! నామల్లెపువ్వు! నా మంచిముత్యం! ఏమిలా అయింది? నిజంగా నరసింహే ఇలా అయిపోయాడూ? ఎంతపని చేశారండీ! తడవులకుపుట్టేడూ! లేనిశా పిల్లవాడు! మొదట కావ్యాలు చదువుకుంటూ అగ్రహారంలో ఉంటే పనికిరాదన్నారు! ఈ పాడుముండాపట్నం తోలేశారు. వారాలు, చేసుకుంటూ బైరాగిలాగు బ్రతకాలన్నారు. అలాగే యిబ్బందిపడి చదువుకున్నాడు. ఈ దిక్కుమాలిన సంబంధం ఒకటి తెచ్చేరు. పసి చిలుకను పెంచి బావురుపిల్లికొప్పగించేరు. కరు వుల్లోకూడా పూర్తిగా పండేభూమిని కడ ముట్టించేరు. మూడువందలరాబడీ ముక్కలు చేసేరు. చిలుకలపంజరంలాటి యిల్లు చిదిపి తల్లిని గలిసేరు. ఎప్పుడోసొమ్ము వస్తుంది చూ డన్నారు. హోదాచెలాయిస్తామన్నారు. ఏవై దాటేయి. కాటికికాళ్లు చాచుకున్నమన కెం దుకూ యీహోదాలు? అదికాక గడుసుమీా రిన యీరోజుల్లో మీాఅధికారం యెవరు పడ తారు? మనకిన్నాళ్లు గడిచి యిక గడవనందా? ఎంతపని చేసేరూ! ఇదంతా వ్యవహారజ్ఞాన మన్నారు. నన్ను త్రోసిరాజన్నారు. మీాలో కజ్ఞానం ఇప్పుడు మందవుతుందా? ఆకామే శ్వరరావుగారి అధికారం అనుపానం అవు తుందా? ఎంత పని చేశారూ! పిల్లవాడి ఆరోగ్యం పెద్దడబ్బు కమ్మేశారు. మీాఅను

కతియవారు ట్రేడింగుకంపెనీ యొక్క

సర్వజనాదరణీయమైన తలనూనెలు అందు వివిధపరిమళములుగల అత్తరులు

కుసుమాల్ హెయిరాయిల్ (రిజిస్టర్డు)

శిరోజములకు, మెదడుకు, తగినటువంటి తలనూనె. సువాసనద్రవ్యములతోను, హీనాపుష్పములతో చేయబడి, సాటిలేనిదై తనరుచున్నది. సంపన్నులుమెచ్చినది. సీసా 1-కి రు. 1. వి. పి. చార్జీ 6 అణాలు ప్రత్యేకము.



కెటి వెట్ రోజ్ హెయిరాయిల్ నెం. 777 రు (రిజిస్టర్డు)

వెంట్రుకలవృద్ధికిని, కాంతికిని తోడ్పడునట్టి తలనూనె. గులాబీపువ్వుల నిజసౌరభ మిందు గలదు. ఒకసారి పరీక్షించిన మీకే తెలియగలదు.

వెల సీసా 1-కి 14 అణాలు. వి. పి. చార్జీ 6 అణాలు.

కెటి కోకోనట్ హెయిరాయిల్ నెం. 777 రు (రిజిస్టర్డు)

టెంకాయనూనె తల కుపయోగించునని ప్రతివానికిని తెలియును. కాని ఎట్లు సిద్ధము చేసినచో నది ప్రశస్తమో తెలియదు. ఈ నెం. 777 రులో (రిజిస్టర్డు) చేసిన ఈ టెంకాయ నూనె శుద్ధిచేయబడి దుర్వాసనారహితముగాను సూక్ష్మసువాసనాసంకలితముగాను గావింపబడినది. అందుచే సామాన్యగృహస్థు లందరి మెప్పు నొందినది.

6 ఔన్సులు గల సీసా 1-కి 14 అణాలు. వి. పి. చార్జీలు 10 అణాలు ప్రత్యేకము.

మరియు జ్ఞప్తియం దుంచుకొనుడు

కెటి ఒట్టో రోజ్ నెం. 777 రు (రిజిస్టర్డు)



దీనికి సరిసమాన మగు నూనె లేదు రోజాపుష్పములచే చేయబడినది. పుష్పవనమునం దున్న తాజా గులాబీపుష్పము లెంతటి పరిమళము నొసగునో యంతటి సౌరభము నిందు బడయగలరు.

అరఔన్సు బుడ్డి 1-కి రు. 1-12-0, పావు ఔన్సు బుడ్డి 1-కి రు. 1-0-0.

కెటి ఒట్టో జాసిన్ నెం. 777 రు (రిజిస్టర్డు)

మల్లెపుష్పములను తెలియనివా రుండరు. కెటి ఒట్టో జాస్మిన్ (నెం. 777 రు) మల్లెపువ్వు .లే. కాలము లందుకూడ మల్లెపూలవాసన నిచ్చుచు ఆశ్చర్యమును ఆనందమును కలిగించును. ఈ పరిమ. . . కొక్కసారి యాఘ్రాణించిన, అదిలేక మీ రొక్కక్షుడియు యుండజాలరు.

అరఔన్సు బుడ్డి రు. 1-12-0, పావుఔన్సు బుడ్డి రు. 1-0-0.

ఒట్టో మధుకర్ (రిజిస్టర్డు):—

ఒకసారి యీ అత్తరు నుపయోగిం. . .వారు, సర్వదా దీనిని విడనాడలేకున్నారు. మే. . . పుష్పసౌరభమే యిందులకు కారణము. అరఔన్సు బుడ్డి 1-కి రు. 1-12-0. పావుఔన్సు బుడ్డి 1-. రు. 1-0-0.

వి. పి. చార్జీలు 5 అణాలు ప్రత్యేకము. (ఒక్కొక్కదానికి)

వరా:—మీ గ్రామములందున్న దుకాణములలో కొనునప్పుడు కెటి మరియు . . . అనుపదములను గమనించుడు. అట్లుచేసిననే శుద్ధమైనవి మీకు దొరకగలవు.

పరీక్షార్థమై రెండు అణాస్టాంపుల నంపి యే రెండు తలనూనెల నమూనాలుగాని. లే. . . . నా యొకటిగాని తెప్పించుకొనుడు.

సోల్ ఏజంట్లు:— దీ కతియవారు ట్రేడింగు కంపెనీ,

ఖైట్వాడీ మెయిన్‌రోడ్, బొం. .యి నెం. 4,



(కోటి సంవత్సరములకు పూర్వ ముండినది).



౮ స్వాతంత్ర్యదేవత - వాషింగ్టన్ - అమెరికా